15-1Pg1FV.qxd:15-1Pg1FV.qxd 1/1/02 6:42 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM


విశాఖపట్నం

fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-1-2026 గురువారం సంపుటి: 31 సంచిక: 345 పేజీలు: 16 వెల: 6.50

సభ్యులకు, ఏజెంట్లకు మరియు శ్రేయోభిలాషులకు
సంక్రాంతి
శుభాకాంక్షలు
కపిల్ చిట్స్
46 Years
Visit Us:
www.kapilchits.com
KAPIL GROUP
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

CBC 35101/13/0074/2526
వికసిత భారత్ - రోజ్‌గార్ మరియు ఆజీవిక మిషన్ కొరకు గ్యారంటీ (గ్రామీణ) : విబి - జీ రామ్ జీ
(వికసిత భారత్ - జీ రామ్ జీ) చట్టం, 2025
125 రోజులు
వేతన ఉపాధి హామీ
గ్రామాలు ఇప్పుడు విపత్తులు ఎదుర్కోవటానికి సిద్ధం అవుతాయి
ఆశ్రయాలు మరియు ఆనకట్టలు నిర్మించబడతాయి
పునరావాస పని ఆరంభమవుతుంది
మన గ్రామాలు ప్రతీ సంక్షోభానికి ఇక సంసిద్ధం



GOVERNMENT OF INDIA
వికసిత భారత్‌కు బాటలు వేస్తున్న వికసిత గ్రామ పంచాయతీలు





మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

- డా. గిరీష్‌కుమార్ సంఘీ
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**

పండుగ సందర్భంగా గురువారం 'వార్త' కార్యాలయానికి సెలవు. శుక్రవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 17వ తేదీ శనివారం.

# ఊరంతా సంక్రాంతి

## నారావారిపల్లెలో వేడుకల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు దంపతులు

**విజయవాడ,జనవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగునాట సంక్రాంతి సందడి మొదలైంది.బుధవారం తెల్లవారు జామునుంచే రాష్ట్రంలో సంక్రాంతి సందడి కనిపిస్తోంది.భోగి మంటలు గుండెల నిండుగా ఆనందరాగాన్ని పలికిస్తున్నాయి. సంక్రాంతి శోభతో తెలుగు లోగిళ్లు వెలుగులీనుతున్నాయి.భోగభాగ్యాల భోగిని సంక్రాంతిని ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు.భోగి పర్వదినాన ఊరూవాడా తెల్లవారు జామునే సందడి నెలకొంది. ఏడాదంతా సుఖశాంతులతో >>2



బుధవారం నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు, సతీమణి భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్



బుధవారం న్యూఢిల్లీలోని కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వండుతున్న ప్రధాని మోడీ

# పొంగలో పొంగల్

## ఢిల్లీలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో పొంగల్ వండిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 14:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ బుధవారం స్వయంగా పొంగల్ తయారుచేశాడు. పొంగల్ వేడుకలకు హాజరైన అతిథులందరికీ పొంగల్ రుచి చూపించారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో నిర్వహించిన పొంగల్ వేడుకల్లో ప్రధాని మోడీ ప్రత్యేకంగా పాల్గొన్నారు. అతిథిగా వెళ్లినప్పటికి భోగి పండుగ ప్రత్యేక వంటకం 'పొంగల్'ను ఎలా వండుతారో అడిగి తెలుసుకుని, అక్కడే తయారు చేసి తనతోపాటు వచ్చిన కేంద్ర మంత్రులు, వివిధ పార్టీల నేతలకు పొంగల్ రుచి చూపించారు. >>2

## ఎఫ్‌ఐఆర్‌లపై దర్యాప్తు జరగాల్సిందే
## 'సుప్రీం' సంచలన తీర్పు

**విజయవాడ,జనవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:**అవినీతి నిరోధక చట్టం కేసులపై సుప్రీంకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది.గతంలో ఏపీ ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను హైకోర్టు రద్దు చేసింది.దీనిపై సుప్రీం కోర్టులో ఏపీ ఏసీబీ అప్పీతల్ చేసింది.అప్పిల్‌ను విచారించిన హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టేసింది. ఏసీబీ నమోదు చేసిన అన్ని ఎఫ్ఐఆర్‌లపై దర్యాప్తు చేయాల్సిందేనని భారత దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పును ఇచ్చింది. ఎఫ్ఐఆర్‌లు కొట్టేయడం కుదరదని తేల్చి చెప్పింది. రద్దు చేసిన ఎఫ్ఐఆర్‌లపై ఆరు నెలల్లో నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.

# అట్టుడుకుతున్న ఇరాన్



## ఆందోళనకారుల అణచివేతకు ప్రభుత్వం చర్యలు

### సైనిక చర్య తప్పదని అమెరికా హెచ్చరిక

### 2600 మందికిపైగా మృతి, 18వేల మందికిపైగా అరెస్టు

### మృతులు 12వేలుపైనే అంటున్న హక్కుల సంఘాలు

**టెహ్రాన్, జనవరి 14:** ఇరాన్ మతపెద్ద అయతొల్లాఖొమైనీకి వ్యతిరేకంగా జరుగుతున్న జన్‌జడ్ నిరసనలు రానురాను రక్తసిక్తంగా మారుతున్నాయి. నిరసనలు తెలుపుతున్నవారిపై కాల్పులుజరిపితే సైనిక చర్యలు తీసుకుంటామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వార్నింగ్ ఇవ్వడంతోపాటు అందుకు తగినట్లుగానే అల్‌ఉద్దీద్ స్థావరానికి యుద్ధవిమానాలు, భారీ సైనిక సమూహాలను తరలించడంపై ఇరాన్ ఆగ్రహంవ్యక్తంచేసింది. అంతేకాకుండా పొరుగుదేశాలను కూడా హెచ్చరించింది. అమెరికా స్థావరాలకు ఆశ్రయం కల్పించినట్లయితే తాము జరిపే దాడులకు గురికావాల్సి ఉంటుందని తీవ్రస్థాయిలో హెచ్చరించింది. ఇరాన్‌లోని ఉద్రిక్తతలకు ఇప్పటివరకూ 2600 మందికిపైగా చనిపోయారని అక్కడి మీడియా కథనాలు వస్తుంటే వాస్తవానికి 12వేలమందికిపైగా మరణించి ఉంటారని హక్కుల సంఘాలు ఘోషిస్తున్నాయి. కఠిన చర్యలు తప్పవని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ హెచ్చరించడంతో ఇరాన్ రివల్యూషనరీ గార్డులు అణిచివేతను ముమ్మ రం చేసారు. ఖాళీచేయించడంకంటే ముందస్తు వ్యూహంగా తరలింపు జరుగుతున్నట్లు అల్‌ఉదీద్ సైనిక స్థావరంపై అమెరికా చర్యలను విశ్లేషిస్తున్నారు. ఇరాన్‌లోని ఉద్రిక్తతలకు మొత్తం అమెరికా, ఇజ్రాయెల్‌దేశాలే కారణమని, ఇరాన్‌ప్రజలను ప్రభుత్వాన్ని ఉగ్రవాదులుగా పేర్కొంటూ అనవసర ఉద్రిక్తతలు రెచ్చగొట్టాయని ఆరోపిస్తున్నారు. దీనికితోడు ట్రంప్‌సైతం రెచ్చగొటే ప్రసంగాలుచేస్తున్నారని, ఆందోళన కొనసాగించాలని, వారిని ఉరితీస్తే ఉపేక్షించేదిలేదని, సాయం ఇప్పటికే ప్రారంభించామని, మీకు అండగా ఉంటామంటూ సోషల్‌మీడియా పోస్టులపై ఇరాన్‌నేతలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్ తన మిత్రదేశాలను ఇప్పటికే అమెరికా ఇరాన్‌పై దాడులు చేయాలన్న వాంఛను తిప్పికొట్టాలని కోరింది. సౌదీ అరేబియా, యుఎఇ, టర్కీ వంటి దేశాలకు ముందుగానే సమాచారం ఇస్తూ ఆదేశాల్లో ఉన్న అమెరికా స్థావరాలపై దాడులుచేస్తామని హెచ్చరించింది. ఖతార్‌లోని అల్‌ఉదీద్ బేస్‌ను సెంట్రల్ కమాండ్ అని పిలుస్తారు. సెంట్‌కామ్ అని కూడా చెప్పుకుంటారు. అక్కడే భారీ ఎత్తున సైనికస్థావరాలునిలిచాయి. ఈసైనిక బేస్‌ను బుధవారం సాయంత్రానికల్లా ఖాళీచేయించేందుకు అమెరికా యోచిస్తోంది. ఇప్పటికే అల్‌ఉదీద్‌పై దాడులుచేస్తామని ఇరాన్ హెచ్చరించిన క్రమంలో అమెరికా అక్కడి స్థావరాన్ని యుద్ధప్రాతిపదికన >>2



## విజయవాడ పశ్చిమ బైపాస్
# నేటి నుంచి వాహనాలకు అనుమతి

### ఇక విజయవాడ టచ్ చేయకుండా గుంటూరు నుంచి ఏలూరు, హైదరాబాద్‌కు వాహనాలు

**విజయవాడ,జనవరి 14.ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పశ్చిమ బైపాస్‌లో కాజా నుంచి గొల్లపూడి, ఏలూరు వైపు (ఒకవైపు) వెళ్లే వాహనాలను సంక్రాంతి సందర్భంగా ఈ నెల 15 నుంచి అనుమతించనున్నారు. ట్రయల్ రన్ కింద ద్విచక్ర వాహనాలు, కార్లు, బస్సులు, లారీలు ఇలా అన్ని రకాల వాహనాలు బైపాస్‌లో ప్రయాణించేందుకు అవకాశం కల్పించనున్నారు. ఈ మేరకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం బైపాస్‌ను ఒకసారి పరిశీలించి గురువారం నుంచి వాహనాలను అనుమతించేందుకు సిద్ధమయ్యారు. దీంతో చెన్నై, గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలు కాజా టోల్‌గేట్ దాటిన తర్వాత పశ్చిమ బైపాస్‌లోకి వచ్చి గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు వెళ్లి, అక్కడ ఏలూరువైపు హైవేలోకి చేరుకొని వెళ్లిపోవచ్చు. ఇప్పటికే గొల్లపూడి నుంచి చిన్నఅవుటపల్లి మీదుగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. గురువారం నుంచి కాజా వైపు నుంచి వచ్చే వాహనాలు నేరుగా ఏలూరు వైపు వెళ్లొచ్చు. గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలు ఈ బైపాస్‌లో గొల్లపూడి వద్ద విజయవాడ -హైదరాబాదన హైవేలోకి చేరుకొని హైదరాబాద్ వైపు వెళ్లిపోవచ్చు. దీంతో గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాల్లో ఏలూరు, హైదరాబాద్ వెళ్లే వాహనాలేవీ విజయవాడ నగరంలోకి రావాల్సిన అవసరం ఉండదు. అయితే ఈ పశ్చిమ బైపాస్‌లో గొల్లపూడి వైపు నుంచి వచ్చే వాహనాలకు మాత్రం ప్రస్తుతం కాజా వరకు వచ్చేందుకు అవకాశం లేదని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు తెలిపారు. మధ్యలో కొన్నిచోట్ల పనులు >>2



# రైలుపై కూలిపడిన క్రేన్

### 28 మంది మృతి, మరో 30 మందికి తీవ్రగాయాలు

### థాయిలాండ్‌లో విషాదం

**సిఖియో(థాయిలాండ్), జనవరి 14:** థాయ్‌లాండ్‌లో బుధవారం ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. కదులు తున్న ప్రయాణికుల రైలుపై భారీ నిర్మాణ క్రేన్ ఒక్కసారిగా పడిపోవడటంతో సుమారు 28 మంది ప్రాణాలు కోల్పో యారు. మరో 30 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. బ్యాంకాక్‌కు సుమారు 230 కిలో మీటర్ల దూరంలో ఉన్న సిఖియో జిల్లాలో ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్లు స్థానిక పోలీసులు ధృవీ కరించారు. సిఖియో జిల్లా పరిధిలో ప్రస్తు తం హైస్పీడ్ రైలు ప్రాజెక్టుకు సంబం ధించిన నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ పనుల్లో

## గ్రామ సచివాలయాలు ఇక
# స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులు

**విజయవాడ,జనవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ సచివాలయ వ్యవస్థలో ప్రభుత్వం కీలక మార్పులు తీసు కొచ్చింది. సచివాలయాల ఉద్యోగులు, సేవల విషయంలో కొత్త నిర్ణయాలు అమలు చేస్తోంది. ప్రజలకు మరింత పారదర్శక సేవలు అందించాలని నిర్ణయించింది. అందులో భాగంగా రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయాల పేర్లు స్వర్ణగ్రామం, స్వర్ణవార్డుగా మార్పు చేసారు. ఇదే సమయంలో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆర్డినెన్సు జారీ చేశారు. ఏపీ గ్రామ, వార్డు సచివాలయాల చట్టం 2023ను సవరిస్తూ ప్రభుత్వం పంపిన ప్రతిపాదనను ఆయన ఆమోదించారు.గత నెలాఖరున జరిగిన మంత్రివర్గ సమావేశంలో చట్ట సవరణ ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది. స్వర్ణాంధ్ర లక్ష్యసాధనలో గ్రామ, వార్డు సచివాలయాలు కీలకపాత్ర పోషిస్తాయని, దానికి అనుగుణంగా కార్యనిర్వాహకుల పాత్రలు, బాధ్యతలను సవరించాల్సిన అవసరం ఉందని భావించింది. గ్రామ, వార్డు సచివాలయాల పేర్లు మార్చాలని మంత్రి మండలి నిర్ణయించింది.ఆ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇక నుంచి స్వర్ణగ్రామం, స్వర్ణవార్డు శాఖగా పిలుస్తారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల బోర్డులు, అధికారిక లెటర్ హెడ్లను తక్షణమే ఈ కొత్త పేర్లకు అనుగుణంగా మార్చాలని ప్రభుత్వం ఇటీవల మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలను ఆదేశించింది. సంస్కరణల్లో భాగంగా సచివాలయ వ్యవస్థకు సరికొత్త గుర్తింపు తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ మార్పు కేవలం పేరుకే పరిమితం కాకుండా, ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలు అందించడమే ఉద్దేశమని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇదే సమయంలో సచివాలయాల ద్వారానే ప్రజలకు అందించే సేవల పైన ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. సర్వేలతో >>2

# ఇద్దరు ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టు

- మహిళా ఐఎఎస్ అధికారిపై ప్రసారం చేసిన వివాదాస్పద కథనాలపై ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్, మరో జర్నలిస్టును అరెస్టు చేసిన పోలీసులు
- ఛానల్‌కు చెందిన మరో జర్నలిస్టును పోలీసులు ప్రశ్నించి పంపించిన వైనం
- మరో ఏడు యూట్యూబ్ ఛానెళ్లపై కూడా కేసులు
- ఘటనను ఖండించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కెటిఆర్, హరీష్‌రావు, ఎపి మాజీ సిఎం జగన్, పలువురు నేతలు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** మహిళా ఐఎఎస్ అధికారిపై అసత్య కథనాలు ప్రసారం చేసిన ఉదంతంపై నమోదైన కేసులో ఎన్‌టివి ఇన్ పుట్ ఎడిటర్ దొంతు రమేష్, మరో జర్నలిస్టు సుధీర్‌ను సిసిఎస్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఇందులో దొంతు రమేష్ విదేశాలకు వెళ్ల బోతుంటే శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకోగా సుధీర్‌ను ఆయన ఇంటివద్ద అరెస్టు చేశారు. ఇంకో జర్నలిస్టు పరిపూర్ణచారిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నా విచారణ అనంతరం వదిలేశారు. ఇద్దరు జర్నలిస్టుల అరెస్టు నాటకీయ పక్కీలో జరిగింది. దీంతో పాటు ఎన్‌టి వి ఛానల్ కార్యాలయంలోనూ జర్నలిస్టుల ఇళ్లలోనూ పోలీసులు సోదాలు నిర్వహించారు. సోదాల సందర్భంగా కంప్యూటర్లతో పాటు హార్డ్ డిస్క్‌ల ను పోలీసులు పరిశీలించారు. అనంతరం ఎన్‌టివి ఛానల్ కార్యాలయం నుంచి సిపియును జప్తు చేశారు. కాగా అరెస్టయిన ఇద్దరు జర్నలిస్టులకు వైద్య పరీక్షలు నిర్వహించిన పోలీసులు తిరిగిసిసిఎస్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. కాగా మహిళా ఐఎఎస్ అధికారితో పాటు సిఎం రేవంత్ రెడ్డి ఫోటోలను అసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యవహారంలో పబ్లిక్ టివి వాట్సాప్ గ్రూప్ నిర్వాహకుడు కావలివెంకటేష్‌పై మద్దూర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదవడం తెలిసిందే. కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదుపై ఈ నెల 11వ తేదీన ఈ కేసునమోదయ్యింది. దీంతో పాటు మహిళా ఐఎఎస్ అధికారిని కించపరిచే వార్తలు ప్రసారం చేసిన వ్యవహారంపై ఎన్‌టివితో పాటు మరో ఛానల్ సహా ఏడు యూ ట్యూబ్ చానళ్లపై సిటీ సిసిఎస్ లో మరో కేసు నమోదవడం విదితమే. భారతీయ న్యా య సంహిత సెక్షన్లు 75, 78, 79 (వేధింపులు, మహిళల గౌరవానికి భంగం >>2

## పండగపూట విషాదం
### అరకు లోయలో ప్రమాదం..
# ముగ్గురు మృతి

**అరకు రూరల్, జనవరి 14 ప్రభాతవార్త:** అరకు మండలం లో పండగ నాడు విషాదం చోటుచేసుకుంది. ఎంతో ఉత్సాహంగా అరకులోయ మండలంలో జరుగుతున్న పండగల్లో పాల్గొనడానికి రెండు ద్విచక్ర వాహనాల్లో వెళ్తున్న నలుగురు యువకులను మృత్యువు వెంటాడింది. రెండు ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న నలుగురు యువకుల్లో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందగా, మరో యువకుడు తీవ్ర గాయాలకు గురై విశాఖ కేజిహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషాద సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే అరకులోయ మండలంలోని పాతబలుగూడ, >>2



బుధవారం నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు దంపతులు

# ఊరంతా సంక్రాంతి

>> ఉండాలని, నవ ధాన్యాలు, సిరి సంపదలు కలగాలని కోరుకుంటూ, భోగి మంటలు వేశారు. కొత్త కాలానికి స్వాగతం పలుకుతూ, భోగిమంటల చుట్టూ చిన్నా పెద్దా కేరింతలు కొట్టారు. విజయవాడలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన వారే కాక దేశ విదేశాల్లో ఉన్న తెలుగు వారు సైతం ఇందులో పాల్గొని ఉత్సాహంగా గడిపారు. పిల్లలకు పండగ విశిష్టత, సంప్రదాయాలను తెలియజేశారు. విజయవాడ గురునానక్ కాలనీలోని ఫన్ టైం క్లబ్ ప్రత్యేక ఏర్పాట్లు చేసిన సంక్రాంతి వేడుకలు ఆకట్టుకున్నాయి. తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా భావి తరాలకు తెలియజేయడం, వారు పాటించేలా చేయడమే ఆశయంగా వేడుకలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివాన్ గేటెడ్ కమ్యూనిటీలో అత్యంత వైభవోపేతంగా భోగి సంబరాలు నిర్వహించారు. అటు ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో భోగి సంబరాలు అంబరాన్నంటాయి. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెలో భోగి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వగ్రామం సొంత ఇంటి వద్ద భోగి పండుగ నేపథ్యంలో టెంకాయ, అరటి ఆకులతో ప్రత్యేక తోరణాలతో అలంకరించారు. శ్రీసత్య సాయి జిల్లా పెనుకొండలోని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత నివాసం వద్ద ఉదయాన్నే భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ఒంగోలులోని టీడీపీ ఆఫీసులో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు భోగి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపారు. విజయనగరం జిల్లా వ్యాప్తంగా భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడల వేకువ జాము నుంచే భోగి మంటలతో ప్రజలు సందడి చేశారు. గంగిరెద్దులు, హరిదాసులు ఆటపాటలతో అలరించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)కార్యాలయంలో భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భోగిమంటలు వెలిగించి సంబరాల్లో ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో అసలైన పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో ఘనంగా భోగి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో పాల్గొని అభిమానులతో కలిసి ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు నృత్యం చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండలోని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత నివాసం వద్ద ఉదయాన్నే భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ఒంగోలులోని టీడీపీ ఆఫీసులో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు భోగి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపారు. విజయనగరం జిల్లా వ్యాప్తంగా భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడల వేకువ జాము నుంచే భోగి మంటలతో ప్రజలు సందడి చేశారు. గంగిరెద్దులు, హరిదాసులు ఆటపాటలతో అలరించారు. నెల్లూరు జిల్లాలో భోగి పండుగను వైభవంగా జరుపుకుంటున్నారు. నగరంలో ప్రజలు వేకువజామునే భోగి మంటల వేశారు. నెల్లూరులో పలు డివిజన్లలో భోగి వేడుకల్లో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పాల్గొన్నారు. మూలాపేట మూలస్థానేశ్వర ఆలయం వద్ద కేకు కట్ చేసి భోగి మంటలు వెలిగించారు. ట్రంకురోడ్డు శివాజీ సెంటర్ వద్ద బాణసంచా కాల్చి సంబరంగా మంటలు వేశారు. కార్యకర్తలతో కలిసి పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి నారాయణ అన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు గాడిలో పెడుతున్నారని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం కొమరిపాలెంలో స్థానిక కూటమి నాయకుడు ద్వారంపూడి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో భారీ భోగిమంట ఏర్పాటు చేశారు. 20 అడుగుల ఎత్తు, 40 అడుగుల చుట్టూ విస్తీర్ణతతో భోగి మంట కోసం భారీగా దుంగలు ఏర్పాటు చేశారు. అనపర్తి ఎమ్మెల్యే ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి భోగిమంట వెలిగించి వేడుకలను ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రజలు ఆనందోత్సవాలతో పండుగను జరుపుకుంటున్నారని ఎమ్మెల్యే అన్నారు సంక్రాంతి శోభతో తెలుగు లోగిళ్లు వెలుగులీనుతున్నాయి. భోగభాగ్యాల సంక్రాంతిని ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. పట్టణం నుంచి పల్లెకు చేరిన వారంతా వేకువజామునే లేచి భోగి మంటలు వేశారు. ఆటపాటలతో సందడి చేస్తున్నారు. రాష్ట్రంలో సంక్రాంతి సందడి కనిపిస్తోంది. పలు ప్రాంతాల్లో తెలుగు ఇళ్లలో పసిపిల్లలకు భోగి(రేగు)పండ్లు పోసారు. టంగుటూరు తూర్పునాయుడుపాలెంలోని తన నివాసంలో భోగి వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను కుటుంబ సభ్యులతో ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలి. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం పాటు పడుతోందన్నారు. సంక్రాంతి కానుకగా ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, చిరు వ్యాపారులకు, కాంట్రాక్టర్లు, పోలీసు సిబ్బందికి బకాయిలు రూ.6,700 కోట్లు విడుదల చేశామన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు.

# తెలంగాణ మున్సిపాలిటీల్లోని వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి14:** మున్సిపాలిటీల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి, మహిళా రిజర్వేషన్‌లను ప్రభుత్వం ఉత్తర్వులు ఖరారు చేసింది. సిద్ధిపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలని మున్సిపాలిటీలతో పాటు రాష్ట్రంలోని 121 మున్సిపాలిటీల్లోని వార్డుల రిజర్వేషన్‌లను 2011 జనాభా ఆధారంగా ప్రభుత్వం ప్రకటించింది. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేటలో 43 వార్డులకు, సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్‌లోని 28 వార్డులకు, కోదాడలోని 35 వార్డులకు, నేరెడుచెర్లలోని 15, సూర్యాపేటలోని 48, తిరుమలగిరిలోని 15 వార్డులకు రిజర్వేషన్‌లను ప్రభుత్వం ప్రకటించింది. ఇక, వికారాబాద్ జిల్లాలోని కొడంగల్‌లో 12 వార్డులకు, పరిగిలోని 18 వార్డులకు, తాండూరులోని 36, వికారాబాద్‌లోని 34 వార్డులకు ప్రకటించారు. వనపర్తి జిల్లాలోని అమరచింతలోని 10 వార్డులకు. కొత్తకోటలోని 15 వార్డులకు, పెబ్బేరులోని 12, వనపర్తిలోని 33 వార్డులకు రిజర్వేషన్‌లను ప్రకటించారు. వరంగల్‌లోని నర్సంపేట్‌కు సంబంధించి 30 వార్డులకు, వర్ధన్నపేటలోని 12 వార్డులకు, యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరులోని 12 వార్డులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బిసిల రిజర్వేషన్‌లను 2011 జనాభా ఆధారంగా రిజర్వేషన్‌లను ఖరారు చేశారు.

దీనికి సంబంధించి జిఓ ఎంఎస్ నెంబర్ 14ను పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ టికె శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేసింది.

# నేటి నుంచి వాహనాలకు అనుమతి

>> జరుగుతున్నాయన్నారు. ఆ వాహనాలకు ప్రస్తుతం అనుమతి ఉన్నట్లే గొల్లపూడి వైపు నుంచి వచ్చేటప్పుడు కృష్ణా నదిపై వంతెన, సీడ్ యాక్సెస్ రోడ్డు దాటిన తర్వాత మంగళగిరిమండదం రోడ్డులోకి చేరుకొని సచివాలయం, హైకోర్టు వైపు వెళ్లొచ్చని పేర్కొన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లన్నీ గోతుల మయమయ్యాయి. ఈ సమస్యకు పరిష్కారంగా కూటమి ప్రభుత్వం గతేడాది సంక్రాంతి నాటికి పూర్తయ్యేలా పల్లెపండగ 1.0 కింద 4,300 కి.మీ. మేర రహదారులు పనులు చేపట్టింది. వాటికోసం ఉపాధి హామీ పథకంలో రూ.2 వేల కోట్ల మెటీరియల్ నిధులు ఖర్చు చేసింది. మరో 15 వేల కి.మీ. రోడ్లు బాగు చేయాల్సి ఉండటంతో ఉపాధి పథకంతో పాటు ఇతర కార్యక్రమాలనూ అనుసంధానించి పల్లెపండగ 2.0ని ఇటీవల ప్రారంభించారు. ఇందులో 10 వేల కి.మీ. రోడ్ల పనులు చేపడుతున్నారు. మరో 5 వేల కి.మీ. పనులు వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించనున్నారు. 2028 మార్చి నాటికి అన్ని గ్రామాల్లో రహదారులు మెరుగుపరచాలని ప్రభుత్వం భావిస్తోంది. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి: పల్లె పండగ 2.0కి గతేడాది కంటే ఎక్కువ నిధులను ప్రభుత్వం కేటాయించింది. మొత్తం 12,297 కి.మీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. చేపట్టనున్నారు. ఉపాధి హామీ నిధులతో పాటు నాబార్డ్, ఏఐఐబీ రుణం, పీఎంజీఎస్‌వై, సాస్కి, 15వ ఆర్థిక సంఘం నిధులతో పనులు చేస్తున్నారు. రైతులకు రూ.375 కోట్లతో 25 వేల మినీ గోకులాలు మంజూరు చేశారు. రైతులు తమ సొంత స్థలాల్లో వీటిని నిర్మించుకోవచ్చు. ఉపాధి హామీ పథకంలో నిర్మాణ విస్తీర్ణం బట్టి రూ.1.15 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.406 కోట్లను 15వ ఆర్థిక సంఘం మంజూరు చేసింది. వీటితో 15 వేల పనులు చేపట్టనున్నారు. ఇందులో బస్ షెల్టర్లు, దుకాణ ప్రాంగణాలు, కాలువలు, సామాజిక మరుగుదొడ్లు, గ్రామాల ముందు స్వాగత ద్వారాలు, రక్షి త తాగునీటి పథకాలకు మరమ్మతులు వంటి పనులను చేపడతారు.

# పొంగలో పొంగల్

>> ఈ సందర్భంగా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు తనదైన శైలిలో గౌరవం తెలియజేస్తూ, ప్రధాని స్వయంగా గోవులకు పూజలు నిర్వహించి, పొంగలి వండి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కేంద్ర మంత్రులు, ప్రముఖుల హాజరు ఈ పొంగల్ వేడుకల్లో కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు సహా పలువురు ఎంపీలు, ప్రముఖ నేతలు, సాంస్కృతిక రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. సంప్రదాయ వేషధారణ, తమిళ సాంస్కృతిక వాతావరణం ఈ వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. దేశ రాజధానిలో తమిళ సంస్కృతి ఘనంగా ఆవిష్కృతమవడం అందరి దృష్టిని ఆకర్షించింది. పొంగల్ వంటి పండుగలు రైతుల కష్టానికి గౌరవ సూచకంగా నిలుస్తాయని మోడీ వ్యాఖ్యానించారు. వేడుకల అనంతరం ప్రధాని మోడీ మాట్లాడుతూ గత ఏడాది తాను తమిళనాడులో పాల్గొన్న పలు కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన గంగైకొండ చోళపురం ఆలయం, అలాగే దేశానికి గర్వకారణమైన పంబన్ వంతెన ప్రారంభోత్సవం వంటి కార్యక్రమాల ద్వారా తమిళుల గొప్ప చరిత్ర, వారసత్వాన్ని మరింత లోతుగా తెలుసుకునే అవకాశం కలిగిందని ఆయన తెలిపారు. ఆధునిక సాంకేతికతలు, డిజిటల్ సొల్యూషన్లు రైతులకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. దీంతో పాటు రైతుల ఆదాయం పెంపు, ఖర్చుల తగ్గింపు దిశగా విధానాలు అమలు చేస్తున్నామని వివరించారు.

### సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పిన ప్రధాని మోడీ

దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు స్థానిక సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం పంటల పండుగను జరుపుకుంటారు. మకర రాశిలోకి సూర్యుడు ప్రవేశించడాన్ని మకర సంక్రమణం అంటారు. దీన్ని అత్యంత పుణ్యకాలంగా భావిస్తారు. పవిత్రమైన సంక్రాతి పర్వదినాన్ని దేశ ప్రజలు వివిధ ప్రాంతాల్లో తమ స్థానిక సంప్రదాయాల ప్రకారం జరుపుకుంటారని, ప్రజలకు సంతోషాన్ని, ఆరోగ్యాన్ని ఇవ్వాలని సూర్య భగవానుడిని ప్రార్థిస్తున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. తన ఎక్స్ అకౌంట్‌లో మోడీ సంక్రాంతి గ్రీటింగ్స్ చెప్పారు. మంగళకరమైన ఉత్తరాయణం సందర్భంగా హృదయపూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ఆయన ట్వీట్ చేశారు. ఈ సంతోషకర సంబరాలు బంధాలను మరింత బలోపేతం చేయాలని, సుఖసంపదలను ఇవ్వాలని, పాజిటివ్ దృక్పథాన్ని నింపాలని తెలిపారు.

# అట్టుడుకుతున్న ఇరాన్

>> తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తరలింపుపైఖతార్ సర్కారు స్పందిస్తూ ఉద్రిక్తతలు, హింసాత్మక వాతావరణం అలుముకున్న తరుణంలోప్రజలకు నష్టం వాటిల్లకుండా ఇలాంటి చర్యలు సహజమంటూ చెప్పుకొచ్చింది. ఇప్పటికే ఇరాన్‌సుప్రీం నేషనల్‌సెక్యూరిటీకౌన్సిల్ కార్యదర్శి అలి లారిజాని ఖతార్ ప్రధాని షేక్ మహ్మద్ బిన్ అబ్దుల్‌రహమాన్ ఆల్ థానితో సుదీర్ఘచర్చలుజరిపినట్లు సమాచారం. అయితే అమెరికా పెంటగాన్‌కానీ ఇతర అధికారికంగా ఎవ్వరూ కూడా తరలిస్తున్నట్లుప్రకటించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటివరకూ ఇరాన్‌లో సుమారు 18,137 మందికిపైగా అరెస్టులు చేసినట్లు తెలుస్తోంది. ఇరాన్‌ప్రకటించిన 26 ఏళ్ల ఇర్ఫాన్ సోల్తానికి ఉరిశిక్ష అమలయిందీలేనిదీ స్పష్టత రాలేదు. ఇరాన్ అధికారులు కూడా గుర్తించలేదు. అయితే సోల్తానిని బుధవారమే మరణశిక్ష అమలుచేస్తామని ఇరాన్‌ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇరాన్‌లో జరుగుతున్న నిరసనలపై ఇరాన్ చీఫ్‌జస్టిస్‌కూడా తీవ్రంగా పరిగణించారు. టెహ్రాన్ జైలును సందర్శించిన ఆయన ప్రజలపై దాడులుచేసి హత్యలు చేసేందుకు పూనుకున్నారో వారందరినీ కఠినంగా శిక్షించాలని అందుకు న్యాయవ్యవస్థ వేగంగాపనిచేస్తుందనిప్రకటించారు. ఇరాన్‌చమురును కొనుగోలుచేస్తున్న దేశాలపై 25శాతం అదనపు సుంకాలు వేస్తామని ట్రంప్ ఇప్పటికే ప్రకటించారు. ఇదిలా ఉంటే ఇరాన్‌ఉద్రిక్తతల దృష్ట్యా ఆదేశంలో ఉన్న అమెరికా పౌరులు వెంటనే ఇరాన్‌ను వీడి వచ్చేయాలని ఆదేశించింది. అలాగే భారత్‌కూడా ఇరాన్‌లో ఉన్న భారత పౌరులు, నివాసితులను అప్రమత్తంచేసింది. ఉద్రిక్తతలు పెరుగుతున్నవేళ ఆదేశం వీడటమే శ్రేయస్కరమని తేల్చిచెప్పింది. అత్యవసరం అయితే ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని సూచనలు కూడా చేసింది.

# ఇద్దరు ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టు

>> కలిగించడం ), 351 (1), 352 (2) (శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా అవమానించడం) కింద కేసు నమోదు చేశారు. ఈ రెండు ఘటనలపై సమగ్ర వి చారణకు సర్కారు సిట్‌ను ఏర్పాటు చేయగా సిట్‌కు సిటీ కొత్వాల్ సజ్జన్నార్ నేతృత్వం వహించనుండగా ఇందులో ఏడుగురు పోలీసు అధికారులు సభ్యులుగా వున్నారు. సిట్ ఏర్పాటైన మరుసటి రోజు నే ఎన్‌టివి జర్నలిస్టులు ఇద్దరు అరెస్టయ్యారు. ఈ కేసులో మిగతా వారి పాత్రపై విచారణ సాగుతోందని పోలీసులు తెలిపారు.

### జర్నలిస్టుల అరెస్టుపై కిషన్ రెడ్డి, కెటిఆర్, హరీష్ రావుల ఖండన

ఇదిలావుండగా ఎన్‌టివి ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్, జర్నలిస్టు సుధీర్‌ల అరెస్టును కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకుడు హరీష్ రావులు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టుల అరెస్టు సరైంది కాదని వారు బుధవారం నాడు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఇలాంటి చర్యలు ఎంతమాత్రం మంచిది కాదని వారు హితవుపలికారు. రాష్ట్రంలో ముగ్గురు జర్నలిస్టులను పోలీసులు అపహరించారని ఆరోపిస్తూ, సిఎం రేవంత్ రెడ్డి పాలనలో మీడియాపై దమనకాండ కొనసాగుతోందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ఆయన ఘాటుగా స్పందించారు. 'రాహుల్ గాంధీ గారూ..మీరు నడుపుతున్న ఖిమొహబ్బత్ కీ దుకాన్‌ఖి తెలంగాణ శాఖ, పౌరుల రాజ్యాంగ హక్కులను ఎలా కాలరాస్తోందో గమనిస్తున్నారని ఆశిస్తున్నా' అని కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. మంగళవారం రాత్రి రాష్ట్ర పోలీసులు ముగ్గురు జర్నలిస్టులను అపహరించారని, ఒకరి ఇంటి తలుపులు బద్దలుకొట్టి మరీ లోపలికి ప్రవేశించారని ఆరోపించారు.

### ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నా: వైఎస్ జగన్

ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్‌ను ఏపీ మాజీ సిఎం, వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు. ఈ చర్య పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. పండుగ సమయంలో అర్ధరాత్రి పూట ఇళ్ల తలుపులు బద్దలుకొట్టి, ఎలాంటి చట్టపరమైన ప్రక్రియను పాటించకుండా, కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా జర్నలిస్టులను అరెస్ట్ చేయడం అత్యంత దారుణమని మండిపడ్డారు. ఇది ప్రభుత్వ నిరంకుశ ధోరణికి స్పష్టమైన నిదర్శనమని జగన్ వ్యాఖ్యానించారు. 'జర్నలిస్టులు నేరస్తులు కాదు, ఉగ్రవాదులు అంతకన్నా కాదు. అయినా వారి పట్ల ఇంత కఠినంగా వ్యవహరించడం సరికాదు. ఇలాంటి చర్యల వల్ల వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన మానసిక వేదనకు గురవుతారు. అంతేకాకుండా, మీడియా వర్గాలలో భయాందోళనకర వాతావరణం నెలకొంటుంది' అని ఆవేదనవ్యక్తంచేశారు. ప్రభుత్వ తీరు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా ఉందని విమర్శించారు.

# తప్పు లేనప్పుడు భయమెందుకు?

## విచారణకు పిలిస్తే రావాలి కదా! దాక్కుంటే సరిపోతుందా?

### హైదరాబాద్ సిటి కొత్వాల్ సజ్జన్నార్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** మహిళా ఐఎఎస్ అధికారిపై అసత్య ప్రచారం చేసిన ఎన్‌టివి ఛానల్‌కు చెందిన ఇద్దరు జర్నలిస్టుల అరెస్టుపై సిటీ కొత్వాల్ సజ్జన్నార్ మీడి యాతో మాట్లాడుతూ విలేఖరులు తప్పు చేయనపుడు ఎందుకు భయపడాలని అన్నారు. దీనిపై విచారణ సాగుతోందని ఆయన తెలిపారు. జర్నలి స్టులు పోలీసుల విచారణకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కేసులో నిందితులు ఎక్కడ వున్నా పట్టుకుంటామని, అసత్య కథనం ప్రసారం చే సిన ఎన్‌టివి ఛానల్ సీఈఓ ఎక్కడ వున్నారని, విచారణకు పిలిస్తే రావాలి కదా...? దాక్కుంటే సరిపోతుందా...? అని సజ్జన్నార్ ప్రశ్నించారు. అరె స్టయిన జర్నలిస్టుల్లో ఒకరిని శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నామని, ఆయన విదేశాలకు హడావిడిగా వెళుతుంటే పట్టుకున్నామ ని సజ్జన్నార్ తెలిపారు. ఈ కేసులో త్వరలో అన్ని విషయాలు బయటకు వస్తాయని ఆయన వెల్లడించారు. మహిళా అధికారులపై అసత్య కథనాలు ప్రసారమైతే వారు సమాజంలో ఎలా తలెత్తుకుని పనిచేయగలుగుతారు...? అని ఆయన ప్రశ్నించారు. మహిళా అధికారులను కించపరిచే విధంగా వార్తలు ఎలా రాస్తారు...? ఈ విషయంలో అందరు ఆత్మవిమర్శ చేసుకోవాలని ఆయన తెలిపారు. భవిష్యత్తు అంతా మహిళలదేనని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మహిళా ఐఎఎస్ అధికారితో పాటు సిఎంపైనా అవమానకరంగా వార్తలు వేయడంతో మరో కేసు నమోదయ్యిందని, ఈ రెండు కేసుల విచారణకు సిట్ ఏర్పాటయ్యిందని ఆయన తెలిపారు.

## అగ్రి పేపర్ లీకేజీలో 30 మంది ఎఇఒలపై సస్పెన్షన్ వేటు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ అగ్రికల్చర్ మూడో సంవత్సరం పేపర్ లీకేజీ సంఘటన వ్యవసాయ శాఖను కుదిపేస్తోంది. పేపర్ లీకేజీలో భాగస్వాములైన 34 మంది ఇన్ సర్వీ వ్యవసాయ విస్తరణాధికారులు (ఏఈవో) విషయంలో వ్యవసాయ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవసాయ విస్తరణాధికారుల అడ్మిషన్లు రద్దు చేసింది. అంతేకాకుండా వారిలో 30 విస్తరణాధికారులపై వ్యవసాయ శాఖ సస్పెన్షన్ వేటు వేసింది. మరో నలుగురు ఏఈవోలు పరీక్షలకు హాజరుకాలేదని ఇచ్చిన సమాచారం మేరకు వారిని మినహాయించింది. ఇప్పటికే వ్యవసాయ విశ్వ విద్యాలయ పరిధిలోని జగిత్యాల వ్యవసాయ కళాశాలకు చెందిన డీన్ భారతి నారాయణభట్‌తో పాటు, వరంగల్, జగిత్యాల వ్యవసాయ కళాశాలల్లో పనిచేస్తున్న సత్యనారాయణరెడ్డి, రమేశ్, కార్తీక్‌లను పేపర్ లీకేజీకి ప్రధాన బాధ్యులుగా గుర్తించింది. మూడేళ్ల క్రితం వ్యవసాయశాఖ సిఫారసుతో బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశాలు పొందిన ఇన్‌సర్వీ వ్యవసాయ విస్తరణాధికారులు వ్యవసాయ యూనివర్సిటీ నిర్వహించే పరీక్షల్లో అక్రమాలకు పాల్పడుతున్నట్లు తాజాగా వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.



బుధవారం విజయవాడ(గొల్లపూడి) భోగి మంటల వేడుకల్లో పాల్గొన్న మంత్రి పార్థసారధి

# ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు

**విజయవాడ,జనవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే పవిత్ర పర్వదినం మకర సంక్రాంత్తి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలంటూ "ఎక్స్" సామాజిక మాధ్యంలో సీఎం చంద్రబాబు పోస్టు చేసారు. విశిష్టమైన ఈ సంక్రాంతి పండుగ మీ జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పాడిపంటలతో పల్లె సీమలు మరింత కళకళలాడాలని, ఆధునికతను సంతరించుకున్నప్పటికీ, మన సంప్రదాయాలను మరచిపోకుండా పాటించాలని కోరుకుంటున్నాను. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా రైతన్నలు ఆనందంగా ఉండాలని, కష్టజీవులు శ్రమకు తగిన ఫలితం పొందాలని, అందుకు అనువైన పథకాలతో ప్రభుత్వం మరింత బాధ్యతతో వ్యవహరిస్తుందని హామీ ఇస్తున్నాను. సంక్రాంతి పండుగ ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ మరొక్కమారు అందరికీ శుభాకాంక్షలు.

# స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులు

>> పాటుగా సచివాలయ పరిధిలోని ప్రతీ ప్రభుత్వ సేవ బాధ్యతలను అప్పగించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల సమాచారం.. లబ్దిదారుల విషయంలోనూ సచివాలయాలు పూర్తిగా అందుబాటులో ఉండేలా నిర్ణయం తీసుకున్నారు.

# ముగ్గురు మృతి

>> చిన్నలబ్బుడు గ్రామాలకు చెందిన కిలో మొస్య, సమర్థి మోహన్, బురిడీ నిరంజన్, కిలో గంగ బాబు లు ద్విచక్ర వాహనాల్లో ప్రయాణిస్తూ, బెంజిపూర్ గ్రామ సమీపంలోనికి చేరుకునే సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కిలో మొస్య, బురిడీ నిరంజన్, కిలో గంగ బాబు మృతి చెందగా , సమర్థి మోహన్ అనే యువకుని పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖ కేజీకి తరలించారు. అరకులోయ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందారన్న వార్త మండలంలో విషాదాన్ని నింపింది.

# రైలుపై కూలిపడిన క్రేన్

>> భాగంగా వినియోగిస్తున్న ఒక భారీ క్రేన్ బుధవారం ఉదయం అకస్మాత్తుగా నియంత్రణ కోల్పోయి కింద ఉన్న పట్టాలపై జారిపడింది. దురదృష్టవశాత్తు అదే సమయంలో పట్టాలపై నుంచి ప్రయాణికులతో నిండిన రైలు వెళ్తోంది. ఎత్తు నుంచి పడిన క్రేన్ ధాటికి రైలు బోగీలు తునాతునకలు అయింది. క్రేన్ పడిన వేగానికి రైలు బోగీలు పట్టాలు తప్పడమే కాకుండా కొన్ని బోగీల్లో మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో రైలులో మొత్తం 150 మంది ప్రయాణికులు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. ఒక్కసారిగా జరిగిన ఈ విపత్తుతో రైలులో ఉన్న ప్రయాణికులు భయంతో హాహాకారాలు చేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని బోగీల్లో చిక్కుకున్న వారిని బయటకు తీసి తీవ్రంగా గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రేన్ పడటానికి గల కారణాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. నిర్మాణ సంస్థ నిర్లక్ష్యం ఉందా లేదా సాంకేతిక లోపమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. థాయ్‌లాండ్ చరిత్రలోనే అత్యంత విషాదకరమైన రైలు ప్రమాదాల్లో ఒకటిగా ఇది నిలవగా దేశం మొత్తం మృతుల పట్ల సంతాపం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా మృతుల కుటుంబాల్లో విషాద ఛాయలు అలముకోగా సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి.

## వారం - వర్జ్యం

15-01-2026, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం,ఉత్తరాషాఢ కార్తె
ద్వాదశి రా.8.15
జ్యేష్ఠ తె.5.47
వర్జ్యం : రా.7.16-9.01
దు.ఉ.10.25-11.10,
2) మ.2.55-1.40
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** అవిశ్రాంతంగా శ్రమించడంవలన వత్తిడికి లోనవుతారు. ఆదాయ వ్యయాలపైన దృష్టిని సారిస్తారు.

**వృషభం:** మీ సన్నిహితులు మీ పరిధిలో లేని పనులను చేసి పెట్టమని మొహమాటాలతో ఇరుకునపెడతాయి. వాహనసౌఖ్యం.

**మిథునం:** ఏకపక్షనిర్ణయాలు తొందరపాటు వాగ్దానాలు చోటుచేసుకుంటాయి. కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి.

**కర్కాటకం:** ఇంటాబయటా అనుకూలమైన వాతావరణం ఉంటుంది. కొత్త మిత్రులు పరిచయమవుతారు.శ్రమ అధికం.

**సింహం:** అందరిలోనూ ప్రత్యేక గౌరవం పొందుతారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. చర్చలు ఫలిస్తాయి.

**కన్య :** రాజకీయ కళారంగాలవారికి యోగదాయకంగా ఉంటుంది. ఉద్యోగులు ఇంక్రిమెంట్లు పొందుతారు.

**తుల :** వ్యక్తిగత ఋణాలు మంజూ రవుతాయి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృశ్చికం:** చిన్ననాటి మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. మీ ప్రయత్నాలు అనుకూలంగా సాగుతాయి.

**ధనుస్సు:** వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సోదరవర్గానికి సహాయ సహకారాలు అందిస్తారు.వస్త్రలాభం.

**మకరం:** గృహం వాహనాలు కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. కుటుంబసభ్యుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు.

**కుంభం:** కొత్త విషయాలు గ్రహిస్తారు. మీ మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుని ముందుకు సాగుతారు.

**మీనం:** పెట్టుబడులలో లాభాలు పొందుతారు. ప్రయాణ యత్నాలలో సాంకేతిక లోపాలు చోటుచేసుకుంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

16-01-2026, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం,ఉత్తరాషాఢ కార్తె
త్రయోదశి రా.10.19
మూలపూర్తి
వర్జ్యం : ఉ.6.26-8.12
దు.ఉ.8.55-9.40, 2) మ.12.40-1.25
శుభసమయం: ఉ.5.30-6.30,సా.6.30-7.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం:** ఆర్థిక సర్దుబాట్లను నేర్పుగా చేసుకోగలుగుతారు. జీవిత భాగస్వామితో భేదాభిప్రాయాలు ఏర్పడతాయి.

**మిథునం:** అనతి కాలంలో ప్రారంభించబోయే నూతన కార్యక్రమాలకు గాను మితంగా శ్రమిస్తారు.

**కర్కాటకం:** ఎవరినీ ఏ సహాయం అర్థించకుండా స్వయంగా మీ పనులను మీరే పర్యవేక్షించుకుంటారు.

**సింహం:** ప్రత్యర్థి వ్యూహాలను అమలు పరుస్తారు. వృత్తి, వ్యాపారాల పరంగా చెప్పుకొదగిన ఒడిదుడుకులు వుండవు.

**కన్య :** గతంలో ఒకరికిచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోవడానికి మీరు చేసే కృషి ఫలిస్తుంది.ఉద్యోగాలలో మంచి మార్పులు ఉంటాయి.

**తుల :** దూర ప్రయాణాలను వాయిదా వేయడం మంచిది. సంతతి విషయమై చింతించవలసిన అవసరం ఉండదు.

**వృశ్చికం:** మీ మీద అధికారులకు చాడీలు చెప్పే ఓ వర్గం వలన తొత్కాలికంగా ఇబ్బందులను ఎదుర్కొంటారు.

**ధనుస్సు:** మీకు ఇష్టం లేకపోయినా ప్రయోజనాల పరిరక్షణకు తలవంచాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. స్వల్ప ధనలాభం పొందుతారు.

**మకరం:** ఆదాయవ్యయాలలో సమతుల్యతను సాధించటానికి మీరు చేసే ప్రయత్నాలు కలిసివస్తాయి.

**కుంభం:** చెవి, ముక్కు, గొంతు సంబంధితమైన చిన్నచిన్న ఇబ్బందులు ఏర్పడతాయి. ఋణాలు చేయకండి.

**మీనం:** పరపతి ఉపకరిస్తుంది. మీతో ఏకీ భవించే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'కేర్ అండ్ గ్రోత్' యాప్ అందుబాటులోకి

## పిల్లల కోసం కృత్రిమ మేధతో రూపొందించిన ప్రభుత్వం

**విజయవాడ.జనవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎదిగే పిల్లలకు పరిపూర్ణ ప్రయోజనాన్ని కలిగించే దిశలో కృతిమ మేధోను ఉపయోగించి రూపొందించిన కేర్ అండ్ గ్రోత్ యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. పిల్లల ఎదుగుదల అంటే పౌష్టికాహారం, ఎత్తు, బరువు మాత్రమే కాదు. అంతకు మించిన మేధో సంపత్తి అని వివరించే దిశలో ఈ యాప్ రూపొందింది.6 ఏళ్ల నిండే లోపే 90 శాతం మెదడు ఎదుగుదల పూర్తి అవుతుందన్న శాస్త్రీయ వాస్తవాన్ని ఆధారంగా చేసుకున్నారు. చిన్నారుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ఏఐ సాంకేతికతతో రూపొందించిన "కేర్ అండ్ గ్రో మొబైల్ యాప్ "ను తీర్చిదిద్దారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల శారీరక ఆరోగ్యం పైనే దృష్టి పెడతారు. కానీ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ యాప్‌తో పిల్లల మెదడు పని తీరు, సామాజిక ప్రవర్తన, భాషా నైపుణ్యాలు, గ్రహణ శక్తి లాంటి కీలక అంశాలను పరీక్షిస్తారు. 06 ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా స్వర్ణ నారావారిపల్లెలో పైలట్ ప్రాజెక్టుగా దీన్ని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రారంభించారు. ప్రస్తుతం 8 అంగన్‌వాడీ కేంద్రాల్లోని 271 మంది పిల్లల పై జరిపిన పరీక్షల్లో సానుకూల ఫలితాలు వచ్చాయి. స్క్రీనింగ్ తర్వాత 4 శాతం పిల్లల్లో తీవ్రమైన ఎదుగుదల లోపాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వాటిని సరైన సమయంలో గుర్తించకపోతే వారు భవిష్యత్తులో వెనుకబడిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకే గ్రామంలో పుట్టిన 2 పిల్లల్లో ఒకరు భవిష్యత్తులో ఇంజినీర్ అవుతున్నారు. మరొకరు వాచ్‌మన్‌గా మిగిలిపోతున్నారు. ఈ తేడాకు ప్రధాన కారణం బాల్యంలో మెదడుకు సరైన శిక్షణ లేకపోవడమే. ఆ తేడాను పూడ్చడమే మా లక్ష్యం. ఇప్పటికే కుప్పం నియోజకవర్గంలో 23 వేలమంది తల్లులు, నారావారిపల్లెలో 271 మందికి పైగా ఈ యాప్‌ను వినియోగిస్తున్నారని కేర్ అండ్ గ్రో వ్యవస్థాపకురాలు డాక్టర్ మేఘన తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా తల్లులు 813 రకాల కృత్యాలను ఇంట్లోనే పూర్తి చేయగా, 2వ సారి నిర్వహించిన స్క్రీనింగ్‌లో 60 శాతం పిల్లల్లో గణనీయమైన అభివృద్ధి కనిపించిందని డాక్టర్ మేఘన వివరించారు. భాషా నైపుణ్యాలు 30.6 శాతం,గ్రహణ శక్తి 42.6 శాతం, శారీరక చలనం 24.7 శాతం సామాజిక భావోద్వేగాలు 42.2 శాతం ఉన్నట్లు గుర్తించారు. యాప్‌లో సూచించిన కృత్యాలను (ప్రాబ్లమ్ సాల్వింగ్, మోటార్ స్కిల్స్) తల్లులు ఇంట్లోనే దగ్గర ఉండి పిల్లల చేయించాలి. పిల్లలు ఆ పనులు చేస్తున్నప్పుడు వీడియో తీయాలి. దాన్ని యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. నిపుణులు వాటిని పరిశీలిస్తారు. పిల్లల ప్రగతిని ట్రాక్ చేస్తారు. 6 నెలలకు ఒకసారి పిల్లలను పరీక్షిస్తారు. పిల్లల్లో వచ్చిన మార్పును గమనిస్తారు. ఉదాహరణకు ఒక పిల్లాడు సరిగ్గా మాట్లాడలేకపోతే, అతనికి స్పీచ్ థెరపీ లాంటి చిన్న చిన్న వ్యాయామాలు చేయిస్తారు. ఆ వీడియోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. అందుకే ఈ విధానంలో తల్లుల పాత్ర ఎంతో కీలకమైనది. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఏఐ ఆధారిత స్క్రీనింగ్ ద్వారా 20 నిమిషాల పాటు తెలుగులోనే సులభమైన ప్రశ్నలు వేసి, వారి మెదడు వికాసాన్ని అంచనా వేస్తారు. పరీక్ష తర్వాత గ్రీన్ కలర్ వస్తే పిల్లల ఎదుగుదల బాగున్నట్లు, రెడ్ కలర్ వస్తే వెనకబడి ఉన్నట్లు గుర్తిస్తారు. అందరికీ ఒకే రకమైన పాఠాలు కాకుండా, వెనకబడిన పిల్లలకు ప్రత్యేకమైన కస్టమైజ్డ్ బ్రెయిన్ డెవలప్‌మెంట్ ప్లాన్స్ ఇస్తారు. వీడియో కృత్యాలను అందించనున్నారు.

# ప్రైవేటు బస్సులపై రవాణా శాఖ కొరడా

## - 678 బస్సులపై కేసులు, రూ.36.86 లక్షల జరిమానా

**విజయవాడ.జనవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి టికెట్ చార్జీల రూపంలో రూ.వేలాది వసూలు చేసిన ప్రైవేటు ట్రావెల్స్ పై రవాణా శాఖ కొరడా ఝుళిపించింది. పొరుగు రాష్ట్రాల నుంచి కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు వచ్చే ప్రయాణికుల రద్దీని గమనించి.. ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా చార్జీలను పెంచేశాయి. ఇవి.. సాధారణ రోజుల్లో విమాన చార్జీలకు దాదాపు సమానంగా ఉన్నాయంటూ రవాణా శాఖ అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యం లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఆర్టీఏ అధికారులతో రవాణా శాఖ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా సమావేశమై, ప్రైవేటు ట్రావెల్స్ అదనపు బాదుడుపై చర్యలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల పాటు తనిఖీలు చేపట్టిన ఎంవీఐలు.. అదనపు చార్జీలకు సంబంధించి 209 బస్సులపై కేసులు నమోదు చేసి, రూ.21.04 లక్షల జరిమానా విధించారు. మరోవైపు పన్ను, పర్మిట్ తదితర నిబంధనల ఉల్లంఘనపై 678 బస్సులపై కేసులు పెట్టి, రూ.36.86 లక్షల జరిమానా వసూలు చేశారు.అదనపు చార్జీలపై పశ్చిమగోదావరి జిల్లాలో అత్యధికంగా 54 కేసులు నమోదు చేసి, రూ.5.40 లక్షల ఫైన్ విధించినట్లు కమిషనర్ ఎం.కే.సిన్హా తెలిపారు. కోనసీమ జిల్లాలో 39 కేసుల్లో రూ.3.90 లక్షలు, చిత్తూరులో 30 కేసుల్లో రూ.3 లక్షలు జరిమానా వసూలు చేసినట్టు చెప్పారు. ఇతర ఉల్లంఘనలపై అత్యధికంగా నెల్లూరు జిల్లాలో 61 కేసులు పెట్టి, రూ.9.76 లక్షల ఫైన్ వేశామని, ఎన్టీఆర్ జిల్లాలో 92 కేసులు, పల్నాడులో 39 కేసులు నమోదు చేసి జరిమానా విధించినట్లు వెల్లడించారు. ప్రభుత్వం గరిష్ఠంగా అనుమతించిన మేరకు 50 శాతం అదనంగా చార్జీలు తీసుకున్న బస్సులు మినహా.. అంతకు మించి వసూలు చేసిన వాటిపై చర్యలు తీసుకున్నట్లు వివరించారు. తిరుగు ప్రయాణంలో కూడా ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పండగలైనా, సాధారణ రోజులైనా నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. ఉల్లంఘించే ట్రావెల్స్ వివరాలను ఆధారాలతో సహా 9281607001 నెంబర్‌కు తెలియ జేయాలని సిన్హా సూచించారు.

# వైద్యరంగంలో పిపిపి విధానంపై రాష్ట్రానికి కేంద్రం మరో లేఖ..

### వైద్య సేవల డిమాండ్, లభ్యతల మధ్య తేడాను పిపిపి ద్వారా పూరించండి

### అయిదు రకాల సేవల్ని విస్తరించడానికి సూచనలు

### క్యాన్సర్ నిర్ధారణ చేసే డేకేర్ సెంటర్లు ఆంధ్రప్రదేశ్‌కు 14 మంజూరు

**విజయవాడ,జనవరి14,ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్య, ఆరోగ్య సేవల్ని ప్రజలకు మరింత విస్తృత స్థాయిలో అందించడానికి పిపిపి విధానాన్ని అవలంబించాలని కేంద్ర ఆరోగ్య శాఖ రాష్ట్రానికి సూచించింది. ఈ మేరకు పిపిపి మోడల్‌ను అనుసరించడంపై వివరణాత్మకమైన లేఖను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్‌కు కేంద్ర ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శి విజయ్ నెహ్రా ఈనెల 12న లేఖ రాశారు. లేఖతో పాటు వివిధ సేవలను గరిష్ట స్థాయిలో పిపిపి ద్వారా అందించడానికి 27 పేజీలతో కూడిన మార్గదర్శకాలను వివరించారు. ఈ లేఖాంశాలను బుధవారం ఏపీ వైద్య ఆరోగ్యశాఖ వెల్లడించింది. వైద్య విద్యను విస్తరించడానికి పిపిపి అత్యంత అనుకూల సాధనమని కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి జె.పి.నడ్డా రాష్ట్రానికి ఇటీవల రాసిన లేఖను ప్రస్తావించారు. దానికి అనుబంధంగా రెండవ లేఖను రాస్తున్నట్లు కేంద్ర అధికారి నెహ్రా తెలిపారు. కేంద్రం సూచనలు: వైద్య సేవల డిమాండ్, లభ్యతల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూరించడానికి 5 అంశాలకు సంబంధించి పిపిపి విధానాన్ని అమలు చేయడంపై కేంద్ర ఆరోగ్య శాఖ పలు అంశాలకు సంబంధించి సూచనలు చేసింది. న్యూక్లియర్ మెడిసిన్, సంచార వైద్య శాలలు, దంత వైద్య శాలలు, రేడియాలజీ సేవలు మరియు క్యాన్సర్ డే కేర్ సెంటర్లను విస్తరించడానికి పిపిపి విధానాన్ని అవలంబించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచించింది. ఎక్విప్, ఆపరేట్, మెయింటైన్ , ఆపరేట్ అండ్ మెయింటైన్ మార్గాల ద్వారా పిపిపి విధానంలో సేవల లభ్యతను పెంచాలని కేంద్రం సూచించింది. 5 నుండి 10 సంవత్సరాల వరకు ప్రైవేట్ భాగస్వామి ఆయా సేవలందించడానికి అనుసరించాల్సిన చెల్లింపు విధానంపై కూడా కేంద్రం మార్గదర్శకాలను సూచించింది. క్యాన్సర్, కార్డియో వాస్కులర్ , నరాల వ్యాధులకు ఉత్తమమైన సేవల్ని న్యూక్లియర్ మెడిసిన్ ద్వారా రోగులకు అందించవచ్చుని, ఈ సేవల లభ్యత ప్రస్తుత అవసరాల మేరకు, ముఖ్యంగా మధ్య, చిన్న స్థాయి నగరాల్లో బాగా తక్కువగా ఉన్నాయని, పిపిపి విధానంలో ఈ సేవల్ని విస్తరించడానికి తగు చర్యల్ని చేపట్టాలని కేంద్రం సూచించింది. క్యాన్సర్ వ్యాధి అతి శీఘ్రంగా విస్తరిస్తున్నందున సత్వరమే ఈ దిశగా చర్యల్ని చేపట్టాలని కేంద్ర ఆరోగ్య శాఖ రాష్ట్రానికి సూచించింది. పెట్‌సి.టి, స్పెక్ట్ ఇమేజింగ్, రేడియో థెరపీ సేవల్ని గ్రామాణ మరియు సెమీఅర్బన్ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాల్సిన అవసరముందని కేంద్రం స్పష్టం చేసింది. 60 శాతం నుండి 90 శాతం వరకు వివిధ వయస్కులు దంత సమస్యలతో బాధపడుతున్నా అవసరాల మేరకు వైద్య సేవలు లభించడంలేదని కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో (సీహెచ్‌సీ) దంత వైద్య పరికరాలు, వైద్యుల లభ్యత తగు స్థాయిలో లేవని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పీహెచ్‌సీ) పిపిపి ద్వారా దంత వైద్య సేవల్ని పటిష్టం చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ కోరింది. వ్యాధి నిర్ధారణలో ఎంతగానో ఉపకరించే ఎక్స్ రే, సి.టి, ఎంఆర్ఐ యంత్రాల లభ్యతను విస్తృతం చేయాలని, అందుకు పిపిపి విధానం ఉపయోగ పడుతుందని కేంద్రం తెలిపింది. క్యాన్సర్ మహమ్మారిపై యుద్ధంలో భాగంగా ముందస్తు స్క్రీనింగ్ , వ్యాధి నిర్ధారణ కోసం క్యాన్సర్ డేకేర్ సెంటర్ల ఏర్పాటుకు కూడా పిపిపి అనువైన విధానమని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. 2027 - 28 లోగా దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నదే కేంద్రం లక్ష్యమని, ఈ దిశగా 2025- 26 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ కు 14 సెంటర్ల మంజూరు చేశామని కేంద్ర ఆరోగ్య శాఖ లేఖలో పేర్కొంది. ఈ లేఖ వివరాలను కార్యదర్శి శ్రీ సౌరభ్ గౌర్ వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకొచ్చారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటి దందాలపై అధిష్ఠానం సీరియస్

## - ప్రధాన అనుచరుడు గంగారామ్‌పై పలు కేసులు నమోదు - గన్‌మెన్ షేక్షావలి సస్పెన్షన్

**అనంతపురం, జనవరి 14 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో వరుసగా వెలుగు చూస్తున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దందాలపై పార్టీ అధిష్టానం సీరియస్ అయినట్లు తెలుస్తోంది. దీంతో పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సన్నిహితుడు గంగారాంపై మూడు కేసులు ప్రధాననింధితుడిగా చేర్చి దిద్దుబాటు చర్యలను చేపట్టింది. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో ఇటీవల లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ స్వప్న కుటుంబీకులకు చెందిన స్థలాన్ని గుర్తు తెలియని వ్యక్తులు కంచె ఏర్పాటు చేశారు. దీనిపై ఆమె ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. స్థలాన్ని కంచెవేసిన వారితో ఆమె మాట్లాడినా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అతనిసన్నిహితుడు గంగారామ్ పేర్లను చెప్పారని ఆమె మీడియాతో పేర్కొన్నారు. అదే విధంగా మూడు రోజుల క్రితం నగర సమీపంలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్న ఫక్రుద్దీన్ వద్దకు ఎమ్మెల్యే అనుచరులతోపాటు ఎమ్మెల్యే గన్‌మెన్ షేక్షావలి వెళ్లి గొడవ చేశారు. ఈ సందర్భంలో అక్కడకు వెళ్లిన వారు ఎమ్మెల్యే అనుచరుడు గంగారామ్‌తో ఫోన్‌లో మాట్లాడించగా అతను దుర్భాషలాడటమే కాకుండా 20 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారని, ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ఫక్రుద్దీన్ ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన ఎస్పీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గన్‌మెన్ షేక్షావలిని సస్పెన్షన్ చేయడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అదే విధంగా నగరంలోని డి మార్ట్ ఎదురుగా మద్యం షాపును నిర్వహిస్తున్న నంబూరి వెంకటరమణ షాపుపై గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ చల్లి మద్యం దుకాణాన్ని కాల్చి వేసే ప్రయత్నం చేశారు. సిసి కెమెరాల రికార్డులను పరిశీలించి షాపు దహనానికి ప్రయత్నించిన ఎమ్మెల్యే అనుచరుడు మోహన్‌గా గుర్తించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన బాధితుడు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తనకు రూ.20 లక్షలు ఇవ్వాలని లేదంటే మద్యం షాపులో భాగం ఇవ్వాలని బెదిరించారని మీడియా వద్ద వాపోయారు. ఈ మూడు ఘటనల్లో బాధితులంతా టిడిపికి చెందిన కావడంతో బాధితులంతా పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు మీడియాలో కూడా వైరల్‌గా మారడంతో సిఎంఓ కార్యాలయం తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది. దీంతో మూడు ఘటనల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సన్నిహితుడు గంగారామ్ ప్రమేయం ఉండటంతో సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాలతోపాటు బాధితుల ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే సన్నిహితుడు గంగారామ్‌పై నగరంలోని పోలీస్‌స్టేషన్‌లో పలు సెక్షన్లు నమోదు చేసి కేసులను నమోదు చేశారు.

ఏది ఏమైనా గతంలో ఎన్నడు లేని రీతిలో నగరంలో భూ కబ్జాలు, దందాలు పెరిగిపోయాయయని,

కూటమి పాలనలో పెరిగిపోయాయయని విమర్శలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అత్యంత సన్నిహితుడు గంగారామ్‌పై కేసులు నమోదు కావడం చర్చనీయాంశంగా మారింది.

ఆయా అంశాలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రమేయం ఉందా లేదా అన్నది పోలీసుల దర్యాప్తులో తేలనుంది.

# ప్రముఖ కవయిత్రి శ్రీమతి ఇందిరా ధన్‌రాజ్ గిర్ ఆత్మకు శాంతి చేకూరాలి

## - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,జనవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత కవి గుంటూరు శేషేంద్ర శర్మ సతీ మణి, ప్రముఖ కవయిత్రి ఇందిరా ధనరాజ్ గిర్ మృతిపట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర సంతాపం "ఎక్స్" వేదికగా వ్యక్తం చేసారు. దిగ్గజ సాహితీవేత్త తుదిశ్వాస విడిచారని తెలిసి చింతిస్తున్నాను. హిందీ, ఉర్దూ, ఆంగ్ల భాషల్లో పాండిత్యం సంపాదించిన ఇందిరా చేసిన సాహితీ సేవ విలువైనదన్నారు.. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో హిందీ అకాడెమీకి మొదటి అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తించారు. మన దేశం నుంచి నోబెల్ కు నామినేట్ అయిన తొలి కవయిత్రిగా గుర్తింపు పొందారు. శ్రీ గుంటూరు శేషేంద్ర శర్మ గారి సతీమణిగా ఆయన సాహితీ యాత్రలో ఇందిరాపాత్ర చిరస్మరణీయమైనది. శేషేంద్ర రాసిన వేలాది ఉత్తరాలతో ప్రత్యేక గ్యాలరీ నిర్వహించారు. ఇందిరా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

# ఎపి సెట్ రాత పరీక్షల తేదీలు విడుదల

**విజయవాడ.జనవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సెట్ రాత పరీక్షల తేదీలు విడుదలయ్యాయి. షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్షలు మార్చి 28, 29 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో ఆంధ్రా యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ మేరకు సెట్ పరీక్షల షెడ్యూల్‌ను ఆంధ్ర యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ ప్రకటించారు.

సెట్ పరీక్షకు అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 9, 2026వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ ఫీజు కింద జనరల్ అభ్యర్థులు రూ.1600, బీసీ, ఈడబ్ల్యూఎస్ రూ.1300, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ ఇతరులు రూ.900 చెల్లించవల్సి ఉంటుంది. హాల్ టికెట్లను మార్చి 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇతర వివరాలు అధికారిక వెబ్‌సైట్ నుంచి పూర్తి సమాచారం పొందవచ్చు. నేటితో ముగుస్తున్న సీయూఈటీ పీజీ 2026 దరఖాస్తు గడువు దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ యూనివర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే సీయూఈటీ పీజీ - 2026 ఆన్‌లైన్ దరఖాస్తు గడువు బుధవారం (జనవరి 14)తో ముగియనుంది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ లింక్ ద్వారా జనవరి 14వ తేదీ ముగింపు సమయంలోపు దరఖాస్తు చేసుకోవాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (విగిఠి) ఓ ప్రకటనలో తెలిపింది. మొత్తం 157 సబ్జెక్టుల్లో ఈ పరీక్షను రెండు పేపర్లకు నిర్వహిస్తారు. ఒక్కో పేపర్‌కు 90 నిమిషాల వ్యవధి ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలు, కాలేజీల్లో లెక్చరర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకాలకు నిర్వహించే రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష ఏపీ సెట్ 2025 నోటిఫికేషన్ తాజాగా విడుదలైంది. ఈ పరీక్షలకు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతుంది.

# భోగిమంటల్లో లేబర్ కోడ్ పత్రాలు

**విజయవాడ, జనవరి 14: ప్రభాతవార్త, ప్రతినిధి:** కార్మికులకు నష్టం చేకూర్చేలా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌ను తక్షణం రద్దు చేయాలంటూ సిపిఎం రాష్ట్ర కమిటీ.ఆ పార్టీ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘాలు పిలుపు మేరకు నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నారు. కార్మికులకు నష్టం చేకూర్చే కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ ప్రతులను భోగి మంటల్లో దగ్ధం చేస్తూ నిరసనలు వ్యక్తం చేసారు. పీపీపీ పద్ధతిపై మెడికల్ కళాశాలల ఏర్పాటు ఉత్తర్వులు దగ్ధం చేసిన వైసీపీ శ్రేణులు పీపీపీ పద్ధతిన మెడికల్ కళాశాలల ఏర్పాటు ఉత్తర్వులను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా,నియోజకవర్గ కేంద్రాలో వైసీపీ శ్రేణులు దగ్ధం చేసాయి. మాజీ మంత్రులు అంబటి రాంబాబు. ఆర్కే రోజా, పేర్ని నాని,కాకాణి గోవర్ధన్‌తో సహ పలువురు తమ.తమ జిల్లాలు,నియోజకవర్గ కేంద్రాల్లో భోగిమంటల్లో పీపీపీ పద్ధతిలో వైద్యకళాశాలల నిర్మాణ ఉత్తర్వులు దగ్ధం చేసారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు వైద్యవ్యవస్థను పేదలకు కూటమి ప్రభుత్వం దూరం చేస్తుందని ఆరోపించారు.

పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం పెదఅమిరంలో ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు నివాసం వద్ద భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప సభాపతి భోగి మంటలు వెలిగించారు. ఏలూరూ సమీపంలోని దుగ్గిరాలలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎమ్మెల్యే. ఆపై భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. విశాఖపట్నంలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో మహా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భోగి మంటలు వేశారు. ఈ వేడుకల్లో పెద్దఎత్తున స్థానికులు పాల్గొన్నారు. ఈనెల 9 నుంచి 16 వరకు కాలేజీ గ్రౌండ్స్‌లో మహా సంక్రాంతి సంబరాలు జరుగనున్నాయి. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా సెట్టింగ్స్, సాంప్రదాయ బద్ధమైన నృత్యాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

# తిరుమల సమాచారం

## తిరుమల 'భోగి' వేడుకల్లో భక్తులు



**తిరుమల,జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో బుధవారం వేకువజామున మూడుగంటలకు భోగి పండుగను ఆలయ అధికారులు, భక్తులు కలసి జరుపుకున్నారు. పెద్దసంఖ్యలో ఆలయం ముందు కలపచెక్కలను వేసి మంటపెట్టి "భోగి,భోగి గోవిందా గోవింద" నామస్మరణలతో భక్తులు చేసిన నినాదాలు తిరుమలకొండను మార్మోగించాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో భోగి సంబరాలు ఆలయ అధికారులతో కలసి చేసుకోవడం ఆనందం వ్యక్తం చేశారు. భోగి మంటలు అనంతరం శ్రీవారి ఆలయ తలుపులు తెరచి స్వామివారికి ధనుర్మాస ప్రత్యేక కైంకర్యాలు జరిపించారు. సాంప్రదాయమైన భోగిపండుగను టిటిడి ఆలయ అధికారులు డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఉద్యోగులు పాల్గొన్నారు.ప్రతి ఒక్కరికీ శ్రీవారి ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు.

## ఎస్వీవిద్యాదానట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ట్రస్టులలో ఎస్వీవిద్యాదానట్రస్ట్‌కు దాత 10లక్షలు రూపాయలు డిడిని విరాళంగా అందించారు. బుధవారం ఉదయం చెన్నైకు చెందిన ధర లాజిస్టిక్స్ సంస్థ ప్రతినిధులు తిరుమలలో టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ విరాళాల డిడిని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి అందజేశారు.

## తిరుమలేశునికి సుప్రభాతసేవ పునఃప్రారంభం

**తిరుమల,జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం వేకువజామున సుప్రభాతసేవ పున:ప్రారంభమైంది. ధనుర్మాసఘడియలు పూర్తికావడంతో గురువారం వేకువజామున నుండి తిరిగి శ్రీవారి ఆలయంలో ఆలయ అర్చకులు, వేదపండితులు "కౌసల్యా సుప్రజారామా పూర్వాసంధ్యాప్రవర్తితే"అనే నామంవినిపించి స్వామివారిని మేల్కొలిపారు. ఏడుకొండలస్వామికి వైఖానస ఆగమోక్తంగా ప్రతిరోజూ తెల్లవారుజామున 2.30గంటలకు నిద్రనుండి సుప్రభాతసేవతోనే మేల్కొలుపుతారు. 15వతేదీ కనుమ పర్వదినం ఆరంభాన ఏడుకొండలస్వామికి "కౌసల్యా సుప్రజారామా పూర్వాసంధ్యాప్రవర్తితే"అనే కీర్తన వినిపించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 16వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభంతో వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ రద్దయి ఆ స్థానంలో గోదాదేవి తిరుప్పావై పాశురాలు పారాయణం జరుగుతుంది. జనవరి 14వ తేదీతో ధనుర్మాసం ముగిస్తే యధాప్రకారం ఏడాదంతా సుప్రభాతసేవతోనే స్వామివారిని మేల్కొలుపుతారు. ఈ సేవను గృహస్థభక్తులను అనుమతినిస్తారు. శుక్రవారం నుండి గృహస్థభక్తుల నడుమ ఆర్జితసేవ పునరుద్దరిస్తారు.ప్రతిరోజూ తిరుమలలో సుప్రభాతసేవలో 200మందివరకు భక్తులు పాల్గొంటారు.

## రేపు పార్వేట ఉత్సవం అడవిలో వేటాడనున్న వెంకన్న

**తిరుమల,జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి పండుగ మరుసటిరోజు కనుమపండుగనాడు సాంప్రదాయాలను పాటిస్తూ దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి అడవిలో వేటాడటం ఆనవాయితీ. శుక్రవారం మధ్యాహ్నం నిత్యకైంకర్యాలు ముగించుకున్న తరువాత శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారు. శ్రీకృష్ణస్వామి వేర్వేరు పల్లకీలపై ఛత్రచామర మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా పార్వేటమండపం వెళ్లనున్నారు. అక్కడ ఆలయ అర్చకులు, అధికారులు స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆస్థానం నిర్వహిస్తారు.వైకుంఠం నుండి భూలోకానికి వచ్చిన శ్రీనివాసుడుకనుమపండుగ రోజు వేటాడటం పరిపాటి.

ఈ సాంప్రదాయాన్ని టిటిడి అధికారులు పార్వేటమండపం వద్ద అటవీప్రాంతంలో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన అడవిజంతువుల ప్రతిమలను ఈటెలతో వేటాడినట్లు అర్చకులు మూడుసార్లు ముందుకు వెళ్లి వెనక్కువచ్చి బాణాలు వేయడం జరుగుతుంది. అనంతరం అక్కడ నుండి సాయంత్రం ఉత్సవమూర్తులు ఆలయంలోనికి చేరుకుంటారు.

## భోగిపండుగన శ్రీవారి దర్శనం సకల శుభకరం

### తిరుమలలో ప్రముఖులు

**తిరుమల,జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** దైవనామస్మరణ,భక్తి భావంతోనే భక్తులకు మంచి జరుగుతుందని .భోగిపండుగ రోజు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం సకలం శుభాలు కలుగుతాయని పలువురు ప్రముఖులు విశ్వాసం వెలిబుచ్చారు. బుధవారం ఉదయం సినీనటుడు ప్రభుదేవ, తెలంగాణ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, ఎపిసిఎం కార్యదర్శి చంద్రమౌళి, చెస్‌క్రీడాకారిణి హారిక, సినీదర్శకుడు బాబి వేర్వేరుగా మహద్వారం నుండి ఆలయంలోనికి చేరుకున్నారు. అనంతరం మూలవిరాట్టును దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


**స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా**
భారత ప్రభుత్వం
క్రీడా విభాగం
(యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ అధీనంలోని ఒక స్వతంత్ర సంస్థ)
SAI

రూమ్ నం.210, SAI-హెడ్ ఆఫీస్ బిల్డింగ్, SAI-హెడ్ క్వార్టర్, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం కాంప్లెక్స్ (ఈస్ట్ గేట్ నం.10) లోధి రోడ్, న్యూఢిల్లీ-110003

ఫైల్ నం.: 01-04001(02)/12/2023-HO-పర్సనల్ డివిజన్

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సీనియర్ లీడ్ (స్పోర్ట్స్ సైన్స్) నియామకానికి కాంట్రాక్ట్ ప్రాతిపదికపై దరఖాస్తులు ఆహ్వానిస్తోంది

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (SAI) యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ అధీనంలోని ఒక స్వతంత్ర సంస్థ, సీనియర్ లీడ్ (స్పోర్ట్స్ సైన్స్) యొక్క 01 ఉద్యోగాల నియామకానికి అర్హులైన, విద్యార్హత మరియు ప్రేరణగల భారతీయ పౌరుల నుండి 04 సంవత్సరాల గరిష్ట కాలానికి కాంట్రాక్ట్ ప్రాతిపదికపై దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఉద్యోగం యొక్క వివరాలు మరియు ఇతర వివరాలు SAI వెబ్‌సైట్ http://sportsauthorityofindia.nic.in పై అందుబాటులో ఉన్నాయి. దరఖాస్తు చేయడానికి షెడ్యూల్ ఈ క్రింద ఇవ్వబడింది.

i. దరఖాస్తు ఫారం దాఖలు యొక్క తేది : 02.01.2026 (ఉ.10.00 గం.)
ii. దరఖాస్తు ఫారం దాఖలుకు చివరి తేది : 01.02.2026 (సా.05.00 గం.)

(డిప్యూటీ డైరెక్టర్)
(మానవ వనరుల డివిజన్-II)
CBC 47103/12/0016/2526 (SAI హెడ్ ఆఫీస్)



**నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీ**
(విద్యా మంత్రిత్వ శాఖ అధీనం క్రింద స్వతంత్ర సంస్థ
(శిక్షా మంత్రాలయ) భారత ప్రభుత్వం)
ప్లాట్ నం.FA7, జోన్ P1, GT కర్నాల్ రోడ్, ఢిల్లీ-110036, ఇండియా
టెలి: +9111-33861000, 1001 / వెబ్‌సైట్: www.nitdelhi.ac.in

F.No: NITD/01/Admn/629/2025-26 తేది: 14.01.2026

ప్రకటన నం.: 01 / 2026
ఫెకల్టీ స్థానాల యొక్క నియామకం

NIT ఢిల్లీ యొక్క వివిధ విభాగాలలో వేర్వేరు పే లెవెల్స్ వద్ద ఫెకల్టీ స్థానాల నియామకానికి భారతీయ జాతీయుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి. భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్‌లు వర్తింపబడతాయి.
అర్హతా ప్రమాణం, విభాగాల వారీ ఖాళీలు, పే లెవెల్స్ సంబంధిత సవివర సమాచారం మరియు ఇతర సంబంధిత సూచనలు సంస్థ యొక్క అధికారయుత వెబ్‌సైట్: www.nitdelhi.ac.in పై అందుబాటులో ఉన్నాయి.

- ఆన్‌లైన్ దరఖాస్తు పోర్టల్ 14.01.2026 నుండి 04.02.2026 వరకు తెరచి ఉంచబడుతుంది.
- సక్రమంగా నింపబడిన హార్డ్ కాపీ మరియు సంతకం పెట్టబడిన దరఖాస్తు ఫారం, అవసరమైన అన్ని స్వయం ధృవీకరణ సపోర్టింగ్ డాక్యుమెంట్స్‌తో సహా 12.02.2026న (సా.5.00 గం. వరకు) లేదా ముందు ఇనిస్టిట్యూట్‌కు చేరవలెను.

CBC 21275/12/0009/2526 సం/- రిజిస్ట్రార్, NIT ఢిల్లీ

వార్త

మిమ్మల్ని కిందికి లాగుతున్నప్పుడు వినయంగా ఉండటం గొప్ప కాదు. కాని మిమ్మల్ని ఆకాశానికి ఎత్తుతున్నప్పుడు వినయంగా ఉండటమే గొప్ప.

-సెయింట్ బెర్నార్డ్

# ప్రాణాంతక 'పందెం'!


తెలుగు రాష్ట్రాలలో కోడిపందేల జోరుతో భోగి పండుగ మొదలైంది. ఎన్ని ఆంక్షలున్నాముందుగానే పందెం బరులు తెలుగునాట దాదాపుఅన్ని గ్రామాల్లోనూ సాక్షాత్కరించాయి. భారతీయసంస్కృతీ సాంప్రదాయాలకు నెలవుగా ఉండే ఆయారాష్ట్రాలలో సరదా సరదా సంప్రదాయం. కోడి పందేలను వదిలేది లేదని నిర్వాహకులు ఔత్సాహికులు, ఈ పందేల్లో ఎన్నో కోట్లు జూదం, వంటి ఎన్నో ఆటల్లో జూదరుల చేతుల్లో కోట్లు చేతులు మారతాయి కనుక అలాంటివి మానేయాలని కోర్టులు, కోడిపందాలకు అడ్డంనిలుస్తూ పోలీసు యంత్రాంగం, ఏదో సరదాకే కదా! అనుకుంటూ రాజకీయ నేతలూ, సంక్రాంతి సంబరాలను జరిపేసుకున్నారు. కోడి పందేలు ఒకప్పుడు పల్నాడు విద్వేషాలకు కారణమవడం తోవాటిని మరోసారి అమల్లోకి తీసుకురాకూడదని వాంఛించే వారూ ఉన్నారు. ఎవరేమన్నా, ఎవరేమనుకున్నా సంక్రాంతికి కోడి పందేలు జరిగిపోవడం తెలుగునాట విశేషం. కృష్ణా గోదావరి జిల్లాలో విస్తృతమైన స్థాయిలో కోట్లాది రూపాయల పందేల రూపంలో చేతులు మారుతుండడమే కాదు. ఓడిన కోడి మీద పందెం కాసిన వాళ్లు డబ్బులు పోగొట్టుకుంటారు. అక్కడికక్కడ సెటిల్‌మెంట్ జరిగిపోవాల్సిందే. కోస్తా జిల్లాల్లో ప్రధాన గ్రామాలకే ఒకప్పుడు పరిమితమైన కోడి పందేలు పట్నాలకు సమీపంలో ఉండే శివారు ప్రాంతాల్లో కూడా వాటి సందడి కనపడుతోంది. ఆ ప్రాంతం వారికి కోడి పందేలు చూడక పోతే సంక్రాంతి పండుగ జరుపుకున్నట్లే కాదు. పదోపరకో కాదు. ఏటా ఆయా ప్రాంతాల్లో 500 నుంచి 600 కోట్ల వరకు పందేల గెలుపోటముల్లో విజేతలెవరో పరాజితులెవరో 'బరు'ల్లో తేల్చేసుకుంటారు. ఇక్కడ ప్రాణాలుపోతే పోయేవి కోళ్లే. మనుషులకేం కాదు. కనుక ఇక్కడ ప్రాణాపాయం కోళ్లకే. ఇచ్చిపుచ్చుకోడాల్లో కూడా మనుషులమధ్య ఎలాంటి సమస్యా తలెత్తదు. ఓడినా గెలిచినా డబ్బులు నిర్వివాదంగా ఇచ్చేందుకు ఇష్టపడతారు. పందెం కోళ్ల క్రీడ అలాంటిది. అయితే ఈపందెం బరుల చుట్టూ గుండాట, బ్రాకెట్, పేకాట, కేసినోలు వంటి ఆటల దగ్గరే అసలు తగాదాలు తలెత్తే అవకాశం ఉంటుంది. జూద నిరోధక చట్టం కింద వాటిపైకూడా నిషేధాజ్ఞలున్నాయి. పోలీసుల నిఘా ఎంతున్నా ఎవరి పనివారిది. ఏదో మచ్చుకు కొన్ని కేసులుండడం రివాజే. అలా సంక్రాంతి బరులో కోళ్ల విలవిలలాడడంలోనూ జనం ఉత్సాహపడతారు. పందెం కోళ్ల పరువునిలబెట్టకపోతే ఆ కోడిపుంజు మీద బెట్టింగ్‌లు కాసిన వారి జీవితాలు తారుమారవుతాయి. పెద్దపెద్ద బరుల్లేని చోట కొబ్బరి తోటల మధ్య వాటిని ఏర్పాటు చేస్తారు. ఆంధ్రాలో కోడి పందేలకు క్రేజే వేరు. ఒకప్పటి కోళ్లపందేల తీరేవేరు. అదొక పండుగ సంబరం. ఇప్పుడైతే దాని విధివిధానాలు, పందేల జోరు, పందేలు, పై పందేలు కోసు పందేలు పూర్తి ఆధునికత సంతరించుకుంది. ఆధునికత చోటు చేసు కున్న బరుల్లో పందాల తీరును పరిశీలిస్తే కొత్త తరహా పందేలు జరుగుతున్నాయి. తాళ్లరేవు మండలం గోపులంక గ్రామంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల పాటు 63పందేలు ఏర్పాటు చేసి ఎక్కువ పందేల్లో గెలిస్తే ఇన్నోవా కారు. అలాగే కోరిపల్లి బరిలో పది జోడీల పందెంలో విజేతకు బుల్లెట్ కానుక ఇచ్చేందుకు ఏర్పాట్లు జరిగాయి. ఇలాంటి విశేషాలెన్నో. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాల్లో కోడిపందేల జోరుఎక్కువగా ఉంది. పల్నాడులో బ్రహ్మనాయుడి కాలం నుంచీ ఉన్నవే. గతంలో ఈపందేలు జరుగని ప్రాంతంలోనూ కొత్తగా ఏర్పాటు చేయడం విశేషం. పందెపు రాయుళ్ల బిచాణాలు ఇప్పుడు బరులువద్దనే. ఈ మూడు రోజులూ వారుఅక్కడే కాలక్షేపం చేస్తారు. బరుల సమీపంలోకొత్తాట, గుండాలు కూడా ఏర్పాటు ఉంటాయి. చాలాప్రాంతాల్లో ఎంతో పలుకుబడి కల రాజకీయ నేతలే బరులను పంచుకుని నిర్వహిస్తారన్నపరిస్థితి ఉంది. ఒకనాడు సరదాగా నిర్వహించుకునే పందేలు ఆధునిక కాలంలో డబ్బులు చేతులు మారి, ఓటమి పాలైన కోడి మీద పందెం కాసిన పందెపు రాయుళ్ల నష్టపోయి ఇంటికెళ్లే పరిస్థితి కన్పిస్తుండడంవల్లనే సుప్రీంకోర్టు కోడి పందాలను కూడా నిషేధించింది. అయినా పందెపురాయుళ్ల తీరుమారలేదు. ఆట ఆగలేదు. కొన్ని సందర్భాలలో తమ సొంత ఆస్తిని కూడా పందెంలో కాస్తుండడం వింటున్నాం. పందెంలో ఓడితే పరువు పోతుందని భావించేవారూ ఉన్నారు. అందుకే పందెం కోళ్లను సంక్రాంతికి నాలుగు నెలలు ముందుగానే బాదం, పిస్తా, జీడిపప్పులు, ఆరారుగా తినిపిస్తూ వాటిని బలిష్టంగా పెంచుతారు. కోళ్లకాళ్లకు కట్టే కత్తులను కూడా ప్రత్యేకంగా తయారు చేస్తుంటారు. ఈ క్రీడలో ప్రాణాలు పోయేవి కోళ్లవే. కనుక జంతుసంరక్షణ చట్టం కింద వాటికి రక్షణ ఉంది. అయినా ఎవరూ ఆపందేల నుంచి బయటికి రాలేరు. ఈసీజన్ దాటాక అమెరికాలో కూడా కోడిపందాలు జరుగుతుండడం విశేషం. ప్రాచీన కాలంనాటిసరదాలు, ఆధునికతమార్గంలోకి మారి 'బెట్టింగ్'ల స్థాయికి వెళ్లడ మొక్కటే అభ్యంతరం. తెలంగాణలో ప్రధానంగా జంట నగరాలలో చైనా మాంజాలు ప్రాణం తీస్తున్నాయి. రోడ్డు మీద వెళ్లేవారికి గాలిపటాలు ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. చిన్నపిల్లల సరదాకోసం వాటిని ఎగరేస్తూ పరుగెట్టడం, గాలి ఎటువైపుకు లాగితే అటువైపు పరిగెడుతూ ఆనందోత్సాహాల మధ్యఎగిరి గంతేయడం ఇంతటి ప్రమాదాన్నితెచ్చి పెడ్తుందని ఎప్పుడూకలలోనైనా అనుకుని ఉండరు. విధుల్లో ఉన్న ఓ పోలీసు అధికారిపై మాంజాదాడి చేసింది. ఇప్పుడాయన ఆసుపత్రిలోఉన్నారు. అందుకే రోడ్ల పైన నడిచేవారు ఎప్పుడు ఏపక్క నుంచి మాంజా వచ్చి మెడకు చుట్టుకుందో జాగ్రత్తగా అప్రమత్తమై ఉండాలని పోలీసు వర్గాలే హెచ్చరిస్తున్నాయి. ప్రాణసంకటంగామారిన ఈ సరదా క్రీడలను నిలిపి వేయడమొక్కటే శరణ్యం.!

పేరు ప్రతిష్టలు ఒకే చోట కూర్చుంటే, చెడ్డపేరు ప్రపంచమంతా పరుగు తీస్తుంది.



హరివంశరాయ్ బచన్

ఒకే భాషను శాస్త్రీయంగా అభ్యసిస్తే మిగతా భాషలు సులభతరం అవుతాయి.



మహాత్మాగాంధీ

# పర్షియాలో పహ్లావినా? ప్రజాస్వామ్యమా!

**అధికంగా ఉన్న చమురు నిల్వల వల్ల దేశ ఆదాయం పెరిగినా సంపద కొద్దిమంది చేతుల్లోనే నిక్షిప్తమై ఉండడం చేత ఆర్థిక అసమానతలు పెరిగి సామాజిక అసమానతలు రాజుకున్నాయి. షాల విలాసవంతమైన జీవితం, ప్రభుత్వంలో అవినీతి, పాశ్చాత్యీకరణ ఇస్లాం మత విశ్వాసాలకు ద్రోహం చేసిందని మతగురువుల ఆరోపణ, ముఖ్యంగా అయతొల్లా రొహోల్ల ఖోమెని (ప్రస్తుత సుప్రీం నేత తండ్రి) కూడా వ్యతిరేకించాడు. 'డెత్ టూ షా' అనే నినాదంతో విద్యార్థులు, ప్రజలు నిరసనలు చేపట్టి రాజును పదవి నుంచి దించి దేశం విడిచి పారిపోయేలా చేసి ఇరాన్‌ను ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌గా మార్చారు. ఈ విప్లవానికి అయోతుల్ల రోహల్లా ఖోమెనీ నాయకత్వం వహించాడు.**

డా. కావలి చెన్నయ

మానవ చారిత్రక వికాసంలో ప్ర ప్రథమంగా పర్యావరణ పరిరక్షణ గురించి ప్రస్తావించి, మానవులుమంచిని స్వీకరించి చెడును రూపుమాపడమే అంతిమ లక్ష్యమన్న మతం జొరాష్ట్రియన్/పార్శి మతం( దేవుడు అహురా మజ్దా, స్థాపక ప్రవక్త జోరాస్టర్, మతగ్రంథం జెండ్ అవెస్తా) ప్రభవించిన నేల ఇరాన్(ఆర్య భూమి) / పర్షియా(1935 వరకు పర్షియాగా పిలవబడ్డది). ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన పర్షియా ఎన్నో ప్రాచీన నాగరికతలకు పుట్టినిల్లు, క్రీ.పూ 7వ శతాబ్దం నుండి ఆకెమేనిడ్, పార్థియన్, ససానియన్. అరబ్బుల దండయాత్రతో క్రీ.శ 7వ శతాబ్దంలో ఇస్లాం, 16వ శతాబ్దంలో షియా ఇస్లాం స్థిరపడి 1979లో ఇరానియన్ విప్లవం ద్వారా ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ ఏర్పడి ప్రస్తుతం షియా మత గురువుల పాలన కొనసాగుతున్నది. పర్షియాను ఎక్కువకాలం పరిపాలించింది సాసానియన్ సామ్రాజ్యానికి చెందిన షాపూర్2 క్రీ.శ 309 నుండి 379 వరకు అంటే 70 సంవత్సరాలు. 1921లో బ్రిటిషర్ల సహాయంతో రెజాఖాన్ పహ్లావిల వంశాన్ని స్థాపించాడు. ఇరాన్‌లో షా పహ్లావిల పాలన 1941-1979 మధ్యలో 1963 ప్రారంభమైన 'వైట్ రెవల్యూషన్'లో భాగంగా భూ సంస్కరణలు, పాశ్చాత్తీకరణ, పారిశ్రామిక ఆధునీకరణ, అమెరికాతో బలమైన సంబంధాలు, ఆధునిక సంస్కరణలు, పాశ్చాత్య వస్త్ర వేషాధారణ, మహిళలకు ఓటుహక్కు లాంటి స్వేచ్ఛా స్వతంత్రాల వంటివి ఇస్లాంకు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ సహిస్తూ వచ్చారు కానీ నిరంకుశ రాజరికపాలనలో కఠినమైన విధానాలు, అవినీతి, బంధు ప్రీతిలకు వ్యతిరేకంగా 1979లో ఇస్లామిక్ విప్లవానికి దారితీసింది. ముఖ్యంగా సవక్ అనే పోలీసు నిఘా సంస్థ ద్వారా రాజకీయ నాయకులను, రాజకీయ వ్యతిరేకతను అణిచివేశారు. అధికంగా ఉన్న చమురు నిల్వల వల్ల దేశ ఆదాయం పెరిగినా సంపద కొద్దిమంది చేతుల్లోనే నిక్షిప్తమై ఉండడం చేత ఆర్థిక అసమానతలు పెరిగి సామాజిక అసమానతలు రాజుకున్నాయి. షాల విలాసవంతమైన జీవితం, ప్రభుత్వంలో అవినీతి, పాశ్చాత్తీకరణ ఇస్లాం మత విశ్వాసాలకు ద్రోహం చేసిందని మతగురువుల ఆరోపణ, ముఖ్యంగా అయతొల్లా రొహోల్ల ఖోమెని (ప్రస్తుత సుప్రీం నేత తండ్రి )కూడా వ్యతిరేకించాడు. 'డెత్ టూ షా' అనే నినాదంతో విద్యార్థులు, ప్రజలు నిరసనలు చేపట్టి రాజును పదవి నుంచి దించి దేశం విడిచి పారిపోయేలా చేసి ఇరాన్‌ను ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌గా మార్చారు. ఈ విప్లవానికి అయోతుల్ల రోహల్లా ఖోమెనీ నాయకత్వం వహించాడు. నాడు ఏ స్వేచ్ఛా స్వతంత్రాల కొరకు పరితపించి పహలావి రాజులకు వ్యతిరేకంగా పోరాడారో, కానీ నేటి ధార్మిక పాలనలో అవి కలలుగానే మిగిలిపోయాయి. ఎందుకంటే కఠినమైన మత నియమ నిబంధనలు, ప్రజలపై దారుణమైన ప్రభుత్వ నిఘా, మహిళల హక్కులను కాలరాయడం. గతంలో మోహ్సా అమిని అనే 22ఏళ్ల ఇరాన్ యువతి తన బంధువులతో కలిసి టెహ్రాను చేరుకున్నప్పుడు హిజాబ్ సరిగా ధరించలేదని 13.09.2022 న ఇరాన్ మొరాలిటీ పోలీసుల చేత నిర్బంధించబడి 3రోజులు కోమాలోఉండి 16.09.2022నాడు ఆసుపత్రిలో మరణించింది. నివేదికల ప్రకారం పోలీసులు కొట్టడంవల్ల గాయాలతో మరణించింది. ఫలితంగా 'మహిళా, స్వేచ్ఛ, జీవితం' అనే నినాదంతో మహిళల హక్కులకోసం, హిజాబ్ చట్టాలకు, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు జరిగాయి. మహిళలు ప్రధాన పోషించిన ఈ భారీనిరసనలు ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ప్రభుత్వం విచారణకు ఆదేశించినప్పటికీ ఐక్యరాజ్యసమితి వేదిక ప్రకారం నిరసనకారులపై హింసాత్మక అణిచివేత జరిగిందని పేర్కొన్నది. సుమారు 9కోట్లకు పైగా జనాభా ఉన్న ఇరాన్లో అన్నీతానై




పాలిస్తున్న ఖోమేని నియంతృత్వ పోకడల వలన అంతర్జాతీయ ఆంక్షలు దేశాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టింది. సమృద్ధిగా చమురు దొరుకుతున్న ఆంక్షలవల్ల అది దేశం దాటడం లేదు. ద్రవ్యోల్బణం పెరిగిపోయింది, నిత్యవసర వస్తువుల ధరలు నింగినంటుతున్నాయి. 1డాలర్ 14 లక్షల రియాల్స్‌కు సమానం అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. 1 లీటర్ మంచి నూనె 18లక్షల రియాల్స్, 1కిలో బియ్యం 2.2 లక్షల రియాల్స్, 1 గుడ్ల ట్రే (30 గుడ్లు) 35 లక్షల రియాల్స్. గత ఏడాదితో పోలిస్తే నిత్యవసర వస్తువుల ధరలు 72 శాతం పెరిగాయి. ఆర్థిక స్థితిని భరించలేక ఇరాన్ సెంట్రల్ బ్యాంక్ చీఫ్ తన పదవికి రాజీనామా చేశాడు. మొదట టెహ్రాన్‌లోని గ్రాండ్ బజార్ వ్యాపారులు ప్రారంభించిన సమ్మె విద్యార్థులు, కార్మికులు, మహిళలు, సామాన్య ప్రజల మద్దతుతో దేశమంతట వ్యాపించింది. గమనించాల్సిన విషయం ఏమిటంటే ధరల తగ్గింపే కాదు ఇస్లామిక్ పాలను సైతం అంతం చేయాలని ప్రజలు ఉద్యమిస్తున్నారు. ఒక వృద్ధ మహిళ నేను 47 సంవత్సరాల క్రితమే చనిపోయాను ఎవరికి భయపడను అని తన ముఖానికి రక్తం పూసుకుని '1979 నుండి ఇస్లామిక్ పాలనలో మా హక్కులు కోల్పోయి దేశంలో బంది అయిపోయాం" అంటూ నిరసనలో పాల్గొన్నది. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. మతఛాందస ఇస్లామిక్ పాలనకు వ్యతిరేకంగా వీధుల్లోకి వచ్చిన ప్రజలు 'మేము ఇరానీయులం 2539 సంవత్సరాల క్రితం మానవహక్కుల పితామహుడైన సైరస్ వారసులమంటూ' మానవ హక్కుల మనుగడ కోసం పోరాడుతున్నామంటున్నారు. ఐ యాం నాట్ ముస్లిం, ఐ యాం పర్షియన్, ఐ హేట్ ఇస్లాం అంటూ నిరసన తెలుపుతున్నారని మాధ్యమాల ద్వారా తెలుస్తుంది. టెహ్రాన్‌లోని అల్ రసూల్ మసీదు అత్యున్నత మతనేత ఖోమేని కార్యకలాపాలకు, అధికారిక ప్రసంగాలకు కేంద్ర స్థానం అట్టి మసీదుకే ప్రజలు నిప్పు పెట్టారని అంటున్నారు. స్వేచ్ఛ అనుకూల నిరసన కారులు లండన్‌లో ఇరాన్ రాయబారం కార్యాలయంపై కూడా ప్రస్తుత ఇరాన్ జెండాను తొలగించి గతపర్షియన్ జెండాను పెట్టినట్టు తెలుస్తున్నది. పహిలావీ రాజు అనుకూల వర్గం 'నియంత అంతం, ఇస్లామిక్ రిపబ్లిక్ అంతం, ఇది మా చివరి పోరాటం, పహలావి తిరిగి వస్తాడు' అని ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలుపుతున్నారు. చివరి రాజు కుమారుడైన అమెరికాలో ఉంటున్న పహ్లవి ఇరాన్ ప్రజలందరూ పెద్దఎత్తున వీధుల్లోకి వచ్చి అష్టదిగ్బంధనం చేసి దేశవ్యాప్తంగా నిరసనలో పాల్గొనాలని పిలుపునిస్తున్నాడు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌సైతం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రజలపై హింసాత్మక చర్యలకు పాల్పడితే అమెరికా జోక్యం చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించాడు. ప్రతిగా ఖోమేని అమెరికాలోని సమస్యలను చూసుకోవాలని ఇతర దేశాల విషయాలలో జోక్యం చేసుకోవడానికి ప్రయత్నించరాదని ట్రంప్‌కు హితబోధ చేశాడు. కొందరు మహిళలుఅయితే ఏకంగా హిజాబులు తొలగించి ఫ్యాషన్ వస్త్రాలు ధరించి నిరసనల్లో పాల్గొంటూ ఖో చిత్రపటాన్ని కాల్చి ఆ మంటతో సిగరెట్లను వెలిగించుకుంటున్నారు. ఇరాన్ అటార్నీ జనరల్ మొహమ్మద్ మొవహది ఆజాద్ నిరసనకారులను తీవ్రమైన పదజాలంతో హెచ్చరిస్తూ 'ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలలో, నిరసన కార్యక్రమాలలో పాల్గొనే ప్రతి ఒక్కరిని అత్యంత కఠిన శిక్షలు విధిస్తామని, అలాంటి వారు దైవ వ్యతిరేకులని వారికి మరణ శిక్షలువిధిస్తామని తెలిపాడు'. అమెరికాలో నివాసం ఉంటున్న చివరి రాజు కుమారుడు ఇరానీయులను 'మీరందరూ జాతీయ జెండాలు, జాతీయ చిహ్నాలతో వీధుల్లోకి వచ్చేయండి. కేవలం వీధుల్లోకి వస్తే సరిపోదునగరాల కూడళ్లను ఆక్రమించండి. నేను కూడా ఉద్యమకారుడిగా మారుతా. త్వరలోనే మాతృభూమిపై అడుగుపెడతా' అని వీడియో సందేశంలో పేర్కొన్నాడు. కాలం ఎలా మారుతుందో ఎవరు చెప్పలేరు. 1921లో సాధారణ సైనిక అధికారి అయిన రేజా ఖాన్ బ్రిటిష్ అధికారులతో కలిసి కుట్ర చేసి అధికారంలోకి వచ్చాడు. 1925లో క్వాజర్ వంశాన్ని గద్దె దించి, మజ్లీస్ (ఇరాన్ పార్లమెంటు) షా/ రాజుగా ఎన్నుకోబడ్డాడు. అప్పటినుండి 1978 లో రాజుకు వ్యతిరేకంగా జరిగిన నిరసనల ఫలితంగా 1979లో దేశం విడిచి పారిపోయాడు. అదే రాజ వంశికుడు మళ్లీ కావాలని ఒక వర్గం దేశ ప్రజలు కోరుకుంటున్నారు అంటే విధి ఎవరినివదలదు. మతం మానవత్వాన్ని మహోన్నతంగా మార్చేదిగా ఉండాలి కానీ మానవత్వాన్ని మంటగలిపేదిగా మారకూడదు. కానీ నేడు చూస్తున్నదంత గందరగోళంగా కనిపిస్తున్నది. ఏదిఏమైనప్పటికీ ఇరాన్ ప్రజలు తమకు నచ్చిన స్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకొని సుఖశాంతులతో బ్రతకాలని కోరుకుందాం. •

# మహా డ్యాం ప్రాజెక్టు పర్యావరణానికి సవాలు

సి.హెచ్.ప్రతాప్

చైనా బ్రహ్మపుత్ర నదిపై నిర్మిస్తున్న మహా డ్యాం ప్రాజెక్టు ప్రస్తుతం దక్షిణ ఆసియాలోనే అత్యంత గంభీరమైన భౌగోళిక, పర్యావరణ సవాలుగా మారింది. టిబెట్ స్వయంప్రతిపత్తి ప్రాంతంలోని మెడోగ్ కౌంటీలో, బ్రహ్మపుత్ర నది (త్సాంగ్పో) అత్యంత లోతైన మలుపు తిరిగే 'గ్రేట్ బెండ్' వద్ద ఈ భారీ ప్రాజెక్టును చైనా చేపట్టింది. సుమారు 60 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్దదైన త్రీ గోర్జెస్ డ్యాంకంటే మూడు రెట్లు ఎక్కువ విద్యుత్తును ఉత్పత్తి చేస్తుందని అంచనా. ఈ ప్రాజెక్టు ప్రాముఖ్యతను స్వయంగా చైనాఅధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తన ప్రసంగాల్లో ప్రస్తావించడం చూస్తుంటే, దీనిని బీజింగ్ ఒక జాతీయ ప్రాధాన్యత కలిగినవ్యూహాత్మక అంశంగా పరిగణిస్తున్నట్లు స్పష్టమవుతోంది. అయితే, ఈ భారీ నిర్మాణం దిగువన ఉన్న భారత్, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో పెను ఆందోళనలను రేకెత్తిస్తోంది. ఎందుకంటే ఇది ఆ దేశాల జల భద్రతను నేరుగా ప్రభావితం చేస్తుంది. టిబెట్‌లో పుట్టిన ఈ నది, భారత ఈశాన్య రాష్ట్రాల్లో సియాంగ్‌గా బ్రహ్మపుత్రగా ప్రవహించి, చివరకు బంగ్లాదేశ్‌లో జమునగా సముద్రంలో కలుస్తుంది. ఇది కేవలం భౌగోళిక ప్రవాహం మాత్రమే కాదు, కోట్ల మంది ప్రజల ఆహార భద్రతకు, ఈశాన్య భారతం బంగ్లాదేశ్ వ్యవసాయరంగాలకు వెన్నెముక వంటిది. చైనా ఈ నదిపై పూర్తి నియంత్రణ సాధిస్తే, భవిష్యత్తులో నీటిని ఒక రాజకీయ ఆయుధంగా వాడే అవకాశం ఉందని రక్షణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా యుద్ధ సమయాల్లో లేదా సరిహద్దు ఉద్రిక్తతల తరుణంలో, ఎగువన ఉన్న డ్యాంల నుండి ఒక్కసారిగా భారీ మొత్తంలో నీటిని వదిలితే దిగువ ప్రాంతాల్లో కృత్రిమ వరదలు సంభవించే ప్రమాదం ఉంది. దీనినే నిపుణులు 'వాటర్ బాంబ్' అని అభివర్ణిస్తున్నారు. అదే సమయంలో, ఎండాకాలంలో చైనా నీటిని నిలిపివేస్తే, దిగువన ఉన్న వ్యవసాయ భూములు ఎడారిగా మారే ప్రమాదం ఉంది. ఇది పెను ఆర్థిక సంక్షోభానికి దారితీస్తుంది. పర్యావరణపరంగా చూస్తే, హిమాలయ ప్రాంతం భూకంపాలకుఅత్యంత సున్నితమైనది. అటువంటి చోట ఇంత పెద్దడ్యాం నిర్మాణం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుంది. ఈశాన్య భారతంలోని కాజీరంగా వంటి జాతీయ పార్కులు అక్కడి అరుదైన జీవవైవిధ్యం ఈ నది ప్రవాహంపైనే ఆధారపడి ఉన్నాయి. ఒకవేళ డ్యాం వల్ల నదీ ప్రవాహంలోని పూడిక తగ్గిపోతే, నేల సారవంతం కాకుండా పోయి వ్యవసాయం కుప్పకూలుతుంది. బంగ్లాదేశ్ వంటి డెల్టా దేశాల్లో తీపి నీటి ప్రవాహం తగ్గితే సముద్రపు ఉప్పునీరు భూమిలోకి చొచ్చుకొచ్చి తాగునీటి కొరతను మరింత తీవ్రం చేస్తుంది. చైనా ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని చెబుతున్నా, పారదర్శకమైన సమాచార మార్పిడి లేకపోవడం వల్ల ఆందోళనలు పెరుగుతున్నాయి. ముఖ్యంగాభారత్, చైనా మధ్య నదీజలాల పంపిణీకి సంబంధించి ఇప్పటివరకుఎటువంటి అధికారిక ఒప్పందంలేదు. నదులు రాజకీయ సరిహద్దులకు అతీతమైనవి, కాబట్టి వాటి నిర్వహణలోపారదర్శకత, పొరుగుదేశాల మధ్యసహకారం అత్యంత కీలకం. •

## ప్రజావాక్కు



### నూతన నాయకత్వం

ప్రపంచం నేడు ఎదుర్కొంటున్న వాతావరణ సంక్షోభం మానవ మనుగడకే సవాలుగా మారింది. ఈ క్రమంలో అంతర్జాతీయ వాతావరణ పరిపాలన నుండి అమెరికా వంటిఅగ్రరాజ్యం వైదొలగడంఆందోళన కలిగించినప్పటికీ, అది ఒక నూతన నాయకత్వ ఆవిర్భావానికి దారితీస్తోంది. గతంలో ప్రపంచ నిర్ణయాలు కేవలం ధనిక దేశాల ప్రయోజనాల చుట్టూ తిరిగేవి, కానీప్రస్తుత ఖాళీని భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు భర్తీ చేసే అవకాశం లభించింది. ముఖ్యంగా సౌరశక్తి, హరిత హైడ్రోజన్ వంటి స్వచ్ఛ ఇంధనవనరుల వినియోగంలో భారత్ సాధిస్తున్న పురోగతిప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. అమెరికా లేనిపక్షంలో, అభివృద్ధి చెందుతున్నదేశాలు తమ అభివృద్ధి హక్కునుకాపాడుకుంటూనే పర్యావరణ పరిరక్షణను ఎలాసాధించవచ్చోప్రపంచవేదికపైబలంగావినిపించగలవు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అంబేద్కర్ పేరు పెట్టాలి

**కాకతీయుల** కాలంలో అన్ని రంగాలలో పేరు ప్రతిష్టలు పొందిన ప్రాంతాలను గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉంది. సాంఘిక సంక్షేమ వసతిగృహాలకు. రెసిడెన్షియల్ గురుకుల విద్యాసంస్థలకు, రాష్ట్రంలోని గ్రంథాలయాలకు అంబేద్కర్ గారిపేరు పెట్టాలి. అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్యలను అభ్యసించిన వివిధ యూనివర్సిటీల నుండి డాక్టరేట్‌పట్టా పొందిన విద్యావంతులకు, పరిశోధకులకు, అంబేద్కర్ విద్యార్థ అవార్డులను ప్రధానంచేయాలి. అంబేద్కర్‌గారి పేరున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవిద్యార్థుల కోసం స్కాలర్షిప్‌లను 2026-2027 విద్యా సంవత్సరం నుండి ప్రారంభించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### రాయితీ ఇవ్వాలి

**సాధారణంగా** సీనియర్ సిటిజన్ అన్న భావం కేవలం వయస్సు మాత్రమే60 దాటినవారే మాత్రంకాదు, ఉద్యోగం లేక కుటుంబ జీవితంలో ఎన్నో అవాంతరాలు, సమస్యలు ఎదుర్కొని నిలబడినవారు. వారికి మిగిలిన పౌరులతో పాటు ఏదైనా ప్రజా వ్యవహారాల్లో రాయితీ ఇవ్వడం ప్రభుత్వంవారికిచ్చే గౌరవం, ఉన్నతత్వం. కానీ రైల్వే శాఖ దాన్ని ఇచ్చేందుకు ఆర్థిక భారాన్ని చూపి నిరాకరించింది.

- బి. మేఘనాథం, విశాఖపట్నం

### పెరుగుతున్న అంతర్జాల నేరాలు

**సాంకేతిక** విప్లవం వేగంగా విస్తరిస్తోన్నంతలో, అంతర్జాల నేరాల కేసులు కూడా రోజురోజుకు పెరుగుతున్నాయి. స్నేహాలు, పరిచయాల కోసం రూపొందిన డేటింగ్ యాప్‌లు ఇప్పుడు నేరగాళ్లకు సులభమైన వేట వేదికలుగా మారాయి. యువత, ఒంటరి వ్యక్తులు స్నేహం కోసం అడుగుతారు. నేరగాళ్ల ఆ భావోద్వేగ అడుగునే దోపిడీగామలుస్తున్నారు. మోసాల మూలం మానసిక బలహీనత, నేరగాళ్ల ఒంటరితనం, భావోద్వేగ ఆధార పడుదల, శారీరక ఆకర్షణలను గుర్తించి, నమ్మకాన్ని సంపాదించి, ఆర్థికంగాదోచుతారు. కొందరు దృశ్య సంభాషణలను రికార్డు చేసి భయపెట్టడం ద్వారా డబ్బు వసూలు చేస్తారు. బాధితులు భయంతో మౌనం పాటిస్తారు. ఫిర్యాదు చేయలేరు.

- కె.రామారావు, నల్గొండ జిల్లా

### పునర్విభజన

**ఉత్తరాది** జనాభా పెరగడంతో జనాభా ప్రాతిపదికగా రాజకీయ సీట్ల కేటాయింపు అనికేంద్రం ప్రయత్నం చేయడంతో దక్షిణాది రాష్ట్రాలు సమరాజకీయ ప్రాతినిధ్యంకోల్పోయే ప్రమాదం ఉంది. అభివృద్ధి ప్రేరేపిత విధానాలు విద్య, వైద్యం సౌకర్యాలు పెంచడంలో దక్షిణాదిరాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. అంటే 8వప్రణాళిక నాటిలక్ష్యాన్ని దక్షిణాదిరాష్ట్రాలు తూచా తప్పకుండా అమలు చేస్తున్నాయి. అయితే 2028లో నియోజక వర్గాలకు పునర్ విభజన చేయడం అది జనాభా ఆధారంగా కావడంతో ఒక్కఉత్తరాది రాష్ట్రాలపైన ఫోకస్‌పెడితే చాలు శాశ్వతంగా అధికారంలో ఉండొచ్చు అనే వైఖరికి కేంద్రం వచ్చినట్టు ఉంది. అది చాలా పెద్ద ప్రమాదం. అయితే కేంద్రం అభివృద్ధిని ఆవి అమలుచేస్తున్న పథకాలు వాటి తీరుతెన్నులు ఆ రాష్ట్రాలు సాధించిన అభివృద్ధిని కూడా లెక్కలోకి తీసుకోవాలి.

- భారత అవినాష్, జనగామ

### భయపెడుతున్న రోడ్డు ప్రమాదాలు!

**రాష్ట్రంలో** రోడ్డు ప్రమాదాల సంఖ్య భయం గొలిపే స్థాయిలో పెరిగిపోతోంది. రోడ్లపరిస్థితి అధ్వానంగా తయారుకావడం, ట్రాఫిక్ నిబంధనలను కూడా పాటించకపోవడం, మితిమీరిన వేగం, కాలంచెల్లినవాహనాలు, పరిమితికి మించినలోడ్‌పరుగులు తీసే లారీలు, ట్యాంకర్లు రోడ్డు ప్రమాదాలకు నేపథ్యంగా నిలుస్తున్నాయన్నది వాస్తవం. దీనికితోడు ఇటీవల కాలంలో 'సెల్ రైడింగ్' విపరీతంగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ డ్రైవింగ్ వల్ల డ్రైవింగ్ చేసేవారితోపాటు ఎదురుగా వస్తున్న వారు కూడా మరణించే ప్రమాదం ఉంది.

-ఎస్. లక్ష్మీనారాయణ, కరీంనగర్ జిల్లా

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆశలు చిగురించిన 'కొత్త' సంక్రాంతి

అప్పన్న గొనప

సంక్రాంతి అంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేవలం ఒక పండుగ కాదు. అది కష్టకాలానికి ముగింపు, ఆశల పంటకు ఆరంభం. వానలు పడి, విత్తనాలు మొలిచి, పంట చేతికొచ్చినప్పుడు రైతు ముఖంలో కనిపించే సంతృప్తే సంక్రాంతి ఆత్మ. అదే భావన ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయ, ఆర్థిక జీవితాల్లో మళ్లీ కనిపించడం మొదలైంది. ఎన్నాళ్లుగానో అయోమయం, విధ్వంసం, నిరాశల మధ్య నలిగిపోయిన రాష్ట్రం ఇప్పుడు వికాసం అనే కొత్త కాలానికి అడుగుపెడుతోంది. కూటమి పాలనతో, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇది నిజమైన సంక్రాంతిలా అనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా రాష్ట్రం అనుభవించిన పరిస్థితులు ఒక ఎండాకాలంలా ఉన్నాయి. రాజధాని విషయంలో స్పష్టతలేకపోవడం, పరిశ్రమలు వెనక్కివెళ్లిపోవడం, పెట్టుబడిదారుల్లో నమ్మకం కోల్పోవడం, యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లడం ఇవి అన్నీకలిసి రాష్ట్రభవిష్యత్తుపై అనిశ్చితి మబ్బులు కమ్మేశాయి. సంక్షేమ పథకాలు ఉన్నప్పటికీ అవిపండని పంటలాగా కనిపించాయి. తాత్కాలిక ఉపశమనం ఇచ్చినా దీర్ఘకాలిక భరోసా ఇవ్వలేకపోయాయి. ఈపరిస్థితుల్లో ప్రజలు కోరుకున్నది కొత్త హామీలు కాదు, ఒక స్థిరమైనదారి, ఒక అనుభవజ్ఞుడైన రైతు చేతిలో పంట భవిష్యత్తునుపెట్టినట్లైన నాయకత్వం. గతంలో హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చిన అనుభవం, మౌలిక వసతుల అభివృద్ధిపై చూపిన శ్రద్ధ, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం సృష్టించిన తీరు ఇవన్నీ ప్రజల జ్ఞాపకాల్లో ఇంకా బలంగా ఉన్నాయి. అదే అనుభవం ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్‌కు అత్యవసరం. అందుకే ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడాన్ని ప్రజలు ఒక కొత్త కాలం ఆరంభంగా చూస్తున్నారు. కూటమి పాలన అనేది కూడా ఈ సంక్రాంతి భావనకు దగ్గరగా ఉంటుంది. ఒకే ఇంట్లో అందరూ కలిసి పండుగ జరుపుకున్నట్టు, తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన కలిసి రాష్ట్ర భవిష్యత్తును ముందుంచుకుని నిర్ణయాలుతీసుకోవడం ఈపాలన ప్రత్యేకత. భిన్నమైన రాజకీయ అభిప్రాయాలున్నా, రాష్ట్ర ప్రయోజనం ముందు వాటిని పక్కన పెట్టి ముందుకు సాగాలన్న భావన స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భాగస్వామ్య పార్టీలతో మమేకమై, సంప్రదింపులతో నిర్ణయాలు తీసుకునే విధానం పరిపక్వ పాలనకు నిదర్శనం. ఇది రాజకీయ లాభాలకంటే ప్రజల జీవన ప్రమాణాల్ని మెరుగుపరచే దిశగా సాగుతున్న పాలనగా కనిపిస్తోంది. అభివృద్ధి అనే పంట పండాలంటే పెట్టుబడులు అనే విత్తనాలు అవసరం. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో గూగుల్ డేటా సెంటర్ వంటి భారీ పెట్టుబడులు రావడం రాష్ట్రానికి వచ్చిన మంచి శకునంలా ఉంది. ప్రపంచ స్థాయి సంస్థలు ఒక రాష్ట్రాన్ని ఎంచుకుంటే, అక్కడ పాలనా స్థిరత్వం, విధాన స్పష్టత, భవిష్యత్తుపై నమ్మకం ఉన్నట్టే. ఐటీపరిశ్రమలు రాష్ట్రానికి రావడం వల్ల యువతకు ఉద్యోగాలు లభిస్తాయి, అనుబంధ రంగాలు అభివృద్ధి చెందు



తాయి. ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి వస్తుంది. ఇది కేవలం ఒక రంగానికి పరిమితం కాకుండా రాష్ట్ర మొత్తం అభివృద్ధికి దోహదపడే అంశం. ఐటీ రంగం విస్తరణ రాష్ట్రవ్యాప్తంగా జరగాల్సిన అవసరం ఉంది. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి వంటి నగరాలు ఐటీ కేంద్రాలుగా ఎదిగితే, అభివృద్ధి సమానంగా పంచబడుతుంది. ఇది గ్రామాల నుంచి పట్టణాలకు వలసలను తగ్గిస్తుంది. కుటుంబాలు విడిపోవడం ఆపుతుంది. యువతకు తమ స్వరాష్ట్రంలోనే భవిష్యత్తు కనిపిస్తే అదే నిజమైన సంక్రాంతి కానుక. చంద్రబాబు నాయుడి అనుభవం ఈ దిశగా రాష్ట్రాన్ని నడిపించగలదన్న నమ్మకం ప్రజల్లో ఉంది. మౌలిక వసతుల అభివృద్ధి అనేది పంటకు నీటిలాంటిది. ఈనేపథ్యంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో కీలక మలుపు. ఇది రాష్ట్రాన్ని ప్రపంచంతో కలుపుతుంది. విమానాశ్రయం చుట్టూ పరిశ్రమలు, లాజిస్టిక్స్ కేంద్రాలు, సేవారంగాలు అభివృద్ధి చెందుతాయి. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇది ఒక కొత్తఉదయంలా మారే అవకాశంఉంది. పర్యాటకం, వాణిజ్యం, పెట్టుబడులు కలిసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుస్తాయి. వ్యవసాయం ఆంధ్రప్రదేశ్‌కు ప్రాణం. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు కోట్లాది రైతుల ఆశలకు ప్రతీక. ఇది కేవలం ఒక సాగునీటి ప్రాజెక్టు కాదు, తరతరాలుగా ఎదురుచూస్తున్న నీటిభద్రతకు సమాధానం. పోలవరం పూర్తయితే లక్షలాది ఎకరాలకు నీరు అందుతుంది, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పండుగ వాతావరణాన్ని సంతరించుకుంటుంది. ఇది నిజమైన సంక్రాంతి కానుక. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడంలో కూటమి ప్రభుత్వం చూపించబోయే చిత్తశుద్ధే రైతులనమ్మకానికి కొలమానం అవుతుంది. రాజధాని అమరావతి అంశం కూడా ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవంతో ముడిపడి ఉంది. రాజధాని లేకుండా పాలన స్థిరపడదు, పెట్టుబడులు రావు, యువతకు భవిష్యత్తుపై నమ్మకం కలగదు. అమరావతి అనేది కేవలం భవనాల సమాహారం కాదు అది ఒక దృక్పథం, ఒక ఆర్థిక చక్రం. అమరావతిని స్థిరంగా అభివృద్ధి చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయం రాష్ట్రానికి అవసరమైన స్థిరత్వాన్ని తీసుకురాగలదు. ఇదిపంటకు గోదాములా, అభివృద్ధికి ఆధారంగా నిలుస్తుంది. అభివృద్ధి ఫలాలుప్రజల జీవితాల్లో కనిపించడమే అసలైన లక్ష్యం. సంక్షేమ పథకాలు అవసరమే కానీ అవి శాశ్వత పరిష్కారంగా మారాలి. చేతికి డబ్బు ఇవ్వడమేకాదు, చేతికి పని ఇవ్వడమే నిజమైన సంక్షేమం. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరిగితే యువత స్వయం ఆధారితంగా ఎదుగుతుంది. మహిళలకు ఆర్థికస్వాతంత్ర్యం లభిస్తే కుటుంబాలు బలపడతాయి. రైతు కు గౌరవప్రదమైన ఆదాయం వస్తే గ్రామాలు పండుగవాతావరణాన్ని సంతరించుకుంటాయి. కూటమి పాలనలో కనిపిస్తున్న మరో సానుకూల అంశం కేంద్రంతో సమన్వయం. బీజేపీ, జనసేన భాగస్వామ్యంతో తీసుకునే నిర్ణయాలు రాష్ట్రానికి రావాల్సిన వనరులను సులభతరం చేస్తాయి. జాతీయ ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతాయి. ఇది రాజకీయ లాభాలకంటే ప్రజల భవిష్యత్తుకు మేలు చేసే అంశం. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. పాలనలో స్పష్టత పెరుగుతోంది, పెట్టుబడిదారుల్లో నమ్మకం తిరిగి వస్తోంది, ప్రజల్లో ఆశ చిగురిస్తోంది. ఇది ఇంకా ఆరంభ దశే అయినా, దిశ మాత్రం స్పష్టంగా ఉంది. ఇప్పుడు అవసరమైనది ఈ ప్రయాణాన్ని ఆపకుండా ముందుకు నడిపించడం. వేసిన విత్తనాలు ఫలించాలంటే నిరంతర శ్రమ, క్రమశిక్షణ అవసరం. ప్రజలనమ్మకమే ఎరువుగా, బాధ్యతాయుత పాలనే నీటిగా మారాలి. సంక్రాంతి పండుగలో గాలిపటాలు ఆకాశంలో ఎగిరినట్టు, ఆంధ్రప్రదేశ్ కూడా ఇప్పుడు ఎత్తుల వైపు చూస్తోంది. కానీ ఆకాశాన్ని తాకాలం

# ఉగ్రసంస్థల్లో చీలికలు?

## భారత్ ఇంటెలిజెన్స్ గుర్తింపు



న్యూఢిల్లీ, జనవరి 14: పాకిస్థాన్‌కు అత్యంత ప్రీతిపాత్రమైన ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబాలో పెద్ద చీలిక రాబోందని, దీనివల్ల దాయాది పరిస్థితి మరింత గందరగోళంగా మారే అవకాశం ఉందని భారత నిఘా వర్గాలు పేర్కొన్నాయి. దశాబ్దాలుగా పాకిస్థాన్ ప్రభుత్వానికి నమ్మకమైన ఆయుధంగా ఉన్న లష్కర్‌లో ఇంతకు ముందెన్నడూ ఇలాంటి తిరుగుబాటు చోటు చేసుకోలేదు. లష్కరే ఎప్పుడూ పాక్ గూఢచారి సంస్థ ఇంటర్‌సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ చెప్పినట్లే నడుచుకుంది. ఇటీవల కొన్ని నిర్ణయాలపై ఆ సంస్థలోని కొందరు కీలక నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి ఒకరు తెలిపారు. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ తర్వాత లష్కరే చాలా ఆస్తులను కోల్పోయింది. అప్పటి నుంచి అది కోలుకోవడం చాలా కష్టమైంది. ఐఎస్ఐ, పాకిస్థాన్ సైన్యం తమను సరిగ్గా కాపాడలేదని లష్కరే ఉగ్రవాద సంస్థల్లో చాలామంది భావిస్తున్నారు. విభేదాలను పరిష్కరించడానికి ఐఎస్ఐ ప్రయత్నించినా తమను తాలిబాన్, తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి), బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ఎ) వంటి సంస్థలపైకి ఉసిగొల్పాలనే పాక్ సైన్యం, ఐఎస్ఐ నిర్ణయం చాలామంది లష్కరే కార్యకర్తలకు నచ్చలేదు. చైనా, అమెరికా వంటి దేశాల ప్రయోజనాల కోసం, ముఖ్యంగా బలూచిస్థాన్‌లోని అరుదైన ఖనిజాల కోసం పాకిస్థాన్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వారు భావిస్తున్నారు. టీటీపీ, బీఎల్ఏ సంస్థలు బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వాలో పాకిస్థాన్ సైన్యంతో పోరాడుతున్నాయి. వారిని ఎదుర్కోలేక ఇస్లామిక్ స్టేట్ ఖొరసాన్ ప్రావిన్సు (ఐసిస్‌కె)తో కలిసి లష్కరేను పాక్ సైన్యం రంగంలోకి దించింది. మన సొంత ప్రజలతో ఎందుకు పోరాడాలి చైనా, పశ్చిమ దేశాల ప్రయోజనాల కోసం ఎందుకు పోరాడాలి అని లష్కర్ నాయకత్వం ప్రశ్నిస్తోంది. ఐఎస్కేపీతో లష్కరే తొయిబాకు సహజంగానే పొసగదు. ఎందుకంటే దీనిని తాలిబన్లకు శత్రువులుగా పరిగణిస్తుంది. లష్కరే ఎప్పుడూ తాలిబాన్‌లకు మద్దతుగా నిలుస్తుంది. ఇప్పుడు పాకిస్థాన్ సైన్యం ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబాన్‌లతో పోరాడటం లష్కరే నాయకత్వానికి మరింత ఆగ్రహం తెప్పించింది. మాపై మరీ ఎక్కువ భారం మోపుతున్నారు అని కార్యకర్తలు భావిస్తున్నారు. మన ప్రజలతో ఎందుకు పోరాడాలో నాయకత్వం మాకు చెప్పలేక పోతోంది. మనమంతా కలిసికట్టుగా ఉండి, కేవలం భారత్, పశ్చిమ దేశాలపైనే పోరాడాలి అని కార్యకర్తలు అంటున్నారు. లష్కర్ కమాండర్ మహమ్మద్ అష్ఫాక్ రానా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్‌లపై విరుచుకుపడ్డారు. వారు మమ్మల్ని కాపాడటంలో విఫలమయ్యారు.. దేశాన్ని అప్పుల్లో ముంచారు. అప్పుగా తెచ్చిన డబ్బులో సగం అయినా సరిగ్గా వాడితే దేశం బాగుపడేది అని రానా అన్నాడు. ఈ పరిణామాలన్నీ లష్కర్‌లో చీలికకు సంకేతాలని అధికారులు అంటున్నారు. హాఫీజ్ సయీద్ బయట ప్రపంచానికి కనిపించకపోవడం కూడా ఏదో తేడాగా ఉందనే సంకేతాలు వెలువడుతున్నాయి. లష్కరే తొయిబా బహిరంగంగా తిరుగుబాటు చేస్తే అది చాలా ప్రమాదకరం. దానిలో చాలామంది కార్యకర్తలు అంకిత భావంతో ఉంటారు. వారు తిరుగుబాటు చేసి టీటీపీ వంటి సంస్థల్లో చేరితే, పాకిస్థాన్ ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బ తగులుతుంది. పాకిస్థాన్‌లో హింస పెరిగి, ఉగ్రవాద సంస్థలు స్వతంత్రంగా వ్యవహరిస్తే, అది మొత్తం ప్రాంతానికి భద్రతాపరమైన ముప్పుగా మారుతుంది. లష్కరేలో ఇలా జరిగితే, త్వరలోనే జైషే మహమ్మద్‌లోనూ ఇలాంటి పరిణామాలను చూడవచ్చని మరో అధికారి తెలిపారు.

# ఇరాన్ వీడండి

## - పర్యాటకులూ అక్కడికి వెళ్లకండి
## - భారతీయులకు కేంద్రం హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 14: ఇరాన్‌లో హింసాకాండ రోజురోజు పెచ్చుమీరుతోంది. రాజధాని టెహ్రాన్‌తోపాటు పలు ప్రధాన నగరాలలో నిరసనలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. హింసాత్మక నిరసనలతో అట్టుడుకుతున్న ఇరాన్‌కు ప్రయాణాలను నివారించాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. దేశవ్యాప్త నిరసనల అనంతరం ఇంటర్నెట్‌తో పాటు మొబైల్, ల్యాండ్‌లైన్ కనెక్టివిటీని నిలిపివేశారని గుర్తు చేసింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కొద్దిసేపటి కిందటే అడ్వైజరీ ఇచ్చింది. తదుపరి నోటీసు వచ్చేవరకు ముఖ్యంగా ఇరాన్.. ప్రత్యేకించి టెహ్రాన్‌కు వెళ్లవద్దని తెలిపింది. ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ప్రస్తుతం అక్కడ ఉన్న భారతీయ పౌరులను వీలైనంత త్వరగా దేశం విడిచి వెళ్లాలని ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం సైతం కోరింది. విద్యార్థులు, పర్యాటకులు, వ్యాపారవేత్తలు, వాణిజ్య విమానాలతో సహా అందుబాటులో ఉన్న రవాణా మార్గాలను ఉపయోగించి ఇరాన్‌ను విడిచిపెట్టాలని సూచించింది. రాయబార కార్యాలయం పౌరులు, భారతీయ మూలానికి చెందిన వ్యక్తులు అప్రమత్తంగా ఉండాలని, నిరసనలు, ప్రదర్శనల ప్రాంతాలకు దూరంగా ఉండాలని, దౌత్య అధికారులతో సన్నిహితంగా ఉండాలని హెచ్చరించింది. పర్యాటకులు కూడా ఇరాన్‌కు వెళ్లొద్దని సూచించింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. సంప్రదింపుల కోసం అత్యవసర హెల్ప్‌లైన్‌లు ఏర్పాటు చేసింది.



# రాష్ట్రపతితో అమెరికా రాయబారి భేటీ

### - రాయబారిగా నియమితులైన పత్రాలు అందజేత

న్యూఢిల్లీ, జనవరి 14: భారత్‌లో అమెరికా రాయబారిగా నియమితులైన సెర్గియో గోర్ బుధవారం రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. ఈ సందర్భంగా రాయబారిగా నియమితులైన పత్రాలను అందజేశారు. సెర్గియో గోర్ నుంచి అక్రిడిటేషన్ పత్రాలను రాష్ట్రపతి ముర్ము అందుకున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సన్నిహితుడిగా పేరుగాంచిన సెర్గియో గోర్, గతేడాది భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు. ఇటీవలే రాయబారిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీని మర్యాదపూర్వకంగా కలిశారు. భారత్– అమెరికా మధ్య మంచి సంబంధాలు న్నాయని, త్వరలోనే వాణిజ్య ఒప్పందం జరుగుతుందని సెర్గియో గోర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అలా చేస్తే.. గ్రీన్‌లాండ్‌కే సమస్య : ట్రంప్ హెచ్చరిక

వాషింగ్టన్, జనవరి 14: గ్రీన్‌లాండ్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. అగ్రరాజ్యంలోకి చేరబోమని, డెన్మార్క్‌లోనే ఉంటామని గ్రీన్‌లాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ ప్రకటించారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ.. 'అది అతడి సమస్య. నీల్సన్ అభిప్రాయంతో ఏకీభవించట్లేదు. అతడి గురించి నాకు సరిగా తెలియదు. కానీ డెన్మార్క్‌లోనే కొనసాగాలనుకుంటే అది గ్రీన్‌లాండ్‌కే పెను సమస్యగా మారుతుంది' అని ట్రంప్ హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గ్రీన్‌లాండ్, డెన్మార్క్‌కు ఏవైనా ఆఫర్లు ప్రకటించారా? అని మీడియా ప్రశ్నించగా.. అలాంటిదేమీ లేదని బదులిచ్చారు.

# పోషణలేని భార్యకు భర్త భరణం చెల్లించాల్సిందే..

## అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు

అలహాబాద్, జనవరి 14: వైవాహిక బంధం నుంచి విడిపోయిన మహిళల భద్రత, జీవనోపాధిపై అలహాబాద్ హైకోర్టు మంగళవారం స్పష్టమైన తీర్పును ఇచ్చింది. తనను తాను పోషించుకోలేని స్థితిలో ఉన్న భార్యకు, భర్త తన నికర ఆదాయంలో 25 శాతం వరకు భరణంచెల్లించాల్సిందేనని జస్టిస్ మదన్ పాల్ సింగ్ ధర్మాసనం పేర్కొంది. ఒక భర్త దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన పెంపు ఉత్తర్వులను సమర్థించింది. షాజహాన్‌పూర్‌కు చెందిన సురేష్ చంద్ర, అతని భార్యకు సంబంధించింది. 2003లో వీరు విడిపోయినప్పుడు.. ట్రయల్ కోర్టు భార్యకు నెలకు రూ. 500 భరణం చెల్లించాలని ఆదేశించింది. అయితే మారుతున్న కాలం, పెరిగిన నిత్యావసర ధరల దృష్ట్యా తన భరణాన్ని పెంచాలని కోరుతూ భార్య 2015లో ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టిన కోర్టు జూలై 2024లో ఆమె భరణాన్ని రూ. 500 నుంచి రూ. 3,000కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదీ చూడండి: ఖినాకు రెండో భార్య ఉంది, మొదటి భార్యకు భరణం చెల్లించలేను ఫ్యామిలీ కోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ సురేష్ చంద్ర హైకోర్టును ఆశ్రయించారు. తాను కేవలం ఒక సామాన్య కూలీనని, అతి కష్టం మీద జీవనం సాగిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఆరు సార్లు భరణం పెంచారని నెలకు రూ. 3,000 చెల్లించడం తన స్తోకి మించిన భారమని కోర్టుకు వివరించారు. అయితే సురేష్ చంద్ర వాద నలను తోసిపుచ్చిన హైకోర్టు పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భార్యను పోషించడం అనేది భర్తకు రాజ్యాంగబద్ధమైన చట్టపరమైన బాధ్యత మాత్రమే కాదని అది ఒక పవిత్రమైన ధర్మం అని పేర్కొంది. భర్తకు ఎలాంటి శారీరక వైకల్యం లేదని.. అతను



ఆరోగ్యవంతుడని కోర్టు గుర్తించింది. పని చేయగలిగే శక్తి ఉన్న వ్యక్తి తన బాధ్యత నుండి తప్పించుకోలేడని పేర్కొంది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన మార్గదర్శకాలను ఉదహరిస్తూ.. ఒక కూలీ రోజుకు కనీసం రూ. 600 సంపాదిస్తాడని నెలకు రూ. 18,000 ఆదాయం వస్తుందని అంచనా వేసింది. దీని ప్రకారం 25 శాతం అంటే రూ. 4,500 వరకు భరణం ఇవ్వవచ్చని, కానీ ఫ్యామిలీ కోర్టు కేవలం రూ. 3,000 మాత్రమే ఇవ్వాలని చెప్పిందని తెలిపింది. ఇది ఏమాత్రం ఎక్కువ కాదని తేల్చి చెప్పింది. ప్రస్తుత ద్రవ్యోల్బణం దృష్ట్యా రూ. 3,000 అనేది కనీస అవసరాలకు కూడా సరిపోదని దీనిని అధికం అనడం సమంజసం కాదని కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది.

# ఖైబర్ ఫఖ్తూన్‌ఖ్వాలో ఆత్మాహుతి దాడి

## ఎనిమిది మంది పోలీసులు మృతి



క్వెట్టా, జనవరి 14: పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రాంతం మరోసారి రక్తసిక్తమైంది. థోంక్ జిల్లాలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్ సాయుధ వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు జరిపిన భీకర బాంబు పేలుడులో ఎనిమిది మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి సంబంధించిన భయంకరమైన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇది చూస్తుంటేనే అక్కడి పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థమవుతోంది. నిషిద్ధ ఉగ్రవాద సంస్థ తెహ్రీక్‌ఇతాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) కు చెందిన ఒక ప్రత్యేక విభాగం ఈ ఘాతుకానికి పాల్పడింది. రోడ్డు పక్కన అమర్చిన అత్యంత శక్తివంతమైన రిమోట్ కంట్రోల్డ్ ఐఈడీని పోలీస్ వాహనం వెళ్తుండగా పేల్చివేశారు. పేలుడు ధాటికి ఆ భారీ సాయుధ వాహనం గాల్లోకి ఎగిరి ముక్కలై పక్కనే ఉన్న గుంతలో పడిపోయింది. అంతటితో ఆగని ఉగ్రవాదులు పేలుడు తర్వాత రోడ్డుపై పడి ఉన్న పోలీసులపై విచక్షణా రహితంగా కాల్పులు జరపడం వారి క్రూరత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది. ట్యాంక్ డిప్యూటీ పోలీస్ చీఫ్ పర్వేజ్ షా తెలిపిన వివరాల ప్రకారం ఐదుగురు పోలీసులు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు.

మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. మృతులలో ఒక స్టేషన్ హౌస్ ఆఫీసర్ , ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్, ముగ్గురు ఎలైట్ ఫోర్స్ సిబ్బంది, వాహన డ్రైవర్ ఉన్నారు. "దేశ శాంతియుత భవిష్యత్తు కోసం ఈ వీర జవాన్లు తమ ప్రాణాలను త్యాగం చేశారని పాక్ అంతర్గత వ్యవహారాల మంత్రి మోసిన్ నక్వీ నివాళులు అర్పించారు. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రాంతాల్లో ఇటీవలి కాలంలో ఉగ్రవాద దాడులు విపరీతంగా పెరిగాయి. ముఖ్యంగా పోలీసులను, భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్నాయి. దీనిపై పాకిస్థాన్ ప్రభుత్వం మండిపడుతూ అఫ్గాన్ తాలిబన్ల అండతోనే టీటీపీ ఉగ్రవాదులు సరిహద్దు దాటి వచ్చి దాడులు చేస్తున్నారని ఆరోపిస్తోంది. అఫ్గానిస్థాన్ మాత్రం ఈ ఆరోపణలను తోసిపుచ్చుతూ వస్తోంది. ఇది పాకిస్థాన్ అంతర్గత భద్రతా సమస్య అని స్పష్టం చేస్తోంది.



## ఫుడ్ రేసిజంపై గెలిచిన భారతీయ దంపతులు

కొలరాడో, జనవరి 14: అమెరికాలో జాతి వివక్షపై ఇద్దరు భారతీయ పీహెచ్‌డీ విద్యార్థులు చేసిన న్యాయపోరాటం ఫలించింది. తాము తెచ్చుకున్న భోజనం వాసనపై మొదలైన వివాదంలో యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో బౌల్డర్‌పై వేసిన కేసులో విజయం సాధించారు. సెటిల్‌మెంట్‌లో భాగంగా వర్సిటీ నుంచి 2,00,000 డాలర్లు (సుమారు రూ.1.8 కోట్లు) పరిహారం పొందారు. భోపాల్‌కు చెందిన ఆదిత్య ప్రకాశ్ (34), కోల్‌కతాకు చెందిన ఊర్మి భట్టాచార్య (35) కొలరాడో యూనివర్సిటీలోని ఆంత్రోపాలజీ విభాగంలో పీహెచ్‌డీ చేస్తున్నారు. 2023 సెప్టెంబర్ 5న ఆదిత్య ప్రకాశ్ తన లంచ్ బాక్సులోని పాలక్ పనీర్‌ను డిపార్ట్‌మెంట్ మైక్రోవేవ్‌లో వేడి చేసుకుంటుండగా, సిబ్బంది అభ్యంతరం వ్యక్తం చేశారు. దాని వాసన ఘాటుగా ఉందని, ఇక్కడ వేడి చేయవద్దని సూచించారు. ఈ ఘటనపై ఆదిత్య, ఊర్మి వివక్షగా భావించి ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి యూనివర్సిటీ తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని వారు ఆరోపించారు. తమను మానసికంగా వేధించారని, ఎలాంటి కారణం లేకుండా ఊర్మిని టీచింగ్ అసిస్టెంట్ పదవి నుంచి తొలగించారని తెలిపారు. దక్షిణాసియా విద్యార్థులను లక్ష్యంగా చేసుకునేలా కిచెన్ నిబంధనలు ఉన్నాయని పేర్కొంటూ, 2025 మే నెలలో యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టులో దావా వేశారు. ఈ కేసు విచారణ అనంతరం 2025 సెప్టెంబర్‌లో ఇరువర్గాల మధ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం, విద్యా ర్థులకు 2 లక్షల డాలర్ల పరిహారంతో పాటు మాస్టర్స్ డిగ్రీలు ప్రదానం చేసేందుకు వర్సిటీ అంగీకరించింది. భవిష్యత్తులో వారు అదే యూనివర్సిటీలో చదువుకోవడానికి లేదా ఉద్యోగం చేయడానికి వీల్లేకుండా నిబంధన విధించింది. దీంతో తమ పీహెచ్‌డీలను మధ్యలోనే వదిలేసి, ఇటీవల విద్యార్థులు భారత్‌కు తిరిగి వచ్చారు. నా ఆహారం నా గర్వకారణం. ఏది మంచి వాసన, ఏది చెడు వాసన అనేది సార్వత్రికం కాదు, అది సంస్కృతిపై ఆధారపడి ఉంటుందని ఆదిత్య ప్రకాశ్ పేర్కొన్నారు. ఇలాంటి ఫుడ్ రేసిజంను సవాలు చేయవచ్చనే సందేశం వెళితే, అదే అసలైన విజయమని ఆయన అన్నారు.



## భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందం దిశగా అడుగులు

### - జైశంకర్- రూబియో ఫోన్ సంభాషణ
### - వాణిజ్యం, రక్షణ సహకారంపై చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 14: భారత్– అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై కీలక ముందడుగు పడింది. వాణిజ్య ఒప్పందం సమస్యపై ఇరుపక్షాల మధ్య కొంత సంప్రదింపులు జరుగుతాయని కొత్తగా నియమితులైన అమెరికా రాయబారి సెర్గియో గోర్ చెప్పిన మరుసటి రోజే ఇరుదేశాల విదేశాంగ మంత్రుల మధ్య ఫోన్ సంభాషణ జరిగింది. విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో ఫోన్‌లో సంభాషించారు. ఈ సందర్భంగా వాణిజ్యం, కీలక ఖనిజాలు, అణుశక్తి, రక్షణ రంగాలలో సహకారంపై చర్చలు సాగాయి. ఇదే విషయాన్ని జైశంకర్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. "రూబియోతో మంచి సంభాషణ జరిపా, వాణిజ్యం, కీలక ఖనిజాలు, అణు సహకారం, రక్షణ, ఇంధనం గురించి చర్చించాం. అలాగే ఇతర సమస్యలపై నిరంతరం సంప్రదింపులు జరుపుకోవాలని అంగీకరించాం" అంటూ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. రష్యా చమురు కొనుగోళ్లపై 25శాతం సుంకంతో సహా, భారత్ వస్తువులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకంగా 50శాతం సుంకాలు విధించిన తర్వాత భారత్– అమెరికా సంబంధాలు దెబ్బతిన్నాయి. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ఇరుపక్షాలు గత సంవత్సరం అనేక రౌండ్ల చర్చలు జరిపాయి. అయితే, అమెరికా ఒంటెద్దు పోకడలతో చర్చలు అర్ధంతరంగా నిలిచి పోయాయి. ఈ నేపథ్యంలోనే జైశంకర్– రూబియో చర్చలు జరపడం ప్రాధాన్యత ఏర్పడింది.

## సంక్షిప్తంగా..

### కెనడాలో భారతీయుడి హత్య!



న్యూఢిల్లీ, జనవరి 14: కెనడాలో ఓ భారతీయుడు హత్యకు గురయ్యాడు. సర్రే నగరంలో పంజాబ్‌కు చెందిన వ్యాపారవేత్త బిందర్ గర్చా (48) తన ఇంటికి కొంత దూరంలో తీవ్ర గాయాలతో పడి ఉండడాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అతడు బుల్లెట్ గాయాలతో ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించారు. బిందర్ కొన్నేళ్లుగా కెనడాలోనే నివాసం ఉంటూ స్టూడియో - 12 పేరుతో ఫొటో స్టూడియో నడుపుతున్నట్లు తెలిపారు. అయితే ఈ హత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. కాల్పులకు తెగబడిన దుండగులు వాడినదిగా భావిస్తున్న కాలిపోయిన వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

### మధ్యప్రదేశ్ భింద్ జిల్లాలో పరువు హత్య!


భింద్(మధ్యప్రదేశ్), జనవరి 14: మధ్యప్రదేశ్‌లోని భింద్‌జిల్లాలో కూతురు వేరొక కులానికి చెందినవారినిపెళ్లిచేసుకుందని కన్న తండ్రే కాల్చి చంపాడు. భింద్ జిల్లాలోని ఖిరియా థాపక్‌గ్రామంలో ఈసంఘటన జరిగింది. భింద్‌ఎస్‌డిఒపి సంజయ్ కోచా మాట్లాడుతూ తండ్రి మున్నేష్ ఈఘాతుకానికి పాల్పడినట్లు అంగీకరించాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. కుమార్తెను హత్యచేయడానికి గల అసలు కారణాలను నిందితుడినుంచి రాబట్టనున్నట్లు తెలిపారు. భారతీయ న్యాయసంహితపరిధిలో హత్యకేసు నమోదు చేసామని,

అలాగే అక్రమ మారణా యుధం కలిగి ఉన్నందుకుగాను తండ్రి మునేష్‌ధనుక్‌పైనా మరో కేసు కూడా నమోదుచేసినట్లు ఎస్డీఓపీ తెలిపారు.

### రాజ్యసభకు వెళ్లడం లేదని ప్రకటించిన దిగ్విజయ్‌సింగ్

భోపాల్, జనవరి 14: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్ మూడోసారి రాజ్యసభకు పోటీ చేయడం లేదని వెల్లడించారు. ఏప్రిల్ 2026లో ఆయన పదవీకాలం ముగియనున్నది. మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ శాఖ అధ్యక్షుడు ప్రదీప్ అహిర్‌వార్ నుంచి అభ్యర్థన రావడం వల్ల దిగ్విజయ్ తన రాజ్యసభ సీటును త్యాగం చేయబోనున్నట్లు తెలుస్తున్నది. షెడ్యూల్ కులాలకు చెందిన నేతను ఎగువ సభకు పంపాలని భావిస్తున్నట్లు ప్రదీప్ తెలిపారు. జనవరి 13వ తేదీన ప్రదీప్‌ఓ లేఖ రాశారు. సామాజిక న్యాయం కోసం మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ సీటుపై ఓ దళితుడిని పంపాలని భావిస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు.

### ఉగ్రవాద నిరోధంలో కెనడా 40 యేళ్లుగా విఫలం: దినేశ్ పట్నాయక్



న్యూఢిల్లీ, జనవరి 14: ఉగ్రవాదాన్ని అరికట్టడంలో కెనడా 40 ఏళ్లుగా విఫలమవుతూనే ఉందని అక్కడి భారత హైకమిషనర్ దినేశ్ పట్నాయక్ అన్నారు. అందువల్లే భారత్ వ్యతిరేక కుట్రలకు ఒట్టావా కేంద్రంగా మారుతోందని విమర్శించారు. కెనడా మీడియా సంస్థ సిబిసికి దినేశ్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య ఘటన ప్రస్తావనకు రాగా ఈ కేసులో భారత్‌పై కెనడా ఆరోపణలను ఆయన మరోసారి తిప్పికొట్టారు. కెనడా గడ్డ నుంచి జరుగుతోన్న ఉగ్ర కుట్రల గురించి మేం 40 ఏళ్లుగా చెబుతూనే ఉన్నాం. ఉగ్రవాద కట్టడికి ఈ దేశ నేతలెవరైనా చర్యలు చేపట్టారా? ఈ కేసుల్లో కనీసం ఒక్కరికైనా శిక్ష పడిందా? కెనడా ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తోంది. ఉగ్రవాదుల గురించి భారత్ లేవనెత్తిన ఆధారాలు కావాలని డిమాండ్ చేస్తోంది. మరి మా దేశంపై కెనడా ఆరోపణలు చేసినప్పుడు కూడా ఆధారాలు చూపించాలి కదా. ఆరోపణలు చేయడం సులువే.

### హరిజన, గిరిజన పదాల తొలగింపు: హర్యానా ప్రభుత్వం

చండీగఢ్, జనవరి 14: హర్యానా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విభాగాలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలకు అత్యంత కీలకమైన ఆదేశాలను జారీ చేసింది. ఇకపై అధికారిక పత్రాల్లో, ఉత్తరప్రత్యుత్తరాల్లో, రికార్డుల్లో హరిజన్ , గిరిజన్ అనే పదాలను ఎట్టిపరిస్థితుల్లోనూ వాడకూడదని స్పష్టం చేసింది. ఈ మేరకు హర్యానా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం ఉత్తర్వులను వెలువరించింది. భారత రాజ్యాంగంలో ఎక్కడా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించి హరిజన్ లేదా గిరిజన్ అనే పదాల ప్రస్తావన లేదని ప్రభుత్వం ఈ సందర్భంగా గుర్తు చేసింది. కేంద్ర ప్రభుత్వం గతంలోనే ఈ పదాల వాడకాన్ని నిలిపివేయాలని స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చినప్పటికీ కొన్ని విభాగాలు ఇంకా వీటిని ఉపయోగిస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది.

# అత్యంత ఖరీదైన విడాకులు

## జోహో అధినేత రూ.15వేల కోట్ల బాండ్ డిపాజిట్‌చేయాలనికోర్టు ఆదేశం
## విడాకుల కేసు దాఖలుచేసిన ప్రమీలా శ్రీనివాసన్



కాలిఫోర్నియా, జనవరి 14: జోహో అధినేత శ్రీధర్ వేంబు, ఆయన భార్య ప్రమీలా శ్రీనివాసన్ మధ్య గత కొన్నేళ్లుగా సాగుతున్న విడాకుల పోరాటం కీలక మలుపు తిరిగింది. విడాకుల ప్రక్రియ కొనసాగుతుండగానే ప్రమీల ఆర్థిక ప్రయోజనాలను కాపాడేందుకు శ్రీధర్ వేంబును 1.7 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 15,000 కోట్లు) విలువైన బాండ్‌ను కోర్టులో డిపాజిట్ చేయాలని కాలిఫోర్నియా కోర్టు ఆదేశించింది. ప్రపంచవ్యాప్తంగా చూస్తేబిల్ గేట్స్, జెఫ్ బెజోస్ వంటి దిగ్గజాల తర్వాత నాలుగో అత్యంత ఖరీదైన విడాకుల కేసుగా ఈ కేసు రికార్డు సృష్టించింది. 1993లో శ్రీధర్ వేంబు, ప్రమీలా శ్రీనివాసన్ వివాహం జరిగింది. దాదాపు 25 ఏళ్ల పాటు అమెరికాలో కలిసి ఉన్న ఈ దంపతులకు ఒక కుమారుడు ఉన్నాడు. 2020లో ప్రమీల విడాకుల కోసం దరఖాస్తు చేసుకుని ఆమె తన భర్తపై పలు ఆరోపణలు చేశారు. ప్రత్యేక అవసరాలు ఉన్న తమ కుమారుడిని, తనను అమెరికాలోనే వదిలేసి శ్రీధర్ వేంబు శాశ్వతంగా భారత్‌కు వెళ్లిపోయారని ఆమె వాపోయారు. కాలిఫోర్నియాలోని ఉమ్మడి ఆస్తి చట్టాల నుంచి తప్పించుకోవడానికి శ్రీధర్ వేంబు జోహో కంపెనీ షేర్లను, మేధో సంపత్తిని తన తోబుట్టువుల పేరిట రహస్యంగా బదిలీ చేశారని ఆరోపించారు. అది మాత్రమే కాకుండా పెళ్లయినప్పటి నుంచి కంపెనీ తనదేనని చెప్పిన శ్రీధర్ విడాకుల సమయానికి తన వాటా కేవలం 5 శాతమేనని, మిగిలిన 80 శాతానికి పైగా వాటా తన సోదరి రాధా వేంబు, సోదరుడు శేఖర్ వేంబులకు ఉందని కోర్టులో చెప్పడం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని ప్రమీల పేర్కొన్నారు. శ్రీధర్ వేంబు ఈ ఆరోపణలను పూర్తిగా తోసిపుచ్చారు. తాను గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేసేందుకే భారత్‌కు వచ్చానని తన భార్యా పిల్లలను కూడా రమ్మని కోరానని ఆయన వివరణ ఇచ్చారు. షేర్ల బదిలీలో ఎలాంటి అక్రమాలు జరగలేదని, మొదటి నుంచి తన కుటుంబ సభ్యులకూ అందులో వాటాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. జోహో మేధో సంపత్తిని 50 మిలియన్ డాలర్లకు ఇండియా కంపెనీకి విక్రయించినా.. ఆ నిధులు ఇంకా అమెరికా కంపెనీ దగ్గరే ఉన్నాయని ఆయన వాదించారు. ప్రస్తుతం శ్రీధర్ వేంబు నికర ఆస్తి విలువ సుమారు 5.85 బిలియన్ డాలర్లుగా అంచనా. కాలిఫోర్నియా కోర్టు ఈ బాండ్ ఆర్డర్‌తో పాటు జోహోకు చెందిన కొన్ని అమెరికా విభాగాలపై పర్యవేక్షకుడిని కూడా నియమించింది. శ్రీధర్ వేంబు తరపు లాయర్లు ఈ ఆదేశాలను సవాలు చేస్తూ అప్పీల్‌కు వెళ్లారు.

# 'డిజిటల్ ఐడి'లపై బ్రిటన్ వెనకడుగు!

లండన్, జనవరి 14: దేశంలో వలసలను నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలకు డిజిటల్ ఐడిలు దోహదపడతాయని భావించిన బ్రిటన్.. తాజాగా ఈ ప్రణాళికపై వెనక్కి తగ్గింది. దేశంలో ఉద్యోగం పొందడానికి డిజిటల్ ఐడి కార్డు తప్పనిసరి కాదని పేర్కొంది. ఈ విధానంపై ప్రతిపక్షాలతోపాటు అధికార పక్షం నుంచీ విమర్శలు రావడంతో యుకె ప్రధాని కీర్‌స్టార్మర్ దీనిపై యూటర్న్ తీసుకున్నట్లు తెలుస్తోంది. బ్రిటన్ పౌరులు, నివాసితులు దేశంలో పనిచేయాలంటే డిజిటల్ ఐడి కార్డులు ఉండాలని ప్రధాని కీర్ స్టార్మర్ గతంలో స్పష్టం చేశారు. దేశంలో అక్రమ వలసలను నియంత్రించడంలో దోహదపడుతుందని గత సెప్టెంబరులో పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణ, సంక్షేమం, చిన్నారుల రక్షణతోపాటు ప్రభుత్వ సర్వీసులను మరింత సులభతరం చేస్తుందన్నారు. ఈ క్రమంలో భారత్‌లోని 'ఆధార్' వ్యవస్థ గురించి తెలుసుకునేందుకు స్టార్మర్ ఆసక్తి చూపారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత సామాన్య పౌరులకు ఈ తరహా డిజిటల్ ఐడి కార్డులను బ్రిటన్ తప్పనిసరి చేయలేదు. ఈ అంశం దశాబ్దాలుగా వివాదాస్పదంగానే ఉంది. మాజీ ప్రధాని టోనీబ్లెయిర్ కూడా వీటిని ప్రవేశపట్టేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేదు. ఉగ్రవాదంపై పోరు, మోసాలను నియంత్రించడానికి ఇదో మార్గమని అప్పట్లో ఆయన చెప్పారు. కానీ, పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛను ఉల్లంఘించడంతోపాటు సమాచారానికి ముప్పు ఏర్పడుతుందని పౌర హక్కుల కార్యకర్తల వాదనతో ఆయా ప్రభుత్వాలు వెనకడుగు వేస్తున్నాయి.

15-1Pg6exHMNWJQE.qxd:15-1Pg6exHMNWJQE.qxd 1/1/02 6:45 AM Page 1



# వైభవోపేతంగా గోదాదేవి కల్యాణం

## దైవిక అనుభూతితో పులకించిన భక్తజనులు



విజయవాడ, జనవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పున్నమ్మ తోటలోని దేవస్థానంలో నిర్వహించిన గోదాదేవి కల్యాణం భక్తుల హృదయాలను పరవశింపజేసింది. శ్రీవైష్ణవ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ఈ పుణ్యకార్యక్రమం ఆధ్యాత్మిక శోభతో, వేద మంత్రోచ్చారణల నడుమ అత్యంత ఘనంగా సాగింది. ఆలయ ప్రాంగణం అంతటా మంగళవాయిద్యాల నాదాలు, సుగంధ పుష్పాల అలంకరణలు భక్తుల్లో ప్రత్యేకమైన ఆనందాన్ని నింపాయి. ధనుర్మాసం ఆరంభం నుంచి దేవస్థానంలో నిత్యం గోదాదేవి, శ్రీకృష్ణుల స్వామి వార్లకు నిత్య కైంకర్యాలు అర్పించారు. ఆండాళ్ గా ప్రసిద్ధి చెందిన గోదాదేవి, పరమభక్తితో విష్ణువునే వరుడిగా కోరిన మహానుభావురాలు. ఆమె భక్తి, త్యాగం, ప్రేమకు ప్రతీకగా ఈ కళ్యాణోత్సవాన్ని తిరుమలలో నిర్వహించడం విశేషంగా భావిస్తారు. గోదాదేవి కల్యాణం ద్వారా భక్తి మార్గంలో నిలకడ, దైవానుభూతి ఎంత శ్రేష్ఠమో భక్తులకు తెలియజేస్తుంది. ధనుర్మాసం ముగింపు సందర్భంగా ఆలయ పండితులు మురళీకృష్ణ స్వామి అయ్యంగార్, వెంకట శశికిరణ్ శాస్త్రోక్తంగా వేద మంత్రాలు చదువుతూ గోదాదేవి కథను వివరించారు. విష్ణుచిత్తుడు (పెరియాళ్వారు) తులసీవనంలో పాదాలు తీస్తుండగా అయోనిజురాలైన గోదాదేవి భూమిలో దొరికింది. ఆమెను కోదై (పూలమాల) పేరుతో పెంచుకున్నారు. కాలక్రమేణా గోదాగా పిలిచేవారు. గోదాదేవి (ఆండాళ్) శ్రీరంగనాథుడితో ఐక్యమైన ఘటన భోగి రోజునే జరిగినట్లు పురాణాలు చెబుతాయి. ఆమె తులసీ మాలలు తయారు చేసి విష్ణుమూర్తికి అర్పించుకుని, తిరుప్పావై వ్రతంతో పరమాత్మను పొందిన మహిమ ఈ రోజు పునరావృతం అవుతుంది. ఈ కళ్యాణం సంతానం, కల్యాణ ప్రాప్తికి ఫలదాయకం అని భక్తుల విశ్వాసం. ధనుర్మాస చివరి రోజైన భోగి రోజు విష్ణుచిత్తుని కలలో శ్రీరంగనాథుడు కనిపించి గోదాను శ్రీరంగానికి తీసుకురావాలని చెప్పాడు. అక్కడ భక్తుల సమక్షంలో గోదా రంగనాథునితో ఐక్యమైంది, ఆ కళ్యాణ మహిమ ఏటా భోగి రోజు పునరావృతమవుతుందని గోదాదేవి కళ్యాణ విశిష్టతను వివరించారు. కళ్యాణ వేడుకలకు హాజరైన భక్తులు దైవికమైన అనుభూతితో ఆశీర్వచనం కోసం ప్రార్థించారు. గోదాదేవి కళ్యాణ మహోత్సవ వేడుకలలో పాల్గొనే సంతానం లేని దంపతులకు సంతానం కలుగుతుందనేది పురాణ గాథ. పెద్ద సంఖ్యలో భక్తుల రాక పురస్కరించుకొని ఆలయ పర్యవేక్షకులు మల్లికార్జున, ఇన్స్పెక్టర్ లలిత రమాదేవి పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. సుమారు 3000 మందికి పైగా కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు తరలివచ్చారు. దేవస్థానం అధికారులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులందరూ కల్యాణోత్సవాన్ని భక్తి పారవశ్యంతో తిలకించారు.

# రాయదుర్గంలో కమనీయంగా...

## - కల్యాణోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు కుటుంబ సభ్యులు

రాయదుర్గం, జనవరి 14 ప్రభాతవార్త: రాయదుర్గం పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ గోదాదేవి శ్రీ రంగనాథ స్వామి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఉదయము శ్రీ స్వామివారికి సుప్రభాత సేవ పంచామృత అభిషేకం పుష్పాలంకరణ నైవేద్య పూజలు నిర్వహించారు. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కల్యాణకట్టలో శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కుమారై అల్లుడు పూజలో కూర్చున్నారు. అనంతరం కల్యాణోత్సవ మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం భావించారు. ఈ సందర్భంగా కల్యాణోత్సవాన్ని హాజరైన భక్తులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఇఒ. నరసింహారెడ్డి పాల్గొన్నారు.



# శ్రీశైలంలో సంప్రదాయబద్ధంగా భోగి మంటలు

శ్రీశైలం ప్రాజెక్టు, జనవరి 14 ప్రభాతవార్త: సంస్కృతీ సంప్రదాయ పరిరక్షణలో భాగంగా దేవస్థానం బుధవారం వేకువజామున భోగిమంటలు కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రధాన ఆలయ మహాద్వారం ఎదురుగా గంగాధర మండపం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఎ.వి.రమణ, ప్రత్యేక ఆహ్వానితులు ఎ. శ్రీనివాసులు, శ్రీస్వామివారి ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, పలువురు అర్చకస్వాములు తదితర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా అర్చక స్వాములు, వేదపండితులు లోకకళ్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా పిడకలు, ఎండుగడ్డి, వంట చెరుకుని వేసి భోగిమంటలను వేశారు. సంక్రాంతి సందర్భంగా వేసే భోగిమంటలకు మన సంప్రదాయంలో ఎంతో విశిష్టత ఉంది. ఈ భోగిమంటలు వేయడం వలన దుష్టపీడలు విరుగడై, అమంగళాలు తొలగి సకలశుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది. ముఖ్యంగా మన సంస్కృతి సంప్రదాయాలపై అందరికీ మరింత అవగాహన కల్పించాలనే భావనతో ఏటా దేవస్థానం ఈ భోగిమంటల కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

# వైభవంగా కొల్లాపురమ్మ జాతర

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

బ్రహ్మసముద్రం, జనవరి 14 ప్రభాతవార్త: బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురం గ్రామంలో జరుగుతున్న కొల్లాపురమ్మ దేవి జాతర మహోత్సవానికి గ్రామస్థుల ఆహ్వానం మేరకు జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, వారి మిత్రుడు ముత్తినేని రాజగోపాల్, టిడిపి సీనియర్ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ముత్తినేని రాజగోపాల్ అమ్మవారి ఆలయానికి చేరుకుని కొల్లాపురమ్మ అమ్మవారికి పట్టు చీర, పూలమాలలు సమర్పించి మొక్కులు చెల్లించి అమ్మవారికి దర్శనం చేసుకొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామంలోని మండల పార్టీ అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములు, పాలబండ్ల సురేంద్ర బీఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీమెంబర్ అమర రామ్మోహన్ చౌదరి, అమర పాతిరెడ్డి, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అమర గంగిరెడ్డి, పాలబండ్ల లోకేష్, అమర చెన్నకేశవ రెడ్డి, మాజీ ఎంపిటిసి వడ్డే నారాయణ, బోయ నారాయణ, గొల్ల శివయాదవ్ తదితరులు ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను ఆప్యాయంగా పలకరించి వారి ఆతిథ్యం స్వీకరించారు.



గురవయ్యలతో కలిసి విన్యాసాలు చేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్



గంగిరెద్దు విన్యాసాన్ని తిలకిస్తున్న పరిటాల శ్రీరామ్

# ధర్మవరంలో సంబరాల సంక్రాంతి

- భోగి వేడుకల్లో సత్యకుమార్, పరిటాల శ్రీరామ్, చిలకం
- ఆటలపోటీలను పర్యవేక్షించిన నేతలు

ధర్మవరంటౌన్, జనవరి 14 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడా మైదానంలో సంక్రాంతిసంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సంబరాలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆయన సతీమణితో కలిసి కాలేజ్ సర్కిల్ నుండి ఎద్దులబండిపై క్రీడా మైదానానికి చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన శ్రీవిఘ్నేశ్వరస్వామికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భోగిమంటలు వెలిగించారు. ఈ సంక్రాంతి సంబరాల్లో నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఎస్పీ దంపతులతో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్ హరిదాసు గంగిరెద్దు ప్రదర్శనలు, గ్రామీణ కుటీరాలు, పాల పొంగులు, నవధాన్యాల ప్రదర్శన, కీలు గుర్రాలు, గురవయ్యలు, ఉరుములు వంటి సంప్రదాయాల కళారూపాలను ఆసక్తిగా తిలకించారు. కీలుగుర్రాలు, గురవయ్యలు, ఉరుముల కళాకారులతో కలిసి మంత్రి స్వయంగా నృత్యాలు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ... భోగి అనేది మకరసంక్రాంతికి ముందు రోజు జరుపుకునే పండుగ అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు తరతరలాలకు అందాలంటే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం జరగాలన్నారు. గ్రామీణ ఐక్యతను గుర్తుచేసే సంక్రాంతి సంబరాలు యువతలో కూడా సంప్రదాయాలపై గౌరవాన్ని పెంపొందిస్తాయన్నారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ మంత్రి సత్యకుమార్ ధర్మవరంకు నిజమైన పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చారన్నారు. సంక్రాంతి అంటే రైతుల పండగ అని ఇక్కడ రైతులకు ఉపయోగపడే విధంగా అత్యాధునిక పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ స్టాల్స్ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ధర్మవరంలో నిర్వహించిన సాంప్రదాయబద్దంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయన్నారు. కానీ కాలం మారుతున్న కొద్ది కొన్నింటిని కాపాడుకోవాల్సి బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, దూదేకుల సంఘం రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ రాళ్లపల్లి షరీప్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు, టిడిపి నాయకులు చింతలపల్లి మహేశ్, పణికుమార్, పరిశే సుధాకర్, సంధా రాఘవ, భీమనేని ప్రసాద్ నాయుడు, విజయ్ సారథి, చిగిచెర్ల రాఘవరెడ్డి, జింకా పురుషోత్తం, మాధవరెడ్డి, గుడిపాటి చంద్ర, రాజ్‌కుమార్ నాయుడు, పళ్లెం క్రిష్ణ, కేశగాళ్లశీన, కొత్తపేట ఆది, బాబుసాబ్, చట్టా లక్ష్మీనారాయణ గంగారపు రవి, ధనుంజయ నాయుడు, హేమరాజు, కిరోసిన్ పోతలయ్య, శివరాం, మేకల లోకేష్, ఇర్షాద్, కత్తుల బాబ్జి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబుళేశు, పట్టణ, రూరల్ అధ్యక్షులు జింకా చంద్ర, గొట్లూరు చంద్ర, పోతుల నాగేపల్లి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి ఎడ్ల విజేత అభయాంజనేయ స్వామి బాపట్ల ఎడ్ల జట్టు

కోవూరు (నెల్లూరు), జనవరి 14, ప్రభాతవార్త: కోవూరులో బుధవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలలో బాపట్ల జిల్లా అభయాంజనేయ స్వామి ఎడ్ల జట్టు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ప్రథమ స్థానం పొందిన ఈ జట్టుకు రూ.40,000 లతో పాటు వెండి కప్పును కూడా అందజేశారు. ద్వితీయ బహుమతిని సాధించిన చాముండేశ్వరి సీ ఫుడ్స్ గంగపట్నం ఎడ్ల జట్టుకు రూ25,000లతో పాటు వెండి కప్పును అందజేశారు. తృతీయ బహుమతి 20,000సాధించిన నలబోతు సాయిహర్ష బాపట్ల జిల్లా ఎడ్ల జట్టు, నాల్గవ బహుమతి 15,000 పొందిన అత్తిరాజు లాస్య యల్లాయపాలెం ఎడ్ల జట్టు, ఐదో బహుమతి 10,000లను తలారి శ్రీలక్ష్మి గంగవరం ఎడ్ల జట్టు పొందారు. ఈ కార్యక్రమంలో ఊహించని రీతిలో ప్రేక్షకులు హాజరుకావటంతో నిర్వాహకులు ఆనందంతో పొంగిపోయారు.



గిరిప్రదక్షిణ ఏర్పాట్లును పరిశీలిస్తున్న ఇఓ

# శ్రీకాళహస్తీశ్వ రాలయంలో గిరి ప్రదక్షిణకు విస్తృత ఏర్పాట్లు

శ్రీకాళహస్తి, జనవరి 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వ రాలయం తరఫున సంక్రాంతి సందర్భంగా నిర్వహించే గిరి ప్రదిక్షణకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ డి.బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన గిరిప్రదక్షిణ నిర్వహించే 22 కిలో మీటర్ల మార్గంలోని ఏర్పాట్లను ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది గిరి ప్రదక్షిణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. మహాశివ రాత్రిలో జరిగే తమ కల్యాణానికి కైలాసగిరుల్లో వెలసిన ముక్కోటి దేవతలకు ఆహ్వానంగా సంక్రాంతి గిరి ప్రదక్షిణ నిర్వహిస్తామన్నారు. గిరి ప్రదక్షిణకు లక్షలాది మంది పాల్గొంటారు కాబట్టి ఏర్పాట్లు విస్తృతంగా చేపట్టడమే కాకుండా భక్తులకు సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ముఖ్యంగా మార్గమధ్యంలో దేవస్థానం మండపాల వద్ద భక్తులకు మంచినీరు, ఫ్రూట్ స్టాల్స్ ను ఏర్పాటుకు పరిశీలించినట్లు తెలిపారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా అంజూరు వారి మండపం నుంచి ఎదురు సేవ మండపం వరకు సిమెంటు రోడ్డు పక్కన రోడ్డు వెడల్పుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కొన్ని ముఖ్యప్రదేశాల్లో రోడ్ సైడ్ రైలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక భక్తులకు కనువిందు చేయుటకు ప్రతి మండపాన్ని పూలతో ముస్తాబు చేయనున్నట్లు వివరించారు. ఇక దారిని పరిశుభ్రంగా ఉంచుటకు పారిశుద్ధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఇఓ వివరించారు. ఈ పరిశీలనలో తిరుపతికి మంచినీటిని అందించే రామాపురం రిజర్వాయర్ వద్ద ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇక భక్తులకు ప్రతి మండపం వద్ద భక్తులకు భోజన వసతి కల్పించినట్లు వివరించారు. ఈ పరిశీలనలో ఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇ వేణుగోపాల్ రెడ్డి, శానిటరి ఇన్స్పెక్టర్ వెంకటకృష్ణారెడ్డి, సిసి ప్రదీప్‌రెడ్డి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# గొబ్బెమ్మల పండుగకు పటిష్ట ఏర్పాట్లు

## రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ




నెల్లూరు, జనవరి 14, ప్రభాత వార్త - వైద్యం: నెల్లూరు జిల్లాలో పవిత్రమైన పెన్నానది తీరంలో ప్రతి ఏటా సంప్రదాయబద్ధంగా నిర్వహించే గొబ్బమ్మల పండుగ ఏర్పాట్లను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ బుధవారం అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్టమైన భద్రత, వసతి ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గొబ్బెమ్మల పండుగకు సుమారు 15 వేల మందికి పైగా భక్తులు తరలివస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. అందుకు తగ్గట్టుగానే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్పొరేషన్, పోలీసు, ఫైర్, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, టూరిజం దేవాదాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. భక్తుల భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహారించాలని మంత్రి స్పష్టం చేశారు. నీటి అంచున పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గొబ్బెమ్మల పండుగ నిర్వహించే ఏటి ప్రాంతంలో స్వయంగా మనిషిని దింపి నీటి లోతును పరిశీలించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రద్దీకి అనుగుణంగా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి అన్ని మౌలిక వసతులను కల్పించాలని భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. పెన్నా నదీ ఒడ్డున ప్రతి ఏటా గొబ్బమ్మ పండుగ నిర్వహించడం మన ఆనవాయితీ అని, ఈ పండుగకు 15 వేల మందికి పైగా భక్తులు తలరి వస్తారని అంచనా. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు, జాగ్రత్తలు, భద్రతపై అధికారులతో సమీక్ష నిర్వహించాం. ఏటిలో నీటి సదుపాయం ఉన్నందున ఈసారి ఒక పక్కా గొబ్బమ్మల పండుగకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ఆర్డీవో అనూష, డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి, 52వ డివిజన్ కార్పొరేటర్ అస్మా మైనుద్దిన్, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో భోగి సంబరాలు



నెల్లూరు, జనవరి 14 ప్రభాతవార్త: నెల్లూరు నగరంలోని రంగనాయకులపేటలో వెలసిన చారిత్రక ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానములో భోగి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నెల రోజుల పాటు సాగిన ధనుర్మాస ఉత్సవాలు ఈరోజుతో సంపూర్ణమవ్వడంతో, ఆండాళ్ తల్లి (గోదాదేవి) భక్తికి మెచ్చి రంగనాథ స్వామి ఆమెను పరిణయమాడే ఈ ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భోగి పండుగ సందర్భంగా తెల్లవారుజామునే ఆలయంలో స్వామివారికి సుప్రభాత సేవ, విశేష అర్చనలు నిర్వహించారు. ధనుర్మాస వ్రత ముగింపు సందర్భంగా తిరుప్పావై ముగింపు పాశురాల పఠనం (శాత్తుమురై) శాస్త్రోక్తంగా జరిగింది. సాయంత్రం 7.00 గం॥లకు శుభ ముహూర్తంలో శ్రీ గోదాదేవి, శ్రీ రంగనాథ స్వామి వార్ల ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో, విశేష ఆభరణాలతో అలంకరించి మండపానికి వేంచేపు చేశారు. అర్చకుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ ఎదుర్కోలు ఉత్సవం, పూలమాలల మార్పిడి, మాంగళ్యధారణ మరియు తలంబ్రాల ఘట్టం కన్నులపండువగా సాగింది. కళ్యాణానంతరం భక్తులందరికీ స్వామివారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. లోక కల్యాణం కోసం, పాడిపంటలు వృద్ధి చెందాలని కోరుతూ నిర్వ హించిన ఈ వేడుకలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, అర్చక స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అరండల్ పేట శివాలయంలో ఘనంగా మకరజ్యోతి దర్శనం

గుంటూరు, జనవరి 14 ప్రభాతవార్త: గుంటూరు అయ్యప్ప సేవా సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక అరండల్ పేట శివాలయంలో బుధవారం సాయంత్రం 6.45 గం.లకు సిరిపురపు స్వరాజ్యలక్ష్మి (తల్లి) మకర జ్యోతిని వెలిగించారు. శబరిమలైలోని అయ్యప్ప సన్నిధిలో జరిగే మకర విళ్ళక్కు పర్వదినాన్ని పురస్కరించుకొని మకరజ్యోతి దర్శనం కార్యక్రమం నిర్వహిస్తారు. అలాగే గుంటూరు అరండల్ పేట శివాలయంలో వేంచేసి ఉన్న శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో కూడా మకర జ్యోతి దర్శనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత ఉత్తరా నక్షత్ర దర్శనం తర్వాత మకర జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం శ్రీ ధర్మశాస్త హోమ కార్యక్రమం, పూర్ణాహుతి, సాయంత్రం మకరజ్యోతి కార్యక్రమం నిర్వహించి స్వామివారికి పలు ఆభరణాలతో విశేష అలంకరణ, వేద ఘోష నడుమ శాస్త్రోక్తంగా పూజాది కార్యక్రమాలు, దప్పు నాగేశ్వరావు ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిరిపురపు శ్రీధర్, ఆలయ ధర్మకర్త ఏకా ప్రసాద్, అర్చకులు కుందుర్తి సుబ్రహ్మణ్యం, కుందుర్తి భాస్కర్ శర్మ, కుందుర్తి శ్రీనివాస్, మన్నవ రాధాకృష్ణ, డియస్.బాబు, సిరిపురపు అనీషా, ధనేకుల మోహన్, దాలిపర్తి శారద, ప్రసన్న, ఆద్య గాయత్రి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ పేలి ఎనిమిది ఇళ్లు దగ్ధం

సైదాపురం (నెల్లూరు), జనవరి 14, ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి మంటలు అధికంగా వ్యాపించి పూర్తిగా ఎనిమిది ఇళ్లులు దగ్ధమైన సంఘటన ఊటుకూరు గ్రామ సమీపంలోని మిక్స్‌డ్ కాలనీలో బుధవారం చోటు చేసుకుంది. దీంతో ప్రమాదాన్ని గమనించిన గిరిజనులు ఇళ్లల్లో నుంచి భయంతో రోడ్లమీదకి పరిగెత్తడంతో ప్రాణాపాయం లేకుండా బయట పడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అలాగే తహసీల్దార్ ఎం.సుభద్ర, రెవెన్యూ సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుభద్ర మాట్లాడుతూ మిక్స్‌డ్ కాలనీలో నక్క ఏడుకొండలు, బుజ్జమ్మ దంపతులు నివాసముంటున్న ఇంట్లో సుమారు 11గంటల ప్రాంతాల్లో ప్రమాదవశాత్తు గ్యాస్ లీక్ కావడంతో ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. ఈ మంటలు అధికంగా వ్యాపించి పక్కన ఉన్న ఏడు ఇళ్లల్లో మంటలు చేలరేగడంతో పూర్తిగా దగ్ధమవడం జరిగిందని ఆమె తెలిపారు. దీంతో ఇళ్ళల్లో ఉండే వారు రోడ్లమీదకి పరిగెత్తడంతో పెద్ద ప్రమాదం తప్పిందని ఆమె అన్నారు. ఈ ప్రమాదంలో ఐదు రేకుల ఇళ్ళు, మూడు పూరిగుడిసెలు పూర్తిగా కాలిపోవడంతో ఆస్తినష్టం సుమారు రూ.30నుంచి రూ.40వేల మధ్యలో ఉంటుందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఇళ్లులు కోల్పోయిన వారిని సుమారు 30మంది గిరిజనులను స్థానిక ప్రాథమిక పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి అక్కడికి తరలించడం జరిగిందని, ప్రతి కుటుంబానికి పది కేజీలు బియ్యం, చాపలు, దుప్పట్లు ఇవ్వడం జరిగిందని, అదే విధంగా భోజన సదుపాయం ఏర్పాటు చేశామని ఆమె అన్నారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ ఈ ప్రమాదంలో కట్టుబట్టలు తప్ప సర్వం కోల్పోయామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని గిరిజన కుటుంబాలు విన్నవించారు.




కింద్ర గ్రామంలో సాంప్రదాయ సంక్రాంతి వేడుకలు.. భోగి మంటలు వేసి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే దంపతులు (ప్రభాతవార్త..రాజవొమ్మంగి)



మర్యాద పూర్వక కలయి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వన్నెంరెడ్డి సతీష్ కుమార్. (ప్రభాతవార్త... నర్సీపట్నం )


విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త





## అంబరాన్నంటిన భోగి సంబరం..

**కళ కళలాడిన నగరం.. సందడిగా సంక్రాంతి వేడుకలు ప్రారంభం.. నేత్రపర్వంగా గోదాదేవి కల్యాణం**

ప్రభాతవార్త, విశాఖపట్నం



సంక్రాంతి సంబరాలతో ఉమ్మడి విశాఖ సందడిగా మారింది. బుధవారం నుంచి పండుగలో ప్రధాన ఘట్టం మొదలైంది. అర్థరాత్రి(తెల్లవారితే బుధవారం) నుంచే భోగి మంటలు అంబరాన్నంటాయి. వాడ వాడల్లో యువకులు బృందాలుగా ఏర్పడి కూడళ్లలో మంటలు వేశారు. భోగిమంట చుట్టూ చేరి వెచ్చదనాన్ని ఆస్వాదించేందుకు తెల్లవారు జామునే భోగి మంటలు వేశారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ఉత్సాహంగా జరుపు కున్నారు. రంగవల్లులు, హరిదాసులు, గంగిరెద్దులు, భోగిమంటలు, పిండి వంటలు, బంధుమిత్రుల సందడితో మహా నగరమంతా కళ కళలాడింది. మరోవైపు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కలిసి పిండివంటలు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.నేత్రపర్వంగా గోదాదేవి కల్యాణం..భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం సాయంత్రం గోదాదేవి కల్యాణం నేత్రపర్వంగా జరిగాయి. పెద్దలు, చిన్నారులు తలపై భోగిపళ్లు వేసి నిండూ, నూరేళ్లూ చిరంజీవులుగా మిగతా 8..లో

## నర్సీపట్నంలో ఘనంగా భోగి వేడుకలు..

**- తెలుగు సంస్కృతిని కాపాడుకోవాలి :స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**

**నర్సీపట్నం, జనవరి 14, ప్రభాతవార్త**

నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్పీకర్ దంపతులు సంప్రదాయబద్ధంగా భోగి మంటలు వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మావతి స్వయంగా పొంగలి వండగా, స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిల్లలకు గాలిపటాలను అందించి వారితో కలిసి సందడి చేశారు. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన గంగిరెద్దుల ఆటలు, సోదమ్మ, కొయ్యదొర విన్యాసాలు మరియు వేంకటేశ్వర స్వామి వేషధారణలు, కోలాటం సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు పండుగలు మన సాంప్రదాయానికి ప్రతీకలని, మన సంస్కృతి మనతోనే ఆగిపోకుండా భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా పిల్లలకు మన పండుగల విశిష్టతను వివరించాలని కోరారు. భాషా పరిరక్షణ గురించి మాట్లాడుతూ, పిల్లలు పాఠశాలల్లో ఇంగ్లీష్ నేర్చుకున్నప్పటికీ, ఇంట్లో తల్లిదండ్రులు మరియు పెద్దలతో కచ్చితంగా తెలుగులోనే మాట్లాడాలని హితవు పలికారు. మాతృభాషలో మాట్లాడితేనే అనుబంధాలు బలపడతాయని, అది మన పిల్లలకు నేర్పించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 14 వేల పంచాయతీల్లో ప్రతి గ్రామంలోనూ సంక్రాంతి సంబరాలను ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఘనంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ సతీమణి డాక్టర్ సువర్ణ, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ సతీమణి దివ్యశ్రీ వాకర్స్ క్లబ్ సభ్యులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పురప్రజలు, పిల్లలు పాల్గొన్నారు.







## అరకులోయలో ఘోర రోడ్డు ప్రమాదం

**- ముగ్గురు మృతి.. ఒకరికి తీవ్ర గాయాలు**
**- బెంజిపూర్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీ**
**- పండగపూట విషాదం**

**అరకు రూరల్, జనవరి 14 ప్రభాతవార్త**

అరకు మండలంలో పండగ నాడు విషాదం చోటుచేసుకుంది. ఎంతో ఉత్సాహంగా అరకు లోయ మండలంలో జరుగుతున్న పండగల్లో







పాల్గొనడానికి రెండు ద్విచక్ర వాహనాల్లో వెళ్తున్న నలుగురు యువకులను మృత్యువు వెంటాడింది. రెండు ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న నలుగురు యువకుల్లో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందగా, మరో యువకుడు తీవ్ర గాయాలకు గురై విశాఖ కే జి హెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషాద సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే అరకులోయ మండలంలోని పాత బలుగూడ, చిన్నలబ్బుడు గ్రామాలకు చెందిన కిలో మొస్య, సమర్ధి మోహన్, బురిడీ నిరంజన్, కిలో గంగ బాబు లు ద్విచక్ర వాహనాల్లో ప్రయాణిస్తూ, బెంజిపూర్ గ్రామ సమీపంలోనికి చేరుకునే సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కిలో మొస్య, బురిడీ నిరంజన్, కిలో గంగ బాబు మృతి చెందగా, సమర్ధి మోహన్ అనే యువకుని పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖ కేజీకి తరలించారు. మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందారన్న వార్త మండలంలో విషాదాన్ని నింపింది.

## హోంమంత్రి ఇంటి వద్ద వైభవంగా భోగి వేడుకలు..

**- కుటుంబ సభ్యులతో కలిసి భోగి వేడుకలో పాల్గొన్న హోం మంత్రి అనిత**

**నక్కపల్లి, ప్రభాతవార్త**





నక్కపల్లి మండలంలోని సరిపల్లిపాలెంలో ఉన్న హోం మంత్రి అనిత నివాసం వద్ద భోగి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి అంగరంగ వైభవం ఘనంగా నిర్వహించారు. భోగి పర్వదినం సందర్భంగా మంత్రి నివాసం పండుగ వాతావరణంతో కళకళలాడింది. సాంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన భోగి వేడుకల్లో భాగంగా కేరళ డ్రమ్స్ బృందంతో డప్పు వాయించి హోం మంత్రి అనిత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. హరిదాసు కీర్తనలు, డుడు బసవన్నల ప్రదర్శనలతో మంత్రి నివాసం సందడిగా మారింది. ప్రత్యేక ఆకర్షణగా కేరళ కళాకారుల నృత్య ప్రదర్శనలు సందర్శకులను పెద్ద ఎత్తున అలరించాయి. స్థానిక నాయకులు సరదాగా స్టెప్పులు వేయడంతో వేడుకల ఉత్సాహం మరింత పెరిగింది. పేట నియోజకవర్గ నాయకులతో కలిసి మంత్రి అనిత సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకున్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించిన నేపథ్యంలో ముగ్గుల పరిశీలన సందర్భంగా కుమార్తెతో కలిసి మంత్రి అనిత ముగ్గు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. హోం మంత్రి అనిత తలపాక కట్టి సంప్రదాయంగా ఎడ్ల బండిని తోలి గ్రామీణ సంస్కృతిని మరొకసారి గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భోగి పండుగ వ్యవసాయ సంస్కృతికి ప్రతీకగా, రైతు జీవితంతో విడదీయరాని పండుగ అని పేర్కొన్నారు. పాత కష్టాలను వదిలి, కొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ భోగి పండుగ రాష్ట్ర ప్రజలకు మంచి ఫలితాలు తీసుకురావాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సమృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తూ పాలన సాగిస్తున్నారని మంత్రి అనిత తెలిపారు. మిగతా 8..లో

## సింహగిరిపై అపూర్వ ఆధ్యాత్మిక శోభతో సంక్రాంతి సంబరాలు

**గోపాలపట్నం, జనవరి 14,ప్రభాతవార్త**

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో

**- భోగి మంటలు వెలిగించిన ఈవో ఎన్. సుజాత**
**- పల్లె వాతావరణాన్ని తలపించిన వరాహ క్షేత్రం**





సింహాచలం నేడు భోగి పర్వదినం సందర్భంగా అపూర్వ వైభవంతో దర్శన మిచ్చింది. ధనుర్మాస పుణ్యకాలంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన భోగి వేడుకలు భక్తుల మనసులను పరవశింపజేశాయి.వేకువజాము నుంచే నీలిమేఘంలా భక్తుల ప్రవాహం సింహగిరిని కమ్మేయడంతో ఆలయ ప్రాంగణమంతా గోవిందా.. గోవిందా.. అనే నామస్మరణతో మార్మోగింది. స్వామివారి సన్నిధి వద్ద భక్తుల హృదయాల్లో భక్తి జ్వాలలు వెలిగాయి. మిగతా 8..లో

## మస్కట్ చేరుకున్న ఐఎన్ఎస్వీ కౌండిన్య..

***- 5 వేల ఏళ్ల భారత్-ఒమాన్ సముద్ర సంబంధాలకు పునరుజ్జీవనం..***
***- మస్కట్‌లోని పోర్ట్ సుల్తాన్ ఖబూస్ వద్ద ఐఎన్ఎస్వీ కౌండిన్య సిబ్బందిని స్వాగతించిన కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్***

ప్రభాతవార్త... విశాఖపట్నం



భారత నౌకాదళానికి చెందిన సాంప్రదాయ పద్ధతిలో నిర్మించిన నౌక ఐఎన్ఎస్వీ కౌండిన్య, పోర్బందర్ నుంచి తన తొలి సముద్ర ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తిచేసి మస్కట్ చేరుకుంది. ఇది భారత్-ఒమాన్ దేశాల మధ్య 5 వేల సంవత్సరాల నాటి సముద్ర వారసత్వానికి ప్రతీకగా నిలిచింది. ఈ నౌకతో పాటు సిబ్బందిని కేంద్ర పోర్టులు, నౌకా రవాణా, జలమార్గాల శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ మస్కట్‌లోని పోర్ట్ సుల్తాన్ ఖబూస్ వద్ద ఘనంగా స్వాగతించారు.సాంప్రదాయంగా కుట్టిన పలకలతో నిర్మించిన ఈ పడవ ప్రయాణం, భారత్-ఒమాన్ దేశాల మధ్య ఉన్న లోతైన సముద్ర, సాంస్కృతిక, నాగరిక సంబంధాలను మరోసారి గుర్తుచేస్తోంది. సముద్రాలు రెండు దేశాల మధ్య శతాబ్దాలుగా అనుసంధాన మార్గాలుగా నిలిచి, వాణిజ్యంతో పాటు సాంస్కృతిక పరస్పర సంబంధాలను పెంపొందించాయి. ఇరు దేశాలు దౌత్య సంబంధాల 70వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ సమయంలో ఈ యాత్రకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది.ఈ సందర్భంగా మంత్రి శర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ, ఇది కేవలం ఒక సముద్ర ప్రయాణం కాదు, ఇది రెండు దేశాల మధ్య ఉన్న ప్రాచీన నాగరిక బంధానికి ప్రతీక. ఈ కుట్టిన పడవ మస్కట్ చేరడం భారత్-ఒమాన్ స్నేహానికి చారిత్రక గుర్తు. ఈ సంబంధం వాణిజ్యంతో బలపడింది, పరస్పర గౌరవంతో మరింత పటిష్టమైంది. ఐఎన్ఎస్వీ కౌండిన్య గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీజీ దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. మిగతా 8..లో

## గుజరాత్ స్టీల్ ప్లాంట్ సందర్శన ఎంతో సంతోషం కలిగించింది: తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి

**నక్కపల్లి,ప్రభాతవార్త**

గుజరాత్ లో ఉన్న ఆర్సి లాల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ సందర్శించే సమయంలో అన్ని విభాగాలు చూసిన నేపథ్యంలో ఎంతో సంతోషం కలిగించిందని తాసిల్దార్ ఆర్ .నరసింహమూర్తి అన్నారు .ఈ నెల 9వ తేదీన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ల సారధ్యంలో గుజరాత్ లోని ఉన్న స్టీల్ ప్లాంట్ ను ఎస్ డి సి అనిత ఆధ్వర్యంలో తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, సర్పంచులు తల్లా భార్గవ్, కాళ్ల శ్రీనివాస్, శంకర రావు, సూరకాసుల పెద్ద గోవిందు తదితరులు కలసి సందర్శనకు వెళ్లిన విషయం తెలిసిందే.! ఈ సందర్శన అనంతరం నక్కపల్లి చేరుకున్న తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి తాసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అజీర స్టీల్ ప్లాంట్ 25 సంవత్సరాల క్రితం గుజరాత్ లో ఏర్పాటు చేశారని ,ఆ స్టీల్ ప్లాంట్ ను ఏ విధంగా ఏర్పాటు చేశారు.. అక్కడ సి ఎస్ ఆర్ నిధులు ఏ విధంగా ఉపయోగించారు.. రైతులకు ఏ విధంగా మెరుగైన అవకాశాలు కల్పించారు.. వారి పిల్లలకి ఎటువంటి చదువులు అందిస్తున్నారు.. కార్మికులకు కల్పించిన అవకాశాలు వైద్య పరంగా చేసిన ఏర్పాట్లు తో పాటు మెటీరియల్ తయారవుతున్న ప్రదేశాలను కంపెనీకి సంబంధించిన రమేష్ తో కలిసి ప్రతిదీ పరిశీలించడం జరిగిందని చెప్పారు. ఇవి పరిశీలించిన తర్వాత మన ప్రాంతంలో ఈ కంపెనీ రావడం ఎన్నో ఉపయోగాలకు అవకాశాలు ఉన్నాయని తెలిసిందని అన్నారు. 1800 మంది ఉన్న ఇంటర్నేషనల్ స్కూల్ ని చూసామని అక్కడ విద్యార్థులతో ముఖాముఖిగా మిగతా 8..లో



## నర్సీపట్నంలో ఘనంగా ముగిసిన సంక్రాంతి కబడ్డీ పోటీలు..

***- విజేతగా నిలిచిన సిద్ధి హనుమాన్ డి జట్టు ...బహుమతులు ప్రదానం చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు....నర్సీపట్నం క్రీడా హబ్‌గా మారుస్తాం: స్పీకర్ అయ్యన్న***



**నర్సీపట్నం, జనవరి 14, ప్రభాతవార్త**

సంక్రాంతి సంబరాల్లో భాగంగా నర్సీపట్నంలో గత మూడు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి కబడ్డీ పోటీలు సోమవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. స్థానిక వెలమవీధి కమిటీ ఆధ్వర్యంలో కీ.శే. రుత్తల లచ్చపాత్రుడు జ్ఞాపకార్థం పోలీస్ బ్యారెక్స్ మైదానంలో ఈ పోటీలను ఏర్పాటు చేశారు. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు, కౌన్సిలర్ చింతకాయల రాజేష్‌తో కలిసి ఆసక్తిగా తిలకించారు. తుది పోరులో నర్సీపట్నం సిద్ధి హనుమాన్ ఏ,బి, బి,డి జట్లు హోరాహోరీగా తలపడగా, ఆద్యంతం ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో సిద్ధి హనుమాన్ డి జట్టు విజయం సాధించింది. మిగతా 8..లో

**తరువాయిలు**

## హోంమంత్రి ఇంటి వద్ద వైభవంగా భోగి వేడుకలు




హోంమంత్రి నివాసం వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ముందుగా ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తో పాటు జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గెద్దం బుజ్జి, పార్టీ రాష్ట్ర నాయకులు అమలకంటి అబద్దం, చించెలువు పద్దు, గుర్రం రామకృష్ణ, గింజల లక్ష్మణరావు, కురందాసు నూకరాజు, వినోద్ రాజు, కమ్మిళ్ళ శివరామకృష్ణంరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీనివాసరావు, గోసల శ్రీకాంత్, మెరుగు నాగేశ్వరరావు, మహిళా నాయకులు మునిషా బేగం ,సుధా డెవలప్మెంట్ డైరెక్టర్ ఐందుకూరు సుధారాణి, రవి రాజు ,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవివర్మ, అయినంపూడి అప్పలరాజు, అనిల్ రాజు ,కూటమి పార్టీకి చెందిన నాయకులు కోసూరి శ్రీనివాసరావు, పోలినాటి నానాజీ, నడిగట్ల నరేష్, పిక్కి కొండదరావ్, గంగరాజు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సింహగిరిపై అపూర్వ ఆధ్యాత్మిక శోభతో సంక్రాంతి సంబరాలు



కార్తీకమాస భోగి మంటలు, ధనుర్మాస చలిని, అజ్ఞానాంధకారాన్ని తొలగించే ప్రతీకగా స్థానాచార్యులు డాక్టర్ టి.పి. రాజగోపాల్ అధ్వర్యంలో, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యుల పర్యవేక్షణలో భోగి మంటలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత సంప్రదాయబద్ధంగా భోగి మంటలను వెలిగించి స్వామివారి అనుగ్రహాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో సింగం రాధ, ఏఈఓ. కె. తిరుమలేశ్వరరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.పల్లె సీమల సౌందర్యం – సింహగిరిపై గ్రామీణ వైభవం పట్టం వాయులకు పల్లెటూరి మధుర్యాన్ని పరిచయం చేసేలా ఆలయ అధికారులు చేసిన ఏర్పాట్లు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. వరి కుప్పలు, గడ్డి మేటలు, చెరకు గడలు, పూరి గుడిసెలు, ఎడ్ల బండ్లు, కుమ్మరి కళా ప్రదర్శనలు, గంగిరెద్దుల విన్యాసాలు, తప్పెటగుళ్ల మోత, జంగమ దేవర దీవెనలు, హరిదాసుల కీర్తనలు – ఇవన్నీ కలిసి సింహగిరిని అచ్చమైన పల్లెటూరిలా మార్చాయి. రంగురంగుల రంగవల్లి కలు, ముత్యాల ముగ్గులతో ఆలయ ప్రాంగణం వైకుంఠాన్ని తలపించింది. చిన్నారులకు భోగి పళ్ల పోయడం, వారి నృత్య ప్రదర్శనలు ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ట్రాఫిక్ నియంత్రణ లో పోలీసుసమర్థనిర్వా ఐభక్తుల రద్దీ, ట్రాఫిక్ నియంత్రణలో గోపాలపట్నం లా అండ్ ఆర్డర్ సీఐ సన్యాసినాయుడు, ట్రాఫిక్ సీఐ సురేష్ తమ సిబ్బందితో కలిసి విశేష కృషి చేశారు. ఘాట్ రోడ్డు లోనూ, ఆలయ పరిసరాల్లోనూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించారు. మొత్తంగా, భోగి పర్వదినం సింహగిరిపై నెలకొన్న పండుగ వాతావరణం, ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవం భక్తులకు ఒక అపూర్వమైన, మరపురాని అనుభూతిని అందించింది.

## మస్కట్ చేరుకున్న ఐఎన్ఎస్వీ కౌండిన్య..



ప్రఖ్యాత భారత సముద్రయాత్రికుడు కౌండిన్య పేరుతో నామకరణం చేసిన ఈ నౌక, భారతదేశపు స్వదేశీ సముద్ర విజ్ఞానం, శిల్పకళ మరియు సుస్థిర నౌక నిర్మాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది.పోర్టులో నిర్వహించిన స్వాగత కార్యక్రమంలో ఒమాన్ వారసత్వం, పర్యాటక శాఖ అండర్‌సెక్రటరీ హిస్ ఎక్సలెన్సీ అజ్జాన్ అల్ బుసైది, భారత నౌకాదళం, ఒమాన్ రాయల్ నేవీ, రాయల్ ఒమాన్ పోలీస్ కోస్ట్ గార్డ్, ఇతర శాఖల సీనియర్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్, ఒమాన్ రవాణా, సమాచార సాంకేతిక శాఖ మంత్రి హిస్ ఎక్సలెన్సీ ఇంజి. సయీద్ బిన్ హమూద్ బిన్ సయీద్ అల్ మవాలితో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు దేశాల మధ్య సముద్ర రంగ సహకారాన్ని విస్తరించడంపై చర్చించారు.

## గుజరాత్ స్టీల్‌ప్లాంట్ సందర్శన ఎంతో సంతోషం కలిగించింది: తాసిల్దార్ ఆర్.నరసింహమూర్తి

మాట్లాడామని చెప్పారు.అక్కడ ఏర్పాటు చేసిన ఆసుపత్రిను చూస్తే మన ప్రాంతంలో ఇటువంటి ఆసుపత్రి ఉంటే ఎంతో ఉపయోగముంటది అనేది భరోసా కలిగిందని అన్నారు .ఇదే కాకుండా కంపెనీకి భూములు ఇచ్చిన రైతులు పరిస్థితి అడిగి తెలుసుకుందామని వారికి కంపెనీ కల్పించిన వసతులు ఎంత బాగున్నాయని వారితో ముఖాముఖిగా మాట్లాడామని అన్నారు. ఇదే కాకుండా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు సందర్భంగా అక్కడ ఉన్న ఉద్యోగ అవకాశాలు పరిశీలించడం జరిగిందని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి కూడా ఈ సెంటర్లో శిక్షణ పొందుతున్నారని చెప్పారు .స్టీల్ ప్లాంట్ కారణంగా ఎటువంటి పొల్యూషన్ ఉండదనేది అక్కడికి వెళ్ళిన తర్వాత గుర్తించమని చెబుతూ అక్కడ 4000 మిలియన్ టన్నులు ఉత్పత్తి కంటే ఎక్కడ రెండు రెట్లు ఎక్కువ అని దాన్నిబట్టి ఏ విధంగా ఈ ప్రాంతం అభివృద్ధి ఉంటాదో అక్కడికి వెళ్ళిన తర్వాత తెలుసుకోవడం జరిగిందని చెప్పారు. పోర్టును పరిశీలించమని దానితోపాటు మెటీరియల్ విభాగాన్ని కూడా చూడడం జరిగిందని ,వీటన్నిటిని పరిశీలించిన తర్వాత సంతృప్తి కలిగిందని ,స్థానికంగా ఉన్న వారికి ఉద్యోగ అవకాశాల విషయంలో కూడా ఏ విధంగా వ్యవహరించారు అనేది కూడా అడిగి తెలుసుకోవడం చేశామని చెప్పారు. ఈ మేరకు ఈ స్టీల్ ప్లాంట్ ను పరిశీలించడానికి అవకాశం కల్పించిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి ,ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు ,కుంచె మధు, కొండ్రకాసులు, గింజల శ్రీనివాసరావు, పల్లా రాంబాబు, వైబోయిన వెంకటరమణ, కొప్పిశెట్టి వాసు, ఎరుపల్లి అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా ముగిసిన సంక్రాంతి కబడ్డీ పోటీలు..

అనంతరం విజేతలకు స్పీకర్ అయ్యన్న పాత్రుడు చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతిగా రూ. 20,000, ద్వితీయ బహుమతిగా రూ. 15,000లను జట్లకు అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపేలా వచ్చే మే నెలలో రాష్ట్రస్థాయిలో పురుషుల, మహిళల కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. నర్సీపట్నాన్ని క్రీడా ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, షటిల్ కోర్టులను పలుచోట్ల ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పోటీలను విజయవంతం చేసిన నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ జి.వి. వెంకటరమణ, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి లాలం మురళి, పట్టణ సీఐ గఫూర్, పలువురు కౌన్సిలర్లు, వెలమవీధి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, క్రీడాకారులు, పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన భోగి సంబరం..



ఉండాలని ఆశీర్వదించారు. మకర సంక్రాంతిని పురస్కరించుకొని గురువారం ఉదయం నుంచి పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.పాడైన నగర రోడ్లు..భోగి మంటలతో.. నగరంలోని పలు ప్రాంతాల్లో వున్న తారు రోడ్లు పాడయ్యాయి. భోగి మంటలతో వేసుకుంటూ.. పండగను ఆనందంగా జరుపుకోవాలని అనుకున్నప్పటికీ.. తారు రోడ్లపై మంటలేసి, రోడ్లను పాడు చెయ్యొద్దని జీవీఎంసీ యంత్రాంగం హెచ్చరించినప్పటికీ.. పండగ సందడిలో వున్న ప్రజలు.. వాటిని పట్టించుకోలేనట్లు కనిపించింది. ఇదిలావుండగా.. భోగి మంటలు కారణంగా వాయు కాలుష్యం అధికంగా వెలువడినట్లు తెలుస్తోంది.

## సంక్రాంతి సంబరాలను ప్రారంభించిన జనసేన ఉత్తరాంధ్ర ప్రతినిధి సతీష్ కుమార్

### - వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

**రాంబిల్లి, జనవరి 14, ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం వెంకటాపురం గ్రామంలో సంక్రాంతి సంబరాలను ఉత్తరాంధ్ర జనసేన పార్టీ ముఖ్య వ్యవహారాల ప్రతినిధి సుందరపు వెంకట సతీష్ కుమార్ ప్రారంభించారు, భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఈ మూడు రోజులు పండగను నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో ఆనందంగా జరుపుకోవాలని సతీష్ కుమార్ అన్నారు, ఈ సందర్భంగా మహిళలకు వంటల పోటీలు, ముగ్గుల పోటీలు, పిల్లలకు ఎగ్జిబిషన్, ఫ్యాషన్ గేమ్స్, అంత్యాక్షరి, పాటల పోటీలు, డాన్స్ పోటీలు మొదలగు 30 రకాల పోటీలను నిర్వహించి పోటీలలో మొదటి రెండవ మూడవ గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు, సంక్రాంతికి కోడిపందాలు, గుండాటలు కూడా నిర్వహించారు, అలాగే ఈ వేడుకలో సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని మహిళల కోలాటాలను, తప్పెట గుళ్లను సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటపురం గ్రామములో యాదవ కులస్తులు ఎక్కువగా ఉన్నందున ఇక్కడ శ్రీకృష్ణుని విగ్రహం ఏర్పాటు చేస్తానని అన్నారు, ఈ ప్రాంతంలో తప్పెటగుళ్ళు కలలపై నైపుణ్య కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పప్పల నూకన్న దొర, బైలపూడి శ్రీరామదాసు, జనపరెడ్డి శ్రీనివాసరావు, వి. దినబాబు, వెంకటరావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసు నిబంధనలు పాటించి సంక్రాంతిని ప్రశాంతంగా జరుపుకోండి: పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి విజ్ఞప్తి

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



పోలీసు నిబంధనలను పాటించి సంక్రాంతి పండగని ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి శుభాకాంక్షలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మూడు రోజుల పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పండుగ సమయంలో సురక్షితంగా ప్రయాణించాలని ఊరు వెళ్లే వారు తమ ఇళ్లలో చోరీలు జరగకుండా ఉండేందుకు క్రైమ్ పోలీసులు చెప్పిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఊరు వెళ్లడానికి ముందే ఇంటి మెయిన్ డోర్‌కు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నేరాలను నివారించవచ్చని అభిప్రాయపడ్డారు. వెండి, బంగారం ఆభరణాలు, డబ్బులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లో భద్రపర్చుకోవాలని, విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని పోలీస్ కమిషనర్ తెలిపారు. కాలనీలలో అనుమానస్పద వ్యక్తులు తిరుగుతున్నట్టు గుర్తించినట్లయితే 112, లేదా 7995095799 నంబర్లకు తెలియజేయాలని సూచించారు. ఎక్కడైనా కోడి పందాలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. అదే విధంగా గాలిపటాలు ఎగరవేయడానికి చైనా మాంజాలను వాడొద్దని ఆయన తెలిపారు. ఈ మేరకు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలను ప్రకటన ద్వారా ఆయన తెలియజేశారు.

## అనంతుని సన్నిధిలో కన్నుల పండువగా గోదా రంగనాయకస్వామి కళ్యాణం

**పద్మనాభం, జనవరి 14, ప్రభాతవార్త**



అనంత పద్మనాభస్వామి గిరి దిగువన వేంచేసియున్న కుంతీమాధవ స్వామి ఆలయంలో బుధవారం ఆలయ ఈ ఒ.పి ఎల్.ఎన్.రాజు ఆధ్వర్యంలో ఉత్సవకమిటీ, భక్తబృందం సహకారంతో గోదా రంగనాయక స్వామి కళ్యాణంను కన్నుల పండువగా నిర్వహించారు. ముందుగా స్వామి వారిని అమ్మవారిని ఆలయం నుండి పల్లకీలో గ్రామ పురవీధులలో ఊరేగించి గోస్తనీ నదిలో నీలాటి ఉత్సవంను నిర్వహించారు.అనంతరం ఆలయంలో స్వామివారిని,అమ్మవారిని పట్టువస్త్రాలతో అర్చకులు సీతారామాంజనేయస్వామి, పవనకుమార్ ముస్తాబు చేసి ఆలయ బోగమండపంలో పెళ్లిపీటలపై వేంచేయించారు. అనంతరం వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ సుగంద పరిమళాలతో కళ్యాణంను జరిపించారు.అలాగే ఈ సంవత్సరం అమ్మవారికి భక్తులు సారె పెట్టారు.అనంతరం పిఎసిఎస్ చైర్మెన్ అన్నమయ్య భక్తులకు అన్నదానంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, సర్పంచ్ తాలాడ పాప, ఎంపీటీసీ కె.లక్ష్మీనాయుడు, మాజీ ఎంపీపీ కె.పద్మ,నాయకులు పద్దు, పైడిరాజు, నర్సింహనాయుడు, నారాయణరావు,పాల్గొన్నారు

## పేకాడుతున్న ఏడుగురి అరెస్ట్

**ఆనందపురం, జనవరి 14, ప్రభాతవార్త**

ఆనందపురం మండలంలోని నీళ్లకుండీలు వద్ద పేకాడుతున్న ఏడుగురిని స్థానిక పోలీస్ లు బుధవారం అరెస్ట్ చేసారు. నీళ్లకుండీలు వద్ద బహిరంగంగా పేకాడుతున్నట్టు అందిన సమాచారం మేరకు ఎస్ఐ హరీష్ సిబ్బందితో దాడిచేయగా ఏడుగురు పట్టుబడగా అరెస్ట్ చేసారు. వారి వద్ద నుంచి రూ.10,560 నగదు స్వాధీనం చేసుకున్నారు.కేసుని ఎస్ఐ హరీష్ దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో ఉత్సాహభరితంగా బోగిమంటలు

**పద్మనాభం, జనవరి 14, ప్రభాతవార్త:**



సంక్రాతి పండగలో ముందుగా వచ్చిన బోగి పర్వదినంను పద్మనాభం మండలం గ్రామీణ ప్రాంతాలలో బుధవారం ప్రజలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. యువతీ, యువకులు, పిల్లలు వేకువ జామున సున్నిపిండితో నలుగు పెట్టుకొని కుంకుడురసంతో తలంటి స్నానం చేసి ప్రతి వీధిలోను ఆకాశాన్ని అంటిన బోగి మంటలను వేసి పలు జానపద గీతాలు ఆలపించారు. ఆవుపేడతో చేసిన పిడకలను బోగిమంటలను వేసిన అనంతరం వాటి బూడిదతో నుదుటిన తిలకం దిద్దికున్నారు. అలాగే పల్లలపై బోగిపళ్లలను వేసారు.అయితే యువతీ యువకులు పంచెకట్టులు,చీరలు సాంప్రదాయ దుస్తులతో కనువిందు చేసారు. అలాగే భోగభాగ్యాలును ఇవ్వాలని రైతులు పూజలు చేసారు.

## ఘణంగా భోగి సంబరాలు

**గాజువాక,జనవరి 14,ప్రభాతవార్త**



భోగి పండుగ సందర్భంగా బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు జ్యోతి దంపతులు పూజలు చేసి కర్పూరం వెలిగించి మెగా భోగి మంట వేసి కుటుంబ సమేతంగా సంబరాలు జరుపుకున్నారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో హరిదాసులకు బియ్యం ధక్షిణం వేసి పాదాభివందనం చేసామని తెలిపారు. కార్యక్రమంలో సాహితీ, చిరు,లక్ష్మీ,నాయడు తదితరులు పాల్గొన్నారు.

## మకర సంక్రాంతి సందర్భంగా అయ్యప్పకు ప్రత్యేక పూజలు

**విశాఖపట్నం, జనవరి 14 ప్రభాతవార్త**



మకర సంక్రాంతి సందర్భంగా ఈస్ట్ సాయిబాబా ఆలయంలో అయ్యప్ప స్వామి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన అనంతరం అలంకరణలో స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. మకర సంక్రాంతి సందర్భంగా ఎరిమేలిలో అయ్యప్ప జ్యోతి రూపంలో స్వామి దర్శనమిస్తారని భక్తులు విశ్వసిస్తుంటారు. ఈ సందర్భంగా షిరిడి సాయి సంస్థాన్ ఆధ్వర్యంలో స్వామివారి ఊరేగింపు కూడా నిర్వహించారు. అనేకమంది భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామి వారి ఊరేగింపులో పాల్గొన్నారు. వీరితో పాటు పులి వేషధారణలో చేసిన విన్యాసాలు చొప్పర్లను ఆకట్టుకున్నాయి. వీరితో పాటు అనేక కళాకారులు కూడా పాల్గొన్నారు.

## ప్రతి వాహనాలకు పొల్యూషన్ తప్పనిసరి: ట్రాఫిక్ ఎస్ఐ ధర్మేంద్ర

**ఆరిలోవ, జనవరి 13, ప్రభాతవార్త**




ప్రతి వాహనాలకు పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని లేనియెడల పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ వెయ్యబోరని ఆరిలోవ ట్రాఫిక్ ఎస్ఐ జె. ధర్మేంద్ర తెలిపారు. ఈ మేరకు బుధవారం పాత డైరీ ఫారం హైవే రోడ్డులో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఆరిలోవ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత స్థాయిలో ఖిఖినో పొల్యూషన్ సర్టిఫికెట్ నో ఫ్యూయల్ " అనే అంశంపై సంబంధిత ఫ్లెక్స్‌లు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహన యజమానులు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే పియుసి సర్టిఫికెట్ కలిగి ఉండాలని, అదే విధంగా ద్విచక్ర వాహనదారులు తప్ప నిసరిగా హెల్మెట్ ధరించాలని, పిల్లియన్ రైడర్ (వెనుక కూర్చునే వ్యక్తి) కూడా హెల్మెట్ ధరించడం అనివార్యం అని స్పష్టంగా ఎస్ఐ తెలియజేశారు. పండుగ సమయంలో రద్దీ ఎక్కువగా ఉండడంతో వానదారులు అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగ్,మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదక చర్యలకు పాల్పడకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలన్నారు.

## మూగజీవాల అక్రమరవాణాపై పోలీసులు ఉక్కుపాదం

### - ఐదు వాహనాల్లో 41 మూగ జీవాలు

**ఆరిలోవ, జనవరి 14, ప్రభాతవార్త**



మ్గూగజీవాల అక్రమ రవాణా పై ఆరిలోవ పోలీసులు ఉక్కుపాదం వేశారు. మంగళవారం అర్ధరాత్రి అక్రమంగా మూగజీవాలను తరలిస్తున్న ఐదు మినీ వ్యాన్ లను స్థానికుల సమాచారం మేరకు ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు తన సిబ్బందితో కలిసి పాత డైరీ ఫార్మ్ హైవే రోడ్డులో పోలీసులు పట్టుకున్నారు. సంబంధిత డ్రైవర్లను అదుపులోని తీసుకొని వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విజయనగరం జిల్లా గుర్లం విలేజ్ నుండి విశాఖ వన్ టౌన్ కు, ఆరిలోవ ప్రాంతానికి తరలిస్తున్నారని సమాచారం అందడంతో వెహికల్ డ్రైవర్లు పొట్లూరి కూర్మా రావు, దల్లి గౌరీ, రా వాడు గోవిందరావు, మునగాట ఆదినారాయణ, పొట్లూరు మల్లయ్య తో పాటు మొత్తం 12 మందిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి ఐదు వాహనాలు సీజ్ చేసినట్లు శాంతి భద్రతల ఎస్పై వై. కృష్ణ తెలిపారు. గోవుల సంరక్షణ కొరకు 41 గోవులను విజయనగరం జిల్లా బుజ్జంగివలస గోశాలకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు సీఐ హెచ్. మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైభవంగా భోగి సంబరాలు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



మురళి నగర్ వైశాకి స్పోర్ట్స్ పార్క్ అధ్యక్షుడు సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో భోగి సంబరాలు అతి వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చీ, విశాఖ నార్త్ ఎమ్మెల్యే పెనుమర్తి విష్ణుకుమార్ రాజు, బిజెపి లీడర్ శ్రీమతి శ్యామల దీపిక, సునీల్ అగర్వాల్, జనసేన అధ్యక్షులు పసుపులేటి ఉషా కిరణ్, సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ కింజర ప్రభాకర్, జిల్లా రిజిస్టర్ ఉపేంద్ర గారు పాల్గొని ఈ కార్యక్రమానికి చాలా సంతోషం వ్యక్తం చేశారు. పులి వేషాలు, తప్పుడు గుళ్ళు, గంగిరెద్దులు, తీన్మార్లో, కోలాటం, భరతనాట్యం, మరియు డీజే డాన్స్ తో ఊర్వతుల ఊగించారు. భోగిమంటలతో ప్రారంభమై కార్యక్రమం భోగిపళ్ళు పిల్లలకి వేసి, సాంప్రదాయ వస్త్రములతో అతి వైభవముగా జరిగింది. సుమారు 2000 పైబడి ప్రేక్షకులు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ఈరోజు మురళి నగర్ ప్రజలు పల్లెటూరు వాతావరణం తీసుకొచ్చి చక్కని కార్యక్రమం చేసినందుకు అతిథులు అందరూ చాలా ఆనందాన్ని మరియు సంతోషాన్ని తెలియజేశారు. పోలీస్ కమిషనర్ ఇవన్నీ సిటీలో చూసి పల్లెటూరు ని మైమరిపించే విధంగా ఉందని సభ్యులందరికీ చాలా బాగా చేశారని అభినందించారు. అదే విధంగా విష్ణుకుమార్ రాజు కూడా చక్కటి ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. సెక్రటరీ రాజు, మల్లా రామకృష్ణ, సంకు వెంకటేశ్వరరావు, రంగుల జగన్నాథం, లాయర్ పృథ్వీరాజు, పొందూరి సూర్యనారాయణ, కనకరాజు, సీతన సత్యనారాయణ, జై కృష్ణ, సురేష్, టీఎస్ ఎన్ రాజు, చంద్రమోళి, ఎడ్ల దేవుడు, మరియు సభ్యులు పాల్గొన్నారు

## పశ్చిమలో సంక్రాంతి నాటకం



**గాజువాక, జనవరి 14, ప్రభాతవార్త**

పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 60వ వార్డు పరిధిలో, జీవీఎంసీ క్రిడా మైదానం చింత చెట్టు సమీపంలో మంగళవారం జనసేనాని అంగ దుర్గాప్రశాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీశాయి.సాంప్రదాయ వేడుకల పేరుతో జరిగిన ఈ కార్యక్రమం, వాస్తవానికి రానున్న జీవీఎంసీ ఎన్నికల సమరానికి బలప్రదర్శనగా పలువురు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమానికి జనసేనతో పాటు టీడీపీ శ్రేణుల నుంచి వచ్చిన స్పందన పై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా స్థానిక ప్రజా ప్రతినిధి తన పార్టీ నాయకులను పక్కన పెట్టి, పరోక్షంగా జనసేనకు మద్దతుగా వ్యవహరిస్తున్నారనే భావన టీడీపీ వర్గాల్లో అంతరమథనానికి కారణమవుతోంది. గత జీవీఎంసీ ఎన్నికల్లో 58వ వార్డు నుంచి జనసేన తరఫున కార్పొరేటర్ అభ్యర్థి గా అంగ దుర్గాప్రశాంతి టీడీపీ తరఫున కార్పొరేటర్ అభ్యర్థిగా కోరాడ శ్రీనివాసరావు పోటీ చేయగా భారీ మెజార్టీ తో ప్రశాంతి ఓడిపోగా కేవలం వంద ఓట్ల తేడాతో కోరాడ పరాజయం పొందారు. అయితే కోరాడ మొదటి నుంచీ టీడీపీలో కొనసాగుతూ, పార్టీ కోసం లక్షలు వెచ్చించే నేతగా, అంగబలం,అర్థబలం పుష్కలంగా ఉన్న నేత గా పార్టీలో మంచి గుర్తింపు ఉంది.అయితే రానున్న ఎన్నికల్లో శ్రీనివాసరావుకు చెక్ పెట్టడానికే ఈ సంక్రాంతి సంబరాల నాటకం ఆడారన్న గుసగుసలు టీడీపీలోనే వినిపిస్తున్నాయి."జనసేనకు ఇంత సీన్ ఎక్కడి నుంచి వచ్చింది?" అన్న ప్రశ్నతో పాటు, దీనివెనుక ఎమ్మెల్యే హస్తం ఉందన్న ఆరోపణలు, ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు వాదనలు జోరందుకున్నాయి. ఇదే నియోజకవర్గంలోని జీవీఎంసీ 61వ వార్డులో వార్డు అధ్యక్షుడిగా ఉన్న మజ్జి సోమేష్ కూడా పార్టీ కోసం లక్షలు పోసిన సంగతి తెలిసిందే. ఆయనకు తగిన ప్రాధాన్యత లేదన్న వాదన లేకపోలేదు. పార్టీ కోసం కష్టపడిన వారిని పక్కన పెట్టి, పక్క పార్టీ నేతలకు దన్నుగా నిలవడం వెనుక ఏజెండా ఏమిటి? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రానున్న రోజుల్లో తన రాజకీయ ప్రయాణానికి జనసేనాని అడ్డుగా మారుతుందేమోనని ముందుగానే "బిస్కెట్ రాజకీయానికి శ్రీకారం చుట్టారా? అన్న అనుమానాలు రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జనసేనకు అన్నివిధాలా సహకరిస్తున్నారన్న ఆరోపణలతో పాటు, హెచ్‌పీసీఎల్‌లో కాంట్రాక్టు పనులు కట్టబెట్టినట్లు గుసగుసలు మరింత సంక్లిష్టంగా మారుస్తోంది. పశ్చిమలో మొదలైన ఈ రాజకీయ సంక్రాంతి..రానున్న జీవీఎంసీ ఎన్నికల మంటను ముందే రాజేస్తుందా? లేదా టీడీపీలో అంతర్గత పేలుడికి నాంది పలుకుతుందా? అన్నది వేచి చూడాల్సిందే.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి ఊరేగింపు

**రాంబిల్లి జనవరి 14 ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం వాడ నరసాపురం మరియు వెంకయ్యాపాలెం గ్రామంలో గోదాదేవి కళ్యాణం సందర్భంగా బుధవారం భోగి పండుగ రోజున వెంకటేశ్వర స్వామిని భక్త జనం మధ్య ఊరేగించారు, భజనలు, కోలాటాలు, తప్పిట గుళ్ళు, గరిడి సేవలతో ఊరేగింపు ఘనంగా జరిగింది, అనంతరం వెంకటేశ్వర స్వామిని భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు, తదనంతరం అన్న సమారాధన ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా నేటితో ధనుర్మాస పూజలు ముగిసాయి అని అర్చకులు అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారే రామారావు, మాజీ సర్పంచ్ చింతకాయల ఎర్రయ్య, మాజీ ఎంపీటీసీ చెల్లూరి దేవుడు, వెంకయ్య పాలెం ఆలయ కమిటీ మైలపల్లి కుమారి, అప్పలరాజు, పెద్దలు బంగారు చిట్టి, గోవింద్, దేముడు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

**బ్యాంక్ ఆఫ్ బరోడా**
Bank of Baroda
సిరిపురం బ్రాంచ్
1వ అంతస్తు, శ్రావ్య మనోర్, విశాఖపట్నం-530003.
ఫోన్ : 0891-2732865, 2732864, ఇ-మెయిల్ : siripu@bankofbaroda.com

**ఋణగ్రహీత కొరకు డిమాండ్ నోటీసు**
(సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (2) క్రింద)

ఋణగ్రహీత : శ్రీ చక్రంతపు సతీష్, TEA MAGIC, C/o రమణ, 261/1, పరదేశిపాలెం, మధురవాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530048.

విషయము: మా సిరిపురం బ్రాంచ్ నుండి పొందిన ఋణసౌకర్యాలు - అకౌంట్ నెం. 52270600007096 & 52270600007157

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తేది.12.12.2025 న మీకు తిరుగు రశీదులతో కూడిన డిమాండ్ నోటీసు మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మేము మీకు పంపిన రిజిస్టర్డ్ నోటీసు యొక్క ఎక్నాలెడ్జ్‌మెంట్, పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా అందజేయబడలేదు కావున, మేము ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.09.12.2025 నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము తేది.13.12.2025 నాటికి రూ.30,23,571.70/- (అక్షరాల ముప్పై లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల డెబ్బై ఒక్క రూపాయల డెబ్బై పైసలు మాత్రమే) ప్లస్ వసూలు కాని వడ్డీ రూ.57,993.70/- (అక్షరాల యాభై ఏడు వేల తొమ్మిది వందల తొంభై మూడు రూపాయల డెబ్బై పైసలు మాత్రమే) ప్లస్ వర్తించని వడ్డీ రూ.24,092.77/- (అక్షరాల ఇరవై నాలుగు వేల తొంభై రెండు రూపాయల డెబ్బై ఏడు పైసలు మాత్రమే) ప్లస్ చక్ర వడ్డీ రూ.936/- (అక్షరాల తొమ్మిది వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) తేది.14.12.2025 నుండి వర్తించని వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు పేర్కొన్న విధంగా బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్థి వివరములు**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి మరియు మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, పరదేశిపాలెం గ్రామం యొక్క సర్వే నెం.68/2A, పట్టా నెం.272 ప్రకారం మొత్తం విస్తీర్ణం 885.33 చ॥గ॥లు లేదా 740.225 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్ధిష్టపరచని వాటా 354.13 చ॥గ॥లులోని స్థలం విస్తీర్ణం 35.413 చ॥గ॥లు లేదా 29.609 చ॥మీ॥లులోని ఫ్లాట్ నెం.8 తో ఉన్న "ఆశ్రయం హైట్స్" రెండవ అంతస్తులోని బిల్టప్ ఏరియా 1000 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) ఫ్లాట్ నెం.304 మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥లు కార్ పార్కింగ్ డోర్ నెం.3-42/1, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 1086564803, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.116583P020000698 తో కలదు. హద్దులు : తూర్పు : ఆర్. సాంబశివ రావు గారి ప్రహరీ గోడ, దక్షిణం : శ్రీమతి సాగరం సరోజ గారికి చెందిన మిగిలిన స్థలం, పడమర : ఆర్. రవితేజ గారికి చెందిన స్థలం, ఉత్తరం : 40 అ॥ల వెడల్పు రోడ్డు. కొలతలు : తూర్పు : 96 అ॥లు లేదా 29.26 మీ॥లు, దక్షిణం : 83 అ॥లు లేదా 25.29 మీ॥లు, పడమర : 96 అ॥లు లేదా 29.26 మీ॥లు, ఉత్తరం : 83 అ॥లు లేదా 25.29 మీ॥లు. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.304 హద్దులు : తూర్పు : కామన్ కారిడార్ మరియు లిఫ్ట్, దక్షిణం : ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.303 కు మధ్యన ఉన్న ఉమ్మడి గోడ, పడమర : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, ఉత్తరం : ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.305 కు మధ్యన ఉన్న ఉమ్మడి గోడ.

సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.8424/2022, తేది.21.10.2022 ప్రకారం ఆస్తి శ్రీ చక్రంతపు సతీష్ గారి పేరున కలదు.

తేది : 12.12.2025 సం/- అధీకృత అధికారి
స్థలం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా

ong-6_ong-6.qxd 1/15/2026 1:02 AM Page 1






## అడ్డుమండ గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎంపీ

**హుకుంపేట జనవరి 14,(ప్రభాతవార్త**



అరకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనూజ రాణి బుధవారం తమ స్వగ్రామం పంచాయతీ అయిన అడ్డుమండ గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ వీధి దీపాలు, డ్రైనేజీలు మరియు ప్రహరీ గోడ వంటి అభివృద్ధి పనులను పూర్తి చేసి, అధికారికంగా ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్ర మాల ద్వారా గ్రామానికి మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని, ప్రజలకు భద్రతతో కూడిన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో చెట్టి వినయ్, సర్పంచ్ గుమ్మ శ్యామసుందరరావు, ఎంపీటీసీ చెట్టి మహేశ్వరావు, చెట్టి లక్ష్మణుడు, కింజడి అప్పారావు, వార్డు సభ్యురాలు ఉమాదేవి, కొర్ర భైరామూర్తి తదితర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు. కాగా గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎంపీకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భోగి మంటల్లో వికసిత్ భారత్ ప్రతులు దగ్ధం

**వి.ఆర్.పురం, జనవరి 14, ప్రభాతవార్త**



ఉపాధి హామీ చట్టం పేరును తొలగించి, దాని పేరును వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్, అజీవికా మిషన్‌గా పేరు మార్చటాన్ని నిరసిస్తు, బుధవారం మండలంలోని ములకలపల్లిగ్రామంలో సిపిఎం కార్యకర్తలు నిరసన తెలిపారు. సంభందిత పథకం ప్రతులను వారు భోగి మంటల్లో తగల బెట్టారు. ఈ సందర్భంగా సిపిఎం కార్య కర్తలు మాట్లాడారు. 2005 సంవత్సరంలో అమల్లోకి వచ్చిన ఈ పథకం మన జాతిపిత మహాత్మా గాంధీ పేరిట కొనసాగిందన్నారు. పేద ప్రజలకు పట్టెడు అన్నం పెట్టేందుకు నాడు అమల్లోకి వచ్చిన ఈ పథకాన్ని, ఇప్పటి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొందుతుందని ఆరోపించారు. అప్పటి 100 రోజుల పనిదినాల స్థానంలో, ఇప్పటి ప్రభుత్వం 125 రోజులు పెంచినట్లు ప్రకటించినప్పటికీ, పథకం పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సవల.మారయ్య, కార్యకర్తలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## కింద్ర భోగి పండుగలో ఎమ్మెల్యే దంపతులు

**రాజవొమ్మంగి, జనవరి 14, ప్రభాతవార్త**





సంక్రాంతి సాంప్రదాయంగా గ్రామమంతా ఐక్యంగా కలిసికట్టుగా చేసుకోవడం జరుగుతుంది. గత తొమ్మిదేళ్లుగా ఈతరహా కొనసాగుతుంది. గ్రామంలో బుధవారం జరిగిన భోగి పండుగ కార్యక్రమానికి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్‌లు ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే దంపతులను గ్రామస్తులు ఘనంగా ఆహ్వానించారు. బోగి మంటలను సాంప్రదాయంగా ఎమ్మెల్యే దంపతులు వెలిగించారు. మూడు రోజులు పాటు నిర్వహించే కార్యక్రమాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. మూడు రోజుల్లో ముగ్గులు పోటీలు, వాలీ బాల్, షటిల్, కబాడీ, కుర్చీ ఆటలు, సేవ్ బెలూన్, అరటి పండ్లు తినడం వంటి కార్యక్రమాలను కింద్ర యూత్ ఆధ్వర్యంలో చేస్తారు. ముగ్గులు పోటీల్లో విజేతలకు 16 తేదీ శుక్రవారం ఎమ్మెల్యే సొంత నిధులుతో ప్రధమ బహుమతి రూ. 15 వేలు, రెండో బహుమతి రూ. 10 వేలు, మూడో బహుమతి రూ. 5 వేలు అందించనున్నారు. ఈకార్యక్రమంలో కేసిరెడ్డి శివ, పోతల చిట్టిబాబు, జీరెడ్డి వెంకటరమణ, మాకిరెడ్డి ప్రసాద్, పప్పల కిషోర్, జీరెడ్డి దిలీప్, మాసారపు కిరణ్, రొంగల శివ రుత్తల గణేష్, మాకిరెడ్డి లోవరాజు శ్రీను, నాని,మాసారపు కిరణ్, రొంగల శివ, రుత్తల గణేష్, మాకిరెడ్డి లోవరాజు, శ్రీను, నాని, మాకిరెడ్డి నూకరాజు, పప్పల శేఖర్, శివ, నానాజీ, వీరబాబు, ఆదిరెడ్డి వీర బాబు, సతీష్, అచర్తి రాజు, చిటికెల మహేష్, యూత్ అందరూ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. బోగి పండుగ వేడుకలకు మండలంలో అన్ని ప్రాంతాలు నుండి ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## భోగిమంటల్లో జీరాంజీ పథకం ప్రతుల దగ్ధం:

**పాడేరు,జనవరి24, ప్రభాతవార్త:**



ఉపాధి హామీ చట్టం రద్దుకు నిరసనగా18 నుండి 21 వరకూ ఇంటింటికీ ఉపాధి" ప్రచారం14న భోగిమంటల్లో జీరాంజీ పథకం ప్రతుల దగ్ధం చేసారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జీరాంజీ పథకాన్ని తీసుకురావడానికి నిరసనంగా సిపిఎం ఆధ్వర్యానరాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ ఉపాధి" పేరుతో కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పాలికి లక్కు మాట్లాడుతూ ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు. 14వతేదీన భోగిమంటల్లో జీరాంజీ చట్టం కాపీలను దగ్ధం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చారనీ దీనిని అమలు చేయడం జరిగిందన్నారు. పనిదినాలు పెంపు పేరుతో గతంలో ఉన్న చట్టాన్నిమార్చామని చెబుతున్నారని, దీనికి చట్టాన్ని మార్చాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. వామపక్షాలుగా తాము 200 పనిదినాలుకల్పించాలని డిమాండ్ చేస్తున్నామని, వాస్తవంగా ఇప్పుడు 50 పనిదినాలు కూడా ఉండటం లేదని తెలిపారు. రూ.304 రూపాయలుకనీస వేతనం ఇవ్వాలని ఉన్నా ఇప్పుడు కనీసం రూ. 220 కూడా రావడం లేదని, వాటిని మెరుగుపర్చాల్సింది పోయి చట్టాన్ని రద్దుచేశారని విమర్శించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పార్టీ సభ్యులు కొర్ర సూరిబాబు పాలిక్ రాజు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పేదల హక్కు: పి. అప్పల నరస డిమాండ్

**అరకులోయ, జనవరి 14, ప్రభాతవార్త**



అరకులోయ మండలం పెదలబుడు, శరభ గుడ గ్రామాల్లో సి. పి. ఎం అరకువేలి మండల నాయకులు మగ్గన్న నేతృత్వంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (లీబివిళినిబితి)ను రద్దు చేసి తీసుకొచ్చిన వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) (వి బి జి) రామ్ జి / జీరాంజీ) చట్టం ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సి. పి. ఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస మాట్లాడుతూ, ఇది గ్రామీణ కార్మికుల ఉపాధి హక్కులపై తీవ్ర దాడి అని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ఇజిఎస్‌ను రద్దు చేసి, దాని స్థానంలో వి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇది హక్కు ఆధారిత చట్టం నుంచి సరఫరా ఆధారిత పథకంగా మార్చి, కేంద్ర నియంత్రణ పెంచుతుందని, రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపుతుందని విమ ర్శించారు. పనిదినాలు పెంపు పేరుతో (100 నుంచి 125కి) చట్టాన్ని మార్చారని చెబుతున్నారని కానీ, వాస్తవంలో 50 పనిదినాలు కూడా లభించడం లేదని, కనీస వేతనం 304 రూపాయలు ఉండాల్సి ఉండగా, 220 రూపాయలు కూడా రావడం లేదన్నారు.కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బాలదేవ్, మండల నాయకులు జగన్నాథం, హరి, రాము, గోపాల్, సహదేవ్, ఆనంద్, ప్రసాద్, ఆనంద్,పరశురాం,దేవా, మోహన్ గణేష్,గోపి పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన భోగి సంబరాలు

**పాడేరు, జనవరి 14, (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో సంక్రాంతి భోగి పండుగ వేడుకలు అంబరాన్ని తాకాయి. భోగీ సందర్భంగా పాడేరు పట్టణం మెయిన్ రోడ్డులో భారీ ఎత్తున భోగీ మంటను వేశారు.సుమారు యాభై ఏళ్లుగా ఇక్కడ సంప్రదాయ బద్ధంగా భోగీ మంట వేస్తూ వస్తు ఉన్నారు.మంగళవారం అర్ధరాత్రి భారీ భోగీ మంటను నిర్వాహకులు వెలిగించారు.ఈ భోగీ మంట సుమారు నెల రోజుల పాటు కొనసాగనుంది.ఈ భోగీ మంట లాగేందుకు పట్టణం మెయిన్ రోడ్డులో ఉన్న వారంతా తెల్లవారు జామునుంచే వచ్చి భోగీ మంటను కాగుతూ యువత సరదాగా గడిపారు. 2026 సంక్రాంతి పురస్కరించుకొని పాడేరు మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి లోచలి పుట్టు గ్రామంలో భోగిమంట ప్రారంభించారు.ఈ సంక్రాంతి పండుగలు ప్రతి ఒక్కరు కూడా చల్లగా ఉండాలని ప్రతి ఒక కుటుంబంలో భోగభాగ్యాలు కుటుంబంలో ఉండాలని సర్పంచ్ గా ఉషారాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, మచ్చలింగం, సాయి గణేష్, గణేష్, వల్లెం, చిన్న తల్లి, సత్యవతి, సరళ, జానపద రమేష్, భాగ్యలక్ష్మి సాంగ్స్ రవి, సెట్టాలే బాలన్న, శెట్టి రైతు గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు క్యాంప్ కార్యాలయం వద్ద భోగీ మంటను ఎమ్మెల్యే ప్రారంభించారు.అలాగే పాత పాడేరు,కొత్త పాడేరు,సుండ్రుపుట్టు, అర్ అండ్ బి క్వార్టర్స్ ఇలా పాడేరు పట్టణ ప్రధాన వీధుల్లో భోగీ మంటను వేసుకుని థింసా నృత్యాలు చేస్తూ భోగీ మంట వేడుకలను ప్రజలు సరదాగా గడిపారు. అలాగే పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్ట గు ల్లి భాగ్యలక్ష్మి తలారిసింగి నివాసం వద్ద భోగీ మంటను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి డాక్టర్ తమర్బ నరసింగరావు దంపతులు కుటుంబ సభ్యులతో భోగీ మంటను కాస్తూ సరదాగా గడిపారు.మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.







## అ ధైర్య పడవద్దు నేను ఉన్నా.. ఎమ్మెల్యే శిరీషాదేవి

**రాజవొమ్మంగి, జనవరి 14, ప్రభాతవార్త**



కార్యకర్తలు అధైర్యపడవద్దని కష్ట కాలంలో కూడా పూర్తిస్థాయిలో భరోసాగా ఉంటానని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండలం కింద్ర గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ సీనియర్ నాయకులను ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్, పార్టీ శ్రేణులుతో కలిసి పరామర్శించారు ఆదిరెడ్డి సత్యనారాయణ, అనిమిరెడ్డి నూకరాజు లను పరామర్శించి ఆత్మస్థైర్యం కల్పించారు. త్వరగా కోలుకోవాలని అన్నారు. లబ్బర్తి గ్రామానికి చెందిన లావేటి లోవ ప్రసాద్ ఇటీవల ప్రమాదంలో కాలు కోల్పోయి నిరాధారంగా ఉన్న ఆయన్ను పరామర్శించి రూ:10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా తనకు తెలపాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆమె వెంట మండల టిడిపి అధ్యక్షులు, ఏ. పి. ఐ. ఐ. సి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, తెదేపా సీనియర్ నాయకులు గణజాల తాతారావు, ఏ. యం. సి డైరెక్టర్ కేసిరెడ్డి శివ, టిడిపి సీనియర్ నాయకులు చిట్టి సుబ్బారావు, పోతల చిట్టిబాబు(అనే) వెంకటరావు, జనసేన మండల అధ్యక్షులు బోదిరెడ్డి త్రిమూర్తులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 40 అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు గిరిజన సంఘం ఆర్థిక సహాయం: లోతా రామారావు

**రాజవొమ్మంగి, జనవరి 14, ప్రభాతవార్త**



కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం సార్లంక గ్రామంలో ఈ నెల 12 తేదీ సోమవారం జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో సుమారు 40 ఇల్లు పైబడి అగ్నికి ఆహుతై కట్టుబట్టలతో గిరిజనులు రోడ్డున పడిన నేపథ్యంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు బుధవారం ఆ గ్రామాన్ని సందర్శించారు. అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని అండగా ఉంటామని తెలిపారు. ఆ అగ్ని ప్రమాదం బాధిత గిరిజనులకు గిరిజన సంఘం ఆధ్వర్యంలో లోదొడ్డి పంచాయతీ లోగల గ్రామాల్లో ప్రజలు నుండి సేకరించిన కొంత ఆర్థిక సహాయం, బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు అందజేశారు. మరింత సహాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా లోతా రామారావు మాట్లాడుతూ. అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వం 25వేలు పరిహారం అందజేయడం మంచిదే కానీ, ఆ నష్టపరిహారం రూ లక్ష వరకూ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గిరిజనులకు సంబంధించిన ఆధార్, రేషన్ కార్డులు,కుల దృవీకరణ పత్రాలు, భూమి పట్టాలు, కాలిపోయిన నేపథ్యంలో అధికారులు తిరిగి వారందరికీ వాటిని సమకూర్చే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు జర్తా రాజు,మేలిన రమేష్, పొత్తూరు సత్యనారాయణ, మణుగుల రాజు, సతీష్, ఉదయ్, బాబ్జి పాల్గొన్నారు.

## దుచ్చెర్తిలో వైభవంగా సంక్రాంతి సంబరాలు

### - ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

**అడ్డతీగల, జనవరి 14, ప్రభాతవార్త**



పోలవరం జిల్లా అడ్డతీగల మండలం దుచ్చెర్తి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. గ్రామ సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ పోటీల్లో సుమారుగా 60 మంది మహిళలు, యువతులు పాల్గొని రంగురంగుల ముగ్గులతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దుచ్చెర్తి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ కే పార్థసారధి మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతిని కాపాడతాయని, ఇలాంటి పోటీలు గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయని కొనియాడారు. సర్పంచ్ పి. నాగారత్నం మాట్లాడుతూ గ్రామంలో పండుగ వాతావరణం తీసుకురావడానికి యువత చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షాజహాన్, జీలాని, పి. కామరాజు, గ్రామ పేసా ఉపాధ్యక్షులు మూర్ల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఉద్యోగస్తులు జి. రాజు, ఆర్. సూర్యనారాయణ, కే. రాంబాబు, పి. విశ్వానాదం, పి. సత్యనారాయణ, పి. చక్రవర్తి మరియు యూత్ సభ్యులు ఎమ్. రవికుమార్, కే. సత్యనారాయణ, సిహెచ్. ప్రసాద్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అరకులోయలో ఘనంగా భోగ భోగ్యాల భోగి పండగ

**అరకులోయ, జనవరి 14, ప్రభాతవార్త**



పర్యాట కేంద్రమైన అరకులోయ మండలం లో భోగి పండుగ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి.సంక్రాంతి పండుగలో ముందుగా వచ్చే భోగి వేడుకను అరకులోయ వాసులు భక్తిశ్రద్ధలతో, కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకున్నారు. భోగ భాగ్యాల భోగిని అంగరంగ వైభవంగా జరుపుకున్న అరకులోయ వాసులు, భోగి మంటల్లో పాత వస్తువులను వేసి,పాత కష్టాలు భోగిమంటల్లో కాలిపోవాలని కొత్త ఆశలు సూర్యుడిలా ఉదయించాలని పేర్కొంటూ, రాష్ట్ర ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండగ ల శుభాకాంక్షలు తెలియజేశారు. భాగ్యాల నిచ్చే భోగి, సరదా నిచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ పండగలను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని, నూతన సంవత్సరంలో కొత్త వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.

## విద్యుత్ చార్జీలపై 20 నుంచి ప్రజాభిప్రాయ సేకరణ: ఎస్ ఈ ప్రసాద్

**పాడేరు,జనవరి14, ప్రభాతవార్త:**



విద్యుత్ చార్జీలపై ఈనెల 20 నుంచి ప్రజాభిప్రాయ సేకర ణ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ ఏపీఈఆర్సి ఆధ్వర్యంలో 2026 2027 ఆర్థిక సంస్థరానికి సంబంధించి రిటైల్ విద్యుత్ సరఫరా తరిప్ దరఖాస్తులపై ఈనెల 20వ తేదీ నుండి 27వ తేదీ వరకు ప్రజాభిప్రాయ సేకరణ హైబ్రిడ్ విధానంలో నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిన సంస్థ అల్లూరి సీతారామరాజు సర్కిల్ పాడేరు సూపరింటెండెంట్ ఇంజనీర్ జి ఎన్. ప్రసాద్ ఒక ప్రకటనలో తెలపడం జరిగింది. 20వ తేదీన తిరుపతిలో, 22 23 తేదీలలో విజయవాడలో 27వ తేదీన కర్నూలులో, ఈ ప్రజా విచారణలు జరుగుతుంది ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రత్యక్ష విధానములో మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగున్నర గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరుగుతాయన్నారు ఈ ప్రజా విచారణల ప్రత్యక్ష ప్రసారం ఫేస్బుక్, ఎక్స్, వాట్సాప్, యూట్యూబ్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా నిర్వహించనున్నట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా సర్కిల్ సూపరిండెంట్ ఇంజినీర్ జి. ఎన్. ప్రసాద్ తెలిపారు.

## ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

**చింతూరు జనవరి 14 ప్రభాతవార్త**



చింతూరు మండలం చట్టి గ్రామ సమీపంలోని శబరి నది ఒడ్డున ఉన్న చెట్టు పొదల్లో ఒక వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెంది ఉన్నాట్టు స్థానికులు గుర్తించి చింతూరు పోలీస్ స్టేషన్ కు 112 ధ్వార సమాచారం అందించారు. కాలర్ ఇచ్చిన ఫోన్ నెంబరు లొకేషన్ ద్వారా ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి చెందక వెంకటేష్(27) దిబ్బల పాలెం,ఏలేశ్వరం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతదేహం వద్ద ఉన్న సెల్ ఫోన్ ఆధారంగా కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారాన్ని చేరావేశారు. విఆర్ఓ ఫీరియదుతో అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు చింతూరు ఎస్ ఐ రమేష్ తెలిపారు.

## 15 న సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే పర్యటన

**రాజవొమ్మంగి, జనవరి 14, ప్రభాతవార్త**

15 తేదీ సంక్రాంతి సందర్భంగా కింద్ర గ్రామంలో జరిగే ముగ్గులు పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయం నుండి తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకూ ఆగ్రామంలో ఉంటారని, కూటమి పార్టీలు వారు, అనుబంధ సంఘాలు, నామినేటెడ్ పదవులు వారు పాల్గొనాలని కోరుతున్నారు.

## అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణం

**ఎస్ రాయవరం జనవరి 14 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం గోదాదేవి శ్రీ రంగనాథుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో సుమారు వందమంది దంపతులు పాల్గొన్నారు. గోదాదేవి వేసదారణ అలాగే చిన్న పిల్లలతో భరత నాట్యములుజరిగాయి. అనంతరం అయ్యవారిని అమ్మవారిని భక్తులు దర్శించుకుని అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## గ్రామాల్లో సంక్రాంతి సందడి

**ఎస్ రాయవరం జనవరి 14 ప్రభాతవార్త**

గ్రామాల్లోభోగి పండగ తో మొదలైన సంక్రాంతి సంబరాలు బుధవారం పిల్లలు పెద్దలు భోగి సందర్భంగా వేకువజామున లేచి నలుగు పిండి తో స్నానాలు ఆచరించి భోగి పండుగ జరుపుకున్నారు. భోగి పండుగ అంటే భోగిమంట కాగడం కాదని మనలో ఉన్న ద్వేషాలు.విద్వేషాలు అవన్నీ మంటల్లో కాలిపోవాలని కొత్తదనాన్ని ఆనందాన్ని కలుగజేయాలని పెద్దలు ఆచరణని. ఆవు పిడకలతో భోగి మంట కాగడం వల్ల ఆరోగ్యం కూడా కాపాడుకోవచ్చని సైన్స్ పరంగా కూడా ఇది ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పూర్వీకుల నుండి వస్తున్న ఆచారమని పెద్దలు తెలియజేశారు. గురువారం సంక్రాంతి కావడంతో బట్టల దుకాణాలు మార్కెట్లో ఉన్న దుకాణాలు కిక్కిరిశాయి. పట్టణాల్లో ఉన్న ఉద్యోగులు వ్యాపారస్తులు వారి సొంత గ్రామాలకు రావడంతో కుటుంబాల్లో ఆనందంతో పండగ వాతావరణం నెలకొంది.

## భోగి సంబరాల్లో చింతకాయల రాజేష్ దంపతులు

**మాకవరపాలెం జనవరి14 ప్రభాతవార్త**





మాకవరపాలెం మండలంలో మకర సంక్రాంతి సందర్భంగా భోగి రోజు పండగ అత్యంత సాంప్రదాయ పద్ధతిలో సంస్కృతి ఉట్టిపడేలా జరుపుకున్నారు. ఈమేరకు బుధవారం మండలంలోని పల్లె,పల్లెలో భోగి సంబరాలు అంబరాన్ని అంటాయి. లచ్చన్నపాలెంలో జరిగిన భోగి సంబరాలలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుమారుడు నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ దంపతులు హాజరై భోగి సంబరాలలో పాలుపంచుకున్నారు. స్థానిక పెద్దలు పోతల రాంబాబు ఆధ్వర్యంలో గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భోగి మంటలను ఆస్వాదించారు. అదే విధంగా శెట్టిపాలెం గ్రామంలో సర్పంచ్ అల్లు రామునాయుడు ఆధ్వర్యంలో సాంప్రదాయ దుస్తులతో మహిళలు తెల్లవారుజాము నుంచే ముగ్గులు పోటీల్లో పాల్గొని భోగి మంటలు వేసుకొని సాంప్రదాయ పద్ధతిలో పండుగ నిర్వహించారు. గ్రామాలలో భోగి సందర్భంగా ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలలో మహిళలు అత్యధికంగా పాల్గొని, సాంప్రదాయ ముగ్గులు వేయడంలో పోటీలు పడ్డారు.

## ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు ముగింపు.. భారీగా తరలివచ్చిన భక్తులు.!

**నక్కపల్లి ,ప్రభాతవార్త**





మండలంలోని ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాస మహోత్సవ ముగింపు ఘనంగా బుధవారం నిర్వహించారు. భోగి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్మవారి పుష్ప తోటలో గోదా, రంగనాదుల కళ్యాణము శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగింది. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను పుణ్యకోటి వాహనము పైన, గోదాదేవి అమ్మవారిని శేషతల్ప వాహనము పైన అధిష్టింపజేసి గ్రామ తిరువీధి సేవ పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులతో నిర్వహించారు. దీంతో 30 రోజుల పాటు కొనసాగిన స్వామి వార్ల అమ్మవార్ల తిరువీధి సేవలు ధనుర్మాస వ్రతము ముగిసింది. వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణంలో ఆనందోత్సాహాల నడుమ భోగి వేడుకలు

**ఎలమంచిలి ప్రభాతవార్త**



హిందూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి భోగి వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. చిన్నా పెద్ద అని తేడా లేకుండా సాంప్రదాయ రీతిలో చలిని సైతం లెక్కచేయకుండా భోగి పండుగను కుటుంబ సమేతంగా జరుపుకున్నారు. బుధవారం తెల్లవారుజామునే నిద్రలేచి భోగి స్నానాలను ఆచరించి భోగిమంటల వద్ద సంతోషాలతో గడిపారు. ఎలమంచిలి పట్టణం అన్ని గ్రామాలలోనూ భోగి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు పట్టణంలోని జలాలు వీధిలో విశ్రాంత బ్యాంకు ఉద్యోగి ఆంజనేయులు కుటుంబ సభ్యులంతా భోగి మంటను వేసుకుని వేడుకలు

vsp - 11_vsp - 11.qxd 1/15/2026 1:02 AM Page 1






## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పివి రమణ వర్ధంతి వేడుకలు

**అనకాపల్లి,జనవరి 14, ప్రభాతవార్త**



దివంగత మాజీ శాసనసభ్యులు పి వి రమణ 17 వ వర్ధంతి వేడుకలు మునగపాకలో బుధవారం ఘనంగాజరిగాయి.రమణ విగ్రహానికి అభిమానులు పూలమాలలు వేసి జ్యోతి వెలిగించి నివాళులు అర్పించారు.మాజీ ఎంపిపి కొయిలాడ వెంకట్, మెల్లేటి సరళ, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి దాడి ముసిలి నాయుడు,దళిత కార్పోరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగభూషణం, విశ్రాంత ఉపాధ్యాయులు మెల్లేటి సత్యనారాయణ తదితరులు దివంగత రమణ సమాజానికి అందించిన సేవలను కొనియాడారు.సీనియర్ పాత్రికేయులు ఆడారి దేవకి ఈ వేడుకలకు అధ్యక్షత వహించారు.

## మన ఊరు మన ఆటటోర్నమెంట్ ప్రారంభించిన ఎస్ఐపి రామారావు

**గొలుగొండ జనవరి 14, ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలని ఎస్ ఐ పి రామారావు అన్నారు. కొత్త ఎల్లవరం పంచాయతీ లో మన ఊరు మన ఆట కార్యక్రమంలో ఏర్పాటుచేసిన క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ మండల తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ కొన్ని గణేష్, కొల్లి సతీష్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ ను ఏర్పాటు చేయడంపై అభినందించారు. టోర్నమెంట్లు ఎస్ఐ ప్రారంభించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన టోర్నమెంట్ ల ద్వారా గ్రామాల్లో యువత ఆసక్తి కలిగిన క్రీడను ఎంచుకొని రాణించేందుకు కృషి చేయాలి అన్నారు. ప్రస్తుతం బాలబాలికల్లో క్రీడల పట్ల ఎక్కువ మక్కువ పెంచుకుంటున్నారని అవకాశాలు కూడా అందుకు తగినట్లుగా ఉన్నాయని అన్నారు మూడు రోజులు పాటు నిర్వహించే టోర్నమెంట్లో యువత తమ ప్రతిభను గుర్తింపు తీసుకురావాలన్నారు. కొత్త ఎల్లవరం సర్పంచ్ కొల్లి రాంబాబు, మాట్లాడుతూ సంక్రాంతి సమయంలో జరుపుతున్న టోర్నమెంట్లు యువతకు చెడు అలవాట్లకు మక్కువ కలకండ దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచ్ కొల్లి గోవిందరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు శెట్టి శివకుమార్, ఉపాధ్యక్షుడు తమరాన నాగరాజు, సీనియర్ నాయకుడు గొరిపాటి చినబాబులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గ్రామాలు భోగిమంటలతో పల్లెల్లో సందడి..

**గొలుగొండ జనవరి 14, ప్రభాతవార్త**



ధనుర్మాసం ప్రారంభం నుండి గ్రామాల్లో కొనసాగిన పల్లకి ఊరేగింపు సేవలు భోగి పండుగతో ఘనంగా ముగిశాయి. పల్లెల్లో పల్లకి సేవలు తో నెల రోజులు పాటు క్రమం తప్పకుండా గ్రామ సేవ కొనసాగించారు. హరినామ స్మరణతో చలిని సైతం లెక్కచేయకుండా స్వామివారి సేవలో ప్రజలు భక్తులు తరించారు. భోగి రోజు ఉదయం స్నానాలు ముగించి స్వామివారి పల్లకి సేవలో పాల్గొని గ్రామాల వెంట భక్తులకు ఉత్సవమూర్తుల దర్శన భాగ్యం కల్పించారు. జానకిరాంపురం శ్రీ కోదండరామ స్వామి ఆలయం, నర్సింగ్ పల్లి రామాలయం, కొత్త మల్లంపేట హిమాలయం అమ్మపేట వేణుగోపాల స్వామి అన్ని గ్రామాల్లో ధనుర్మాస ముగింపు సేవలు నిర్వహించారు. భోగిమంటలతో గ్రామాలు కళకళలాడాయి సంక్రాంతి సంబరాలు గ్రామాల్లో సందడిగా ప్రారంభమయ్యాయి. గ్రామాల భక్తులు, భజన బృందాలు, గ్రామ పెద్దలు, మహిళలు పిల్లలు,వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు దుస్తుల పంపిణీ

**మాకవరపాలెం జనవరి 14 ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలంలో గిడుతూరు గ్రామానికి చెందిన మురుకుర్తి ఈశ్వర రావు దంపతులు కార్మికులకు దుప్పట్లు, బట్టలు పంపిణీ చేశారు. ఈమేరకు సంక్రాంతి సందర్భంగా బుధవారం మండలంలోని గిడుతూరు గ్రామానికి చెందిన మురుకుర్తి రామునాయుడు, రాజులమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఈశ్వరరావు దుస్తులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా బట్టలు వితరణ దాత ఈశ్వరరావు మాట్లాడుతూ గిడుతూరు గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికులైన 60మందికి దుప్పట్లు, సంక్రాంతి నూతన బట్టలు అందజేయడం జరిగిందన్నారు.తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తాను సంపాదించిన దానిలో కొంత మొత్తాన్ని కార్మికులకు దుస్తులను అంద జేసినట్లు తెలిపారు.60మంది భవన కార్మికులకు సంక్రాంతికి నూతన వస్త్రాలతో పాటు దుప్పట్లు పంపిణీ చేసిన మురుకుర్తి ఈశ్వరరావు దంపతులను కార్మికులు ఆశీర్వదించగా, పలువు ప్రశంసించారు.

## భోగి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**చోడవరం, జనవరి 14, ప్రభాతవార్త:**



మకర సంక్రాంతి వేడుకల్లో తొలిరోజైనా భోగి పండుగ వేడుకలు బుధవారం చోడవరం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు భోగి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భోగి సంక్రాంతి వేడుకల విశిష్టతను తెలియజేశారు. సాంస్క ృతికి, సంప్రదాయానికి ప్రతీకగా ఉత్స వాలు నిలుస్తాయని, చెడును పారద్రోలి మంచిని కోరుతూ జరుపుకునే పండుగల్లో ఇది తొలి పండుగ అంటూ చెప్పారు. ఈ సందర్భంగా సతీ సమేతంగా భోగి మంటలను ఆస్వాదిస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## దేశంలోనే సంక్షేమ పధకాలకు ఆధ్యుడు
## స్వర్గీయ ఎన్టీఆర్ మాజీ శాసనసభ్యులు పీలా, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ

**కసింకోట, జనవరి 14, ప్రభాతవార్త;**



భోగి పండుగ సందర్భంగా కశింకోట మండలం, తీడ గ్రామంలో ఎన్టీఆర్ తీర్థం ఎంతో ఘనంగా జరిగింది. ఈ ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగు జగదీశ్వరరావు హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రుల ఆరాధ్య దైవం స్వర్గీయ ఎన్టీఆర్ అని కొనియాడారు.అనంతరం టీడీపీ శ్రేణులు,ప్రజలతో కలిసి భోగి పండుగలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ నాయుడు, శ్రీనివాసరావు,పెద్ద ఎత్తున తెలుగుదేశం జనసేన బీజేపీ కూటమి పార్టీల శ్రేణులు, ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## చేతి బోర్ ఏర్పాటు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**




మండలంలోని వేంపాడు గ్రామంలో మండల పరిషత్ నిధుల నుంచి మంజూరైన రెండు చేతి బోర్లకు ఎంపీటీసీ కుంచే మధు ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు,పల్లా రాంబాబు,కల్లేపల్లి వెంకటపతిరాజు,పల్లా నాగరాజు,ధారబాల బుజ్జి,కాంధ్రకోట చిన్న అప్పన్న,కమిడి బాబురావు,కోన సాయి మండల తెలుగు యువత అధ్యక్షులు కమ్మెల శివరామకృష్ణంరాజు పాల్గొన్నారు.


# బొజ్జన్న జాతర చూతము రారండి

### రేపే కనుమజాతర మహోత్సవం అనూహ్యరీతిలో తరలిరానున్న సందర్శకులు

**అనకాపల్లి, జనవరి 14, ప్రభాతవార్త**







ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే చారిత్రక ప్రాంతం ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన బొజ్జన్న కొండ తీర్థ మహోత్స వం ఈనెల 16న శుక్రవారం కనుమ పండుగ రోజు అత్యంత వైభవంగా జరగనుంది. అనకాపల్లి మండలం శంకరం పంచాయతీ పరిధిలో సుమారుగా 23 ఎకరాలలో విస్తరించి ఉన్న ప్రముఖ బౌద్ధ క్షేత్రం బొజ్జన్న కొండకు విశిష్ట చరిత్ర ఉంది. క్రీస్తుశకం మూడు నాలుగు దశాబ్దాల కాలంలో బౌద్ధ బిక్షువులు ఇక్కడ ఆవాసం ఉండేవారు. కొండను తొలిచి అందులో 30 అడుగుల పొడవు 6 అడుగుల వెడల్పు 8 అడుగుల ఎత్తులో 16 రాతి స్తంభాలపై గృహను నిర్మించుకున్నారు. నాలుగు అడుగుల ఏకశిల స్తూపాన్ని ఏర్పాటు చేసి నిత్యం ప్రార్థనలు నిర్వహించేవారు బొజ్జన్న కొండ పక్కనే ఉన్న లింగాల కొండపై భారీ స్తూపాలు శిలలపై బౌద్ధ శిల్పాలను చెక్కారు. బొజ్జన్న కొండను కేంద్రంగా చేసుకొని చుట్టుపక్కల ప్రాంతాల్లో బౌద్ధమతం బుద్ధుని బోధనలు గురించి ప్రచారం చేసేవారు. కాల క్రమంలో బౌద్ధ బిక్షువులు ఈ ప్రాంతాన్ని వదిలి వెళ్లిపోవడంతో బొజ్జన్న కొండ నిర్మానుష్యంగా మారింది ఇలా ఉండగా 19067 సంవత్సరంలో ప్రముఖ పురావస్తు శాస్త్రవేత్త అలెగ్జాండర్ ఈ ప్రాంతంలో పర్యటించి బౌద్ధుల ఆనవాళ్లు ఉన్నట్లుగా గుర్తించారు. దీంతో కేంద్ర పురావస్తు శాఖ ఈ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుంది. పెరుగుతున్న సందర్శ కులు బొజ్జన్న కొండకు పర్యాటక సీజన్ అక్టోబర్ నుంచి జనవరి వరకు సందర్శకులు అధికంగా వస్తూ ఉంటారు. చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కార్తీక మాసంలో ఇక్కడ వనభోజనాలు ఏర్పాటు చేసుకుంటూ ఉంటారు. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు శ్రీలంక, థాయిలాండ్, జపాన్ తదితర దేశాల నుండి బౌద్ధ బిక్షువులు, బౌద్ధ మతస్తులు తరచూ బొజ్జన్న కొండను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ ఉంటారు. ఏటా సంక్రాంతి పండుగ తరువాత కనుమ పండుగ నాడు భారీగా తీర్థం జరుగుతుంది. ఈ తీర్థం ఉత్తరాంధ్ర జిల్లాలోని ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. సుమారుగా లక్ష మంది సందర్శికులు ఈ తీర్థ మహోత్స వంలో పాల్గొని బౌద్ధ క్షేత్రాలను వీక్షించి ఆనందం పొందడం గత కొన్ని ఏళ్లుగా ఆనవాయితీగా వస్తుంది. పచ్చని పంట పొలాల మధ్య ప్రకృతి రమణీయతకు నిదర్శనంగా ప్రశాంతమైన వాతావరణంలో ఈ బొజ్జన్న కొండ ఉండటంతో తీర్థ మహోత్స వానికి సుదూర ప్రాంతాల నుండి ఆరోజు ఉదయం నుండే సందర్శకులు కుటుంబ సమేతంగా తరలివచ్చి ఆ రోజంతా తీర్థ మహోత్స వాన్ని వీక్షిస్తారు. ఎటువంటి ప్రచారాలు, ఆర్భాటాలు లేకుండా కనుమ పండుగ రోజు జరిగే బుద్ధుని కొండ తీర్థ మహోత్స వానికి లక్షలాదిమంది సందర్శకులు రావడం విశేషం. గత ప్రభుత్వంలో అప్పటి అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ బి వి సత్యవతి కృషి మేరకు కేంద్ర ప్రభుత్వం 7.32 కోట్లు నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కొండ ఆవరణలో బుద్ధ తోరణం, జ్ఞాన మందిరం , లైటింగ్ అండ్ సౌండ్ సో, విశాలమైన పార్కు ఆధునిక టాయిలెట్స్ ఉచిత వైఫై వంటి సౌకర్యాలు సందర్శకులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో ఈ ఏడాది బొజ్జనుకొండ తీర్థ మహోత్స వానికి మరింత ప్రత్యేకత సంతరించుకోనుంది.

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు రాష్ట్ర టీమ్‌లో ఉమ్మడి జిల్లా క్రీడాకారులు

**చోడవరం, జనవరి 14, ప్రభాతవార్త:**



ఈనెల 13 నుండి16 వ తేది వరకు న్యూ డిల్లీ తాల్ కటో ర ఇండోర్ స్టేడియంలో జరుగు 39వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి క్యొరుగి అండ్14వ పూమ్ సే తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టీమ్ బాగుంటుంది. ఈ జట్టులో విశాఖపట్నం జిల్లా చోడ వరం చెందిన క్రీడాకారులు క్యొరుగి అండ్ డివిజన్‌లో ఆరిలోవ సహస్ర స్పోర్ట్స్ అకా డమీ విద్యార్థులు కొల్లిపర తన్విత్ ఉదయ్, డి ధక్షిత రెడ్డి,మండే మైత్రీ సుధీప్యా పాల్, ఆకుల ధనుష్, డి మోక్షిత్ రిషిక్, వైజాగ్ కు చెందిన విద్యార్థులు యమ్ అనంత జూనా, యమ్ త్రితశ్వీక, యమ్ స్నేహిత లు, సన్ముక్, జశ్విన్, శ్రీ మహ ధృవ్, రిత్విక్‌లు క్యొరుగి,పూమ్ సే డివిజన్ ఇండివిడ్యుఅల్, మిక్షుడ్ ఫెయిర్ పాల్గొంటున్నారు. ఎంపికైన క్రీడాకారుల ను, కోచ్ రామాంజనేయులు, సీనియర్ కోచ్ కొల్లిపర ప్రదీప్ కుమార్, కోచ్ లు గండి శేఖర్, మేనేజర్స్ పి శివాజీ,శ్రీ హర్షినీ, మణి లు,జిల్లా ట్రెజరర్ చవల చంద్రశేఖర్, లను తైక్వాండో ఫేడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ టి హర్షవర్ధన ప్రసాద్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అబినందించారు.ఈ విషయాన్ని బుధవారం ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అండ్ కోచ్ పల్లం మురళీకృష్ణ తెలిపారు.

## పేటలో గంటాకు ఘన స్వాగతం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



విశాఖపట్నం నుంచి భీమవరం వెళుతున్న రాష్ట్ర మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు పాయకరావుపేటలో టిడిపి కార్యకర్తలు,మెగా అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గెద్దం బుజ్జి,మెగా ఫ్యామిలీ నిర్వాహకులు మీగడ సత్యనారాయణ మూర్తి తదితరులు నాయకత్వంలో మన శంకర్ వరప్రసాద్ సినిమా విజయోత్సవ సందర్భంగా గంటా చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి ,వెలగ సుధాకర్, కర్రీ వెంకట సత్యనారాయణ( కే.వి), పలువురు ఉన్నారు.

## కోడిపందాలపై పోలీసులు దాడి

**కసింకోట, జనవరి 14, ప్రభాతవార్త**



కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలోని తీడ గ్రామం, వై.తుని గ్రామం శివారు ప్రాంతాలలో అక్రమ కోడి పందేలపై కసింకోట సిఐ అల్లు స్వామినాయుడు ఆదేశాల మేరకు ఎస్సైలు కే లక్ష్మణరావు పి మనోజ్ కుమార్, పోలీసు సిబ్బంది బుధవారం దాడులు జరిపారు. తీడ గ్రామం శివారులో నిర్వహించిన దాడిలో ముగ్గురు నిందితులు పట్టుబడగా, వారి వద్ద నుండి 2 కోళ్లు, రూ.750/ నగదు స్వాధీనం చేసుకున్నారు.అలాగే వై.తుని గ్రామం శివారులో నిర్వహించిన దాడిలో ఇద్దరు నిందితులు పట్టుబడగా, వారి వద్ద నుండి 2 కోళ్ల మరియు రూ.650/ నగదు స్వాధీనం చేసుకున్నారు. గ్రామాలలోఅక్రమంగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ స్వామి నాయుడు హెచ్చరించారు.

## పాల్తేరు శానిటేషన్ సిబ్బందికి సత్కారం.!

**పాయకరావుపేట, ప్రభాతవార్త**



మండలంలోని పాల్తేరు గ్రామంలో పంచాయతీ శానిటేషన్ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. దేవవరపు లోవరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు సహకారంతో గ్రామ పెద్దలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిబ్బందికి శాలువాలు కప్పి బియ్యం వస్త్రాలు పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు లోవరాజు తోపాటు కాకినాడ జిల్లా ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరపు అర్జున్ రావు, కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యువకులకు క్రికెట్, వాలీబాల్ కిట్లు పంపిణీ.!

**పాయకరావుపేట, ప్రభాతవార్త**



మండలంలోని పాల్తేరు గ్రామంలో యువకులకు ప్లేయింగ్ కిట్ల పంపిణీ జరిగింది దేవవరపు లోవరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో హైకోర్టు న్యాయవాది దేవవరపు రాం బాబు సమకూర్చిన క్రికెట్ వాలీబాల్ కిట్లను గ్రామ పెద్దలు యువకులకు అంద జేశారు. క్రీడలలో మంచి ప్రావీణ్యాన్ని సంపా దించి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో భోగి

**నక్కపల్లి, ప్రభాతవార్త**





నక్కపల్లి పట్నంతో పాటు మండలంలోని పల్లెల్లో భోగి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపు కున్నారు. అర్ధరాత్రి సమయంలో వీధిలో కుటుంబ సభ్యులతో కలిసి బయటకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భోగి మంటను వెలిగించారు. పట్నంలోని కొత్తపేటలో శ్రీపాద ప్రసాద్ ఆధ్వర్యంలో భోగి సంబరాలను నిర్వహించారు.

## స్కిల్ కేసులో జగన్ రెడ్డి కుట్రలు బట్టబయలు

### - మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్

**అనకాపల్లి,జనవరి 14, ప్రభాతవార్త**



స్కిల్ కేసులో మాజీ సి ఎం జగన్ రెడ్డి కుట్రలు బట్టబయలు అయ్యాయని మాజీ శాసన మండలి సబ్యులు బుద్ధ నాగజగదీశ్వర రావు పేర్కొన్నారు. జగన్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో 2014లో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు 356 కోట్లు అవినీతికి పాల్పడ్డారని, డిజైన్ టెక్ సిమెన్స్ కంపెనీ కి దోచు పెట్టారని మాజీ సి ఎం జగన్ ఆరోపించారు.చంద్రబాబు పై స్కిల్ కేసు నమోదు చేసి 2023లో 52 రోజులు జైల్లో పెట్టిన కేసులో జగన్ రెడ్డి కుట్రలు ఏ విధంగా పాల్పడ్డారనది బట్టబయలు అయిందని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు బుదవారం స్తానిక పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో పూణేలో ఉన్న జీఎస్టీ ఆఫీసు సిమెన్స్ 3 కోట్లు జిఎస్టి ఎగ్గొట్టారని రాష్ట్ర ప్రభుత్వానికి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కి ఒక లేఖ రాయడం జరిగిందని, దీనిపై జగన్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కి సెంట్రల్ గవర్నమెంట్ లో పనిచేస్తున్న బంగారు రాజు అతన్ని డిప్యూటేషన్ పై స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండిగా చేశారని ఆయన పేర్కొన్నారు. స్కిల్ కార్పొరేషన్ లో అవినీతి జరిగిందని దీనిపై కేసు నమోదు చేయాలని జగన్ రెడ్డి కోరారని, అలాగే జీఎడి అధికారిగా ఉన్న ప్రవీణ్ ప్రకాష్ కూడా స్కిల్ కేసులో అవినీతి జరగలేదని, కేవలం జీఎస్టీ కి సంబంధించి సిమెన్స్ కంపెనీకి జీఎస్టీ డిపార్ట్మెంటుకు సంబంధించిన విషయమని ఇద్దరు అధికారులు చెప్పినప్పిన విషయాన్ని గుర్తు చేశారు. జగన్ రెడ్డి చంద్రబాబుపై ద్వేషం పెంచుకొని, అన్యాయంగా అక్రమంగా కేసులు పెట్టి జాతీయస్థాయిలో స్కిల్ స్కామ్ లో 356 కోట్లు చంద్రబాబు కొట్టేసారని దుష్ప్రచారం, ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి చేసిన ఆరోపణలు అన్నిటిపైన కూటమి ప్రభుత్వం సిఐడి అధికారుల చేత రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్య అభివృద్ధి సెంటర్ లను తనిఖీ చేసి ఈ సెంటర్స్ ద్వారా అక్కడ ఏర్పాటు చేసిన కంప్యూటర్స్ ఇతర సామగ్రి అంతా ఉందని, ఈ సెంటర్ల ద్వారా 2,28,000 లక్షల మంది తరిఫీది పొంది యువత ఉద్యోగాలు సంపాదించారని, అవినీతి అక్రమాలు జరగలేదని సిఐడి అధికారులు ఏసీబీ కోర్టుకు సమర్పించారని పేర్కొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ఖాతాలుకు స్కిల్ సొమ్ములు చేరాయిని ఆరోపణపై కూడా బ్యాంక్ అకౌంట్లు కాపీలను కూడా ఏసీబీ కోర్టుకు సమర్పించ్నడ జరిగిందని, సిమెన్స్ కంపెనీ వారితో అగ్రిమెంట్ చేసుకున్న దాని కంటే ఎక్కువ మెటీరియల్ ఇచ్చారని, దీనిలో 90 శాతం సిమోన్స్ కంపెనీ 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటాగా అగ్రిమెంట్లో ఉన్న దానికంటే ఎక్కువ మెటీరియల్ ఇచ్చారని ఏసీబీ కోర్టుకు రిపోర్ట్ లు ఇచ్చారని, న్యాయాధికారి పరిశీలన చేసి ఏసీబి కోర్టు స్కిల్ కేసును కొట్టివేయడం జరిగిందని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం ఛైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ డైరెక్టర్ యలమంచిలి బంగారు రాజు పాల్గొన్నారు.

## ఘనంగా బోగిపండ గపరిమళించిన ఆధ్యాత్మక

**అనకాపల్లి, జనవరి 14, ప్రభాతవార్త**



సంక్రాంతి సంబరాలు సందర్భంగా బోగి పర్వదిన వేడుకలు బుదవారం ఘనంగా జరిగాయి. సంక్రాంతి సంబరాలు సందర్భంగా అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సంబరాలు లోభాగంగా మాట్లా డుతూ అనకాపల్లి నియోజవర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఇంట్లో భోగభాగ్యలు తో నిండాలని, ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా, సుఖశాంతులతో, జీవితంలో వెలుగులు నింపాలని, పిల్లా పాపలతో మీ కుటుంబ అందరూ బాగుండాలని ఈ ప్రజా ప్రభుత్వం లో ప్రశాంతంగా నాణ్యత వాతావరణంలో అన్ని వర్గాలు ప్రజలు అందరూ క్షేమంగా ఉండాలని ఈ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజల క్షేమంగా ఉండడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ఈ రాష్టాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దే తరుణంలో చాలా వరకు సఫలీ కృతులు అయ్యారని, ఈ రాష్ట్రానికి ఈ ఏడాది సుమారు 24లక్షల కోట్లు పెట్టుబడులు రాష్టానికి వచ్చి లక్షల మంది ఉద్యోగ అవకాశాలు కల్పించే మంచి సంకల్పంతో ముందుకు వెళుతూ సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధి బాట వైపు తీసుకు వెళ్తూ, దేశ ప్రధాని నరేంద్ర మోడీ 2047 కల్లా ప్రపంచ దేశాల్లో నెంబర్ వన్ దేశంగా తీర్చిదిద్దే భాగంగా ఈ ఆంధ్ర రాష్ట్రం ఆయన 2047 గోల్ రీచ్ అవ్వడానికి దోహదపడే విధంగా ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి వర్యులు దోహదపడుతూ మంచి పరిపాలన అందిస్తున్నారని తెలి యజేస్తూ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి సారథ్యంలో భోగి పండుగను అత్యంత ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి నియోజవర్గ ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఇంట్లో భోగభాగ్యలు తేవాలని ప్రతి ఇంట్లో సుఖశాంతులతో, జీవితంలో వెలుగులు నింపాలని అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో అనకాపల్లి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలియజేస్తూ భోగి,సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంక్రాంతి సంబరాల్లో అనకాపల్లి నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామీణ కళలను కాపాడాలి: వైకాపా రాష్ట్ర నేత "వీసం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంతపు కలలను కాపాడుకోవాలని ఒక్క పండగలు వచ్చినప్పుడు కాకుండా నిరంతరం కనిపించేటట్లు ప్రయత్నించాలని అటువంటిది అంతరించిపోతు న్నాయని కాపాడాల్సి న బాధ్యత ప్రతి ఒకరి పైన ఉందని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ పిలుపునిచ్చారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని గునుపూడి గ్రామంలో గ్రామ యువకుడు దట్టే లోవరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గులు పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ పోటీలో అనంతరం విజేతలకు రామకృష్ణ తో పాటు పిఎసిఎస్ పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు (మ ణి రాజు), గ్రామ సర్పంచ్ ఐనంపూడి చిన్న పేరాజు( బాబు) ల చేతులమీదుగా బహుమతులను అందజేశారు . యువకులకు వాలీబాల్ కిట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి సంబంధించిన పలువురు పెద్దలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## ఘనంగా గొబ్బి పూజ



కంచిలి, జనవరి 14 ప్రభాతవార్త: కంచిలి బల్యాపుట్టుగ కాలనీలో మహిళలు గొబ్బి పూజ ఘనంగా జరుపుకున్నారు. మహిళలు నెలరోజుల పాటు భక్తిశ్రద్ధలతో నియమ నిష్టతో ఈ పూజలు చేస్తారు. ముఖ్యంగా ఎటువంటి ఆటంకాలు లేకుండా శుభాలు జరగాలని పూజలు చేస్తారని తెలిపారు.

## బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు గురునాధ్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, జనవరి 14 ప్రభాతవార్త : నూతనంగా నియమితులైన బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు జీరు గురునాధ్ రెడ్డి బుధవారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావును తన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భనంగా గురునాధ్ రెడ్డిని ఎమ్మెల్యే ఎన్ఇఆర్ సన్మానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని గురునాధ్ రెడ్డికి ఎమ్మెల్యే ఎన్ఇఆర్ సూచించారు.

## సీతయ్య ఫౌండేషన్‌లో ఘనంగా భోగి పండుగ



కంచిలి, జనవరి 14 ప్రభాతవార్త: పరిస్థితుల ప్రభావంతో వృద్ధాశ్రమం దరిచేరిన 'వయో వృద్ధుల'కు సంవత్సరం పొడుగునా వచ్చే పండగల సంతోషాన్ని పంచిపెట్టాలనే సదుద్దేశ్యంతో బుధవారం 'భోగి' పర్వదినాన వృద్ధాశ్రమం ప్రాంగణంలో భోగి మంటను వేసి ఆశ్రమ వృద్ధులకు భోగి పండగ సంతోషాన్ని పంచిపెట్టారు. వృద్ధుల సేవలో తరించి పండగ సంతోషాన్ని పంచిపెట్టిన సహచర సభ్యులు సానా గణేష్ (కన్న), కిమ్మోజి ఢిల్లేశ్వరరావులకు సీతయ్య ఫౌండేషన్ తరుపున వ్యవస్థాపకులు గుల్ల రమేష్, మోహన్‌లు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

## సీతంపేట మన్యంలో ఘనంగా భోగి మంటలు



సీతంపేట, జనవరి 14 ప్రభాతవార్త : సీతంపేట మన్యంలో సంక్రాంతి పండగ దృష్టిలో పెట్టుకొని బుధవారం భోగి మంటలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు ఉత్సాహంగా పిడకల దండలను భోగి మంటలో వేసి ఆనందాన్ని పంచుకున్నారు. పట్టణ ప్రాంతాల్లో స్థిరపడిన వారు సంక్రాంతి పండగకు తమ స్వగృహానికి చేరుకొని భోగి పండుగ ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామాల్లో కొత్త దుస్తులు ధరించి స్నేహితులు బంధువులు భోగి పండగ జరుపుకోవడంతో ఆ గ్రామాల్లో పండగ సందడి నెలకొంది.

## సంప్రదాయ వైభవంతో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు




కోటబొమ్మాళి, జనవరి 14 (ప్రభాతవార్త): కోటబొమ్మాళి మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో సంప్రదాయ వైభవంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మంత్రి భోగి మంటను ముట్టించి సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభించారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండగ విశిష్టతను ప్రజలకు వివరించారు. అలాగే సంబరాల్లో విద్యార్థులు చేసిన భరతనాట్యం చూపర్లుకు అకట్టుకుంది.

**ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఆపన్నహస్తం :**


ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)తో రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళిలో బుధవారం టెక్కలి నియోజకవర్గంకు చెందిన 17 మంది లబ్ధిదారులకు రూ.14 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ధరఖాస్తు చేసుకున్న వెంటనే మానవతా దృక్పథంతో పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగవైశ్య కర్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, టెక్కలి ఆర్‌డీవో కృష్ణమూర్తి, దేశం నేతలు బోయిన రమేష్, పినకాన అజయ్‌కుమార్, చింతల సిహాచలం, కల్లి నాగయ్యరెడ్డి, కోరాడ పెద్ద గోవిందరావు, పట్ట సింహాచలం, బాదాన రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ




కోటబొమ్మాళి, జనవరి 14 (ప్రభాతవార్త): కోటబొమ్మాళి మండల కేంద్రం రెడ్డిక వీధికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు కల్లి నాగయ్యరెడ్డి సంక్రాంతి పండగను పురస్కరించుకొని బుధవారం సుమారు 100 మంది పేదలకు దుస్తులు, నగదును పంపిణీ చేశారు. అలాగే మండలంలోగల శ్రీజగన్నాధపురం సర్పంచ్ నూక సత్యరాజు తల్లిదండ్రులు జ్ఞాపకార్థం పేదలకు, వృద్ధులకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 150 మందికి సంక్రాంతిని పురస్కరించుకొని చీరలు, పంచెలు, దుప్పట్లుతో పాటు కొంత నగదును, భోజనం పంపిణీ చేశారు.

## గ్రామాల్లో ఘనంగా భోగి మంటలు



కోటబొమ్మాళి, జనవరి 14 (ప్రభాతవార్త): మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం భోగి మంటలు వెలుతురులతో గ్రామాలు కళకళలాడాయి. ఈ పండుగ నాడు తెల్లవారుజామునే యువకులు, పెద్దలు కలసి వీధుల్లో భోగిమంటలు వేశారు. యువకులు ఈ పండుగ కోసం గత వారం రోజులు ముందుగానే కట్టెలు, పిడకలు సేకరించి, ఈ భోగిమంటలో వేశారు. మహిళలైతే ఉదయాన్నే తలస్నానం చేసి కొత్తబట్టలు ధరించి భోగి దండలను మంటలో వేసి భక్తి శ్రద్దలతో నమస్కరిస్తారు. మండలంలో గల ఊడికలపాడు, కోటబొమ్మాళి, దంత, కురుడు, హరిశ్చంద్రపురం, లఖందిడ్డి, గంగరాం, యలమంచలి, పాకివలస, శ్రీజగన్నాధపురం, నిమ్మాడ, తిలారు తదితర గ్రామాల్లో ఘనంగా భోగి పండగ నిర్వహించారు. అలాగే స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కోరాడ గోవిందరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భోగి మంటలు, మగ్గులు వేసి, గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి సందడిగా గడిపారు.

## కబడ్డీ అండర్ 14 నేషనల్ స్థాయికి ఎంపికైన సురేఖకు అభినందనలు



కవిటి, జనవరి 14 ప్రభాతవార్త మండలంలోని కపాసుకుద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దుమ్ము సురేఖ అండర్ 14 బాలిక కబడ్డి విభాగంలో నేషనల్ స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా ఎంపికైన సురేఖకు హెచ్ఎం జి.శ్రీనివాస్ వ్యాయుమా ఈశ్వరరావు, ఢిల్లేశ్వరి, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కులాధికారి బడే రామారావు, గ్రామ పెద్దలు, స్థానిక ఉపాధ్యాయులు కర్రి లింగరాజు, పరిమిళ్ళ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## హోరా హోరీగా తలపడిన సీనియర్ క్రికెట్ జట్లు



కంచిలి, జనవరి 14 ప్రభాతవార్త మండలం మఖరాంపురం గ్రామంలో బుధవారం జరిగిన నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో సీనియర్ జట్లు మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. ఈ పోటీలో ఇచ్ఛాపురం, బొరివంక, మఖరాంపురం జట్ల మధ్య పోటీ జరగగా మఖరాంపురం మొదటి విజేతగా నిలిచింది. రన్నర్‌గా బొరివంక జట్టు నిలిచింది. మూడో స్థానంలో ఇచ్ఛాపురం జట్టు నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో రాజమండ్రి డిఆర్‌ఓ సంబరాల సీతారామయ్య విశాఖపట్నం జిల్లా జడ్జి గొనప షణ్ముఖరావు, కోల్ ఇండియా రిటైర్ ఉద్యోగి మాదిన వెంకటరమణ, విశాఖపట్నం జిల్లా పశుసంవర్ధక శాఖ ఏడి మాదిన ప్రసాదరావు, మాజీ సర్పంచ్ తమరాల శోభన్ బాబు, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు మృత్యుంజయం, జడ్పిటిసి ప్రతినిధి ఇప్పిలి లోలాక్షి, కృష్ణారావు శ్రీ వృక్ష విద్యాసంస్థల అధినేత బివి రమణతో పాటు నియోజకవర్గస్థాయి క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి వేడుకలు



ఇచ్ఛాపురం, జనవరి 14 ప్రభాతవార్త: ఇచ్ఛాపురం పట్టణం దాసన్నపేటలో భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామ మందిరం వద్ద మహిళలు యువత వీధి పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. భోగి పాటలు పాడి నిప్పు అంటించి భోగి మంటలు వేశారు. భోగి పిడకలతో మంటలు వెలిగించారు. పిల్లలు మహిళలు ఉత్సాహంగా భోగి సంబరాలు జరుపుకున్నారు. భోగి పళ్ళు తీసుకుని పూజలు నిర్వహించారు. భోగి నీళ్ళతో భోగి స్నానం నిర్వహించారు.

## త్రిమతాల సంగమం సంగమేశ్వరుని ఆలయం

**- నేటి నుంచి మూడు రోజులపాటు సంగమేశ్వర జాతర - లక్షల్లో పాల్గొనున్న యాత్రికులు - నిర్వహణ ఏర్పాట్లు పూర్తి చేసిన కమిటీ సభ్యులు**



ఆమదాలవలస, జనవరి 14 (ప్రభాతవార్త) ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస గ్రామం సమీపంలో సంగమేశ్వర ఆలయం వద్ద నేటి నుంచి మూడు రోజులపాటు జాతర నిర్వహించనున్నారు. పండగ సందర్భంగా సంక్రాంతి, కనుమ, ముక్కనుమతో కలిపి మూడు రోజులు పాటు ప్రతి ఏడాది ఇక్కడ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ఈ ఏడాది కూడా జాతరను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే యాత్రికులకు ఎటువంటి అంతరాయం కలగకుండా పార్కింగ్, ఇతర సదుపాయాలను కల్పిస్తున్నారు. ఈ జాతరకు ఆమదాలవలస నియోజకవర్గం నుంచి, శ్రీకాకుళం జిల్లా నుంచి, ఇతర జిల్లాల నుంచి, పక్క ఒడిశా రాష్ట్రం నుంచి కూడా లక్షలాది జనం హాజరు కానున్నారని అంచనాలు వేస్తున్నారు. పూర్వీకుల కాలం నుంచి వస్తున్న ఈ జాతరలో యాత్రికులు పాల్గొని ఆనందంగా గడుపుతారు. దేశాల నుంచి, ఇతర జిల్లాల నుంచి వచ్చిన వలస కూలీలు, ఉద్యోగులు, స్నేహితులు, బంధువులు అంతా కలిసి ఈ యాత్రలో పాల్గొంటారు. సంగమేశ్వర జాతర అనేది రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచింది. అటువంటి జాతర ఆమదాలవలస పట్టణానికి సమీపంలోనే జరుగుతుంది. దీంతో సంగమేశ్వర జాతరతోనే పండగ వాతావరణం మొదలు కానుంది. ఈ జాతర నిర్వహించేందుకు పూర్వీకుల కాలం నుంచి సంగమేశ్వర స్వామి చరిత్ర కథలుగా చెప్పుకుంటారు. కొండపై ఉన్న సంగమేశ్వర ఆలయం వద్ద హిందూ, జైన, బౌద్ధ మతాలకు చెందిన విగ్రహాలు ఉండటం ఆ క్షేత్ర విశేషం. ఈ కొండను సంగమయ్య కొండ అని, గోపకొండ అని కూడా పిలుస్తారు. ఈ కొండ, ఆలయం జైన, బౌద్ధ, హిందూ మతాలకు కేంద్రస్థానమై ఉన్నాయి. అతి ప్రాచీనమైన సంగమయ్య కొండ గురించి చిత్రి విచిత్ర కథలు వాడుకలో ఉన్నాయి. ఈ కొండ చరిత్ర 12వ శతాబ్ధానిదని 1982లో సర్వే చేసిన పురవాస్తుశాఖ ప్రతినిధి జవహర్‌లాల్ పేర్కొన్నారు. జైన మతస్తులు తరువాత బౌద్ధ మతస్తులు ఆ తరువాత శైవ మతస్తులు ఈ కొండను ఆశ్రయించి తమ మతాలను మరింత ప్రభావితం చేశారని చరిత్రకారులు చెబుతుంటారు. సంగమేశ్వర కొండ దిగువన గొల్లభామగా పిలువబడే స్త్రీ దేవతా విగ్రహం ఉంటుంది. 164 మెట్లు ఎక్కి పైకి వెళితే కొండ నట్టినడుమ భాగంలో 25 అడుగుల లోపలికి ఒక గుహ ఉంది. ఈ గుహలో ఆరు అడుగుల ఎత్తున్న పురుషాకృతి కలిగిన విగ్రహం, దానిముందు ఒక శివలింగం, నంది, దుర్గాదేవి, విఘ్నేశ్వర విగ్రహాలు ఉన్నాయి. ఇవికాక ఆలయం మొదటిభాగంలో ప్రవేశం వద్ద నంది విగ్రహం, కుడి పక్కన బౌద్ధ విగ్రహం, ఎడమవైపున పెద్ద బౌద్ధుని విగ్రహం కనిపిస్తాయి. ఈ కొండపై 151 ఏళ్ల క్రితం చిన్న దేవాలయం, 111 ఏళ్ల క్రితం మెట్ల నిర్మాణాలు జరిగాయని పెద్దలు చెబుతుంటారు. కొండ దిగువ నుండి చూసినట్లయితే కొండ మెట్లు, దేవాలయం సర్పాకారం పోలి ఉంటాయి. మహ్మదీయుల మత దురహంకారానికి ఇక్కడి విగ్రహం కూడా పాడుబడి ఉండవచ్చునని చరిత్రకారులు అనుమానిస్తున్నారు. బౌద్ధమతం వ్యాప్తి చెందిన కాలంలో ఈ కొండ బౌద్ధ బిక్షవులకు నిలయమై ఇక్కడ కూడా బౌద్ధ విగ్రహ స్థాపనకు అవకాశం ఏర్పడి ఉండవచ్చునని కూడా వేరొక కథ వాడుకలో ఉంది. ఇక్కడ ఉన్న విగ్రహం కర్నాటక రాష్ట్రంలోని శ్రావణ బెళగొలలో ఉన్న గోమండేశ్వరుడైన బాహుబలి విగ్రహాన్ని పోలి ఉంటుందని చెప్పవచ్చును. అఖండ భారతావని చరిత్ర పుటల్లో ఎన్నో వింతలు, విశేషాలు నిక్షిప్తమై ఉన్నాయి. అటువంటిదే ఆమదాలవలసకు పట్టణ సమీపంలో ఉన్న సంగమేశ్వర ఆలయం. పూర్వ రాజుల ఔన్నత్యానికి ఒక సజీవ సాక్షిగా ఈ కొండ దర్శనమిస్తుంది.

## ముగిసిన మేలుకొలుపు వేడుకలు



ఆముదాలవలస, జనవరి 14 (ప్రభాతవార్త) ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధి 19వ వార్డు పాత ఆమదాలవలసలో శ్రీరామ భక్తుల ఆధ్వర్యంలో జరిగిన నగర సంకీర్తన కార్యక్రమం భోగి పండగ బుధవారంతో ముగిసింది. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా మేలుకొలుపు పేరుతో రాముని భక్తులు భజనలు చేస్తూ మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజూ ఉదయం 4:30 నుండి 6:30 వరకు మేలుకొలుపు పేరుతో అన్ని వీధులలో రామ భజన చేస్తూ దాదాపు 70 మంది స్త్రీ పురుషులు డిసెంబర్ 16న భజన కార్యక్రమం ప్రారంభించి భోగి పండగతో ముగింపు పలికినట్లు నిర్వాహకులు తెలిపారు.

## యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా మురళీమోహన్



సీతంపేట, జనవరి 14 ప్రభాతవార్త యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన సువర్ణ మోహన్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మన్యం జిల్లా అధ్యక్షులు, సీతంపేట యుటిఎఫ్ మండల శాఖ అభినందనలు తెలిపారు. ఈ మేరకు యుటిఎఫ్ మన్యం జిల్లా అధ్యక్షులు కె.కృష్ణారావు,మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కె.ఆనందరావు, బి.ఫకీర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యమంలో సుదీర్ఘ అనుభవం గల మురళీమోహనరావు రాష్ట్ర కార్యదర్శి పదవికి అన్ని విధాల అర్హుడు అన్నారు. ఆయన సేవలు రాష్ట్రస్థాయిలో గిరిజన సంక్షేమం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఉపయోగపడతాయన్నారు. ఆయన సేవలు మరింత విస్తృతం కావడానికి ఈ పదవి దోహదపడుతుందన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, జనవరి 14 ప్రభాతవార్త: మండలంలోని పెద్దసీది గ్రామంలో బుధవారం ముందస్తు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొని గ్రామస్తులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మహిళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ముగ్గుల పోటీలు నిర్వహించగా గ్రామంలోని మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో ప్రతిభ చూపిన విజేతలకు ఎమ్మెల్యే గోవిందరావు స్వయంగా మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులుతో పాటు నగదును మరియు పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు చీరలు మరియు డ్రస్సులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సాంప్రదాయాలను గుర్తు చేసే పండుగన్నారు. పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు మహిళల ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు అవసరమన్నారు. గ్రామీణ కళలు, సంప్రదాయాలను ప్రోత్సహించడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు. అలాగే భవిష్యత్తులో కూడా గ్రామస్తులందరినీ కలుపుకొని సాంస్కృతిక కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ పెద్దలు, మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజపురాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

వీరఘట్టం, జనవరి 14 ప్రభాతవార్త



తనకు జన్మనిచ్చి, తనను ఇంతటి వాడిగా తీర్చి దిద్దిన తన సొంత గ్రామం రుణం తీర్చుకుంటానని, ఎం.రాజపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని ఎం.రాజపురం గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గం దగ్గర నూతనంగా నిర్మించిన ఆర్చిని తన సోదరుడు తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్, పాలకొండ నియోజకవర్గం టిడిపి మాజీ ఇంచార్జ్ నిమ్మక పాండురంగతో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వారి తండ్రి దివంగిత మాజీ ఎమ్మెల్యే నిమ్మక గోపాలరావు జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన ఈ ఆర్చి సూపర్‌లను ఎంతగానో ఆకట్టుకుంది. తమ గ్రామానికి కావలసిన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి, మండలంలోని రాజపురాన్ని ఒక మోడల్ గ్రామంగా, పంచాయతీగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు అంతా దివంగిత నిమ్మక గోపాలరావును ఒక్కసారిగా స్మరించుకుంటూ, ఆయన ఈ ప్రాంతానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ మళ్లీ అటువంటి నాయకుడు రారేమో అన్న తరుణంలో ఆయన కుమారుడు నిమ్మక జయకృష్ణ ఎమ్మెల్యేగా కొనసాగుతూ ఈ ప్రాంతంలో ప్రజలకు అండగా ఉండి మెరుగైన సేవలను అందించడమే కాకుండా, తండ్రికి తగ్గ తనయుడిగా అనతి కాలంలోనే పేరుగాంచిన జయకృష్ణకు వారంతా ఆ ప్రాంగణంలోనే హర్షధ్వనుల మధ్య జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, వీరఘట్టం టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు, కర్నేన అప్పలనాయుడు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లె గౌరు నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమామహేశ్వరరావు, కళింగ వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తూముల రమేష్ జంపు శేఖర్, బి.హరి, జనసేన నాయకులు జనసేన జానీ, అచ్యుతరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రముక్కాం తీరంలో పర్యాటకుల సందడి



శ్రీకాకుళం, జనవరి 14, ప్రభాతవార్త

సహజ సిద్ధమైన ప్రకృతి అందాలు ఓవైపు నల్ల రాయిలు మరోవైపు తీరాన్ని ఆనుకొని సీసీ రోడ్డు తో కనువిందు చేస్తున్న సోంపేట మండలం ఎర్రముక్కాం బీచ్ లో బుధవారం నాడు పర్యాటకులు తాకిడి పెరిగింది ఈ తీరానికి ఇటీవల నలువైపులా రహదారుల సౌకర్యం ఏర్పడడం బీచ్ లో సోలార్ వెలుగులు విరిజిమ్మడం తో ఉదయం నుండి సాయంత్రం వరకు పర్యాటకులు సందడి చేస్తున్నారు. ఎర్రముక్కాం బీచ్ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ మరియు పర్యాటక శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో సమీప గ్రామాలు వారే కాకుండా దూర ప్రాంతాలకు చెందిన అనేకమంది పర్యాటకులు ప్రతిరోజు వస్తున్నారు.

## జనవరి 18 నుంచి కొత్త రైళ్లుకు హాల్ట్‌లు

కంచిలి, జనవరి 14 ప్రభాతవార్త

సోంపేట రైల్వే స్టేషన్‌లో ఆదివారం నుండి కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగనున్నాయి. రాధికాపూర్ నుండి ఎస్ఎంవిటీ బెంగళూరు అమృత భారత్ (06224) ఈ నెల 18వ తేదీ ఉదయం 8:43 నిమిషాలకు సోంపేటకు చేరుకుంటుంది. న్యూ జల్పాయిగురి నుండి తిరుచినాపల్లి స్పెషల్ ట్రైన్ (02609) ఉదయం 10:52 నిమిషాలకు సోంపేట చేరుకుంటుంది. న్యూ జల్పాయిగురి నుండి నాగర్ కోయిల్ ట్రైన్ (02603) ఉదయం 8:46నిమిషాలకు సోంపేట చేరుకుంటుంది. సోంపేట స్టేషన్‌లో జనవరి 18వ తేదీ ఉదయం 10:52 నిమిషాలకు కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ను రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రివర్యులు మరియు డాక్టర్ బెందాళం అశోక్, ప్రభుత్వ విప్ జెండా ఊపి ప్రారంభిస్తారని జడ్ఆర్‌యుసిసి మెంబర్ శ్రీనివాసరావు రౌలో తెలిపారు.

## పిపిపి విధానాన్ని రద్దు చేయాలి : సిపిఐ డిమాండ్



రాజాం, జనవరి 14 ప్రభాతవార్త : పిపిపి రద్దు చేయాలని 8047 మరియు 590 జీవోలను రద్దు చేయాలని, పేదలకు ఉపయోగపడే వైద్య కళాశాలలను ప్రభుత్వమే నడపాలని జీవోలను భోగిమంటలలో వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్, సిపిఐ నాయకులు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## 17 నుండి ఇచ్ఛాపురంలో పూరీ-అహ్మదాబాద్ ట్రైన్‌కు హాల్ట్



ఇచ్ఛాపురం, జనవరి 14 ప్రభాతవార్త: ఇచ్ఛాపురం వాసుల చిరకాల కోరిక నెరవేరుతుంది. ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌లో ఈ నెల 17 నుండి పూరి-అహ్మదాబాద్ ట్రైన్ హాల్ట్ సౌకర్యం కల్పించినట్లు జెడ్ అర్ యు సి సి సభ్యులు శ్రీనివాస్ రౌలో తెలిపారు. శనివారం నుండి పూరి అహ్మదాబాద్ ట్రైన్ నెంబర్ 12843-12844 వారానికి ప్రతి నాలుగు రోజులు నడవనుందని చెప్పారు. శనివారం ఉదయం 3:58 నిమిషాలకు అహ్మదాబాద్ నుండి పూరి వెళ్లే ట్రైన్ ఇచ్ఛాపురం స్టేషన్‌కు చేరుకుంటుందని చెప్పారు. అలాగే తిరిగి పూరి నుండి అహ్మదాబాద్ వెళ్లే ట్రైన్ అదే రోజు రాత్రి 8:59 నిమిషాలకు ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుందని చెప్పారు. అలాగే 18 ఆదివారం న్యూ జాలపూరి నుండి తిరుచునాపల్లి ట్రైన్ నెంబర్ 02609 ఉదయం 10:30 నిమిషాలకు ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌లో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే బెందాళం అశోక్‌లు జెండా ఊపి ప్రారంభిస్తారని శ్రీనివాస్ రౌలో తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో గోదాకళ్యాణం



ఇచ్ఛాపురం, జనవరి 14 ప్రభాతవార్త: బాల్యం నుంచి తండ్రితో పాటు కొలిచిన రంగనాధున్నే పతిగా భావించి, నెలరోజులూ పూజలు, పాశురాలు (స్వామిని వర్ణించే పద్యాలు) వల్లించిన గోదాదేవి హరినే వివాహమాడిన ఘట్టాన్ని అన్ని విష్ణు ఆలయాలలో విశేషంగా నిర్వహించారు. గోదా రంగనాధస్వామివార్ల కల్యాణ ఘట్టాన్ని బుధవారం అత్యంత వైభవంగా జరిపారు. ఇచ్ఛాపురంలో ప్రధాన క్షేత్రమైన పెద్ద జగన్నాథ స్వామి దేవాలయంలో రంగనాధస్వామి రూపాన వేణుగోపాలస్వామికి, గోదా మహాలక్ష్మీదేవితో వైభవంగా కల్యాణాన్ని జరిపించారు. ఆలయ మేనేజర్ బెండి రామారావు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు పద్మకుమార్ ఆచార్యులు ఈ వైదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముఖ్యంగా అవివాహితలు కంకణాలు ధరించి కల్యాణాన్ని తిలకించి, తలంబ్రాలను తలపై వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు కాళ్ల శ్రీనివాసరావు, ఎం.శివాజీ, కాళ్ల శ్రీహరి, పద్మావతి, మాధవి, శారద, మోహిని, సుధారాణి, స్నేహ తదితరులు పాల్గొని శ్రీవారి కీర్తనలు ఆలపించారు.

## మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో విన్నర్‌గా నిలిచిన నగరప్పాలేం టీమ్



రణస్థలం, జనవరి 14 ప్రభాతవార్త : వైసీపీ నాయకులు మజ్జి రమేష్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన రణస్థలం పంచాయతీ మెగా క్రికెట్ టోర్నమెంట్ విన్నర్‌గా రణస్థలం పంచాయతీ పరిధిలో గల నగరప్పాలేం క్రికెట్ టీమ్ విజయం సాధించింది. టీమ్ రన్నర్‌గా రణస్థలం గ్రామంలో పిన్నింటి వీధి టీమ్ నిలిచింది. విజేతలకు మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిన్నింటి లక్ష్మనాయుడు, మాజీ సర్పంచ్ కరిమజ్జి భాస్కర్ రావు, కరిమజ్జి మల్లేశ్వరరావు, చందక రమణ, కరిమజ్జి భాష, చందక వెంకటరమణ, మహంతి జోగినాయుడు కెల్ల రాంబాబు, కెల్ల రామూర్తి, పెద్దింటి శ్రీను, పిన్నింటి సూర్యనారాయణ, గొర్లె కేసు, గెడ్డపు వరం, పిన్నింటి రమణ, లుకలాపు దుర్గారావు, పైడిపల్లి పండు, మహంతి కృష్ణ, మహంతి గురునాయుడు, గొర్లె మహేష్, కుడితి ఈసు, నేతల కేసు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయికతో గురువులకు సన్మాన సమావేశం



సరుబుజ్జిలి, జనవరి 14 ప్రభాతవార్త: మండలంలో గల రొట్టవలస జడ్పీ హైస్కూల్లో బుధవారం 2003వ సంవత్సరం 10వ తరగతి పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయికతో నాటి గురువులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వపు ఉపాధ్యాయుడు ప్రస్తుత విజిలెన్స్ ఎస్పీ జల్లుపల్లి రామ్మోహన్ నాయుడుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారావు, తాడేల రాజారావు, మావుడూరి అన్నాజీరావు, రెడ్డి వెంకటరమణ మూడెడ్ల అమ్మినాయుడు, దన్నాన ఈశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు, సంఘ సేవకులు తొత్తడి వైకుంఠరావు మాస్టారు స్థానిక సర్పంచ్ ప్రతినిధి ఎం.రమణ ఎక్స్ఎంపీటీసీ సభ్యులు తాడేల రమణ, పూర్వ విద్యార్థులు ఎం.వెంకట్రావు, శ్రీనివాసరావు, రమేష్ బాబు, సతీష్ బాబు, తిరుపతిరావు తదితరులు పాల్గొని నాటి ఉపాధ్యాయ బృందానికి సన్మానాలు జరిపి అందరు పరిచయాలు జరుపుకున్నారు. సంక్రాంతి పండుగను కుటుంబ సమేతంగా సాంప్రదాయపరంగా జరుపుకోవాలని తెలియజేశారు.

## యువసూర్య ఆధ్వర్యంలో గాలి పటాల పోటీ



ఇచ్ఛాపురం, జనవరి 14 ప్రభాత వార్త: యువసూర్య ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ న్యాయవాది. రాంబాబు ఆధ్వర్యంలో భోగి సందర్భంగా విద్యార్థులకు గాలి పటాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి కాళ్ళ ధనుష్, 2వ బహుమతి పుట్ట జోష్, 3వ బహుమతి దివాకర్ సాహులు గెలుచుకున్నారు. రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు గౌరవిస్తూ ముందుకు సాగాలని కోరారు. అలాగే గెలుపొందిన విద్యార్థులకు మరియు పాల్గొన్న విద్యార్థులందరకు ఎంపీటీసీ కాళ్ళ గోపి, 1వ వార్డు కౌన్సిలర్ సుగ్గ ప్రేమ్ కుమార్, న్యాయవాది రంగారావు మరియు పెద్దలు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు.

## శివానంద గిరిపై వైభవంగా వేడుకలు



ఇచ్ఛాపురం, జనవరి 14 ప్రభాతవార్త: బెల్లుపడ శివానంద గిరిపై ప్రతి ఏటా మూడు రోజులు పాటు నిర్వహించే కనుమ వేడుకలు ఈ ఏడాది అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. త్రినాథ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. భోగి సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహించారు.

సంక్రాంతి నాడు గాలిపటాల పోటీలు నిర్వహిస్తారు. అదేరోజు అఖండ మేళా ఉంటుందని కమిటీ తెలిపింది. కనుమ రోజు డ్యాన్స్ ఈవెంట్ ఉంటుందని చెప్పారు. ముగ్గులు పోటీ విజేతలుగా కీలు మోహిని, ఎస్.దివ్య, పులి శారదలు గెలుపొందారు.





## వెంకటరమణయ్య (బాబు)కు అభినందనలు వెల్లువ..

బొబ్బిలి జనవరి 14 ప్రభాతవార్త

సంక్రాంతి పర్వదినంగా గ్రంది బాబు దంపతులకు శుభకాంక్షలు తెలియు జేసారు. సిబ్బంది పట్ల అంకత భావంతో వారు చూపిన చొరవ, కొన్ని మంచి కార్యక్రమాలుకు వారు స్పందించే తీరు సిబ్బందికి కొంత మేరకు సంతోషం కలుగు చేస్తుందని ఆయన సిబ్బంది తెలియజేసారు . ఈ కార్యక్రమంలో రామక్రిష్ణ , భాను మరియు లక్ష్మి జ్యులరీస్ సిబ్బంది పాల్లున్నారు

## ఆరోగ్య కేంద్రం చుట్టూ అపారిశుధ్యం.. పట్టించుకోని అధికారులు..

చీపురుపల్లి జనవరి 14 ప్రభాతవార్త..



అనారోగ్యానికి గురైతే ఆసుపత్రికి వైద్య సేవలు కోసం చేరుకుంటాం.. అయితే దీనికి భిన్నంగా చీపురుపల్లి మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ నాకు చేరుకున్న రోగులకు మరిన్ని రోగాలు ఎక్కువవుతున్నాయంటూ పరువు బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత్ నిర్మాణ సేవా కేంద్రం నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ పరిసరాలు మొత్తం అపరిశుద్ధ్యం దుర్గంధం మధ్య నిత్యం దర్శనమిస్తుండడంతో ఆరోగ్య కేంద్రానికి చేరుకోవడానికి పలువురు అవస్థలు గురవుతున్నారు. ప్రత్యేకించి వారంలో చిన్న పిల్లలకు టీకాలు బాలింతలకు వైద్య సేవలు కౌమార బాలికలకు ప్రత్యేక క్లినిక్ అవసరాలు కూడా ఈ సేవా కేంద్రం ద్వారా అందిస్తున్నారు. అయితే ఆరోగ్య కేంద్రం చుట్టూ సమీప ప్రాంతాల నివాసులు కొంతమంది బహిర్ భూమి గా వినియోగిస్తున్నాం తో ఆరోగ్య కేంద్రం అంతా దుర్గంధంతో నిత్యం నరకాన్ని తలపిస్తుంది. ఇక్కడ పని చేసే ఉద్యోగులు సైతం దుర్వాసనను భరించలేక నరకయాతన పడుతున్నారు. చిన్నపిల్లలను టీకాల కొరకు ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చే బాలింతలు అపరిశుధ్య దుర్గంధంగా మారిన ఆరోగ్య కేంద్రం పరిసరాల కారణంగా తమ పిల్లలు ఏవైనా రోగాలకు గురవుతారేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా తాజాగా డి డి ఓ కార్యాలయం కూడా ఇదే ప్రాంగణంలో నూతనంగా ప్రారంభం కావడంతో ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను శుద్ధ ప్రాతిపదికన చేపట్టి, కార్యాలయాలు చుట్టూ దుర్గంధం రాకుండా సమీప ప్రాంతాల వాసులు బైర్భూమికి ఆ ప్రాంతాన్ని వినియోగించకుండా చర్యలు చేపట్టాలంటూ పలువురు కోరుతున్నారు.



## ఘనంగా భోగి వేడుకలు..

చీపురుపల్లి జనవరి 14 ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణంలో భోగి పండుగ వేడుకలు బుధవారం ఉదయం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి . పట్టణంలోని పలు ప్రాంతాలలో భోగి మంటలు వేసి వేడుకలు జరుపుకున్నారు., దేవాంగులవీధి లో జడ్పీటీసీ గనివాసం అవరణలో ఘనంగా భోగి వేడుకలు నిర్వహించారు,భోగి సందర్బంగా తెలుగు ప్రజలందరికి భోగి, సంక్రాంతి, మరియు కనుమ శుభాకాంక్షలు తెలియజేసారు,విగ్నేశ్వర స్వామి కి పూజా చేసి భోగి వేడుకలు ప్రారంభించారు. జడ్పీటీసీ సభ్యులు వలిరెడ్డి శిరీష, వైస్సార్సీపీ జిల్లా నాయకులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు వలిరెడ్డి రవీంద్ర నాయుడు, పద్మ, మహిళాలు, యువత వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, విజయనగరం జిల్లా,చీపురుపల్లి నియోజకవర్గం,ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో, ఆనందంగా ఉండాలని, కోరుకుంటున్నాను అని అన్నారు. భోగి సందర్బంగా ఈ సవత్సరం లో కలిగిన కష్టాలు, నష్టాలు, దుక్కాలు వంటి వన్ని ఈ భోగి మంటల్లో వేసి ఈ కొత్తసవత్సరంలో ప్రజలు అందరూ సుఖసంతోషాలతో పాడి పంటలతో రైతులు అందరూ బాగుండాలని కోరారు ఈ కార్యక్రమంలో. ప్రభాత్ కుమార్, చంద్రశేఖర్ గుప్త, నారాయణ శెట్టి సోమేశ్, అశోక్, పి.సన్యాసి, పోలినాయుడు, అప్పారావు, సంతు మన్నె చిన్ని, శివ, యువత, పెద్దలు, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## చీపురుపల్లి లో భోగి రద్దీ...

చీపురుపల్లి జనవరి 14 ప్రభాతవార్త



సంక్రాంతి వస్తువులు కొనుగోళ్లతో చీపురుపల్లి పట్నం బుధవారం నాడు కిటకిటలాడింది. ప్రత్యేకించి కొత్త బట్టలు, చెరుకులు, సంక్రాంతి పూజ సామాగ్రిలు, మట్టి కుండలు, రంగవల్లుల రంగులు, అమ్మకాలతో చీపురుపల్లి పట్టణంలో భోగి రోజు జరిగే సంత జనాలతో కిక్కిరిసింది. చీపురుపల్లి పట్నంలోని మూడు రోడ్ల కూడలి నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు పలు దుకాణాలు కిటకిట లాడాయి. పోలీసులు చీపురుపల్లి మెయిన్ రోడ్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు కలవకుండా చర్యలు చేపట్టారు.



## ఘనంగా గోదాదేవి కల్యాణం

బొండపల్లి జనవరి 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన బొండపల్లి లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో బుధవారం గోదాదేవి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు జగన్నాథ ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొండపల్లి తదితర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పూజలలో పాల్గొన్నారు. భోగి సందర్భంగా ప్రతి ఏడాది ఈ ఆలయంలో పూజలు నిర్వహిస్తూ ఉంటారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఈ పూజలు నిర్వహిస్తూ ఉంటారు.

## గ్రామాలలో వెల్లువిరిసిన పండుగ శోభ

బొండపల్లి జనవరి 14 ప్రభాతవార్త



మండల కేంద్రమైన బొండపల్లితో పాటు దాదాపు అన్ని గ్రామాలలోనూ పండుగ వాతావరణం వెల్లువిరిసింది. బుధవారం భోగి పండుగ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు భోగి మంటలు వేయడం ద్వారా గ్రామాలలో పండుగ శోభ నెలకొంది. ముఖ్యంగా ఈ పండుగకు అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు తమ స్వస్థలాలకు చేరుకుని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. భోగి మంటలు వేయడం ద్వారా తమలోని అహమత్వాన్ని చాటుకుంటారు.



## సేవా కార్యక్రమంలో రాఘవ మాస్టర్

పార్వతీపురం, డిసెంబర్14, ప్రభాతవార్త:

సేవా కార్యక్రమాలతో పలువురికి ఉపయోగపడితే మంచి పనులు చేయడంలో ఎంతో తృప్తి ఉంటుందని కెలిరెడ్డి రాఘవ మాస్టారు అన్నారు. బుధవారం భోగి సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకులు, సంఘ సేవకులైన రాఘవమ్మాస్టారు పలువురు పేదలకు మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు కెలిరెడ్డి స్వామి నాయుడు, సావిత్రమ్మ సోదరుడు కృష్ణ ప్రసాద్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నలుగురికి ఉపయోగపడే మంచి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయితీగా వస్తున్నాం. గత 20 సంవత్సరాలుగా ఇలాంటి పలు సేవా కార్యక్రమాలు వారి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నామని అన్నారు. సంక్రాంతి పండుగ రోజు పేద మహిళలకు వృద్ధులకు చీరల పంపిణీ చేయడం తన జీవితంలో ఒక భాగమని ఆయన అన్నారు.

## పండుగ సంప్రదాయల్లో ఆరోగ్య ప్రయోజనాలు

పార్వతీపురం,జనవరి14, ప్రభాతవార్త :



పూర్వీకుల కాలం నుండి ఆనవాయితీగా వస్తున్న పండుగ సంప్రదాయాల్లో ఆరోగ్య ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయని జిల్లా ఎన్.సి.డి అధికారి డా.టి.జగన్ మోహనరావు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బూర్జ గ్రామంలో బుధవారం నిర్వహించిన భోగి వేడుకలో గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు. చిన్నారులు భోగి పిడకలను మంటలో వేసి భక్తి శ్రద్ధలను చూపారు. చిన్న, పెద్ద, యువత అంతా ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు. ఆయన మాట్లాడుతూ పంటలు బాగా పండి ఇంట్లకు వచ్చే సమయమని, నూతనత్వానికి స్వాగతం పలికుతూ ఆత్మ విశ్వాసాన్ని కలిగిస్తుందన్నారు. భోగి మంటలు అంటే కేవలం నిప్పే పెట్టడం కాదని, ఇది గతాన్ని వదిలి భవిష్యత్తును సానుకూలంగా ఆహ్వానించడానికి ప్రతీక అని, పండుగలు మానసిక, సామాజిక, శారీరక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని, ఒత్తిడి ఆందోళన నుండి విరామం లభించి, ప్రశాంతతను, సానుకూల దృక్పథాన్ని అందిస్తాయన్నారు. సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించి సామాజిక బంధాలను బలోపేతం చేసి మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. అలాగే సంప్రదాయ వంటకాలు ఆరోగ్యకర మని తెలిపారు. మన పండుగ ఆచారాలను భావి తరాలకు అందివ్వడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

## కొండవెలగాడ పి.ఎ.సి.ఎస్ చైర్మన్‌గా అజయ్ బాబు





నెల్లిమర్ల, జనవరి 14 ప్రభాతవార్త

మండలంలోని కొండవెలగాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) చైర్మన్ గా కొండ వెలగాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు దంతులూరి అజయ్ బాబు చైర్మన్గా నియమితులయ్యారు. అలాగే పిఏసిఎస్ డైరెక్టర్లుగా మండలంలోని కొండగుంపాం గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు పతివాడ గోవిందరావు, చినబూరాడపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు లోగిస శ్రీను నియమితులయ్యారు. ఈ మేరకు సహకార శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అజయ్ బాబు తండ్రి, మాజీ జెడ్పిటిసి స్వర్గీయ దంతులూరి శంకర సీతారామరాజు (సింగు బాబు) టిడిపి సీనియర్ నాయకుడుగా వ్యవహరిస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేశారు. సింగుబాబు మరణానంతరం ఆయన కుమారుడు అజయ్ బాబు గ్రామ పార్టీ బాధ్యతలు వ్యవహరిస్తూ పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు నడిపిస్తున్నారు. డైరెక్టర్ గా నియమితులైన పతివాడ గోవిందరావు జనసేన పార్టీ నాయకుడిగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ప్రధానంగా ఎంపీటీసీ లోకం నాగ మాధవి వద్ద ఆయనకు మంచి గుర్తింపు ఉంది. మరో డైరెక్టర్ గా నియమితులైన లోగిస శ్రీను చినబూరాడపేట టిడిపి గ్రామ నాయకుడిగా వ్యవహరిస్తున్నారు. వీరి నియామకం పట్ల టిడిపి, జనసేన కూటమి పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తారు. అజయ్ బాబును, గోవిందరావును శ్రీనును అభినందించారు.

## నాయుడువలసలో 200 మంది మహిళలకు చీరలు పంపిణీ



### నాయుడువలస సర్పంచ్ దంపతుల ఔదార్యం

రామభద్రపురం, జనవరి 14 ప్రభాతవార్త

రామభద్రపురంలోని నాయుడువలస గ్రామంలో 200 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ నడిమింటి లక్ష్మీ సత్యం నాయుడులు దంపతుల ఆధ్వర్యంలో వారి ఆర్థికసహకారంతో 2.5 లక్షల రూపాయల విలువైన 200 చీరలను జిల్లా రోటరీ అధ్యక్షులు, కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జెసి రాజు ముఖ్యఅధితిగా పాల్గొని చీరలను పంపిణీ చేశారు. జెసి రాజు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గ మహిళలకు 2.5 లక్షల వ్యయంతో సంక్రాంతి సందర్భంగా నూతన దుస్తులు అందించటం వారి ఉదారతను తెలియచేస్తుంద న్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా భోగి పండుగ

భోగాపురం (ప్రభాతవార్త)



సంక్రాంతి పండుగ భాగంలో భోగి పండుగ మొదలు మండలంలో పురవీధులలో సందడి నెలకుంది. ముందుగా భోగి పండుగ వస్తుంది కావున భోగి మంటలు ప్రారంభించి కుటుంబమంతా సుఖంగా ఉండాలని ప్రారంభిస్తారు. కష్టాలన్నీ పోయి సుఖంగా ఉండాలని కోరుకుంటూ సంక్రాంతి పండుగను మొదలుపెట్టారు. ఎక్కడ చూసినా చిన్న పిల్లల దగ్గర నుంచి ముసలి అవ్వల వరకు భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. దీనితో భాగంగా పలు గ్రామాలలో రంగుల ముగ్గులతో ప్రారంభించారు.

## భోగి రోజున పూర్వ విద్యార్థుల “అపూర్వ కలయిక’

### సుమారు 500 మంది హాజరు.. సందడి వాతావరణం..



గజపతినగరం, జనవరి 15 (ప్రభాతవార్త)

ప్రతి ఏడాది లాగానే, ఈ ఏడాది కూడా భోగి సంబరాలు “గజపతినగరం బడి” పూర్వ విద్యార్థులు సందడిగా జరుపుకున్నారు. గత 21 సంవత్సరాలుగా తమ చదువుకున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలోనే కర్రీ నానాజీ ఆధ్వర్యంలో ఈ భోగి సంబరాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ పాఠశాలలో చదువుకొని వివిధ దేశాలు, రాష్ట్రాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఈ భోగి సంబరాల్లో పాల్గొనేందుకు ఉత్సాహంగా ముందుకు రావడంతో ప్రతి ఏట సంబరాలు మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతున్నాయి. బుధవారం జరిగిన భోగి సంబరాలలో కూడా రెట్టింపు ఉత్సాహంతో పూర్వ విద్యార్థులు పాల్గొనడంతో సంబరాలు మిన్నంటాయి. ఏ బ్యాచ్, కా బ్యాచ్ విద్యార్థులు గ్రూపులుగా ఏర్పడి, తాము పాఠశాలలో చదువుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ... గత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఉత్సాహంగా, ఆనందంగా కనిపించారు. తెల్లవారుజాము 5 గంటల నుంచి భోగిమంట వద్దకు చేరుకుని, అనంతరం జరిగిన పలు సాంస్కృతి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే ఈ ఏడాది కూడా సీనియర్ గజపతినగరం పాఠశాల విద్యార్థులు, మార్గదర్శకులు అయిన గోర్తి అప్పల నరసయ్య ( రిటైర్డ్ ఎమ్మార్వో), ఆరిశెట్టి శంకర్రావు (వ్యాపారవేత్త), పీ.వి.వి గోపాలరాజు (ఏఎంసి చైర్మన్), శ్రీధర్ గజపతిరాజు (మినిస్టర్ పిఎస్) లను ఘనంగాజ సత్కరించారు. అలాగే ఐదుగురు నిరుపేదలకు అమృత కలశాలు (నిత్యవసర సరుకులతో కూడిన సామాగ్రి) పంపిణీ చేశారు. అనంతరం అల్పాహారం ఆరగిస్తూ.. తమ స్వగ్రామాలకు పయనించారు.

## నిరుపేదలకు రెండు లక్షల విలువ చేసే వస్త్రాల పంపిణీ

మెరకముడిదాం, జనవరి 15 (ప్రభాతవార్త)



మండలంలో బైరిపురం గ్రామంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సింగారపు రామకృష్ణ దంపతులు గ్రామంలో సుమారుగా 500 నిరుపేద కుటుంబాలకు సంక్రాంతి సందర్భంగా దుప్పట్లు చీరలు తువ్వాళ్లు పంపిణీ చేశారు. రామకృష్ణ మాస్టర్ నాన్నగారు కీర్తిశేషులు సింగారపు పెద అప్పలస్వామి జ్ఞాపకార్థంగా గత 20 సంవత్సరాల నుండి సంక్రాంతికి ఈ వస్త్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మాస్టారు సోదరులు సింగారపు సత్యనారాయణ, సింగారపు భీమరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సందడిగా ప్రారంభం అయిన సంక్రాంతి సంబరాలు



### వాడవాడలా ప్రత్యేక కార్యక్రమాలు

లక్కవరపుకోట జనవరి 14 ప్రభాతవార్త)

మండలంలో సంక్రాంతి సంబరాలు ఉన్నాయి ఈ సందర్భంగా మొదటి రోజు నిర్వహించే భోగి పండుగను బుధ వారం ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే అభ్యంగన స్నానాలు చేసి భోగిమంటలు వెలిగించి ఆ మంటల్లో తమ అరిష్టాలు దరిద్రం కాలి పోయి అశుభాలు అంతరించి శుభం కలగాలని కోరుకున్నారు బలరాం గ్రామంలో సర్పంచ్ తూర్పటి సంతోషమ్మ రామకృష్ణ ఇతర పెద్దలు యువత ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు విద్యార్థులకు మహిళలు యువత కీ వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరిగింది గెలుపొందిన వారికీ బహుమతులు సంక్రాతి రోజున అందజేయను న్నారు రెల్లి గౌరమ్మ పేట గ్రామంలో శ్రీరామ భజన మండలి వైవి రమణ ఇతర గ్రామ పెద్దల ఆధ్వర్యంలో రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు సీతారాముల కళ్యాణము కనుల పండుగలా నిర్వహించడం తో పాటు పేదలకు వస్త్రాల పంపిణీ భజన బృందానికి వస్త్రాలు పంపిణీ భారీ అన్న సమారాధన వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఎల్ కోట గ్రామంలోసంగం వీధిలో గల రామాలయంలో సీతారాములకు వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో గ్రామస్థులు పూజలు నిర్వహించి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇలా ప్రతి గ్రామం లో ఏదో ఒక కార్యక్రమం తో పాటు మేలు కొలుపు బృందం సందడి గంగిరెద్దుల వారి పాటలు కోలాటం ఆటలు ప్రతి ఇంటి ముంధు కనువిందు చేసే రక రకాల ముగ్గులు నోరురుంచే రుచి కరమైన పిండి వంటలు గుమ గుమలు ఇలా సంక్రాతి పండుగ మొదటి రోజు ప్రతి చోట ప్రతి ఇంట సందడి చేస్తూ ప్రారంభం అయ్యింది అని చెప్పొచ్చు

## పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ

గజపతినగరం, జనవరి 15 (ప్రభాతవార్త)



జనసేన నాయకులు, రైతుసంస్థల నీటి వినియోగదారుల సంఘం ప్రాజెక్ట్ కమిటీ డైరెక్టర్ తాళ్లపూడి సౌమిత్రి త్రివేది తన పుట్టినరోజు సందర్భంగా బుధవారం వృద్ధులు,నిరుపేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రముఖ న్యాయవాది ఉప్పలపాటి రమేష్ రాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. పుట్టినరోజున మానవతా దృక్పథంతో ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన త్రివేదిని న్యాయవాది రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఐటీ విభాగం కోఆర్డినేటర్ బోడసింగి సునీల్, తెలుగుదేశం సీనియర్ నాయకులు విసినిగిరి శివ, శ్రీకాంత్, జనసైనుకులు యశ్వంత్, మురళి, పాండ్రకి సంతోష్, అనిల్, సతీష్, ప్రవీణ్, కృష్ణ, కర్రి తేజ, సత్తిబాబు, గౌతమ్, శ్రీను, తాళ్లపూడి అప్పలనాయుడు, తాళ్లపూడి ఈశ్వర్రావు, జుత్తాడ చిట్టిబాబు, జుత్తాడ కృష్ణ , జుత్తాడ శంకరరావు, తాళ్లపూడి రాంబాబు, జనసేన వీర మహిళ తాళ్లపూడి శరణ్య, తదితరులు పాల్గొన్నారు.

## కారు ఆటో ఢీ కొని 5 గురుకి తీవ్రగాయాలు

రామభద్రపురం, జనవరి 15 (ప్రభాతవార్త)



రామభద్రపురం మండలం పరిధిలో గల రొంపిల్లి జంక్షన్ వద్ద కారు ఆటో ఢీకొని 5 గురుకి గాయాలు అయ్యినట్టు ఎస్ ఐ వెలమల ప్రసాద్ రావు చెప్పిరి గాయపడిన వారిని బాడంగి హాస్పిటల్ కు తరలిస్తు అక్కడనుండి మెరుగైన సేవ కొరకు విజయనగరం పంపించినట్టు చెప్పిరి ఒకరు సాలూరు మండలం కారాసవలస చెందిన సునీత, సాయిమ్మ, యస్వంత్, అక్షయ, పృథ్వికుమార్, వీరు ఆటోలో ప్రయాణిస్తున్నారు వెంటనే వీరిని 108 లో బాడంగి తరలిస్తారు వారు గాయపడిన వారిని విజయనగరం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు కేసు నమోదు ఎస్ ఐ చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉత్సాహంగా మహిళలకు ముగ్గులు పోటీలు

నెల్లిమర్ల, జనవరి 14, ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర పంచాయతీలో సంక్రాంతిని పురస్కరించు కొని జనసేన పార్టీ అధ్యక్షుడు రవ్వా నాని ఆధ్వర్యంలో మహిళ లకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమానికి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముగ్గుల పోటీలకు సుమారు 40 మంది మహిళలు హాజరుకాగా వారిలో ఐదు విజాతులుగా ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేసినట్లు పోటీల నిర్వాహకుడు జనసేన పార్టీ నగర పంచాయతీ కమిటీ అధ్యక్షుడు రవ్వ నాని వెల్లడించారు. తొలుత సాంప్రదాయ బద్ధంగా భోగిమంట కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగ మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. మహిళలకు ముగ్గులు పోటీలు కొత్త ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రవ్వా నాని తో పాటు నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని,పార్టీ నాయకులు జనా ప్రసాద్, గంటా సత్యనారాయణ, అప్పికొండ రవికుమార్, ఎం ఎం నాయుడు, బంగారు శంకరరావు, కాళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

## హిందువులను ఐక్యం చేసి హిందుత్వంను కాపాడటం ఆర్ ఆర్ ఎస్ ఎస్ ముఖ్య లక్ష్యం

లక్కవరపుకోట జనవరి 14 ప్రభాతవార్త



దేశంలో హిందూమత పరిరక్షణ తో పాటు ప్రజలందరినీ ఐక్యం చేసే ఉద్దేశంతో 1925లో స్వతంత్ర సమర యోధుడు కేశవ్ బైలిరామ్ హెడగ్వర్ ఆర్ఎస్ఎస్ సంస్థను ఏర్పాటు చేశారని ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం హిందువులు అందరిని ఐక్యం చేసి స్వతంత్ర సాధలో కలిసి పోరాడే లా చేయడం అని మతాన్ని ప్రచారం చేయడం కాదని మనుషులందరినీ ఐక్యం చేయడమే ప్రధాన లక్ష్యం అని ఆర్ఎస్ఎస్ మండల కార్యవర్గ సభ్యులు త్రినాథ్ అన్నారు బుధవారం రెల్లి గౌరమ్మ పేటలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు హిందువులంతా విడిపోయి కులాలు వారీగా వర్గాలు వారీగా అనేకంగా ఉండి బ్రిటిష్ వారి చేతుల్లో బానిసలుగా మారిపోయిన సందర్భాన్ని గమనించిన అప్పటి స్వతంత్ర సమరయోధులు హిందువుల ఐక్యం చేసి తద్వారా భారతీయతను దేశభక్తిని వారిలో నింపారు అని తద్వారా ముందుకు సాగిన పోరాటం కారణం గా దేశానికి స్వతంత్రం వచ్చిందని అన్నారు ఇప్పటికి హిందువులంతా అనైక్యంగా ఉండడం వల్లే దేశంలో మైనార్టీ మతాలవారు హిందువులను ఇబ్బంది పెడుతూ వారి ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారని దీనికి కారణం హిందువుల్లో కులాలవారీగా ప్రాంతాలవారీగా విడిపోతూ అనేకంగా ఉండడమే ప్రధాన కారణమన్నారు జనాభాపరంగా హిందువులకి ఎక్కువగా ఉన్న ఐక్యతలో హిందువులు మధ్య లోపం స్పష్టంగా కనిపిస్తుందని ఆ యొక్క లోటును ఇతర మతాలవారు ఆసరాగా తీసుకొని హిందువుల మనోభావాలతో ఆడుకుంటున్నారని ఇది ప్రతి హిందువు గుర్తించి హిందువులంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు క్రిస్టియన్స్ ముస్లింలు ఇతర మతాల వారు ఒక్కరున్నా ఇద్దరున్నా పదిమంది ఉన్నా వారి చేసే పూజల్లో వారు చేసే ప్రార్థనలో ఇతర కార్యక్రమాలలో వేసాధారణ లో అందరినీ కలుపుకొని ఒక ఐక్యతా భావాన్ని వారిలో నింపి తామంతా ఒక్కటే అనే భావనను కలిగించి ఏదైనా సమస్య వస్తే మళ్ళీ వారందరినీ పోగుచేసుకుని ఒకే తాటిపై కదిలే పరిస్థితి ఉందని కానీ హిందువుల్లో అటువంటి పరిస్థితి ఇప్పటికి లేకపోవడం పెద్ద లోపం గా పేర్కొన్నారు ఇప్పటికైనా ఈ లోపాలను సవరించుకుని హిందువులంతా ఐక్యం కావాలని కులం ప్రాంతం వర్గం అనే బేధాలను విడిచి ఒకే తాటిపైకి రావాలని లేదంటే అధిక జనాభా ఉన్న హిందువులు హిందూ దేశం లో వున్నా ఎన్ని శతాబ్దాలు గడిచినా మైనార్టీలుగానే మిగిలిపోవాల్సి వస్తుందని అన్నీ ఉండి అల్లుడు నోటిలో శని అనే సామెత మన విషయం లో నిజం అవుతుంది అని అన్నారు అతి తక్కువ జనాభా ఉన్న అన్ని మతాలవారు కలిసి మెలిసి జీవిస్తున్న పరిస్థితుల్లో హిందువులు ఎందుకు కలిసిమెలిసి ఉండలేకపోతున్నారు అనే ప్రశ్న ప్రతి ఒక్కరులో మొదలుకావాలని మార్పు ప్రారంభం కాకపోతే ఇలా విడిపోయి చెడిపోతుంటే ఎప్పటికీ మనం అనుకున్నట్టువంటి ఐక్యతను సాధించలేమని ఆయన అన్నారు మన మతాచారాలలో పూజా విధానాలలో ఈ ఐక్యతకు భంగం కలిగించే లోపాలు ఏమన్నా ఉంటే వాటిని సవరించుకొని అందరం ముందుకు కదలాలని పిలుపునిచ్చారు హిందూ మతాన్ని ఆచరించే వారందరూ కూడా ఐక్యం అయితేనే హిందూ మతం హిందూ ధర్మం రక్షించబడి భావితరాలకు ఆదర్శంగా మనం నిలబడతామని లేదంటే ఇతర దేశాల్లో హిందువులపై జరుగుతున్న దాడులు మనదేశంలో కూడా జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రెల్లి గౌరమ్మ పేట గ్రామ పెద్దలు శ్రీ రామ భజన మండలి సభ్యులు వై వి రమణ తదితరులు ఆర్ ఎస్ ఎస్ జిల్లా కార్య వర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహదం.. మండల టిడిపి అధ్యక్షుడు యుగంధర్



పాచిపంట జనవరి 14,జనవరి 14 ప్రభాతవార్త

క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని టిడిపి అధ్యక్షులు జి యుగంధర్ అన్నారు. మండలంలో పణుకువలస పంచాయతీ పెద్ద చీపురు వలస గ్రామంలో నిర్వహించినటువంటి వాలీబాల్ టోర్నమెంట్‌కు ఫైనల్‌కు సరాయివలస ఎ/రా పణుకువలస జట్లు ఫైనల్స్‌కు చేరుకొన్నారు. ఈ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిధులుగా పాచిపెంట మండలం టిడిపి పార్టీ ప్రెసిడెంట్ గూడెపు యుగంధర్ మరియు పార్టీ వివిధ క్యాడర్ లో ఉన్నటువంటి నాయకులు ఈ యొక్క ఫైనల్ టోర్నమెంట్ కు హాజరయ్యారు. మండల టిడిపి అధ్యక్షులు టోర్నమెంట్ కు తన వంతు సహాయనిది 10,000/- రూ అందించి పెద్దచీపురు వలస యూత్ కమిటీకి ప్రోత్సహించారు.

## పేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ.. బంగారయ్య మాస్టారి ఉదారత




నెల్లిమర్ల, జనవరి 14, ప్రభాతవార్త..

కొత్తవెలగాడ గ్రామంలోని హరిజనవాడలో నివసిస్తున్న 30 మంది పేద, వృద్ధ మహిళలకు జరజాపుపేట ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం బుధవారం 15 వేల రూపాయలు విలువ చేసే చీరలను వితరణగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కాలనీ పెద్ద రాంబాబు సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధ మహిళలకు అవసరమైన వస్తువులను పంచిపెట్టారు. సమాజంలో పేద వర్గాల పట్ల సేవాభావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని గ్రామ పెద్దలు బంగారయ్య మాస్టార్ ని ప్రశంసించారు. తల్లిదండ్రుల స్మృతిలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి మంచి సందేశం అందించారని పలువురు పేర్కొన్నారు. ఈ మధ్యే మాస్టారు పనిచేస్తున్న జరజాపు పేట పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల మెయిన్ గేటు వద్ద 25 వేల రూపాయలు ఖర్చుచేసి ర్యాంప్ కూడా నిర్మించి పెద్ద మనసు చాటుకున్నారని వారు కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.

## సంక్రాంతి పండుగ సంస్కృతిని ముందు తరాలకు తీసుకువెళ్లాలి

### ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

భోగాపురం, జనవరి 14, ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ సంస్కృతిని, సాంప్రదాయాలను ముందు తరాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గం ఇన్చార్జ్ కర్రోతు బంగా ర్రాజు అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పోలి పల్లి గ్రామంలో బంగారు రాజు, కర్రోతు సత్యనారాయణ ల ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆ గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాని కి బంగార్రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విజేతలకు 15 వేలు,10 వేలు, 5 వేలు, 3 వేలు రూపాయల నగదు ప్రోత్సాహకాలతో పాటు శాశ్వత షీల్డ్ లను తన సోదరుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ కర్రోతు సత్యనారాయణ తో కలిసి అందజేశారు. తెలుగువారికి సంక్రాంతి పండుగ ప్రతిష్టాత్మక పండుగని అన్నారు. అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. పోటీలకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని నిర్మల, డిప్యూటీ ఎంపీడీవో కే బుజ్జివ్యవహరించారు. కార్యక్రమంలో బంగారు రాజు తో పాటు పార్టీ నాయకులు కర్రోతు సత్యనారాయణ, కర్రోతు రాజు తదితరులు పాల్గొన్నారు.

# నాడు సీటు దొరకడమే గగనకుసుమం
# నేడు సీట్లు భర్తీ కాక వెలవెల

## శ్రీరాం విద్యాపీఠ్‌లో దిగజారుతున్న విద్యా ప్రమాణాలు



గరివిడి (విజయనగరం జిల్లా), జనవరి 14 ప్రభాతవార్త: శ్రీరాం నగర్ శ్రీరాం విద్యాపీఠ్‌లో గల విద్యా సంస్థలైన ఎస్.డి.ఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాల, ఎస్‌ఆర్‌జె కళాశాల, ఎస్‌జిడిఎస్ సెకండరీ పాఠశాలలో గతంలో సీటు దొరకడం గగన కుసుమం. సీట్ కోసం పలుకుబడి వ్యక్తుల రిఫరెన్స్ అవసరమయ్యేది. నేడు సీట్లు నిండకమే కష్టంగా మారింది. శ్రీరాం విద్యా పీఠ్‌లో విద్యాభ్యాసం చేసే అదో గొప్ప కొలమానం. అక్కడ సర్టిఫికెట్ పొందితే ఒక గుర్తింపు. ఎక్కడెక్కడ వాళ్లో వచ్చి ఇక్కడ విద్యాభ్యాసం చేసే పరిస్థితి. విదేశాల నుండి వచ్చి ఈ విద్యాలయంలో చదివే విద్యార్థులు ఎంతో మంది. ఎంతో కీర్తి, మరెంతో ఖ్యాతి గడించిన విద్యాపీఠ్ పరిస్థితి నేడు దయనీయంగా మారింది. సీట్లు నిండక పోవడం, కావాల్సిన గ్రూపులు లేకపోవడం, నిష్ణాతులైన బోధకులు లేకపోవడం, పర్యవేక్షణ లోపం, పరిపాలనా దక్షత లోపించడం వంటి అనేక కారణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా తగ్గింది. ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల్లో, మూడు గ్రూపుల్లో 120 మంది విద్యార్థులు ఉన్నారంటే ఇక్కడి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. రాబోయే రోజుల్లో ఇక్కడ ఇంటర్ మీడియట్ కళాశాల కొనసాగుతుందో లేదో అని అనుమానాలు స్థానికులు వ్యక్తం చేసే పరిస్థితి నెలకొంది. అలాగే ఎస్.డి.ఎస్ కళాశాలలో సీట్లు దొరకని స్థితి నుండి పూర్తి స్థాయి భర్తీ కాని సీట్లతో చాలీచాలని అధ్యాపకులు, ఆపై నిష్ణాతులు లేని బోధకులతో కళాశాల నడుస్తోంది. గోదావరి దేవి పాఠశాల సైతం అవసరమైన మేరకు బోధకులు లేరు. అలాగే నిష్ణాతులైన ఉపాధ్యాయులు లేని స్థితిలో పాఠశాల నడిపిస్తూ ఉన్నారు. విద్యాపీఠ్‌ని తమ భుజస్కంధాలపై వేసుకొని నడిపించే వారు విద్యా పీఠ్‌లో అవసరమైన అధ్యాపకులను నియమించకపోవడం, పర్యవేక్షణ లోపం, పరిపాలనా దక్షత లోపించడం తదితర అనేక కారణాలు నేపథ్యంలో ఇక్కడ విద్యా ప్రమాణాలు గణనీయంగా తగ్గాయని విద్యార్థుల తల్లిదండ్రులు నుండి ఆరోపణలు వినిపించే పరిస్థితి కనిపిస్తోంది. సువిశాల ప్రాంతంలో ఉన్న విద్యా పీఠ్‌లో సకల సౌకర్యాలు ఉన్నాయి. ల్యాబ్‌లు లేని కళాశాలల్లో ఫలితాలు మెరుగ్గా ఉన్నా, ఇక్కడ మాత్రం అన్నీ ఉన్నా ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు పెదవి విరుస్తున్నారు. గత కీర్తి గడించిన విద్యా పీఠ్ ఈ విధంగా మారేందుకు బాధ్యతలు మోసే వారు ఒకసారి మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.



# ట్రంప్ తీరును ప్రతి ఒక్కరూ ఖండించాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

అద్దంకి, జనవరి 14 ప్రభాతవార్త: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరును ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక అభ్యుదయ నగర్ లోని సుందరయ్య భవన్లో వెనుజులాపై అమెరికా దాడి ప్రపంచ దేశాలకు పొంచి ఉన్న ముప్పు ప్రమాదాలపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా రాష్ట్ర కార్యదర్శి బి శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ దాడులను ఆపాలని భారత వైఖరి స్పష్టంగా తెలపాలని ఆయన అన్నారు. వెనిజులా అధ్యక్షుడుని కిడ్నాప్ చేసి తీసుకెళ్లిన ఘటన దారుణమన్నారు. ప్రపంచ దేశాల స్వేచ్ఛ స్వాతంత్రం సార్వభౌమాధికారాన్ని హరించేలా అమెరికా చర్యలు ఉన్నాయన్నారు. అంతర్జాతీయ చట్టాల సైతం అమెరికా రాజ్యాధినేత ట్రంప్ విస్మరించారన్నారు. వెనుజులాకు జరిగిన ఘటనపై ప్రధాన మోడీ స్పందించకపోవడం మరింత విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల సిఐటియు నాయకులు మజుందార్, బి విజయ్ కుమార్, యు దేవపాలన, కావూరి రఘు చంద్, కె.వి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు మున్సిపల్ కార్మికులు, సిఐటియు నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కొక్కోరోకో

## భారీగా పందాలు.... చేతులు మారుతున్న కోట్లు

### సందడిగా, ఉత్కంఠతో సాగుతున్న కోడి పందాలు

విజయవాడ, జనవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి: సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు జోరందుకున్నాయి. ఈ పర్యాయం రాష్ట్రమంతటికి విస్తరించి కోడిపందెలు సాగుతున్నాయి. రాయలసీమలో కోడి పందాల బరులు వెలిసాయి. ఇక ఈ పందెలు కీలకంగా ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో కోట్లాది రూపాయలు చేతులు మారాయి. మూడు రోజులుగా బరుల ధ్వంసం, నోటీసులతో పోలీసుల హడావుడి చేసారు. అయితే ఇదంతా ఓ ప్రహసనంగా మారింది. పోలీసులు బరులు దాటగానే మళ్ళీ పోటీలు మొదలయ్యాయి. అంతే దాదాపు అన్ని మండలాల్లో బరులు వెలిశాయి. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోను, కృష్ణా, గుంటూరు, పల్నాడుల్లో బుధవాకం కోడిపందేలు, జూద క్రీడలు జోరుగా మొదలయ్యాయి. పెద్ద, చిన్న బరులు వందల్లో ఏర్పాటయ్యాయి. కత్తి కట్టొద్దని పోలీసులు హెచ్చరించినా పందెం రాయుళ్ల పంతమే నెగ్గింది.

కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గంలో కోడిపందేలు, గుండాటలు జోరుగా సాగుతున్నాయి. గంగవరం, రామచంద్రపురం, కాజులూరు మండలాల్లో బరులు వేసి పెద్దఎత్తున కోడిపందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. కోట్ల రూపాయలు చేతులు మారుతున్నా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోలేదని స్థానికులు చెబుతున్నారు. జూదంలో డబ్బు కోల్పోయిన యువకులు బరుల వద్ద వీరంగం సృష్టిస్తున్నట్లు తెలిపారు. కోడిపందేలు, జూదక్రీడలు భారీగా ఆడారు. కోతముక్కలో డబ్బు భారీగా చేతులు మారింది. మద్యం ఏరులైంది. బరుల వద్ద వ్యాపారమూ అలాగే జరిగింది. తొలిరోజు లావాదేవీలు రూ.కోట్లలో మాటే. ముఖ్య ప్రాంతాల్లో రాత్రి 8 గంటల వరకూ దీపాల వెలుగుల్లో పందేలు సాగాయి. చాలాచోట్ల రాజకీయ పార్టీల ఆధ్వర్యంలోనే జరిగాయి. సినీసెట్టింగ్‌లను తలదన్నే రీతిలో ఏర్పాట్లు, ఫ్లడ్‌లైట్ల వెలుగులో పోటీలు నిర్వహించారు. వీఐపీలు, మహిళలకు ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశారు. జూదంలోనూ కోట్లాది రూపాయలు చేతులు మారాయి. రాజమహేంద్రవరం శివారు పిడింగొయ్యి వద్ద రెండు పెద్దబరులు ఏర్పాటు చేసి పందేలు నిర్వహించారు. కొవ్వూరు గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల్లోనూ జోరుగా పందేలు సాగాయి. కోనసీమలోని అన్ని మండలాల్లో భారీస్థాయిలో పందేలు నిర్వహించగా కోట్లాది రూపాయలు చేతులు మారాయి. ముమ్మిడివరం మండలం మురమళ్లలో భారీ పందేలు నిర్వహించారు. ఎమ్మెల్యేల దాట్ల బుచ్చిబాబు, ఎంపీ హరీష్‌మాధుర్ పందేలు వీక్షించారు. మహిళలు, చిన్నారులు సైతం ఈ పందేలు తిలకించేందుకు తరలివచ్చారు. కోడిపందేల శిబిరాల వద్దే పేకాట, గుండాటలు జోరుగా సాగాయి. విజయవాడ పరిసర ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా సాగుతుండగా వీటిని తిలకించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి సైతం పెద్దఎత్తున తరలివస్తున్నారు. స్నేహితులు, బంధువుల ఆహ్వానం మేరకు కొందరు రాగా మరికొంత మంది కోడిపందేలను చూసి పైపందేలు కాయడానికే వచ్చి హోటళ్లలో ఉంటున్నారు. మహిళలు సైతం పందేలు తిలకించేందుకు పెద్దఎత్తున బరుల వద్దకు వస్తున్నారు. విజయవాడ శివారు ఎనికేపాడు, అంబాపురంలో జోరుగా పందేలు సాగాయి. కోట్లాది రూపాయలు చేతులు మారాయి. కంకిపాడులోనూ బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో కోడిపందేలు జోరుగా సాగుతున్నాయి. కోడి పందేలను చూసేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివస్తున్నారు. సంప్రదాయబద్ధంగానే కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. కంకిపాడులో కోడిపందేలుకు భారీ బరులు ఏర్పాటు చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి పందేలను వీక్షించేందుకు అధిక సంఖ్యలో జనాలు తరలివచ్చారు. జబర్దస్త్ ఫేం రాకెట్ రాఘవ పందేలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కుటుంబ సమేతంగా జరుపుకునే పండగ సంక్రాంతి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగు తున్న సంబరాల్లో పాల్గొనేందుకు తెలంగాణ వాసులు మూడు నెలల ముందు నుంచే ప్రణాళిక సిద్ధం చేసుకుంటారని తెలిపారు. కంకిపాడు జరుగుతున్న పందేలతో మొత్తం పండుగ అంతా అక్కడే ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ క్రమంలో రాకెట్ రాఘవ పందేలను ఉద్దేశిస్తూ మాట్లాడారు. అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల మండలాల్లో జోరుగా కోడిపందేలతో పాటు కోతముక్క ఆటలు నిర్వ హించారు. బరులు వద్ద మద్యం షాపులు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ జిల్లా గండేపల్లిలో కోడిపందేల బరుల వద్ద ఘర్షణ చోటుచేసుకుంది. కంకిపాడు మండలం ఈడుపుగల్లు, గొడవర్రు, ఉప్పులూరు, ఉయ్యూరు మండలం గండిగుంట, కాటూరు, బోళ్లపాడు, ఆకునూరుల్లో పందేలు భారీగా సాగాయి. నెంబర్లాట, గుండాట, కోతముక్క, తదితర జూదక్రీడలు జరిగాయి. మద్యం ప్రభావం అధికంగా ఉంది. ఈడుపుగల్లులో రూ.15 లక్షల వరకు జరిగింది. గన్నవరం మండలం సూరంపల్లిలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు పందేలు కాశారు. ఎనికేపాడు, రామవరప్పాడు బరుల్లో భారీగా ఏర్పాట్లు చేశారు. వీఐపీ గ్యాలరీల్లో టవర్ ఏసీలు కూడా సమకూర్చారు. ప్రవేశ రుసుము రూ.10 వేలు చొప్పున వసూలు చేశారు. జూదశిబిరాల వద్ద గొడవలు జరిగాయి. అవనిగడ్డ మండలం పులిగడ్డ–పెనుమూడి వంతెన పక్కన శిబిరంలో పందెం డబ్బుల విషయంలో గొడవలు జరిగాయి. చల్లపల్లిలో చిత్తులాట శిబిరంలో కొట్లాట జరిగింది.

ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో ఓ ఏసీ ఫంక్షన్‌హాలులో పెద్దఎత్తున జూదం జరిగింది. దీనికి తెలుగు రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల నుంచి భారీగా పందెంరాయుళ్ల తరలివచ్చారు. జూదం ఆడే వారికి మూడు రోజుల వసతి, సకల సౌకర్యాలు కల్పించారు. పెద్ద ఆటకు రూ.10 వేలు ప్రవేశ రుసుము వసూలు చేశారు. టోకెన్లు ఉన్న వారినే అనుమతించారు. ఇక్కడ పందెం కాసేందుకు మహిళలూ వచ్చారు. చిల్లకల్లు, బలుసుపాడు, షేర్‌మహ్మద్‌పేట, నవాబుపేటలోనూ భారీగా జరిగాయి. కంచికచర్ల మండలం గండేపల్లిలో ఎంట్రీ ఫీజు కింద రూ.10 వేలు వసూలు చేశారు. జూదం, కోడి పందేలు భారీగా ఆడారు. కీసర. చందర్లపాడులో బరులు దగ్గర జనం బారులు తీరి కోడిపందెలు చూసారు.






బాపులపాడు మండలం అంపాపురంలో పది బరులు ఏర్పాటయ్యాయి. పెద్ద బరిలో ఒక్కో పందేనికి రూ.5 లక్షలుగా నిర్ణయించారు. తొలిరోజు 20 పందేలు వేశారు. వీఐపీ శిబిరంలో మద్యం, మాంసాహారం సరఫరా చేశారు. ప్రత్యేక ట్యాగ్ వేసిన వారినే లోపలకు అనుమతించారు. ప్రత్యేకంగా బౌన్సర్లను నియమించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పందెం కాసేందుకు వచ్చారు. కాళ్ల మండలంలోని పెద అమిరం, మాలవాని తిప్ప, కాళ్లకూరు, కాళ్ల, ఉండి మండలం మహదేవపట్నం, కోలమూరు, పాములపర్రు, ఎండగండి, చెరుకువాడ, ఆకివీడు మండలం ఆకివీడు ఐ.భీమవరం, దుంపగడప గ్రామాల్లో కోడి పందేలు భారీగా నిర్వహించారు. తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పందుల పందేలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇక తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా సంక్రాంతి పండుగ మొదటి రోజు కోడి పందేల జాతర మొదలైంది. కోడిపందేలకు అనుమతులు రావడంతో పందెం రాయుళ్ల బరుల వద్దకు పోటెత్తారు. నిడదవోలు నియోజకవర్గవ్యాప్తంగా గ్రామాల్లో భారీ స్థాయిలో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. పెద్దఎత్తున పందెం డబ్బులు చేతులు మారుతున్నట్లు సమాచారం. కోడి పందేలు చూసేవారి కోసం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎల్‌ఈడీ తెరలపై పందేల పోటీలను ప్రదర్శిస్తున్నారు. మహిళలు సైతం కోడి పందేలు తిలకించేందుకు పెద్దఎత్తున తరలివచ్చారు. కోడిపందేలతో పాటు గుండాటలు బాహాటంగా జరుగుతున్నాయి. ఈ 3 రోజుల్లో జిల్లావ్యాప్తంగా 250 కోట్ల రూపాయలు పందెం డబ్బులు చేతులు మారతాయని అంచనా

# శబరిమలలో మకర జ్యోతి దర్శనం

**తన్మయత్వం చెందిన అయ్యప్ప భక్తులు**

**జ్యోతి దర్శనం కోసం పోటెత్తిన భక్తజనం**





**పథనమ్‌థిట్ట(కేరళ), జనవరి 14:** శబరిమలలో మకరజ్యోతి దర్శనం సాక్షాత్కారమైంది. బుధ వారం సాయంత్రం 7 గంటల సమయంలో జ్యోతి దర్శనంతో అయ్యప్ప భక్తులు తన్మయ త్వానికి లోనయ్యారు. శబరిమలలో అయ్యప్ప స్వామి ఆలయం వెనుకవైపు ఉన్న పొన్నం బల మేడు దగ్గర కొండగుట్టల్లో ఆకాశంలో కనిపించే దివ్యమైన జ్యోతిని దర్శించారు. అయ్యప్ప భక్తులు చేతులు జోడించి స్వామియే శరణం అయ్యప్ప శరణం జపిస్తూ మకర జ్యోతిని వీక్షించారు. సాక్షాత్తు మణికంఠుడే జ్యోతి స్వరూపుడై దర్శనమి చ్చారంటూ అయ్యప్ప భక్తులు తన్మయ త్వానికి లోన య్యారు. ఈ అపురూప ఘట్టాన్ని కళ్లారా చూసేందుకు వేలాదిగా అయ్యప్ప భక్తులు తరలివచ్చారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పంబ, పులిమేడ్, నీలికల్ ప్రాంతాల్లో జ్యోతి వీక్షణకు ఏర్పాట్లు చేశారు. ఇరుముడులతో వచ్చిన అయ్యప్పలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల భద్రత కోసం శబరిమల మార్గాల్లో, సన్నిధానం దగ్గర అదనపు పోలీసు బలగాలను, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేశారు.

ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకపోవడంతో ఇటు పోలీసులు, అటు దేవస్థానం సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. మొత్తంగా 'స్వామియే శరణం అయ్యప్ప' అనే శరణుఘోషతో శబరిమల అంతా ఆధ్యాత్మిక చైతన్యంతో నిండిపోయింది. ఆ దివ్యజ్యోతి దర్శ నంతో భక్తులంగా మనసునిండా ఆ అయ్యప్పను నింపుకుని తిరిగి ఇళ్లకు పయనమయ్యారు.



# ఇంద్రకీలాద్రిపై వైభవంగా సంక్రాంతి సంబరాలు

## బొమ్మల కొలువు, ప్రత్యేక కార్యక్రమాలు

ఇంద్రకీలాద్రి, జనవరి 12 ప్రభాతవార్త: తెలుగువారి అతిపెద్ద పండుగైన మకర సంక్రాంతిని పురస్కరించుకుని, ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో ఈ ఏడాది కూడా సంక్రాంతి సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. హేమంత ఋతువు, పుష్య మాసంలో పంటలు పండి, పశుసంపదతో తులతూగే ఈ శుభవేళలో, తెలుగు సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా బుధవారం తెల్లవారుజామున 5:00 గంటలకు ఇంద్రకీలాద్రిపై గల శ్రీ మహాగణపతి స్వామి వారి దేవాలయం వద్ద శాస్త్రోక్తంగా భోగి మంటలను వెలిగించారు. తెలుగు గడపలో బొమ్మల కొలువు తీర్చడం అనాదిగా వస్తున్న ఆచారం. ఈ సంప్రదాయాన్ని గౌరవిస్తూ, రాజగోపురం ఎదురుగా ఉన్న మహామండపంలోని 7వ అంతస్తులో జనవరి 14 నుండి జనవరి 16 వరకు ప్రత్యేకంగా బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. భక్తులు అమ్మవారి రూపాలుగా కొలవబడే ఈ బొమ్మల కొలువును సందర్శించవచ్చు. అలాగే మూడు రోజుల పాటు అంటే 16వ తేదీ వరకు దేవస్థాన ప్రాంగణంలో గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల సంకీర్తనలు, ఇతర జానపద, వైదిక కళారూపాల ప్రదర్శనలు ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రకృతికి, పశుసంపదకు కృతజ్ఞతలు తెలుపుతూ నిర్వహించే ఈ వేడుకలలో భక్తులందరూ పాల్గొని, కనకదుర్గమ్మ వారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు.

**విరాళాలు:** శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానానికి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన భక్తురాలు కొప్పిశెట్టి శ్రీవల్లి రూ. 1,00,000/ (ఒక లక్ష రూపాయలు) శ్రీ కనకదుర్గమ్మ ఆలయ అభివృద్ధి ట్రస్ట్‌కు ఈ విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేయగా, దాతలకు ఆలయ మర్యాదలతో ప్రత్యేక దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనం అనంతరం అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.

ఒకే కుటుంబానికి చెందిన అనకాపల్లి వాసులు కొలగంటి అభియాన్ రూ.2 లక్షలు, కొలగంటి రవి, రూ.2 లక్షలు విరాళాలు ఆలయ అధికారులకు అందజేయగా, దాతలకు ఆలయ మర్యాదలతో ప్రత్యేక దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనం అనంతరం అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.



# అచ్చతెలుగు ఆహార్యం.. హస్తినలో రామ్మోహనం



శ్రీకాకుళం, జనవరి 14 ప్రభాతవార్త: ఢిల్లీలోని కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచెకట్టులో దర్శనం ఇచ్చిన రామ్మోహన్ నాయుడును చూసి ప్రధాని మోదీతో సహా అందరూ చాలా బాగుంది అంటూ మెచ్చుకున్నారు. దక్షిణాది రాష్ట్రాల సంస్కృతిని ప్రతిబింబించేలా డిల్లీలోని కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో బుధవారం నాడు పండగ వేడుకలు జరిగాయి. తెలుగు, తమిళ సంప్రదాయాలను మిళితం చేస్తూ ఆనాటి ఆచార వ్యవహారాలను గుర్తు చేస్తూ ఆద్యంతం ఆసక్తికరంగా కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాని మోదీ హాజరవ్వగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తన సహచర మంత్రులు, ఎంపీలతో కలసి వేడుకల్లో భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా దక్షిణాది పండుగ సంక్రాంతి వేడుకల్లో భాగస్వామ్యం అయినందుకు ప్రధాని మోదీని రామ్మోహన్ నాయుడు సత్కరించారు. అయితే ఎప్పుడూ కోట్ జాకెట్ డ్రెస్సింగ్ విధానాన్ని అవలంభించే రామ్మోహన్ నాయుడు అందుకు భిన్నంగా తెలుగుదనం ఉట్టిపడేలా పంచెకట్టు, ధోవతి వేసుకుని ఈ యువ కేంద్ర మంత్రి దర్శనం ఇచ్చారు. వినూత్నంగా కనిపిస్తున్న రామ్మోహన్ నాయుడును మోదీతో సహా అక్కడున్న వారు చాలా బాగుంది అంటూ మెచ్చుకున్నారు.

### సంప్రదాయాలను యువత కొనసాగించాలి

మన తరువాతి తరాలకు ఆచార సాంప్రదాయాలను చేరవేసే భాద్యతను ప్రతీ ఒక్కరు తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. ఈ సంద ర్భంగా తెలుగు ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభా కాంక్షలను తెలియజేశారు. కుటుంబ సభ్యులతో కలసి శ్రీకాకుళం లోని తన స్వగృహంలో భోగిమంటలు వేశారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన చెంచులతో ముచ్చటించారు. భోగి అందరికీ భోగభాగ్యాలు అందించాలని ఆకాంక్షించారు. కూటమి సర్కారు ప్రజారంజక పాలనలో ప్రతీ పల్లెలో సంక్రాంతి శోభ మెండుగా కనిపిస్తోందని, ప్రతీ ఇంట సిరుల సంక్రాంతి సంబరాలు జరుగుతు న్నాయని ఆనందం వ్యక్తం చేశారు. పుట్టిన ఊరికి పంచే మమకారమే నిజమైన సంక్రాంతి అని రామ్మోహన్ నాయుడు చెప్పారు. భోగి మంటలు, హరిదాసు కీర్తనలు, రంగవల్లులు, డూడూ బసవన్నలు, పతంగుల సందడులతో అందరూ ఆనందంగా పండుగను జరుపుకో వాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఇబ్బందులు లేని వ్యవసాయాన్ని అన్నదాతలు చేస్తున్నారని, ధాన్యం కొనుగోళ్ళ విషయం లో ఎలాంటి జాప్యం, ఇతరుల ప్రమేయం లేకుండా సక్రమంగా చెల్లింపులు సత్వరం జరుగుతున్నాయని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో కూటమి సర్కారు ఏర్పాటు మొదలు విద్య, వైద్యం, ఉపాధి, పరిశ్రమ లు అన్నింటా మెరుగైన వృద్ధి సాధిస్తున్నామని, విశేషంగా పెట్టుబ డులను తీసుకువచ్చామని అన్నారు. ప్రధాని మోదీ తోడ్పాటుతో ఉత్త రాంధ్రను ఉత్తమాంధ్రగా మార్చే కీలక ప్రాజెక్టులు అందుబాటులోకి రానున్నాయని వ్యవసాయం, ఉపాధి విషయంలో విప్లవాన్ని చూస్తామని స్పష్టం చేశారు. భోగాపురం జూన్ కన్నా ముందే ప్రారంభిస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. దానికి అనుసంధానంగా శ్రీకాకుళం జిల్లాలో విస్తృతంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని అన్నారు. వచ్చే సంక్రాంతి నాటికి సరికొత్త ఉత్తరాంధ్ర సిద్ధంగా ఉంటుందని, కుటుంబ సభ్యులతో పండుగను క్షేమంగా జరుపుకోవాలని, అంతే క్షేమంగా ప్రయాణాలను సాగించాలని కోరారు.



# జోరుగా కోడి పందాలు, పేకాట జూదాలు

జగ్గయ్యపేట, జనవరి 14, ప్రభాతవార్త: ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లో సంక్రాంతి సందర్భంగా ఎన్ని ఆంక్షలు ఉన్నా కోడి పందాలు–పేకాట జూదాలు యధావిధిగా భోగి పండుగ ప్రవేశంతోనే మొదలయ్యాయి. కోర్టువారి ఆదేశాలతో పందాలు నిరోధిస్తామని ప్రకటించిన పోలీసులు పూర్తిస్థాయిలో ఈశిబిరాలను కట్టడి చేయటంలో విఫలం అవుతున్నారు. అయితే బుధవారం భోగి రోజున జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలోని జగ్గయ్యపేట, చిల్లకల్లు, వత్సవాయి, పెనుగంచిప్రోలు పోలీస్‌స్టేషన్లలో కొన్ని కేసులు నమోదుచేసినట్లు పోలీసుశాఖ ద్వారా తెలిసింది. సిఐ వెంకటేశ్వర్లు ఒకపక్క హెచ్చరికలు చేస్తూ, పందేల బరులను దున్నించి అడ్డుకుంటున్నట్లు మీడియాకు ప్రకటించినప్పటికీ చిల్లకల్లు–షేర్‌మహ్మద్‌పేట–బూదవాడ–జగ్గయ్యపేట, అనుమంచిపల్లి, బూదవాడ, త్రిపురవరం, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లోని పలు గ్రామాల్లో జోరుగా కోడి పందాలు, అసాంఘిక జూదాలు ప్రారంభమయ్యాయి. గ్రామాల శివార్లలో పొలాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి బెట్టింగ్స్ బృందాలు విజృంభించాయి. భారీ బెట్టింగ్స్‌తో కత్తులు కట్టి పందాలు జరిపారు. కత్తివేటుకు నేరకొరుగుతున్న పుంజుల రక్తం శిబిరాల్లోని సందర్శకుల కేరింతలకు దారితీస్తూ పందెంలో గెలిచిన వారి ఆనందోత్సాహాలు, ఓడిన వారి మౌన ముద్రలతో వాతావరణమంతా ఉద్వేగభరితంగా మారిపోయింది. ఇదిలా ఉంటే ఒకపక్క కోడి పందాలు జరుగుతుండగా మరోపక్క పేకాటలు, మూడు ముక్కల జూదాలు, మద్యం అమ్మకాలతో చట్టం అపహాస్యం పాలైంది.

15-1P8exHMNWJQE.qxd:15-1P8exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1





# 19 నుంచి కొత్త సర్పంచ్‌లకు శిక్షణ

## ఒక్కొక్క బ్యాచ్‌లో 50 మంది

## 12,760 సర్పంచ్‌లతోపాటు, ఉపసర్పంచ్‌లకు ట్రైనింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలకు పల్లె పాలనతో పాటు పం చాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ నెల 19 నుంచి ఐదు రోజుల చొప్పున ఫిబ్రవరి 28వ తేదీ వరకు బ్యాచ్‌లవారీగా సర్పంచ్‌లకు,ఉపసర్పంచ్‌లకు శిక్షణ ఇచ్చేందుకు పంచాయతీ అధికారులు ఏర్పాట్లను చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో సర్పంచులకు రెసిడెన్షియల్ పద్ధతిలో అందరికీ ఒకేసారి కాకుండా 50 మందికి ఒక బ్యాచ్ చొప్పున బ్యాచ్‌లవారీగా అవగాహన తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 12,760 మంది సర్పంచిలతో పాటు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు ఈ కార్యక్రమాల్లో పాల్గొన నున్నారు. ఇందుకోసం కరదీపికలను సిద్ధం చేశారు. ఒక్కో బ్యాచ్‌లో 50 మందికి ఒకటి చొప్పున రెండు తరగతులుగా ట్రైనింగ్ ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంపీడీవోలు, డీఎల్‌పీవోలు, ఎంపీవో లతోపాటు రిటైర్డ్ ఎంపీడీవోలను రిసోర్సు పర్సన్లుగా ఎంపిక చేశారు. వారికి హైదరాబాద్‌లోని గ్రామీణా భివృద్ధి సంస్థ(ఐఆర్‌డీ)లో ఈ నెల 5 నుంచి 10 వరకు శిక్షణకు సంబం ధించిన వివరాలపై తర్ఫీదునిచ్చారు. దానికి హాజరైన వారంతా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో భాగస్వాములవుతారు.

సర్పంచుల శిక్షణ పూర్తయిన తర్వాత ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు డివిజన్, మండల కేంద్రాల్లో ట్రైనింగ్ ఇవ్వనున్నారు. గ్రామ పాలనలోని వ్యవస్థలు, నూతన పంచాయతీరాజ్ చట్టం2018 ప్రకారం గ్రామ పంచాయతీల అధికారాలు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు తదితర 24 అంశాలకు సంబంధించి అవగాహన కల్పించనున్నారు. గ్రామసభల నిర్వహణ, పంచాయతీ సమావేశాలు, జనన, మరణాల నమోదు, ప్రజారోగ్యం, పారిశుద్ధం, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, వ్యవసాయం, ఈ అప్లికేషన్, పంచాయతీరాజ్ ఈ పాలన, ఆర్థికాభివృద్ధిలో గ్రామ పంచాయతీల పాత్ర, కేంద్ర ఆర్థిక సంఘం, ఎస్ఎఫ్‌సీ నిధుల వినియోగం, ఖర్చు తదితర అంశాలపై సర్పంచులకు పూర్తిగా వివరించనున్నట్టు పంచాయతీరాజ్ శాఖ ఉన్నతా ధికారులు తెలిపారు సర్పంచులకు శిక్షణ తరగతులు నిర్వహించేందుకు జిల్లాకు 8 మంది చొప్పున రీసోర్స్ పర్సన్‌లను అధికారులు ఎంపిక చేశారు. ఇందులో డీఎల్‌పీవోలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు కూడా ఉన్నారు. వారు సంక్రాంతి పండుగ అనంతరం ఆయా జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు.

### పంచాయతీలకు కేంద్రం సంక్రాంతి కానుక

### రూ.2,500 కోట్ల విడుదలకు గ్రీన్‌సిగ్నల్

గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగి పాలక వర్గాలు ఏర్పాటైన నేపథ్యంలో రాష్ట్రానికి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2,500 కోట్ల విడుదలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇందులో రూ.వెయ్యి కోట్లను ఈ నెల చివరిలోగా విడుదల చేస్తామంది. మిగిలిన రూ.1,500 కోట్లను ఫిబ్రవరి నెలలో విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇచ్చింది. రాష్ట్రంలో పంచాయతీ పాలక వర్గాలకు 2024 జనవరిలో గడవు ముగియగా, 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు నిధులు వచ్చాయి. 2024-25లో ఎన్నికలు జరగక పాలకవర్గాలు లేకపోవడంతో ఆ సంవత్సరానికి రావాల్సిన రూ.2,500 కోట్లను కేంద్రం నిలిపివేసింది.తెలంగాణ ప్రభుత్వం గత నెలలో పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడంతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. పాలకవర్గాల ఏర్పాటు అనంతరం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ అధికారులు ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. నిధులు విడుదల చేయాలని కోరారు. వీటిని పరిశీలించిన కేంద్రం, రూ.2,500 కోట్లు విడుదల చేయాలని నిర్ణయం తీసుకుంది.ఆర్థిక సంఘం నిధుల విడుదలకు కేంద్రం కొత్త విధివిధానాలను నిర్దేశించింది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతే వాటిని వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అన్ని జిల్లాల కలెక్టర్లు, పంచాయతీ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు చర్యలు చేపట్టాలని సూచించింది.15వ ఆర్థిక సంఘం నిధుల కోసం ప్రతి గ్రామ పంచాయతీ ప్రత్యేక బ్యాంకు ఖాతాను ప్రారంభించాలి. ఆ ఖాతాను పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ పోర్టల్‌లో నమోదు చేసి యూనిక్ ఏజెన్సీ కోడ్ పొందాలి. ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్‌లోనూ ఖాతాల వివరాలను నమోదు చేయాలి.నిధుల వినియోగానికి సర్పంచి (చెకర్), ఉప సర్పంచి (మేకర్) డిజిటల్ సంతకాలను నమోదు చేసి సంబంధిత ఎంపీడీవోల ద్వారా ఆమోదం పొందాలి. ఈ ప్రక్రియకు క్లాస్ 3 డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్లు తప్పనిసరి. సైనింగ్, ఎన్‌క్రిప్షన్ సౌకర్యంతో పాటు యూఎస్‌బీ టోకెన్ కూడా ఉండాలి.పంచాయతీ అధికారులు అవసరమైన డిజిటల్ సంతకాలను జీఈఎం పోర్టల్‌లో నమోదు చేయాలి. పనులను ఈ-ప్రొక్యూర్‌మెంట్ లేదా ఇతర టెండర్ విధానాల ద్వారా నిర్వహించాలి. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో గ్రామ పంచాయతీల్లో రెండేళ్లుగా పాలక వర్గాలు లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు ఇంతవరకు నిలిచిపోవడం, నిధుల మంజూరులో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం ప్రదర్శించడం తదితర కారణాలతో గ్రామ పాలన గాడితప్పింది. కొన్ని గ్రామాల్లో పారిశుద్ధం అస్తవ్యస్తమైంది. పంచాయతీ ట్రాక్టర్‌లో డీజిల్ కూడా పోయలేని దుస్థితి దాపురించింది. సిబ్బందికి జీతాలు ఇవ్వలేక కార్యదర్శులు చేతులెత్తేశారు. తాజాగా నిధులు విడుదల కావడంతో వారికి కాస్త ఉపశమనం లభించనుంది. డిసెంబరు నెలలో మూడు విడతలుగా 12,760 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఇందులో 7,522 గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకోగా, 820 సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు గెలిచారు.62 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మిగతా స్థానాలను బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు గెలిచాయి.

# రాష్ట్రంలో ముగిసిన ధాన్యం కొనుగోళ్లు

## 70.2 లక్షల టన్నుల ధాన్యం సేకరణ

## రైతులకు రూ.16,912 కోట్లు చెల్లింపు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** వానాకాలం మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి వరి ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ రికార్డ్ సృష్టించింది. ఈ సీజనులో రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 13.97 లక్షల మంది రైతుల నుండి 70.82 లక్షల టన్నులను కొనుగోలు చేసినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ ధాన్యాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 8,448 కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించింది. గతంలో కొనుగోలు చెసిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డ్‌ను ఈ ఖరీఫ్ సీజన్ అధిగమించింది. ఇందులో అత్యధికంగా సన్న రకాలకు చెందిన ధాన్యం కావడం విశేషం. ప్రభుత్వం కొనుగోలు చేసిన 70.82 లక్షల టన్నుల ధాన్యంలో 32.45 లక్షల టన్నుల ధాన్యం దొడ్డు రకానికి చెందినవే ఉన్నాయి. మిగిలిన 38.37 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలు కొనుగోలు చేయడం జరిగాయి. ఇందుకు గాను కొనుగోలు చేసిన ధాన్యం మొత్తానికిగాను రైతులకు రూ.16,912 కోట్లు చెల్లించాల్సి ఉండగా, ఇందులో ఇప్పటికి రూ.16,602 కోట్లు చెల్లించడం జరిగింది. అలాగే రాష్ట్రంలో సన్నాలను పండించేందుకు ముందెన్నడూ లేని రీతిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్‌కు సంబంధించి రైతాంగాం ఖాతాలో ఇప్పటి వరకు 1,425 కోట్లు జమ చేసినట్లు తెలిపాయి.



# బిటి పత్తి విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## రాష్ట్ర రైతు కమిషన్ అధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిటి పత్తి విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రైతు కమిషన్ అధ్యక్షులు కోదండరెడ్డి హెచ్చరించారు. రైతులను మోసం చేసేందుకు పత్తి విత్తన కంపెనీలు పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయన్నారు. హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నాసిరకం పత్తి విత్తనాలు కొనుగోలు చేస్తే నష్టపోవాల్సి వస్తుందని చెప్పారు. రాష్ట్రంలో పత్తి సాగు చేసే విస్తీర్ణం బాగా పెరిగిందని, ఇదే అదునుగా భావించి మల్టీనేషనల్ కంపెనీలు జోరబడి నకిలీ విత్తనాలు తక్కువ ధరకే అమ్మకాలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నాయని తెలిపారు.

కేంద్రం ప్రభుత్వం బీటీ, హెచ్టీ విత్తనాలు నిషేదించిన కంపెనీలు అక్రమ సంపాదనకు తెగబడ్డాయని ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల ప్రాంతాల్లో పత్తి ఎక్కువ పండిస్తారని, అక్కడ రైతులకు నకిలీ విత్తనాలు కంపెనీలు అంట గడుతున్నాయని పేర్కొన్నారు. అదే విధంగా రైతులు పత్తి చేనులో కలుపు పెరగడకుండా ఉండేందుకు గ్లైపోసైట్ మందును వాడటంతో భూమి విషంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాల్లో ఇటువంటి కలుపు మందులు అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వీటిని రైతులు వాడొద్దని సూచించారు. అమెరికాలో ఉండే విత్తన కంపెనీలు కూడా అక్కడే పరీక్షలు చేసుకొని అక్కడి నుంచే సర్టిఫికెట్ తెచ్చుకొని ఇక్కడి రైతులకు అంటగట్టే యత్నం చేస్తున్నారని వెల్లడించారు. కేంద్రం ఇటీవల తెచ్చిన సీడ్ డ్రాఫ్ట్ కంపెనీలకు అనుకూలంగా ఉందని విమర్శించారు.

# బెజ్జూర్‌లో పండగ పూట విషాదం

## బైకు అదుపుతప్పి మామ, అల్లుడు మృతి

**బెజ్జూర్, జనవరి 14, ప్రభాతవార్త:** కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం లోని కుంటల మానేపల్లి-సలగుపల్లి రహదారిపై గల నులుకు ఒర్రె వంతెన వద్ద బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. మొత్తంపేట గ్రామానికి డోంగ్రే రాజయ్య,రెండవ కుమారుడు డోంగ్రే రాజశేఖర్ (21)కు ఇటీవల కుంటలమానేపల్లి గ్రామానికి చెందిన బొరుకుట్ శంకర్ కుమార్తె వర లక్షి మ్మితో నిశ్చితార్థమైంది. బుధవారం ఉదయం రాజశేఖర్ మామ బొరుకుట్ శంకర్ (48)తో కలిసి చికెన్ కొనుగోలు నిమిత్తం కుంటల మానేపల్లి నుండి సలగుపల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్లారు. చికెన్ తీసుకొని తిరిగి వస్తుండగా,మార్గమధ్యలో కుంటల మానేపల్లి గ్రామ శివారులోని నూలుకు ఒర్రె వంతెన వద్ద వాహనం అదుపుతప్పి వంతెనను ఢీకొని ఒర్రెలో పడిపోయారు. ఈ ప్రమాదంలో వాహనం నడుపుతున్న డోంగ్రే రాజశేఖర్ సంఘటన స్థలంలోనే మృతి చెందగా,బొర్కుట్ శంకర్ కు తీవ్ర గాయాలయ్యాయి. పండగ పూట ఇట్టి ఘటన జరగడంతో సంఘటన స్థలంలో కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి.స్థానికులు సమాచారంతో శంకర్‌ను అంబులెన్స్ ద్వారా కాగజ్‌నగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతునీ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సర్తాజ్ పాషా తెలిపారు.

# వరి నాట్లలో నాన్ లోకల్ హవా

## తక్కువ కూలీ, ఎక్కువ పని

## ఇతర రాష్ట్రాలపైనే రైతుల మక్కువ

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** ప్రస్తుత యాసంగి సీజనులో తెలంగాణలో వరి నాట్లు జోరందుకున్నాయి. కూలీలకు, యాంత్రాలకు మంచి డిమాండ్ ఏర్పడింది. దీనికి తగినట్లుగా ఏటా రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణం పెరుగుతోంది. ఇదే సమయంలో కూలీల కొరత రైతులను తీవ్రంగా వేధిస్తోంది. దీంతో రైతులు నాట్లు వేయడానికి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తు న్నారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలో వరి నాట్లు జోరందుకున్న వేళ ఇతర రాష్ట్రాల నుంచి మగ కూలీలను తీసుకొచ్చి నాట్లు వేయిస్తున్నారు. ఖర్చు తగ్గడంతోపాటు సమయం కూడా ఆదా అవుతుందని రైతులు వలస కూలీల వైపే మొగ్గు చూపుతున్నారు. గ్రామాల్లో ఎంత తిరిగినా సరే సకాలంలో కూలీలు దొరకట్లేదు. ఒకవేళ దొరికిన వారంతా పొలం దగ్గరికి వచ్చే వరకూ నమ్మకం లేని పరిస్థితి. ఫలితంగా వరి నాట్లు ఆలస్యమైతే దిగుబడి తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుందనే ఆందోళన రైతాంగంలో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో కూలీల కొరతతో విసిగి వేసారిన రైతులు ఇతర రాష్ట్రాల నుంచి కూలిలను రప్పించి నాట్లు వేయిస్తున్నారు. ఉత్తరప్రదేశ్, బిహార్, జార్ఖండ్, అసోం, పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చిన మగ కూలీలు తమదైన పని తీరుతో దూసుకెళ్తున్నారు. వలస కూలీల కష్టాన్ని మెచ్చిన కర్షకులు గుత్తాలెక్కన వారికే పనిని అప్పగిస్తున్నారు. ఇద్దరు వ్యక్తులు నారు అందిస్తుండగా మిగిలిన వారు నాట్లు వేస్తున్నారు. ఒకేసారి 10 నుంచి 20 మంది మగ కూలీలు పొలంలోకి దిగి గంటన్నరలోపే ఎకరం పొలంలో నాటేసే పనిని పూర్తిచేస్తున్నారు. స్థానిక కూలీలు రోజంతే చేసే పనిని ఈ కూలీలు గంటల వ్యవధిలోనే ముగించేస్తున్నారు. డిమాండ్‌ను బట్టి ఎకరాకు నాలుగు నుంచి ఐదువేల వరకు తీసుకుంటున్నారు.

ఉదయం 6 గంటలకు వచ్చి రాత్రి చీకటిపడే వరకు పొలంలోనే ఉంటున్నారు. రోజుకు ఆరెకరాల నుంచి 8 ఎకరాలు పూర్తి చేస్తుండటం విశేషం. ఈ విధంగా ఇతర రాష్ట్రాల కూలీల వల్ల ఖర్చు తగ్గడంతో పాటు సకాలంలో నాట్లు పూర్తవుతున్నాయని చెబుతున్నారు. సాధారణంగా స్థానిక కూలీలు ఉదయం 10 గంటలకు నాట్లేయడం ప్రారంభించి సాయంత్రం 6 గంటలకే ఇంటికెళ్తారు. వీరికి రవాణా ఖర్చులు కూడా రైతులే చెల్లించాలి. అంతే కాకుండా నారు అందించే బాధ్యత కర్షకుల మీదే పెడుతున్నారు. దీంతో స్థానిక కూలీలకు ఎక్కువగా చెల్లించాల్సి వస్తోందని వలస కూలీలపై ఆసక్తి చూపుతున్నారు. అందుకే కొందరు మధ్యవర్తులు ఇతర రాష్ట్రాల కూలీలను తీసుకొచ్చి వారికి నివాసంతో పాటు భోజన వసతి కల్పిస్తున్నారు. మధ్యవర్తిగా ఉన్నందుకు కమిషన్‌తో పాటు ఇతర ఖర్చులు తీసుకుంటున్నారు. తమ రాష్ట్రంలో కంటే ఇక్కడే ఎక్కువ సంపాదిస్తున్నామని వలస కూలీలు అంటున్నారు. ఖర్చులు పోను నెలకు 30వేల వరకు మిగులుతున్నాయని చెబుతున్నారు. ఇక్కడి రైతులు, ప్రజలు తమను బాగా చూసుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వరి నాట్లు జోరు అందుకున్నాయి. రైతులు వలస కూలీల వద్దకు వరస కడుతున్నారు.



# బ్రస్సెల్స్‌లో ఇయు అధికారులతో ఎన్నికల నిర్వహణపై కీలక భేటీ

## హెచ్.ఇ. అన్నబెల్ హోగెమాన్‌ను కలిసిన తెలంగాణ సిఇఒ బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి 14:** తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి. సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని బృందం బ్రస్సెల్స్‌లో ఎఫ్‌పీఎస్ ఇంటీరియర్ డైరెక్టర్ జనరల్ హెచ్.ఈ. అన్నబెల్ హోగెమాన్‌తో పాటు యూరోపియన్ పార్లమెంట్ ఉన్నతాధికారులను కలిసింది. ఈ సమావేశంలో భారత ఎన్నికల వ్యవస్థ ప్రపంచ స్థాయిలో ఎలా ఒక ప్రమాణంగా నిలిచిందో వివరించారు.2024-25 ఎన్నికల చక్రంలో దేశవ్యాప్తంగా దాదాపు 97.9 కోట్ల మంది ఓటర్ల కోసం ఎన్నికలు నిర్వహించామని, ఇందుకోసం 2 కోట్ల మందికిపైగా సిబ్బందిని నియోగించామని సుధర్శన్ రెడ్డి తెలిపారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల కసరత్తుగా నిలిచిందన్నారు.23 భాషలు, విభిన్న మతాలు, హిమాలయ పర్వత ప్రాంతాల నుంచి దీవుల వరకు విస్తరించిన భౌగోళిక పరిస్థితుల్లోనూ ప్రతి ఓటరికి ఓటు హక్కు కల్పించేలా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.ఒక్కో పోలింగ్ బూత్‌లో కనీసం ఒకరు నుంచి గరిష్ఠంగా 1,500 మంది వరకు ఓటర్లు ఉండే విధంగా వ్యవస్థను రూపొందించామన్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద ఓటర్ల జాబితాను భారత్ నిర్వహిస్తోందని, ఏడాది పొడవునా నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, ఏడాదికి నాలుగు అర్హత తేదీలను అమలు చేస్తున్నామని వివరించారు. జనవరి 2025లో ప్రచురించిన దాదాపు కోటి కోట్ల పేర్లలో 2 కోట్ల క్లెయిమ్స్, అభ్యంతరాలను పరిష్కరించామని, చివరికి కేవలం 89 అప్పీలు మాత్రమే నమోదయ్యాయన్నారు.రాజకీయ పార్టీలు, బూత్ స్థాయి ఏజెంట్లు ఈ ప్రక్రియలో సమాంతర ఆడిటర్లుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు.ఈవీఎంలు పూర్తిగా స్టాండ్‌అలోన్ విధానంలో, నెట్‌వర్క్‌కు అనుసంధానం లేకుండా పనిచేస్తాయని, ఎలాంటి ట్యాంపరింగ్‌కు అవకాశం ఉండదన్నారు.

2024 ఎన్నికల్లో ఒకే రోజులో 70.5 కోట్ల ఓట్లను 62 లక్షల ఈవీఎంలతో లెక్కించామని, 81.7 కోట్ల వీవీప్యాట్ స్లిప్పులను ఓటర్లు వీక్షి ంచారని తెలిపారు. లెక్కింపులో 1.6 కోట్ల స్లిప్పుల భౌతిక పరిశీలనలో ఒక్క తప్పు కూడా తేలలేదన్నారు. గత 35 ఏళ్లలో ఈవీఎంలపై దాఖలైన 41 కేసులను సుప్రీంకోర్టు కొట్టివేసిందని చెప్పారు.

రాజ్యాంగ, చట్టపరమైన పరిమితుల్లో వేలాది మంది జనరల్, పోలీస్, వ్యయ పరిశీలకుల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహిస్తు న్నామని, ఓటర్లు, అభ్యర్థుల కోసం అనేక డిజిటల్ యాప్‌లు అందుబాటులోకి తీసుకువచ్చామని సుధర్శన్ రెడ్డి పేర్కొన్నారు. 'కఠిన శ్రమ, సంపూర్ణ పారదర్శకతతోనే ప్రజల విశ్వాసాన్ని సంపాదించాం. చట్టబద్ధంగా ఎన్నికలు నిర్వహించే విషయంలో భారత ఎన్నికల సంఘం నేడు ప్రపంచానికి స్వర్ణ ప్రమాణంగా నిలిచింది' అని ఆయన తెలిపారు.

# కెసిఆర్, కెటిఆర్‌వి పచ్చి అబద్ధాలు

## పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు 30 శాతమే పనులు..

## 80 వేల కోట్ల ప్రాజెక్టుకు వేల కోట్లు ఖర్చుచేస్తే 90 శాతం ఎలా పూర్తవుతుంది?

## రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## మహబూబ్‌నగర్ జిల్లాలో మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి పర్యటన



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 14, ప్రభాతవార్త :** కేటీఆర్ కెసిఆర్ వి పచ్చి అబద్దాలని, లక్ష కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని రహదారులు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వ్యయం 80 వేల కోట్లకు 27 వేల కోట్లు ఖర్చు చేస్తే 90!! పనులు ఎలా పూర్తవుతాయో చెప్పాలని ప్రశ్నించారు. మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర భూత్పూర్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. కేసీఆర్‌ను కేటీఆర్ ను తిట్టడానికి కవిత ఉందని, తాము అవసరం లేదన్నారు.

వెనుక బడిన వలసల జిల్లా నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఏ.రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతు న్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందచేయడమే కాక సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహాలక్షి ్మ ద్వారా ఆర్.టి.సి. బస్సుల ద్వారా 10 వేల కోట్ల రూ.లు ఖర్చు పెట్టి మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. గుడిసెల్లో ఉన్న పేద వారికి 50 లక్షల కుటుంబాలకు 100 యూనిట్ వరకు విద్యుత్ ఉచితంగా కల్పిస్తూ కరెంట్ సంస్థలకు 6 వేల కోట్ల రూ.లు చెల్లిస్తున్నట్లు తెలిపారు.రైతులకు 21 వేల కోట్ల రూ.లు 2 లక్షల వరకు రుణమాఫీ చేసిందని తెలిపారు.

ప్రతి నియోజకవర్గంలో 20 వేల కోట్ల రూ లు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.దేవరకద్ర,జడ్చర్ల నియోజక వర్గంలో కూడా పాఠశాలల పనులు జరుగుతున్నట్లు తెలిపారు.

గత ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పులు చేసిన వాటికి వడ్డీ,అసలుకు 13 వేల కోట్ల రూ.లు చెల్లిస్తున్నట్లు తెలిపారు.దేవరకద్ర, భూత్పూర్ మున్సిపాలిటీల్లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఎస్.ఎల్.బి.సి సొరంగం పను లు అమెరికా నుండి బేరింగ్ లు తెప్పించినట్లు,వేరే విధంగా మళ్లీ పనులు మొదలు పెట్టినట్లు తెలిపారు.సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రైతులు పాడి పంటలతో,మహిళలు కోటీశ్వరులు కావాలని,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు.

రాష్ట్ర పశుసంవర్ధక పాడి అభివృద్ధి, మత్స్య, క్రీడల,యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీ హరి మాట్లా డుతూ స్థానిక శాసన సభ్యులు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.గ్రామాలు, మండలం లో అభివృద్ధి పనులు చేపట్టడం పండుగ అన్నారు. శాసన సభ, పంచాయతీ ఎన్నికల లో ఆశీర్వదించి గెలిపించిన విధంగా వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కూడా అభివృద్ధికి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కలెక్టర్ విజయేంద్ర బోయి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## మంత్రి గడ్డం వివేక్

**రామకృష్ణాపూర్, జనవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభి వృద్ధి ధ్యేయంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ వార్డులలో నివాసాలకు సమీపంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లను వేరే ప్రదేశాలకు మార్చేలా త్వరలోనే పనులు చేపడతామని తెలిపారు. అమృత్ పథకం క్రింద క్యాతనపల్లి మున్సిపాలిటీకి 40 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఈ పథకంలో చేపట్టిన పనులు దాదాపు 50 శాతం పూర్తయ్యాయని, త్వరలోనే మిగిలిన పనులను పూర్తి చేసి ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా శుద్ధమైన తాగునీటి అందిం చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

# 18న కేబినెట్‌లో పోలవరం-నల్లమల్లసాగర్‌పై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్టుపై కేబినెట్ సమావేశంలో చర్చించి ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈనెల 18న మేడారంలో జరిగే కేబినెట్ సమావేశ అజెండాలో ఈ అంశాన్ని చేర్చింది. నల్లమలసాగర్‌పై ఏపీని కట్టడి చేసేలా న్యాయపరమైన అంశాలన్నిటినీ దీనిలో చర్చించనుంది. ఇటీవల వేసిన పిటీషన్‌కు విచారణార్హత లేదని సుప్రీంకోర్టు చెప్పడంతో తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే.దీంతో సివిల్ సూట్‌ను పగడ్బందీగా దాఖలు చేసేందుకు రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయించింది. ఏపీ చేపడుతున్న పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడో నిర్ణయించుంది. ఈ క్రమంలో ప్రాజెక్టుకు సంబంధించిన ఆధారాలను సిద్ధం చేసుకుంది. ఇంతకు ముందు పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు ఏపీ ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టు రూపొందించి కేంద్ర జలశక్తిశాఖకు పంపించింది. దీనిపై కృష్ణా, గోదావరి బోర్డులు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ అభ్యంతరం తెలిపాయి. అలాగే పలు గోదావరి పరీవాహక రాష్ట్రాలు కూడా అనేక సందేహాలను లేవనెత్తాయి. ఈ పోలవరం-నల్లమలసాగర్ లింకన ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి మంత్రిని, సీడబ్ల్యూసీని కూడా కలిసి తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. మరోవైపు ఏపీ ఈ లింక్ ప్రాజెక్టు డీపీఆర్‌కు టెండర్లు పిలిచిన విషయం విదితమే. చివరికి ఈ లింక్ టెండర్లను ఏపీ ప్రభుత్వం రద్దు చేసింది. పోలవరం-బరకచర్ల లింక్ ప్రాజెక్టులో మార్పు చేసి బనకచర్ల బదులు నల్లమల సాగర్‌కు నీటిని తరలించేందుకు కొత్త లింక్‌ను ఆంధ్రప్రదేర్ ప్రభుత్వం తెరపైకి తీసుకొచ్చింది.

ఈ లింక్‌లో భాగంగా గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీలను బొల్లాపల్లి రిజర్వా యర్ ద్వారా నల్లమల సాగర్‌కు తరలించనుంది. తెలం గాణ నీటిపారుదల శాఖ ఇంజినీర్లు ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం, ట్రైబ్యునల్ అవార్డులు ఇతర నిబంధనల న్నింటినీ ఉల్లంఘిస్తూ, తెలంగాణ అభ్యంతరాలను ఖాతరు చేయకుండా ఏపీ ఈ లింక్ ప్రాజెక్టు చేపడుతోందని అని ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించడం మినహా మరేదారీ లేదు. పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.58 వేల కోట్లు ఖర్చు అవుతుందని ఏపీ ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసింది. మొదట్లో భావించిన మూడు సెగ్మెంట్లలోనే పనులు చేయను న్నారు. మూడో సెగ్మెంట్‌లో గతంలో అనుకున్నట్లు బొల్లాపల్లి జలాశయం నుంచి బనకచర్ల వరకు కాకుండా బొల్లాపల్లి నుంచి నల్లమలసాగర్ జలాశయం వరకే అది పరిమితం కానుంది. ఇందుకు రూ.9 వేల కోట్లు ఖర్చు అవుతాయని లెక్క.మొదటి, రెండు సెగ్మెంట్లలో ఎలాంటి మార్పు లేదు. తొలి సెగ్మెంట్‌కు (పోలవరం ప్రకాశం బ్యారేజి) రూ.13 వేల కోట్లు ఖర్చు, రెండో సెగ్మెంట్‌కు (ప్రకాశం బ్యారేజి బొల్లాపల్లి)లో బొల్లాపల్లి రిజర్వాయర్ నిర్మించి అక్కడికి పోలవరం నీటిని తరలిస్తారు. దీనికి రూ.36 వేల కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. అయితే ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఈ ప్రాజెక్టుపై ఆశ్రయించడంపై ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో తెలియాలి. బొల్లాపల్లి జలాశయానికి నీళ్ల తీసుకెళ్లి అక్కడి నుంచి వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న నల్లమలసాగర్ జలాశయానికి గోదావరి నీళ్ల తరలించాలనేది కొత్త ప్రణాళిక. అవసరమైతే ఈ జలాలను సోమశిలకూ మళ్లిస్తారు. ఈ ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది.

కాగా, అనుమతులు లేకుండా పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమల సాగర్‌కు లింక్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న విస్తరణ పనులను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తక్షణమే ఈ పనులు ఆపేలా ఆదేశించాలని న్యాయస్థానాన్ని కోరింది. పోలవరం ప్రాజెక్టు విస్తరణ పనులు చేపట్టడం చట్టబద్ధం కాదని, తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రీ ఫీజిబులిటీ రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించటం సమంజసం కాదని తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యం తరం తెలిపింది. అయితే దాఖలు చేసిన పిటీషన్‌కు విచారణార్హత లేదని సుప్రీంకోర్టు చెప్పడంతో తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. దీంతో సివిల్ సూట్‌ను పగడ్బందీగా దాఖలు చేసేందుకు రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయించింది.

## సంక్రాంతి లక్ష్మి



భగ భగల భోగి మంటల్లో
చెడునంతటికి వేద్దాం పాతర
భోగ భాగ్యాలతో చేద్దాం జాతర
దివ్య భవ్యలతో శోభిల్లు భోగి !
ముంగిళ్ళందు రంగవల్లులు
గోమయపు గొబ్బెమ్మలతో
శోభాయమానమై కొలువుదీరే
నవ్య కాంతులతో వెలుగులూరే
శ్రీమహాలక్ష్మి ౖ సిరుల సంక్రాంతి !
శ్రీశైల శిఖరమెత్తు ధాన్యపు
రాశులను జూసి
పల్లె నిండా ఆనందాలు పొరలే
ఆరుగాలం శ్రమ ఫలమే రైతు
లోగిళ్ళకు సిరుల పంట తరలే !
పశు పక్ష్యాదులను పూజించి
పల పుష్పాలతో హారతులద్ది
పొలి చెలకల్లో పొంగల్లు జల్లి
సిరులిచ్చు భూతల్లికి ప్రణమిల్లి
కాచు మమ్మేలు కనుమ గౌరి !

- బోనగిరి పాండురంగ

# సంస్కృతి-సంబరాల సంక్రాంతి

సఖ్యతతో సంతోషాన్ని సహకార వితరణ చేయడమే సంక్రాంతి సం బరం.శాంతి, సౌభాగ్యం, ఐకమత్యం కలగలిసినదే పండుగ. అందరూ పండుగగా వ్యవహరించే ఉత్సవాలు వ్యక్తిగతంగాను, కుటుంబపరంగాను, బంధుగతం గాను జరుపుకుంటూ ఉంటాము. అంతవరకు వున్న కష్టాలు మరచి అందరితో కలసి మెలసి ఆనందం పంచుకునే దినమే పండుగ. ఈ పండుగ క్రమంలో వచ్చే ముఖ్యమైన పండుగలలో సంక్రాంతి ఒకటి. 'సమ్యక్ క్రాంతి' సంక్రాంతి సమ్యక్ అంటే బాగుగా లేదా మ్కెలెన , ఉత్తమమైన అని అర్థం చెప్ప వచ్చును. క్రాంతి అనగా పుట్టుక, జనించుట లేదా వెలిగించుట అనే అర్థాలు చెప్ప వచ్చును. వెరసి సమ్యక్ క్రాంతి అనే పదానికి బాగుగా ఆనందం జనించునది అని అన్వయించు కోవచ్చును. సూర్యుడు తన ప్రయాణంలో ఒక రాశినుండి మరొక రాశిలోకి ప్రవేశించడాన్ని సంక్రమణం లేదా సంక్రాంతి అంటారు.




**భోగిపండుగ :** భోగి పండుగ పేరు చెప్పగానే మనకు స్ఫురించేవి భోగిపళ్ళు, భోగిమంటలు. ఆవుపేడతో పిడకలు తయారుచేసి యజ్ఞదేవతను తలచుకుంటూ, పాపప్రక్షాళన జరిపించమని వేడుకుంటూ, ధర్మమార్గ పయనానికి సమాయత్తమవుతూ మంటలో సూర్యోదయం సమయంలో వీటిని వేస్తారు. పిల్లలు, పెద్దలు అందరూ ఈ మంట చుట్టూ చేరి ఆనందోత్సాహాలలో మునిగిపోతారు. ఈ మంటలలోనే పాతపడిన సామానులను కూడా వేసే సాంప్రదాయం కూడా కనబడుతుంది. నూతనత్వానికి ఆహ్వానం పలకాలంటే పాతదనాన్ని విడనాడాలి. ఈ మంటలు వేదకాలమునాటి ఋషులు తాము సంవత్సరా రంభములో వ్రేల్చిన 'ఆగ్రాహా యణి' హోమాగ్నికి ప్రతిరూపం. హోమ భస్మం మంత్ర సారము, అతి పవిత్రమైనది. మంటలు శాంతించిన తరువాత ఈ హోమ భస్మాన్ని దైవప్రసాదంగా భావించి నుదుటిన ధరిస్తారు. పిల్లలకుకూడా నుదుటి మీద ఉంచి వారి ఆయురారోగ్యాలకై ప్రార్థిస్తారు.

**సంక్రాంతి పండుగ...** రెండవ రోజున సంక్రాంతి పండుగ. పండుగలో ప్రతీ రోజుకు ఒక ప్రత్యేకత ఉంటుంది, వ్యవ హార నియమ నిబంధనలుంటాయి. స్నానాదికాలు ఎలా ఆచరించాలి, ఎటు వంటి పూజలు ఆచరించాలి, ఎటువంటి దానధర్మాలు చేయాలి అనేవి మన శాస్త్రాలు విపులంగా వివరించాయి. ఇవి శారీరిక ధారుఢ్యాన్ని పెంపొందించి, వాతావరణ సమతుల్యత కాపాడుతూ, సమతను పెంపొందిస్తాయి. నువ్వుల నూనెతో అభ్యంగన స్నానం శారీరిక రుగ్మతలను నివారిస్తుంది. నువ్వులు సేవించటం వలన ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. ఈరోజు జరిపే



శాంతి హోమాలు, మృత్యుంజయ హోమాలు, అభిషేకాలు, వివిధ ౖదేవారాధలు ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించి, భగవదానుగ్రహానికి తోడ్పతాయి. పితృదేవత స్మరణ వారి అఖండ ఆశీర్వచనానికి దోహదం చేస్తాయి. మన పెద్దలు మనకిచ్చిన జన్మకు కృతజ్ఞత ప్రకటించటం ప్రతీ ఒక్కరి కర్తవ్యం. వారిని స్మరిస్తూ తగిన విధంగా తర్పణాలు విడవటం, వారి జ్ఞాపకార్థం దాన ధర్మాలు చేయటం శాస్త్ర విధి. పరమేశ్వరుడు అభిషేక ప్రియుడు. సుగంధ ద్రవ్యాలతో, పంచామృతములతో చేసే అభిషేకాలకు చక్కటి ఫలితాలుం టాయి. గొబ్బిళ్ళ సందడి సంక్రాంతి పండుగల వేడుకలో మరొక ప్రధానమైనది. కన్నె పిల్లలు చక్కటి వస్త్ర ధారణతో, తమకు కలిగిన ఆభరణాలతో చూడచక్కగా అలంకరించు కుంటారు. తెలుగుదనం ఉట్టి పడే కన్నె పిల్లలను చూచి కుటుంబ సభ్యులు మురిసి పోతారు. వివాహ వయస్సుకు వచ్చినారని చెప్పకనే చెబుతారు. పెద్దవారికి ఇది ఒక హెచ్చరిక లాటిది. ఆవుపేడతో గుండ్రముగా బంతులవలె తయార ుచేసి, ఇంటి ముంగిటి రంగవల్లుల



మధ్య అమరుస్తారు. వాటిపై బంతి పూవులు, ఇతర రంగురంగుల పూలను అలంకరించి, వాటి చుట్టూ తన తోటి వారితో, స్నేహితులతో వలయాకారంగా తిరు గుతూ, గొబ్బి పాటలు పాడుతూ,లయబద్ధంగా చప్పట్లు చరుస్తూ తిరుగుతారు. ఇది సంధ్యాసమయంలో జరిగే కనుల పంట. చూచినవారిదే భాగ్యం. మహాలక్ష్మి ౖకి ప్రీతి పాత్రమైనది. ఈ విధంగా చేయటం వలన కన్నెపిల్లలకు త్వరలోనే చక్కటి వరుడు లభించి వివాహం జరుగుతుందని విశ్వాసం. విజ్ఞాన శాస్త్ర పరంగా కూడా ఇది ఎంతో మంచిది. అనేక రకాల క్రిమి సంహారకంగా ఉపయోగపడు తుంది. ప్రతీ ఇంటి ముంగిట దర్శనమిచ్చే గొబ్బిళ్ళు స్వాగతం పలుకుతూ, అసలు సిస్కలెన పండుగ వాతావరణాన్ని తలపిస్తుంది.

**కనుమ...**మూడవ రోజు పండుగ కనుమ పండుగ. కనుమ నాడు మినుము తినాలంటారు. అందుకే ఆవునేతితో తయారు చేసిన మినపసున్నెలు,బెల్లం గారెలు వంటిని తయారు చేసుకుంటారు. నోరూరించే పదార్థాలు జిహ్వాను మరింత పెంచగా మానసిక సంతృప్తితో కడుపారా ఆస్వాదిస్తారు. వ్యవసాయదారులు తమ తమ పశువులను అలంకరించి వాటిని స్వేచ్ఛగా తిరిగేలా చేస్తారు. బలవర్ధకమైన దాణావేసి విశ్రాంతిగా ఉండేలా చేస్తారు. వ్యవసాయ క్షేత్రములో వాటి అవసరం లేకుండా పంటలు పండవు. నాగరిక ప్రపంచములో యంత్ర వినియోగం ఎక్కువైనప్పటికి, పశువుల వినియోగం లేకుండా సాగదు. మనకు జీవనాన్ని, జీవితాన్ని ఇచ్చిన ప్రతీ ప్రాణిని గౌరవించాలనే సత్సాంప్రదాయము మనది. కనుమ నాడు కాకి కూడా కదలదు అనే నానుడి ప్రచారంలో ఉంది. శాస్త్రపద్ధతిలో ఆలోచిస్తే దీనికి తగిన కారణం కనబడుతుంది. దైనందిన కార్యక్రమాలకు దూరంగా ఉంటూ, కుటుంబ సభ్యులతో కలసి మెలసి ఆనందంగా జీవించటానికి అవకాశం కల్పించేవే కొన్ని కట్టుబాట్లు, ఆచారవ్యవహారాలు. బయటకు వెళ్ళకోడదు అనే నియమం పెడితే చక్కగా ఇంటి వద్దే వుండి సంతోషంగా గడుపుతారని దీని ముఖ్యోద్దేశము. ఇంటిని అలంకరించిన మామిడి తోరణాలు, నూతన వస్త్ర ధారణలు, వాకిట భోగి మంటల వింత శోభలు, నట్టింట్లో నిండు గర్భిణిలా ధాన్యపు గాదెలు, వాకిట్లో హరిదాసులు ఆలపించే హరిభజనలు, తోటల్లో కోడిపందేలు, పెరట్లో పశువు అలంకారాలు, అత్తింట్లో అల్లుడుగారు ఎక్కే అలకపాన్పు, వంటింట్లో అత్తగారు చేసే నేతి అరిసె ఘుమఘుమలు, అంగట్లో వస్త్ర సంబరాలు, ఆలయాలలో దైవ పూజలు, ముంగిట్లో వయ్యారి భామలు దిద్దే ముత్యాల రంగవల్లులు, రంగవల్లులపై శోభిల్లే గొబ్బిళ్ళు, దాన ధర్మాల తృప్తిపొందిన దానగ్రహీతలు....కలగలసి మన సంక్రాంతి.

- డా. దేవుపల్లి పద్మజ

## పోలిక వద్దు, ప్రేరణ ముద్దు !

వ్యథ

**ప్రశ్న:** నా జాతకం బాగా లేదు. నా జీవితం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉంది. 30 ఏళ్ళు వస్తున్నా జీవితంలో జీవితంలో నిలదొక్కుకోలేక పోతున్నాను.నాతో పాటు చదువుకున్న వారు అంతా చాలా మంచి ఉద్యోగాలలో స్థిరపడ్డారు. మంచి జీవితాన్ని అనుభవిస్తున్నారు. పదో తరగతి పరీక్షల్లో నా జవాబులు కాపీ కొట్టిన నా స్నేహితురాలు ఒకామె సివిల్స్ పాలయ్యింది. నేను బి టెక్ చదివాను. రెండు కంపెనీలలో ఉద్యోగం వచ్చినా తగిన జీతం రానందున మానేశాను. తరువాత ఎన్ని ప్రయత్నాలు చేసినా మంచి ఉద్యోగం దొరకడం లేదు. మా అమ్మ నా కోసం ఉపవాసాలు, పూజలు చేసినా దేవుడు దయ చూపడం లేదు.దేవుడు నన్ను మాత్రమే ఎందుకు విస్మరిస్తున్నాడో అర్థం కావడం లేదు. ఇవన్నీ తలుచుకుంటే మనసు వికలం అవుతోంది.రాత్రుల్లో తలుచుకుంటే నిద్ర పట్టడం లేదు. పీడకలలు వస్తున్నాయి. అందరి ముందు తల వంచుకుని బ్రతకడం కంటే ఆత్మ హత్య చేసుకోవడం మేలనిపిస్తోంది. అందరిలా నేను మంచి స్థాయికి చేరుకోవడానికి మంచి మార్గం చెప్పండి.

– ఒక సోదరి హైదరాబాద్

**జవాబు:** అమ్మా, మీ బాధ నిజమే, అలా అనిపించడం మీ బలహీనత కాదు. ఫలితం రాకపోతే మనసు విరిగి పోవడం సహజం. అయితే ప్రాణం, ఉద్యోగం, జీతం, స్థాయి కంటే అమూల్యమైనది. మీ సమస్యలు శాశ్వతం కాదు. ఇది మీ జీవితానికి ఫుల్ స్టాప్ కాదు, ఒక కామా మాత్రమే అని గుర్తించండి. మొదట ఇతరులతో పోల్చు కోవడం మానేయండి. పోలిక మన ఆనందాన్ని చంపుతుంది. మన శక్తిపై నమ్మకాన్ని తగ్గిస్తుంది. అదే ఇతరుల విజయాన్ని ప్రేరణగా తీసుకుంటే మనలో నిద్రిస్తున్న సామర్థం మేల్కొంటుంది. వాళ్ల ఎక్కడ ఉన్నారో చూడటం మానేసి, వాళ్ల ఎలా అక్కడికి చేరారు అన్నది గమనించండి. పోలిక అసూయను పుడుతుంది, అసహనాన్ని పెంచుతుంది. ప్రేరణ ఆశను పెంచుతుంది, దారి చూపుతుంది.అందుకే 'పోలిక వద్దు, ప్రేరణ ముద్దు' అంటారు. దేవుడు మిమ్మల్ని విస్మరించాడని అనుకోవద్దు. కొన్నిసార్లు దేవుడు మనల్ని బలంగా తయారుచేయడానికి ఆలస్యం చేస్తాడు. మీ అమ్మ చేసిన పూజలు వృథా కావు. అవి మీకు ధైర్యంగా నిలబడే శక్తిగా మారతాయి. సమాజంలో ఏ ఇద్దరు వ్యక్తుల జీవిత మార్గం ఒకటిగా ఉండదు. తెలివి, అవకాశాలు, నేపథ్యం, సమయం అన్నీ అందరికీ ఒకేలా ఉండవు.మీ బలాలు, నైపుణ్యాలను నిజాయితీగా గుర్తించండి. దొరికిన ఉద్యోగాన్ని చిన్నదిగా చూడకండి. అనుభవం, నైపుణ్యం సంపాదించు కుంటూ ముందుకు సాగండి. అవసరమైతే కెరీర్ కౌన్సెలర్‌తో కలవండి. ఆత్మహత్య భావం, నిద్రలేమి, పీడకలలు ఉంటే వైద్య సహాయం తీసుకోవడం తప్పు కాదు.



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

## రంగవల్లి

21 చుక్కలు, మధ్య చుక్క 11 వచ్చే వరకు



-సుధారాణి
మలక్‌పేట్






24 చుక్కలు
8 వరుసలు
అటు ఇటు వదిలి
8 వరకు



- శాంతి సర్వా
సరూర్‌నగర్



29 చుక్కలు 5 వరుసలు 21 చుక్కలు 4 వరుసలు13 చుక్కలు 4 వరుసలు 5 చుక్కలు 4 వరుసలు రథం ఆకారంలో పెట్టుకోవలెను

## పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కలయిక



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ స్థాపించిన 'పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్', ప్రముఖ నిర్మాణ సంస్థ 'పీపుల్ మీడియా ఫ్యాక్టరీ' తో చేతులు కలిపిన విషయం విదితమే. ఈ రెండు సంస్థలు కలిసి గొప్ప చిత్రాలను ప్రేక్షకులను అందించడానికి సిద్ధమవుతున్నాయి. గతంలోనే ఈ సంస్థల మధ్య కథలకు సంబంధించిన చర్చలు జరిగాయి. తాజాగా మరోసారి పవన్ కళ్యాణ్, నిర్మాత టీజీ విశ్వప్రసాద్ కలిసి రాబోయే ప్రాజెక్టులపై చర్చించారు.పవన్ కళ్యాణ్, టీజీ విశ్వప్రసాద్ భేటీ గురించి సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఖపవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ స్పందిస్తూ.. "భోగి శుభ సందర్భంగా కొత్త ఆరంభాల స్ఫూర్తిని సూచిస్తూ, రాబోయే ప్రాజెక్టులపై గతంలో జరిగిన చర్చలను కొనసాగిస్తూ, శ్రీ పవన్ కళ్యాణ్ గారు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ ని కలిసి మరింత విస్తృతంగా చర్చించారు." అని తెలిపింది.పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ ట్వీట్ కి నిర్మాత టీజీ విశ్వప్రసాద్ బదులిస్తూ.. "కథలపై చర్చించడానికి మాకు అవకాశం కల్పించినందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇది మాకు ఎంతో విలువైనది. ప్రేక్షకులకు బలమైన, అర్థవంతమైన, ప్రభావవంతమైన కంటెంట్‌ను అందించేందుకు ఖపవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ఖితో కలిసి పనిచేయడం గౌరవంగా భావిస్తున్నాము. ఈ కలయిక మాకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ అద్భుత ప్రయాణం కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నాము." అని తమ సంతోషాన్ని పంచుకున్నారు.

## తెర

## 'మన శంకర వరప్రసాద్‌గారు' సెలబ్రేషన్



మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి మెగా బ్లాక్ బస్టర్ ఖిమన శంకర వర ప్రసాద్ గారుఖి విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో అలరించారు. థాంక్ యూ మీట్ లో డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సంక్రాంతిని కూడా నాకు ఇంత మెమొరబుల్‌గా చేసిన ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులందరికీ థాంక్యూ సో మచ్. మళ్లీ మళ్లీ ఇలాంటి మంచి సినిమాలు తీసి మీకు ఆనందాన్ని ఇచ్చి దాని ద్వారా కృతజ్ఞతలు తెలియజేసుకుంటానుఈ సినిమాకి నిర్మాతలుగా చేసిన సాహు నా ఫ్రెండ్. తను తన ఫెయిల్యూర్ వచ్చిన సక్సెస్ వచ్చిన ఒకేలా ఉంటాడు. ఇంత పెద్ద బడ్జెట్‌ని ఇంత స్టార్ కాస్ట్ ఇచ్చి సినిమాని ఒక అద్భుతంగా నిర్మించారు.ఈ సినిమాకి మరో ప్రొడ్యూసర్ సుస్మిత గారు. నేను ప్రతి సినిమా సక్సెస్ కి జోన్ అవుట్‌లో ఉంటా. ఇంతపెద్ద సక్సెస్ కొట్టానా అనే జోన్ అవుట్‌లో ఉంటా. సుస్మిత గారు కూడా అలాంటి జోన్ అవుట్‌లో కనిపించారు. మీడియా మిత్రులు అందరికీ ధన్యవాదాలు. ప్రతి మీడియా మీడియా సోదరుడు నాకు ఎంతగానో ప్రోత్సహించారు. వాళ్ళ పాజిటివ్ ఎనర్జీలను మర్చిపోలేను. అందరికీ పేరుపేరునా ధన్యవాదా.ప్రొడ్యూసర్ సాహు గారపాటి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. మెగాస్టార్ తో సినిమా చేస్తున్నాం అన్నప్పుడు నేను నమ్మలేకపోయాను. ప్రొడ్యూసర్ సుస్మిత కొణిదెల మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు సినిమా ప్రేక్షకులు చిత్రానికి బ్రహ్మరథం పట్టారు. కలెక్షన్స్ టాక్ రెస్పాన్స్ అద్భుతంగా వుందిమ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ మాట్లాడుతూ.. నేను వచ్చి పాతికేళ్ళు. ఇది నాకు ఒక సిల్వర్ జూబ్లీ. ఈ సిల్వర్ జూబ్లీలో మెగాస్టార్ చిరంజీవి గారితో ఒక బ్లాక్ బస్టర్ సినిమా చేసి నిలబడడం నాకు ఎంతో ఆనందంగా ఉంది.

## 'రాజా సాబ్' ఇష్టపడి చూస్తున్నారు !



- మారుతి

టాలీవుడ్ సంక్రాంతి పండుగ సీజన్ లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా ప్రేక్షకుల ఆదరణ దక్కించుకుం టోంది రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్" మూవీ. ఈ సినిమా రిలీజైన 4 రోజుల్లో 201 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లను వరల్డ్ వైడ్ సొంతం చేసుకుంది. ఫ్యామిలీ ఆడియెన్స్, పిల్లలు మూవీని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. వర్సటైల్ పర్ ఫార్మెన్స్ తో ప్రభాస్ చేసిన వన్ మ్యాన్ షో, హారర్ ఫాంటసీ జానర్ లో ఒక కొత్త వరల్డ్ క్రియేట్ చేసిన డైరెక్టర్ మారుతి టేకింగ్. అన్ కాంప్రమైజ్డ్ గా గ్లోబల్ సినిమా స్థాయిలో ప్రొడ్యూస్ చేసిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మేకింగ్ ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో "రాజా సాబ్" సక్సెస్ హ్యాపీనెస్ ను ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూ లో షేర్ చేసుకున్నారు డైరెక్టర్ మారుతి. "రాజా సాబ్" సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ దక్కుతోంది. సంక్రాంతి హాలీడేస్ బిగిన్ కాకముందే ఈ సినిమా 200 కోట్ల రూపాయల మార్క్ టచ్ చేయడం హ్యాపీగా ఉంది. మా సినిమా ప్రేక్షకులకు నచ్చడం వల్లే బాక్సాఫీస్ వద్ద ఇంత హ్యూజ్ నెంబర్స్ క్రియేట్ చేస్తోంది. ఈ సంక్రాంతి హాలీడేస్ లో మరింతగా మా మూవీకి ప్రేక్షకాదరణ దక్కుతుందని ఆశిస్తున్నాం. సైకలాజికల్ ఎలిమెంట్స్ తో కొత్త పాయింట్ చూపించాం కాబట్టి ప్రేక్షకులకు రీచ్ కావడానికి కొంత టైమ్ పడుతుందని ముందే అనుకున్నాం. ప్రభాస్ గారు కూడా ప్రశాంతంగా ఉండు డార్లింగ్, మనం కొత్త ప్రయత్నం చేశాం. కొంత టైమ్ పడుతుంది ఆడియెన్స్ కు చేరడానికి అని చెప్పారు.

## 'కొత్త మలుపు' మూవీ ఫస్ట్ లుక్ లాంచ్



సంక్రాంతి పండుగను పురస్కరించు కుని ప్రేక్షకులకు ప్రత్యేక కానుకగా"కొత్త మలుపు సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ప్రముఖ గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా, భైరవి అర్ధ్యా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై తెరకెక్కుతోంది. శివ వరప్రసాద్ కేశనకుర్తి దర్శకత్వంలో, తాటి బాలకృష్ణ నిర్మాణంలో రూపొందుతున్న ఈ సినిమాలో సీనియర్ నటులు రఘు బాబు, పృధ్వి, ప్రభావతి తదితరులు కీలక పాత్రల్లో కనిపించను న్నారు. దర్శకుడు శివ వరప్రసాద్ కేశనకుర్తి మాటల్లో.. రొమాంటిక్ లవ్ సస్పెన్స్‌తో పాటు హాస్యరసాన్ని కలగలిపి ఈ చిత్రాన్ని రూపొందించాం. ఆకాష్-భైరవి జోడీ చాలా చక్కగా కుదిరింది. వీరు బావ-మరదలుగా నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఫస్ట్ లుక్ విడుదల చేశాం. త్వరలోనే సినిమా విడుదలకు సిద్ధమవుతాం. అని చెప్పారు.నిర్మాత తాటి బాలకృష్ణ మాట్లాడుతూ.. ఈ మూవీని పూర్తిగా విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిస్తున్నాం. గ్రామీణ నేపథ్యంతో, ప్రేమ-సస్పెన్స్-కామెడీ మేళవింపుతో రూపొందుతున్న "కొత్త మలుపు ఫస్ట్ లుక్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

## 'అనగనగా ఒక రాజు' బ్లాక్ బస్టర్



ఈ సంక్రాంతిని నవ్వుల పండుగలా మార్చడానికి 'అనగనగా ఒక రాజు' చిత్రంతో థియేటర్లలో అడుగుపెట్టారు స్టార్ ఎంటర్‌టైనర్ నవీన్ పొలిశెట్టి. మూడు వరుస ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయా లలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి కథానాయకుడిగా నటించిన ఈచిత్రాన్ని.. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథానాయిక. మిక్కీ జె మేయర్ సంగీతం అందించారు. భారీ అంచనాలతో సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'అనగనగా ఒక రాజు' చిత్రం.. మొదటి ఆట నుంచే అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంది. కడుపుబ్బా నవ్వించడమే కాకుండా, చివరిలో భావోద్వేగ సన్నివేశాలతో హృదయా లను హత్తుకొని.. అసలు సిసలైన పండగ సినిమాలా ఉందని 'అనగనగా ఒక రాజు' చూసిన ప్రతి ఒక్కరూ అభిప్రాయపడు తున్నారు. మొదటి షో నుంచే 'అనగనగా ఒక రాజు' సినిమాకి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతుండ టంతో.. తాజాగా సక్సెస్ ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర బృందం, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు తమ సంతోషాన్ని పంచుకుంది. స్టార్ ఎంటర్‌టైనర్ నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.."ముందుగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. ఓవర్సీస్ లో ప్రీమియర్ షోల నుంచే అద్భుతమైన స్పందన లభించింది. థియేటర్‌లో ప్రతి ఒక్కరూ సినిమాని ఎంతగానో ఎంజాయ్ చేస్తున్నారు.

## కృష్ణారెడ్డి 43వ సినిమా 'వేదవ్యాస్'



తెలుగు చిత్ర పరిశ్రమలో హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్‌తో ఎన్నో ఘన విజయాలను అందించిన దిగ్దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి 43వ సినిమా "వేదవ్యాస్". ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత కె.అచ్చిరెడ్డి సమర్పణలో సాయిప్రగతి ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ వ్యాపారవేత్త, పొలిటీషియన్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో సౌత్ కొరియా నటి జున్ హ్యున్ జీ హీరోయిన్ గా నటిస్తుండటం విశేషం. బుధవారం నిర్మాత కె.అచ్చిరెడ్డి బర్త్ డే పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం ఆయన పుట్టినరోజు వేడుకలతో పాటు "వేదవ్యాస్" హీరో పిడుగు విశ్వనాథ్ ను పరిచయం చేశారు. నటుడు సాయికుమార్ మాట్లాడుతూ అచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి గారి సినిమాలో నేను నటించడం ఇదే తొలిసారి. అయితే వారి ఫస్ట్ డబ్బింగ్ మూవీ సూర్య ది గ్రేట్ కు నేనే డబ్బింగ్ చెప్పాను. అప్పటినుంచి వారితో మంచి అనుబంధం ఉంది. అయితే చాలాసార్లు వారి మూవీస్ కు డబ్బింగ్ చెప్పాను గానీ ఎందుకో నటించడం కుదరలేదు. ఈ చిత్రంతో నాకు ఆ అవకాశం రావడం సంతోషంగా ఉంది. "వేదవ్యాస్" సినిమాలో వేద నారాయణ అనే మంచి క్యారెక్టర్ లో నటిస్తున్నాను. నాలెడ్జ్ ఈజ్ డివైన్ అంటారు.

15-1pg10exH.qxd:15-1pg10exH.qxd 1/1/02 6:43 AM Page 1





## డబ్ల్యూపిఎల్‌లో హార్మన్‌ప్రీత్ ఛేజింగ్

### గుజరాత్‌పై ముంబయి విజయం

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2026లో హార్మన్‌ప్రీత్ మాస్టర్ క్లాస్ ముంబై ఇండియన్స్‌ను అత్యధిక విజయవంతమైన ఛేజింగ్‌కు నడిపించింది. డబ్ల్యూయపీఎల్‌లో ముంబై ఇండియన్స్ వరుసగా ఎనిమిదోసారి గుజరాత్ జెయింట్స్‌ను ఓడించింది. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముంబై గుజరాత్ పై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. పవర్‌ప్లేలో ప్రస్తుత ఛాంపియన్లు 37/2తో పోరాటం చేస్తుండగా, మధ్యలోకి వెళ్లిన హార్మన్ అద్భుతమైన బ్యాటింగ్‌ను ప్రదర్శించింది. ఆమె ఇన్నింగ్స్‌లో 43 బంతుల్లో 7 బౌండరీలు, 2 సిక్సర్లతో అజేయంగా 71 పరుగులు చేసింది. అమన్‌జోత్ కౌర్ 26 బంతుల్లో 7 బౌండరీలతో 40 పరుగులు చేసింది. తరువాత నికోలా కారీ 23 బంతుల్లో అజేయంగా 38 పరుగులు చేసింది. ఇందులో రేణుకా ఠాకూర్ వేసిన 16వ ఓవర్‌లో 20 పరుగులు కూడా ఉన్నాయి.

ఈ రోజు ప్రారంభంలో, ముంబై ఇండియన్స్ టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకుంది. గుజరాత్ జెయింట్స్ వారి 20 ఓవర్లలో 192/5 పరుగులు చేయడంతో ఈ నిర్ణయం ఎదురుదెబ్బ తగిలినట్లు అనిపించింది. కనికా అహుజా 18 బంతుల్లో 35 పరుగులు చేయగా, జార్జియా వేర్‌హామ్ 33 బంతుల్లో 43 అజేయంగా, భారతి ఫుల్మాలి 15 బంతుల్లో 36 పరుగులు చేసి జెయింట్స్ స్కోరును 190 దాటించారు. ముంబై ఇండియన్స్ విజయంతో గుజరాత్ జెయింట్స్‌పై జరిగిన మ్యాచ్‌లలో వారి ఎనిమిదో విజయం నమోదైంది.

### హాకీ ఇండియా లీగ్‌లో..

## బెంగాల్ టైగర్స్ హ్యాట్రిక్

### తమిళనాడు డ్రాగాన్స్‌పై 5-3 తో గెలుపు

**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎల్)-2025-26లో జరిగిన మ్యాచ్‌లో జుగ్‌రాజ్ సింగ్ హ్యాట్రిక్‌తో బెంగాల్ టైగర్స్ తమిళనాడు డ్రాగన్స్‌ను ఓడించింది. ఫలితంగా 53 తేడాతో విజయం సాధించిన తర్వాత బెంగాల్ టైగర్స్ పాయింట్ల పట్టికలో నాల్గవ స్థానానికి ఎగబాకింది. సుఖ్‌జీత్ (33వ నిముషం), అభిషేక్ (55) చేసిన గోల్స్ టైగర్స్‌ను విజేతగా నిలబెట్టడంలో సహాయపడ్డాయి. డ్రాగన్స్ తరపున అద్రోహిత్ ఎక్కా (36), థామస్ సోర్స్‌బై (48), బ్లేక్ గోవర్స్ (51) గోల్స్ చేశారు. డిఫెండింగ్ ఛాంపియన్స్ బెంగాల్ టైగర్స్ అభిషేక్ ఉల్లంఘన కారణంగా 11వ నిమిషంలో తమిళనాడు డ్రాగన్స్ పెనాల్టీ స్ట్రోక్ ఇచ్చింది. గత ఎడిషన్‌లో టాప్ స్కోరర్ అయిన జుగ్‌రాజ్ సింగ్, గోల్‌పోస్ట్‌లో లెజెండరీ డేవిడ్ హార్టేపై వత్తిడి తెచ్చి గోల్ చేశాడు. రెండో క్వార్టర్ గోల్



లేకుండా ముగిసినప్పటికీ, డ్రాగన్స్ గోల్ చేసి సమం చేయడానికి తమ శాయశక్తులా ప్రయత్నించింది. చివరికి సుఖ్జీత్ సమర్థవంతంగా ఎదుర్కొని గోల్ చేయడంతో టైగర్స్ స్కోరు 2-0కి చేరుకుంది. 36వ నిమిషంలో అద్రోహిత్ పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్ చేయడంతో డ్రాగన్స్ ముందంజ వేసినప్పటికీ, క్వార్టర్ టైగర్స్ కే చెందింది. జుగ్రాజ్ సింగ్ వరుసగా (43, 45) రెండు హ్యాట్రిక్ గోల్స్ చేశాడు. దీనితో టైగర్స్ 4-1 ఆధిక్యంలో నిలిచింది. కానీ చివరి క్వార్టర్‌లో డ్రాగన్స్ సోర్స్‌బీ, గోవర్స్ ద్వారా (48, 51) రెండు గోల్స్‌తో పుంజుకోవడానికి వీలు కల్పించినా వారు దానిని వృధా చేశారు. 55వ నిమిషంలో పెనాల్టీ కార్నర్ ద్వారా అభిషేక్ గోల్ చేయడంతో టైగర్స్ విజయంలో కీలకమైంది.

# కోహ్లీ నం.1



**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్ ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ విరాట్ కోహ్లీ రోహిత్ శర్మను వెనక్కి నెట్టి నంబర్ 1 స్థానాన్ని తిరిగి పొందాడు. కోహ్లీ తొలిసారిగా అక్టోబర్ 2013లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. తొలి వన్డేలో న్యూజిలాండ్ మ్యాచ్‌లో 91 బంతుల్లో 93 పరుగులు చేసిన కోహ్లీ ఆతిథ్య జట్టు లక్ష్యాన్ని ఛేదించడానికి సహాయపడ్డాడు. అలాగే న్యూజిలాండ్‌పై ఈ వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించిన తర్వాత రోహిత్ శర్మ 3వ స్థానానికి పడిపోయాడు. ఆల్ రౌండర్ డారిల్ మిచెల్ తొలి వన్డేలో 84 పరుగులతో అత్యధిక రేటింగ్‌ను సాధించడం ద్వారా ఈ ర్యాకింగ్స్‌లో ఎగబాకాడు. డెవాన్ కాన్వే 3 మెరుగుపరుచుకుని 29వ స్థానానికి చేరాడు. బౌలర్ల ర్యాంకింగ్‌లో మహమ్మద్ సిరాజ్ అద్భుత ప్రదర్శనతో 5 ఎగబాకి 15వ స్థానానికి చేరుకుని బంగ్లాదేశ్‌కు చెందిన మెహిదీ హసన్ మీరాజ్‌తో సమంగా ఉన్నాడు. భారత్‌పై 4 వికెట్లు పడగొట్టి తన కెరీర్‌లో అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శనను సాధించడంతో పేసర్ కైల్ జామిసన్ 27 స్థానాలు ఎగబాకి భారత బౌలర్ అర్ష్‌దీప్ సింగ్‌తో 69వ స్థానాన్ని పంచుకున్నాడు. ఇక యాషెస్ సిరీస్ ముగిసిన తర్వాత పలువురు ఆస్ట్రేలియన్ ఆటగాళ్ళు తమ స్థానాలను మెరుగుపరుచుకున్నారు, ఇంగ్లాండ్‌తో జరిగిన హై ప్రొఫైల్ టెస్ట్ సిరీస్‌లో ట్రావిస్ హెడ్ టాప్ స్కోరర్‌గా నిలిచిన తర్వాత ఏడు ఎగబాకి మూడవ స్థానానికి, పాకిస్థాన్‌తో జరిగిన సిరీస్‌ను డ్రాగా ముగించిన టీ20లో శ్రీలంక ప్లేయర్ వానిందు హసరంగా ఈ బౌలర్ ర్యాంకింగ్స్‌లో 3 ఎగబాకి 2వ స్థానానికి చేరుకున్నాడు. ఆల్ రౌండర్ల జాబితాలో, సైమ్ అయూబ్ ఒక స్థానం దిగజారగా, జింబాబ్వేకు చెందిన సికందర్ రజా తిరిగి అగ్రస్థానాన్ని పొందాడు.

వన్డే ర్యాంకులో 3కు పడిపోయిన రోహిత్

## ఇండియా ఓపెన్‌లో ఓటమితో సింధు నిష్క్రమణ

### రెండో రౌండ్‌కు ప్రణయ్, శ్రీకాంత్

న్యూఢిల్లీ: యోనెక్స్ సన్‌రైజ్ ఇండియా ఓపెన్-2026 ప్రారంభ రోజున ప్రపంచ మాజీ ఛాంపియన్, భారత్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు ఓటమితో టోర్నీ నుండి నిష్క్రమించింది. అదే సమయంలో హెచ్ఎస్ ప్రణయ్, కిదాంబి శ్రీకాంత్ యువ ప్రత్యర్థులను అధిగమించి పురుషుల సింగిల్స్‌లో రెండవ రౌండ్‌కు చేరుకున్నారు.



సొంతగడ్డపై బుధవారం జరిగిన ఈ టోర్నీలో సింధు తొలి రౌండ్‌లోనే ఓడిపోయింది. ఇది ఆమె అతి తక్కువ ఓటమిలలో ఒకటి. ఆమె వియత్నాంకు చెందిన గుయెన్ థుయ్ లిన్ చేతిలో 20-22, 21-12, 21-15 తేడాతో ఓటమిపాలైంది. అంతకుముందు మలేషియా ఓపెన్ 2026లో సెమీఫైనల్‌కు చేరుకున్నప్పటికీ, అక్కడ కూడా ఓటమి పాలైంది. ఇప్పు డు ఇండియా ఓపెన్‌లో ఈతొలి రౌండ్ ఓటమి ఆమెకు పెద్ద షాక్ ఇచ్చినట్లయింది. ఇక మాజీ ఛాంపి యన్ శ్రీకాంత్ భారత్‌కే చెందిన ఎం తరుణ్‌ను 15-21, 21-6, 21-19 తేడాతో మొదటి రౌండ్ పోరులో ఓడించాడు. తొలి గేమ్‌ను వదులుకున్న తర్వాత, శ్రీకాంత్ రెండవ గేమ్‌లో 53 నిమిషాల్లో విజయాన్ని సాధించాడు. అలాగే ప్రపంచ మూడో నంబర్ ఆటగాడు ఆండర్స్ ఆంటోన్సెన్ వైదొలగడం తో ప్రణయ్ ఆలస్యంగా డ్రాలోకి ప్రవేశించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. 33 ఏళ్ల ఈ ఆటగాడు హాంకాంగ్‌కు చెందిన లీ చెయుక్ యియును 22-20, 21-18 తేడాతో ఓడించాడు. ప్రపంచ ర్యాంక్‌లో 38వ స్థానంలో ఉన్న ప్రణయ్‌ఓపెనర్‌లో వరుసగేమ్‌లలో మ్యాచ్‌ను ముగించి 2 గేమ్ పాయిం ట్లను కాపాడుకున్నాడు. ఇక మహిళల సింగిల్స్‌లో భారత్ తరపున పోటీలో ముందంజ వేసిన ఏకైక మహిళ మాళవిక బన్సోడ్. చైనీస్ తైపీకి చెందిన పై యు పో ను 21-18, 21-19 తేడాతో ఓడించింది.

## మహిళల ప్రీమియర్ లీగ్‌లో వికెట్ల స్టార్స్

భారత్ నుండి శిఖా



**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్)-2026 మూడో ఎడిషన్ ప్రస్తుతం ఉత్కంఠభరితంగా సాగుతోంది. భారత్‌లోని కొన్ని ట్రాక్‌లపై బౌలింగ్ చేయడం కష్టంగా ఉటుంది. స్పిన్నర్లు సాధారణంగా నెమ్మదిగా, తక్కువ ఉపరితలాల నుండి కొంత డ్రిఫ్ట్ మరియు స్పిన్ పొందుతారు, అయితే పేసర్లు కొన్ని సందర్భాల్లో బ్యాటర్లను వేగవంతం చేయడానికి, కొత్త బంతితో స్వింగ్ పొందడానికి వేగాన్ని ఉపయోగిస్తారు. ఈ నేపధ్యంలో డబ్ల్యూపిఎల్‌లో అత్యధితక వికెట్లు తీయడం చాలా కృతరం. డబ్ల్యూపిఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన టాప్ 5 బౌలర్లు విదేశీయులే ఉన్నారు. ముంబై ఇండియన్స్ జట్టులో హేలీ మాథ్యూస్ అత్యంత ముఖ్యమైన ప్లేయర్లలో ఒకరిగా ఉంది. కీలకమైన సమయాల్లో బ్యాటింగ్ మరియు బంతితో ఆమె ద్వంద్వ ప్రదర్శనలు ఇచ్చి జట్టును అనేక సందర్భాల్లో ఇబ్బందుల నుండి బయట పడేసింది. 29 ఇన్నింగ్స్‌లలో 17.56 సగటుతో 41 వికెట్లు పడగొట్టింది. ఆమె అత్యుత్తమ బంతి ప్రదర్శన సీజన్ 2025లో వచ్చింది. ఆమె పది ఇన్నింగ్స్‌లలో 18 వికెట్లు పడగొట్టింది. (ముంబై ఇండియన్స్) ముంబై ఇండియన్స్ విజయానికి కారకులైన వారిలో అమేలియా కెర్ ఒకరు. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ 29 ఇన్నింగ్స్‌లలో 18 కంటే తక్కువ సగటుతో మరియు7.64 ఎకానమీ రేటుతో మొత్తం నలభై వికెట్లు పడగొట్టింది. అలాగే ఇంగ్లాండ్ కు చెందిన స్పిన్నర్ సోఫీ ఎక్లెస్టోన్ యూపీ వారియర్జ్ తరపున మూడు సీజన్లలో 3వ అత్యధిక వికెట్లుతీసిన బౌలర్‌గా కొనసాగుతోంది. ఆమె 25 ఇన్నింగ్స్‌లలో 18.38 సగటు మరియు 16.50 స్ట్రైక్ రేట్‌తో మొత్తం 36 వికెట్లు పడగొట్టింది. ఆమె బంతితో అత్యుత్తమ నాణ్యత ఏమిటంటే, ఆమె ఎకానమీ రేటు ఏడు కంటే తక్కువగా ఉంది. భారత్ విషయానికొస్తే ఇక శిఖా పాండే బ్లూ బ్రిగేడ్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా 27 ఇన్నింగ్స్‌లలో 23.20 సగటుతో మరియు 20 స్ట్రైక్ రేట్‌తో ఏడు కంటే తక్కువ ఎకానమీ రేటుతో 30 వికెట్లు పడగొట్టింది. ఆమె ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో ఫ్లైట్ లెఫ్టినెంట్ (ప్రస్తుతం స్క్వాడ్రన్ లీడర్) కూడా. ఈ ప్రత్యేకత ఆమెను ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ మరియు జాతీయ క్రికెటర్ అనే రెండు పాత్రలు పోషించే అరుదైన వ్యక్తిగా నిలబెట్టింది, ఇక ప్రస్తుత డబ్ల్యూపిఎల్ 2026 సీజన్‌కు వస్తే ఇప్పటి వరకూ అత్యధిక వికెట్లు తీసిన వారిలో నందిని శర్మ అగ్రస్థానంలో ఉంది. భారత్ నుండి నందిని శర్మ (ఢిల్లీ క్యాపిటల్స్) హ్యాట్రిక్ సాధించి సంచలనం సృష్టించింది. ఒకే ఓవర్లో నాలుగు వికెట్లు తీసి రికార్డు సృష్టించింది. ఈ సీజనులో మొత్తంగా నందిని 7 వికెట్లతో అగ్రస్థానంలో ఉండగా, ముంబై ఇండియన్స్ ప్లేయర్ అమేలియా కెర్ 6 వికెట్లతో రెండవ స్థానంలో ఉంది.

# రెండోరోజూ దిగజారిన సూచీలు

### లాభాల స్వీకరణలో ఇన్వెస్టర్లు




**ముంబయి,జనవరి 14:** భౌగోళిక ఉద్రిక్తతలకు తోడు ఇండో అమెరికాట్రేడ్‌చర్చలు, ట్రంప్ సుంకాలపై అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పులు వంటి వాటితో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీనితో బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు దిగువస్థాయిలోనే ముగిసాయి. సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలకుతోడు ఫ్యూచర్స్ ఆప్షన్స్ కాలపరిమితి ముగియడంకూడా ఇన్వెస్టర్లు లాభాలస్వీకరణకు తోడయింది. నిఫ్టీ 25,700 స్థాయికంటేదిగువనే ముగిసింది. ఐటి ఆటోమొబైల్‌స్టాక్స్ భారీగా క్షీణిస్తే మెటల్, పిఎస్‌యు బ్యాంకులు కొనుగోలు ఆసక్తిని పెంచాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 244.98 పాయింట్లు క్షీణించి 83,382.71 పాయింట్లవద్ద స్థిరపడిందే,నిఫ్టీ 50 సూచీ 66.70 పాయింట్లు క్షీణించి 25,665.60 పాయింట్లవద్ద ట్రేడింగ్‌ముగించింది. వరుసగా రెండురోజుల ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 0.60శాతం, నిఫ్టీ 0.48శాతం క్షిణించాయి. కోటక్ బ్యాంకు 1.48శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 1.42శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.32శాతం చొప్పున నిఫ్టీలో వెనకబడ్డాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.16శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.25శాతం చొప్పున పెరిగాయి. మార్కెట్లపరంగా బిఎస్ఇలో 2017 షేర్లు పెరిగితే 2150 షేర్లుక్షీణించగా 178 కంపెనీలషేర్లు యధాతథంగా కొనసా గాయి. మహారాష్ట్ర మున్సిపల్‌ఎన్నికల సంద ర్భంగా 15వ తేదీ మార్కెట్లు మూతపడతాయి. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 90.23గా చెలామణి అయితే ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ ఫిబ్రవరి 5నాటి సెటిల్‌మెంట్లు 0.74 శాతం పెరిగి రూ.1,43,299గా ఉన్నాయి. కమోడిటీ మార్కెట్‌లో బ్రెంట్ ముడి చమురు 18 సెంట్లుపెరిగి బ్యారెల్‌కు 65.65 డాలర్లుగా నడిచింది. ఇక షేర్లపరంగాచూస్తే ఇన్ఫోసిస్ 0.07శాతంపెరిగింది. ఎల్‌అండ్‌టి 0.58శాం క్షీణించింది. జస్ట్‌డయల్ 2.05శాతం, టాటా ఎలిక్సీ 5.08శాతం క్షీణిస్తే 5పైసా క్యాపిటల్ 7.60శాతం పెరిగింది. కంపెనీ 23.98శాతం నికకరలాభాల్లో క్షీణత ప్రకటించింది. ఇక పూర్వాంకారా 9.82శాతం పెరిగింది. బిలియన్ బ్రెయిన్స్ గారేజ్ వెంచర్స్ గ్రో కంపెనీ 0.95శాతం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 8.03శాతం, ఐఒబి 1.83శాతం పెరిగాయి. ఇక మినీ డైమండ్స్ ఇండియా 2.78శాతం,కోల్టేపాటిల్ డెవలపర్స్ 1.02శాతం పెరిగితే రెస్పాన్సివ్ ఇండస్ట్రీస్1.78 శాతం క్షీణించాయి. ఒస్వాల్‌పంప్స్ 1.16శాతం, గారెనమంట్‌మంత్ర లైఫ్‌సైటల్ 3.48శాతం, అజ్మీరా రియాల్టీ అండ్ ఇన్‌ఫ్రా ఇండియా 1.95శాతం చొప్పున పెరిగాయి.

# ఇన్ఫోసిస్ నికరలాభం రూ.6654కోట్లు





**బెంగళూరు, జనవరి 14:** ఐటిసేవల మేజం కంపెనీ ఇన్ఫోసిస్ తన నికరలాభాల్లో 2.2శాతం క్షీణించినట్లు ప్రకటించింది. అంతకుముందు ఏడాది మూడో త్రైమాసికంలో 6806 కోట్లు ఆర్జించిన కంపెనీ ఈసారి మూడోత్రైమాసికంలో రూ.6654 కోట్లు రాబట్టుకోగలిగింది. కంపెనీ రాబడులు 8.89శాతం పెరిగి 45,479 కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలానికి 41,764 కోట్లు వచ్చాయి. కార్యకలాపాలద్వారా రూ. 44,490 కోట్లు సాధించింది. 2.22శాతం పెరిగింది. మొత్తం క్యూ3లో రాబడులు 46,618 కోట్లుగా ఉన్నాయి. అదే వార్షికపద్ధతిన చూస్తే 42,623 కోట్లకంటే ఎక్కువగా ఉంది.9.37శాతం పెరిగినట్లు ప్రకటించింది. త్రైమాసికం వారీగాచూస్తే మొత్తం ఆదాయ వరులు 2.52శాతం పెరిగింది. 45,472 కోట్లుగా 2024 తొలిత్రైమాసికంలో నమోదయింది. మూడోత్రైమాసికం చివరినాటికి కంపెనీ కాంట్రాక్టు విలువలు 4.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. కొత్తకాంట్రాక్టులద్వారానే 57శాతం రాబడులున్నట్లు తేలింది. కార్మికుల సరంగా 5043 మంది ఉద్యోగులు పెరిగారు. కంపెనీని మారి వెళుతున్న వారు 12.3శాతం వరకూ ఉన్నారు. అదే అంతకుముందు త్రైమాసికంలో 14.3శాతం ఉంటే ఏడాది క్రితం ఇదే కాలంలో 13.75శాతంగా ఉంది. కంపెనీ ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ సిస్టమ్ ఆపరేటింగ్ మార్జిన్ 18.4శాతంగా ఉంది. సవరించిన మార్జిన్ 21.2శాతంగా ఉన్నట్లు తేలింది.ఐఎఫ్ఆర్ఎస్ బేసిక్ ఆదాయవనరులు ఒక్కోషేరుకు రూ.16.17గా ఉన్నట్లు కంపెనీ ప్రకటించింది. ఇన్ఫోసిస్ షేర్లు బిఎస్ఇలో 1608.90గా ట్రేడ్ అయ్యాయి.

## యూనియన్ బ్యాంకు నికరలాభం రూ.5017 కోట్లు




**ముంబయి, జనవరి 14:** ప్రభుత్వరంగంలోని యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బుధవారం తన నికరలాభాలు మూడోత్రైమాసికంలో 9శాతం పెరిగినట్లు ప్రకటించింది. డిసెంబరు త్రైమాసికంలో గత ఏడాది ఆర్జించిన 4,603.63 కోట్ల కంటే ఈసారి 5017 కోట్లకు పెరిగినట్లు బ్యాంకు ప్రకటించింది. బ్యాంకునికరవడ్డీ ఆదాయం ఒకటిశాతంపెరిగి 9328 కోట్లుగా ఉంది. అదే గత ఏడాది రూ.9241కోట్లు వచ్చిం దని బ్యాంకు ప్రకటించింది. యూనియన్‌బ్యాంకు ఈత్రైమాసికంలో మొత్తం వాణిజ్యం 5.04శాతం పెరిగింది. స్థూల అడ్వాన్సులు 7.13శాతం పెరిగితే మొత్తం డిపాజిట్లు 3.36శాతం పెరిగాయి. 2025 డిసెంబరు 31వ తేదీనాటికి బ్యాంకు మొత్తం బిజినెస్ 22.40 లక్షలకోట్లకు ఉన్నదని ప్రకటించింది. స్థిరాస్తిప్రమాణాలు స్పష్టమైన మెరుగుదలనుసూచించింది. స్థూల నిరర్థక ఆస్తులు 79 బేసిస్ పాయింట్లు క్షీణించి 3.06శాతానికి చేరాయి. నికర ఎన్‌పిఎలు కూడా 31 బేసిస్‌పాయింట్లు క్షీణించి 0.51శాతంగా ఉన్నట్లు బ్యాంకు వెల్లడించింది. డిపాజిట్లపరంగా గ్లోబల్ డిపిజాట్లు 3.36శాతంపెరిగాయి. బ్యాంకు మొత్తం డిపాజిట్‌బేస్ రూ.12.23 లక్షల కోట్లుగా ఉన్నట్లు యూనియన్ బ్యాంకు వివరించింది.




## 28% క్షీణించిన గ్రో మాతృ సంస్థ లాభాలు

**ముంబయి, జనవరి 14:** ఆన్‌లైన్‌ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ గ్రో మాతృసంస్థ బిలియన్ బ్రెయిన్స్ గారేజ్ వెంచర్స్ నికరలాభం 28శాతం క్షీణించి రూ.547 కోట్లకు చేరింది. అయితే కంపెనీ రాబడులు మాత్రం 25శాతం పెరిగాయి. గత ఏడాది మూడోత్రైమాసికంలో 757.11 కోట్లు ఆర్జించిన సంస్థ ఈ సారి గణనీయంగా లాభాల పతనం చవిచూసింది. ఒక్కసారి దీర్ఘకాలికప్రోత్సాహకాల భారం పెరిగిందని కంపెనీ చెపుతోంది. ఈ మొత్తం తీసివేస్తే కంపెనీ మూడోత్రైమాసిక లాభం 24శాతంపెరిగిందని చెపుతోంది. క్రమానుగతంగా చూస్తే గ్రో నికరలాభం 16శాతంపెరిగి 471.34కోట్లు రెండోత్రైమాసికంలో నమోదుచేసింది. బ్రోకరేజి సంస్థ రాబడులు 25శాతం పెరిగి 1216.07 కోట్లకు చేరాయి.క్రియాశీలక వినియోగదారుల పెరుగుతూ వచ్చారు. ప్రస్తుత కస్టమర్లకు తోడు కొత్త వారి రాక పెరిగిందని, 7.5 శాతంపెరిగిందని గత నాలుగు త్రైమాసికాలతో పోలిస్తే భారీ వృద్ధినమోదయినట్లు కంపెనీ చెపుతోంది. కమోడిటీ డెరివేటివ్స్, మార్జిన్‌ట్రేడింగ్ ఫెసిలిటీ, సెక్యూరిటీలపై రుణాలు, ఫిన్‌డమ్ వంటి విభాగాలనుంచే 50శాతం రాబడులున్నట్లు వెల్లడించింది. అంతేకాకుండా అమెరికా కేంద్రంగా ఉన్న స్టేట్‌స్ట్రీట్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ రూ.580 కోట్లు పెట్టుబడి పెడుతున్నదని గ్రో వెల్లడించింది. కంపెనీలో 23శాం వాటాను తీసుకుంటున్నదని, అయితే ఇందుకు అనుమతులు రావాలిస ఉందని తెలిపింది డిసెంబరునాటికి కంపెనీ నిర్వహణ వాణిజ్యం రూ.4118.8 కోట్లుగా ఉందని, 1.2 మిలియన్లమంది కస్టమర్ ఇన్వెస్టర్లు ఉన్నట్లు చెప్పింది. త్రైమాసిక ఫలితాలు వెల్లడించిన తర్వాత కంపెనీ షేర్లు 3.3శాతం పెరిగి 168.1 రూపాయలుగా బిఎస్ఇలో ట్రేడ్ అయ్యాయి.

## పసిడి, వెండి ధరల 'ఫ్యూచర్స్' ర్యాలీ



**ముంబయి, జనవరి 14:** ఫ్యూచర్‌మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. భౌగోళిక ఉద్రిక్తతలతో పాటు అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు ఖరీదైన లోహాల ధరల పెరుగు దలకు దోహదపడ్డాయి. ఇరాన్‌లో పౌరుల ఆందోళనలు, ఉక్రెయిన్‌రష్యా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు బంగారం, వెండి ధరలపెరుగుదలకు సాలనుకూలం అయినట్లు బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఫ్యూచర్ మార్కెట్‌లో కిలో వెండి ధర ఒక్కరోజే రూ.12 వేలకు పైగా పెరగగా, కొత్త సంవత్సరంలో రూ.52 వేలు పెరగడం విశేషం. ఫ్యూచర్ మార్కెట్‌లో కిలో వెండి ధర మార్చి డెలివరీ కాంట్రాక్ట్ ఈరోజు రూ.12,803 పెరిగి రూ.2.87 లక్షలకు చేరుకుంది. బంగారం 10 గ్రాములు రూ.1.43 లక్షల వద్ద ట్రేడ్ అవుతోంది. వెండి ధర నాలుగు రోజుల్లోనే రూ.35 వేలు పెరిగింది. గత ఏడాది డిసెంబర్ 31 నాటికి రూ.2.35 లక్షలుగా ఉన్న వెండి ధర 2026లో రూ.52 వేలు పెరిగింది. ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం ఫిబ్రవరి కాంట్రాక్ట్ ఒక్కరోజులో రూ.932 పెరిగి రూ.1.43 లక్షలకు చేరుకుని సరి కొత్త రికార్డును నమోదు చేసింది. స్పాట్ బంగారం ధర హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల స్పాట్ గోల్డ్ ధర రూ.1,47,600, 22 క్యారెట్ల పసిడి రూ.1,31,650గా నమోదయింది. స్పాట్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2,88,300గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర రూ.4,638.75 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతుండగా, వెండి డాలర్ల 90 డాలర్ల ఎగువన కొనసాగుతోంది.

## ఇసిఐ ఐపిఒకు సెబీ గ్రీన్‌సిగ్నల్



**ముంబయి, జనవరి 14:** వర్క్‌స్పేస్ సొల్యూషన్స్ అందించే ఎగ్జిక్యూటివ్‌సెంటర్ ఇండియా సెబీ వద్ద దాఖలు చేసిన ఐపిఒకు ఆమోదం లభించింది. రెండురూపాయల ముఖవిలువకలిగిన ఈక్విటీషేర్లను 2600 కోట్ల విలువైనవాటినిఐపిఒకు తెస్తోంది. ఈ ఐపిఒ నికర రాబడులు టెక్ అంఊదాబిలో పెట్టుబడులు పెట్టేందుకు వినియోగించనున్న సంస్థ మరికొంత టెక్ఎస్‌జిపి, టెక్ దుబాయికొనుగోలుకు కూడా వినియోగించనున్నట్లు ప్రకటించింది. అంతర్గత పునర్వ్యవస్థీకరణ ఒప్పందం ప్రకారమే ఈ వీల్ జరుగుతుందని కంపెనీ ప్రక టించింది. రాబడులు ప్రధానంగా సాధారణ కార్పొరేట్‌ప్రయోజనాలకోసమే వినియోగిస్తామని చెప్పింది. ఎక్యూటివ్‌సెంటర్ ఇండియా (ఇసిఐ) 2008 నుంచి కార్యకలాపాలునిర్వహిస్తోంది. ఆసియా కార్యకలా పాలతోపాటు భారత్, సింగపూర్, మధ్యప్రాచ్యం, దుబాయి, అబూదాబి, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇతర ఆసియా మార్కెట్లు జకార్తా, హోచిమిన్ వియత్నాం, మనిలా కొలంబో వంటి నగరాల్లోకూడా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ముందు నిర్మాణంలో ఉన్నవాటిని లీజుకు తీసుకుని వాటిని కార్పొరేట్ అవసరాలకు అనుగుణంగా మార్పులుచేసి తిరిగి లీజుకు వస్తుంది. గత ఏడాది మార్చి నాటికి కంపెనీ పోర్టుఫోలియో మొత్తం 89 ఆపరేషనల్ కేంద్రాలున్నాయి. ఏడుదేశాల్లోని 14 నగరాల్లో ఈసీఐ వ్యాప్తిచెందింది.

### జపాన్ ఎస్ఎంబిసి బ్యాంకు ఏర్పాటుకు ఆర్బీఐ ఓకే

**ముంబయి, జనవరి 14:** జపాన్ సుమితోమో మిత్సుయి బ్యాంకింగ్ కార్పొరేషన్(ఎస్ఎంబిసి)కి భారత్‌లో సొం తంగా శాఖను ఏర్పాటుచేసుకునేందుకు రిజర్వుబ్యాంకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. విదేశీ బ్యాంకులు తమ సొంత శాఖలను భారత్‌లో ఏర్పాటు చేసేందుకు రూపొందించిన ఆర్బీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ అనుమతులు చెప్పినట్లు తేలింది. ఎస్ఎంబిసి ప్రస్తుతం భారత్‌లో బ్యాంకింగ్ బిజినెస్ చేస్తోంది.

న్యూఢిల్లీ,ముంబయి, చెన్నై, బెంగళూరు నగరాల్లో తన శాఖలునిర్వహిస్తున్నట్లు ఆర్బీఐ తెలిపింది. పూర్తిస్థాయి సొంతంగా బ్యాంకు ఏర్పాటుకు అనుమతించినట్లు ఆర్బీఐ ప్రకటించింది. అలాగే వీటి ప్రస్తుత బ్యాంకు శాఖలను కూడా ఈ బ్యాంకులో విలీనంచేస్తుంది. ఈప్రాతిపదికన ఎస్ఎంబిసికి లైసెన్సు ఇచ్చేందుకు ఆర్బీఐ బ్యాంకుకు ఆమోదం తెలిపింది. అన్ని నిబంధనలు భర్తీ అయిన తర్వాత మాత్రమే జపాన్ దేశపు బ్యాంకుకు పూర్తిస్థాయిలో బ్యాంకుగా అవతరించేందుకు లైసెన్సులిస్తామని ప్రకటించింది. బ్యాంకింగ్ రంగంలో పెట్టుబడులు పెంచుకోవడంద్వారా ఎస్ఎంబిసి భారత్‌లో తన పరిధిని పెంచుకుంది. గత ఏడాది ఎస్‌బ్యాంకులో మెజార్టీ వాటాను కొనుగోలుచేసింది. కార్లిల్‌గ్రూప్, ఇతర బ్యాంకుల్లో కూడా వాటాలు కొననుగోలుచేసింది. 24.2శాతం వాటా కొనుగోలుకు ఆర్బీఐ కూడా అనుమతులు జారీచేసింది. బారత్‌లో తమ బ్యాంకు విస్తరణకు అవకాశాలు ఎక్కువ ఉన్నందున భారత్‌లోనే విదేశీ బ్యాంకుగా ఏర్పాటు చేసుకునేందుకు ఆర్బీఐకి దరఖాస్తుచేసింది. ఇందులోభాగంగానే ఆర్బీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సమాచారం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.